ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-12-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 317, పేజీలు : 10+6 వెల : 6.50

ప్రపంచదేశాల్లో మరింత పెరిగిన వైరస్ కేసులు

ఆప్‌మంత్రికి 60 కోట్లు ఇచ్చింది నిజమే: సుఖేష్

5లో



## జనవరి 1 దాకా 'సుప్రీం' బెంచ్‌లకు విరామం

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** సుప్రీంకోర్టులో వచ్చే జనవరి ఒకటవ తేదీవరకూ ఎలాంటి బెంచ్‌లు పనిచేయవని సుప్రీం ప్రధానన్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ వెల్లడించారు. కేంద్రం, సుప్రీం కోర్టుమధ్య నడుస్తున్న కొల్లిజియం వివాదం నేపథ్యంలో చీఫ్‌జస్టిస్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు రాజ్యసభలో కొల్లిజయం వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు, న్యాయవ్యవస్థలు ఉన్నత స్థాయి నియామకాలపై ఆయన వెలువరించిన అభిప్రాయాల నేపథ్యంలో సుప్రీం చీఫ్‌జస్టిస్ ప్రకటన ఇపుడు అత్యంత కీలకంగా మారింది. సుదీర్ఘకాలంపాటు న్యాయస్థానాల్లో వెకేషన్ రావడంకూడా న్యాయం కోరి వచ్చేవారికి సమస్యగా మారుతున్నదని కిరణ్‌రిజిజు అన్న సంగతి తెలిసిందే. శుక్రవారం హటాత్తుగా చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీనుంచి జనవరి ఒకటవ తేదీవరకూ శీతాకాలం వెకేషన్ కారణంగా బెంచ్‌లు పనిచేయవని ప్రకటించారు. శుక్రవారం కోర్టురూమ్‌లోనే బార్ అసోసియేషన్ ప్రతినిదులకు చంద్రచూడ్ స్పష్టం చేసారు. చివరి పనిది ≫2

## టిటిడి ఇఒకు ఊరట

### సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే



**తిరుమల, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలోని ధర్మప్రచార పరిషత్తు విభాగంలో ముగ్గురు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఉత్తర్వుల అమలులో జాప్యం వహించారనే కారణంతో కోర్టు ధిక్కార కేసులో టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసు విషయంలో మూడురోజులక్రిందట హైకోర్టు సింగిల్‌జడ్జి టిటిడి ఇఒ ధర్మారెడ్డికి నెలరోజుల జైలు, 2వేల రూపాయలు జరిమానా విధిస్తూ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచి శుక్రవారం తాత్కాలికంగా విచారణ నిలుపుదల చేస్తూ స్టేఇచ్చింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో ధర్మప్రచార పరిషత్తు విభాగంలో ముగ్గురు కాంట్రాక్టు ఉద్యోగులు జూనియర్ అసిస్టెంట్/ప్రోగ్రామ్ అసిస్టెంట్‌లుగా విధులు నిర్వహిస్తున్నారు. దాదాపు 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నా తమను క్రమబద్ధీకరించాలంటూ టిటిడిపై గతంలో హైకోర్టును ఆశ్రయించారు. తమను క్రమబద్ధీకరించేలా టిటిడి ఇఒను ఆదేశించా ≫2

## మే 7న నీట్ పరీక్ష

### జనవరి 24 నుంచి 31 వరకు జెఇఇ మెయిన్-2023 సెషన్-1

### ఏప్రిల్ 26 నుంచి సెషన్-2

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** దేశంలో ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షల క్యాలెండర్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటించింది. జనవరిలో జెఇఇ మెయిన్-2023 సెషన్-1ని, ఏప్రిల్‌లో జెఇఇ మెయిన్-2023 సెషన్-2ని అలాగే మే 7న నీట్ పరీక్షను నిర్వహించనున్నట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. అందులో భాగంగా జెఇఇ మెయిన్-1కు పూర్తిస్థాయి షెడ్యూల్‌ను సైతం విడుదల చేసింది. దేశంలోని ఎన్‌ఐటీలు, ఐఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జెఇఇ) మెయిన్-2023ని జనవరి 24 నుంచి 31వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను జనవరి 12 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను ఎన్‌టీఏ గురువారం జారీ చేసింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 15 నుంచి జనవరి 12 వరకు స్వీకరించనున్నారు. 12 జనవరి వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు. జనవరి రెండో వారంలో పరీక్షలను నిర్వ ≫2

# మంటల్లో మాచర్ల



శుక్రవారం మాచర్లలో ప్రత్యర్థుల దాడిలో దగ్ధమవుతున్న వాహనాలు

### ఢీ అంటే ఢీ..దాడులు.. ప్రతి దాడులు

### రెచ్చిపోయిన ఇరువర్గాలు

### వైఎస్సార్సీ, టిడిపి కార్యకర్తల పరస్పర దాడులు

### పలు వాహనాలు దగ్ధం

### అదుపు చేయలేకపోయిన పోలీసులు

### పట్టణంలో తీవ్ర ఉద్రిక్తత, 144సెక్షన్

**మాచర్ల, డిసెంబరు 16 ప్రభాతవార్త:** ప్రశాంతంగా ఉన్న మాచర్ల పట్టణం ఒక్కసారిగా భగ్గుమంది.. అప్పటిదాకా ఎవరి వ్యాపారాలు, విధులు, పనుల్లో మునిగిన పట్టణ ప్రజలు ఒక్కసారిగా బెంబేలెత్తిపోయారు.. పరుగులు పెడుతూ గృహాలకు చేరుకున్నారు.. గ్రామీణ ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ స్వగ్రామాలకు తరలిపోయారు. ఇరు పార్టీల కార్యకర్తలు బాహాబాహీకి దిగి పట్టణాన్ని రణరంగంగా మార్చారు.. దాడులకు ప్రతిదాడులు చేసుకుంటూ తెగబడ్డారు.. కర్రలు, రాళ్లు, సీసాలతో సినీ ఫక్కీలో అలజడి రేపారు.. నియోజకవర్గంలో ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా భయోత్పాతం సృష్టించారు.. వివరాలిలా ఉన్నాయి.

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో టీడీపీ నేతలు శుక్రవారం సాయంత్రం 'ఇదేం కర్మ రాష్ట్రానికి' కార్యక్రమం తలపెట్టారు. ఇందుకు భాగంగా రింగురోడ్డు ప్రాంతం నుంచి నడుచుకుంటూ వస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పురపాలక సంఘం కార్యాలయ వీధి దాకా రాగానే వైసీపీ నేతలు కర్రలు, రాళ్లతో దాడికి దిగారు. టీడీపీ నేతలు ప్రతిఘటించి ఎదురుదాడికి దిగారు. ఇరువర్గాలు బాహాబాహీకి దిగి ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న మాచర్ల రూరల్ సీఐ సమివుల్లా అక్కడకు చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టేందుకు లాఠీచార్జి చేశారు. ఈలోగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అక్కడకు చేరుకొని పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. దాడికి పాల్పడిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోకుండా మా కార్యకర్తలను ఎందుకు కొడుతున్నారంటూ ప్రశ్నించారు. బ్రహ్మారెడ్డికి, సీఐకి మధ్య వాగ్వివాదం జరుగుతుండగా టీడీపీ కార్యకర్తలంతా ఏకమై నినాదాలు చేశారు. వీరిని తోసుకుంటూ పక్కకు నెట్టేసేందుకు పోలీసులు ప్రయత్నించి విఫలమయ్యారు. టీడీపీ నేతలు తాము కార్యక్రమం నిర్వహించాల్సిందేనని ముందుకు ర్యాలీగా సాగిపోయారు. వీరు నినాదాలు చేసుకుంటూ పట్టణంలోని సాగిపోతుండగా పోలీసులు బ్రహ్మారెడ్డిని వాహనంలో ఎక్కించి పట్టణ శివారుకు తీసుకెళ్లారు. వైసీపీ నేతలంతా గుంపుగా చేరి దాడులకు తెగబడ్డారు. ఎక్కడికక్కడ టీడీపీ వాహనాలను ధ్వంసం చేశారు. కర్రలు, రాళ్లు పట్టుకొని పట్టణంలో వీధుల వెంట తిరిగారు. రింగురోడ్డు, రైలుగేటు ప్రాంతాల వద్ద వాహనాలకు నిప్పటించారు. పలువురు టీడీపీ నేతల గృహాలను ధ్వంసం చేశారు. రోడ్ల వెంట టీడీపీ కార్యకర్తల దుకాణాలను ధ్వంసం చేశారు. ≫2



శుక్రవారం రాత్రి మాచర్లలో నడిరోడ్డుపై దాడులు



# గెలుపు వైపు కలిసి నడుద్దాం

### నిర్దిష్ట సమయానికి 'గడపగడపకు' పూర్తవ్వాలి

### 32 మంది ఎమ్మెల్యేలు, సమన్వయకర్తల పనితీరు సంతృప్తిగా లేదు

### వారి విషయం ఆలోచిస్తాం

### హామీలు నెరవేర్చాం, మద్దతివ్వండని ప్రజలను కోరాలి

### నేతలు, కార్యకర్తలతో సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు పూర్తి స్థాయిలో మద్దతునిస్తున్నారని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రజల అవసరతలు గుర్తించి వారికి అండగా నిలిచే విషయంలో మంత్రులు,ఎంఎల్‌ఏలు అంకిత భావంతో వ్యవహరించాలన్నారు.పార్టీ నిఘా వర్గాల ద్వారా సేకరించిన సమాచారాన్ని అనుసరించి 32 మంది ఎంఎల్‌ఏలు,పార్టీ సమన్వయకర్తల పనితీరు పూర్తి స్థాయిలో సంతృప్తకరంగా లేదన్నారు.వారు తమ పనితీరును మెరుగుపర్చుకునే దిశలో అడుగులు వేయాలన్నారు.ఇప్పుడున్న ప్రతి ఎంఎల్‌ఏ కచ్చితంగా గెలవడంతో పాటు మిగిలిన నియోజకవర్గాల్లో ఎంఎల్‌ఏలును గెలిపించుకుని రావాలన్నారు. మీరంతా నా వాళ్ళు,మీరు మళ్ళీ,మళ్ళీ నాతోనే ఉండాలన్నారు.ప్రజల తమపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా పని తీరు వృద్ధి చేసుకోవాలన్నారు.కొన్ని లోటుపాట్లున్నా అన్ని నియోజకవర్గాల్లో మనం గట్టిగానే పనిచేస్తున్నామన్నారు. మరింత సమర్ధవంతంగా పనిచేయడం వలన ప్రజలకు మరో ఆలోచన రాకుండా వారికి పూర్తిగా దగ్గరవుతామనే విషయాన్ని పనితీరు సరిగ్గా లేదని,తన జాబితాలో గుర్తించి ఎంఎల్‌ఏలు గుర్తించాలన్నారు. మరో మూడునెలల నాటికి వారి పనితీరు బాగుండాలన్నారు.ప్రజల దగ్గరకు వెళ్ళడానికి ఇష్టం చూపని ప్రజా ప్రతినిధులకు పార్టీకుడా టిక్కెట్ ఇచ్చే విషయంలో ఆలోచన చేస్తుందన్నారు.క్షేత్ర స్థాయి నుంచి పార్టీ మరింత పటిష్టం కావాలన్నారు.ఈ విషయంలో ఎమ్మెల్యేలకు సహాయంగా పార్టీ తరపున గృహ సారధులు,సచివాలయాల కన్వీనర్లు రానున్నారన్నారు.ఎట్టి పరిస్థితుల్లోను 2023 జూన్,జూలై నాటికి గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. దీన్ని డెడ్ లైన్‌గా భావించి, గడప,గడపకు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు.జనవరి నుంచి కార్యక్రమంలో మరింత చురుగ్గా ఎంఎల్‌ఏలు, కోఆర్డినేటర్లు పాల్గొనాలన్నారు.రాజకీయాలతో నిమిత్తంలేకుండా,పారదర్శకంగా విలేజివాలంటీర్లును మీరే నియమించుకోండన్నారు, ≫2

# రాష్ట్రం విడిపోయినా నా రికార్డును మార్చలేరు..



శుక్రవారం హైదరాబాద్‌లో ఐఎస్‌బి ద్విదశాబ్ది వేడుకల్లో పాల్గొన్న ప్రతినిధులతో చంద్రబాబు

### ఐఎస్‌బి ద్విదశాబ్ది వేడుకల్లో మాజీ సిఎం చంద్రబాబు

### 2047నాటికి దేశంలో యువశక్తి అగ్రగామి

### విజన్ 2029 సిద్ధం చేశా: బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్16:** ప్రపంచంలో పబ్లిక్ గవర్నెన్స్,కార్పొరేట్ గవరెన్స్‌లో మేటీగా భారతీయులు స్థానం పొందుతున్నారని, భారత్‌కు ఉన్న యువశక్తి 2047 నాటికి దేశాన్ని అగ్రగామి దేశంగా చేస్తుం దని, దేశం అద్భుత విజయాలు సాధిస్తుందని టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విజన్‌తో సాగించే పరిపాలన, తీసుకునే నిర్ణయాలు ఉత్తమ ఫలితాలు ఇస్తాయని, విభజన తర్వాత ఏపీ కోసం విజన్ 2029 సిద్ధం చేశానని పేర్కొ న్నారు. ఐఎస్‌బి హైదరాబాద్ ద్విదశాబ్ది వేడుకల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఐఎస్‌బీ ఏర్పాటు చేసేందుకు ఆయన చేసిన కృషిని వివరించారు. తాను ముఖ్యంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధి కోసం ఎలా కష్టపడ్డారో వెల్లడించారు. నాడు విజన్‌తో హైదరాబాద్‌లో చేపట్టిన ప్రతి కార్యక్రమం,నిర్ణయం ఇప్పుడు ఫలితాలను ఇస్తూ ఉదాహరణగా నిలుస్తోయన్నారు. ఒక విజన్‌తో ప్రయాణం చేస్తే ఎవరైనా లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. నాడు విజన్ 2020 గురించి మాట్లాడితే విజన్ అంటే ఏంటీ అని అంతా ప్రశ్నించారని కొందరు హేళన చేశారని, ఇప్పుడు హైదరాబాద్ అభివృద్ధి,వచ్చిన ఫలితాలపై ఏం చెపుతారని ప్రశ్నించారు. నాడు విజన్ రూపంలో మనం ఊహించింది అంతా ఇప్పుడు కళ్ల ముందు కనిపిస్తోందని. ఐఎస్‌బి ఏర్పాటైన ప్రాంతంలో నాడుఎటువంటి అభివృద్ధి లేదని, కేవలం హైదరాబాద్ యూనివర్సిటీ ఉండేదని, తర్వాత కాలంలో పెను మార్పులు వచ్చాయన్నారు.నాడు పట్టుబట్టి జాతీయ క్రీడలు ఇక్కడ నిర్వహించామని, దీని కోసం ఇక్కడ క్రీడా నగరాన్ని నిర్మించామన్నారు. దీంతో ఆ ప్రాంతం రూపురేఖలు మారిపోయాయని, ఇండియా ఒలంపిక్స్ కూడా నిర్వహించగలదు అనే నమ్మకం నాడు దేశానికి జాతీయ క్రీడల నిర్వహణ అనంతరం లభించిందని ≫2

# అగ్రశ్రేణికి చేరిన విశాఖ నగరం

### జాతీయ సర్వేలో వెల్లడి: ఎంపి విజయసాయి

**విశాఖపట్నం (అల్లిపురం), డిసెంబరు 16, ప్రభాత వార్త:** ఆంధ్రప్రదేశ్ కార్యనిర్వాహక రాజధాని కావడానికి సిద్ధమౌతున్న విశాఖపట్నం జాతీయ స్థాయిలో అగ్రశ్రేణి నగరాల సరసన నిలిచినట్టు ఆలిండియా సర్వేలో వెల్లడయ్యిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సర్వేలో (సులభతరజీవనం అనే అంశంలో) మొదటి పది భారత నగరాల్లో వైజాగ్ స్థానం సంపాదించిందని వెల్లడించారు. నవ్యాంధ్రరాజధాని కావడానికి అన్ని అర్హతలు ఉన్న విశాఖ ఇలా దేశవ్యాప్తసర్వేలో ఉత్తమ ర్యాంక్ సంపాదించడం సంతోషదాయకమే గాని, ఆశ్చర్యం కలిగించే విషయం కాదన్నారు. నవంబర్ 9న మొదలైన సిటిజెన్ పర్సెప్షెన్ సర్వే ఫర్ ఈజ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్-2022 ఆన్‌లైన్ సర్వే ప్రకారం చూస్తే దేశంలో సులభతర జీవనంలో అగ్రస్థానంలో నిలిచినట్లు తెలిన, నగరాల్లో విశాఖపట్నం 9వ స్థానంసంపాదించింది. కిందటేడాది సులభతర జీవనం అనే అంశంపై పది లక్షల జనాభా దాటిన సిటీల కేటగిరీలో జరిగినసర్వేలో విశాఖపట్నం 15వ స్థానం సంపాదించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఈ సాగరతీరనగరం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందని తెలిపారు. ఆన్‌లైన్ సర్వేతో పాటు నగర పౌరులను ముఖాముఖీ ప్రశ్నలు అడిగి తుది ర్యాంక్ ప్రకటిస్తారని చెప్పారు. ప్రాథమిక సర్వే ఫలితాలను బట్టి చూస్తే రాష్ట్ర ప్రభుత్వం జీవీఎంసీ పనితీరు బాగుందని స్పష్టమౌతోందని తెలిపారు. విశాఖ బలాన్ని, బలగాన్ని గుర్తించిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రడెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిగ్గా మూడేళ్ల క్రితమే ఏపీలోని అతిపెద్ద నగరం విశాఖపట్నంలో పాలనా రాజధాని ఏర్పాటు చేస్తామని ప్రకటిం చిందని ఆయన గుర్తు చేశారు. ఆ తర్వాత విశాఖ నగరంలో జరిగినవ్నీ శుభపరిణామాలేనని వెల్లడిం చారు. ఎందుకంటే మహారాష్ట్రా (ముంబై) పశ్చిమ బెంగాల్ (కోల్‌కత్తా) తమిళనాడు ≫2

## కృష్ణానదిలో విద్యార్థుల గల్లంతు

### నది నుండి బయటకు వచ్చిన ముగ్గురు విద్యార్థులు

### ఒకరి మృతదేహం లభ్యం

**విజయవాడ క్రైం,డిసెంబరు 16,ప్రభాతవార్త:** బెజవాడలో ఘోరం జరిగింది. కృష్ణానదిలో ఈతకని వెళ్ళిన విద్యార్ధుల్లో నలుగురు గల్లంతయ్యారు. వీరందరూ పటమటకు చెందిన వారుగా సమాచారం.శుక్రవారం మధ్యాహ్నం ఈత కొట్టడానికి కృష్ణానది దిగువ పాయలకు యనమలకుదురు వద్ద 8 మంది విద్యార్ధులు వెళ్ళారు. వీరిలో ముగ్గురు విద్యార్థులు నది నుండి బయటకు వచ్చారు. మిగిలిన 5 గురు విద్యార్థులు గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికిచేరారు. మత్సకారులు,గజ ఈతగాళ్ళు, ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది గాలింపుతో ఒక విద్యార్థి కామేష్ మృతదేహం లభించింది. మిగిలిన విద్యార్థులైన బాజీ,బబ్లూ, బాలు,మున్నాల ఆచూకీ కోసం మత్సకారులు,గజ ఈతగాళ్ళు,ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటనా స్థలం రోదనలతో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కట్టుకున్న వారే కాలయములయ్యారు..

### 24 గంటల్లో నిందితులు అదుపులోకి

### మహిళ జంట హత్య కేసు ఛేదించిన పోలీసులు

**కర్నూలు క్రైమ్,డిసెంబర్,16,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలం నన్నూరు గ్రామంకి చెందిన కోడళ్ళు ఆయన రామేశ్వరమ్మ రేణుక అను మహిళల జంట హత్యలో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు అడిషనల్ ఎస్పీ ప్రసాద్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.నన్నూరు గ్రామానికి చెందిన కురువ తాండ్రపాడు పెద్ద గోవర్ధన అలియాస్ పెద్ద గోగన్న అనే వ్యక్తి తన కుమారులైన కురువ తాండ్రపాడు పెద్ద రామ గోవిందు కురువ తాండ్రాపాడు చిన్న రామ గోవిందు జీవన సాగించేవారని తెలిపారు.పెద్ద రామ గోవిందుకు గూడురు మండలం గుడిపాడు గ్రామస్తురాలైన రామేశ్వరితో ఐదు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.చిన్న రామగోవిందుకు కల్లూరు మండలం లక్ష్మపురం గ్రామ నివాసి అయిన పెద్ద సుంకన్న కూతురు రేణుకతో రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.అందరూ కలిసి నన్నూరు ≫2

## ధరణికోట నుంచి ఎర్రకోట దాకా..

## ఢిల్లీలో నేటి నుంచి అమరావతి ఆందోళనలు

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించాలంటూ ఆప్రాంత రైతులు ఢిల్లీలో ఈ నెల 17,18,19 తేదీల్లో ఆందోళనలను నిర్వహించనున్నారు. ధరణికోట నుంచి ఏర్రకోట వరకు అనే నినాదంతో ఈ ఆందోళన జరుగుతుంది. అమరావతి ప్రాంతంనుంచి రైతులు ఈ ఆందోళన నిమిత్తం శుక్రవారం ప్రత్యేక రైలులో ఢిల్లీ చేరుకున్నారు. వీరు 17వ తేదీన జంతర్‌మంతర్‌లో ధర్నా చేపడతారు.18వ తేదీన ఇతర రాష్ట్రాలకు చెందిన ఎంపీలను కలిసి అమరావతి రైతులకు ఏపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయం గురించి వివరిస్తారు.పార్లమెంటు వద్ద అనుమతి లభిస్తే అమరావతి అనుకూల నినాదాలు చేస్తారు.19వ తేదీన రాంలీలా మైదానంలో జరిగే కిసాన్ సంఘ్ కార్యక్రమంలో అమరావతి రైతులు పాల్గొంటారు. ఈ ఆందోళన వివరాలను అమరావతి రైతులు మీడియాకు వివరిస్తూ అమరావతి రాజధాని విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఆక్షేపణీయం అన్నారు.అమరావతే ఏకైక రాజధాని అని ఏపీ హైకోర్టు ఇచ్చినా, ప్రభుత్వం పరిపాలనా వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించడం సరికాదన్నారు.ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా అమరావతి రాజధానికి శంకుస్థాపన చేసారన్నారు. అటువంటి ప్రధాని మోడీ రాష్ట్రప్రభుత్వం అమరావతికి అన్యాయం చేస్తుంటే స్పందించారా అని రైతులు ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి చెల్లెలు షర్మిలను పరామర్శించిన ప్రధానికి రైతుల గోడు విన్పించదా అని ఆందోళన వ్యక్తం చేసారు.

## సచివాలయంలో సిఎస్ ఆకస్మిక తనిఖీలు

**సచివాలయం, ప్రభాతవార్త, డిసెంబర్16:** అమరావతి సచివాలయం మూడో బ్లాకులోని కార్యాలయాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి శుక్రవారం తనిఖీలు చేశారు. సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాలల్లోకి అధికారుల పనితీరుపై పర్యవేక్షించారు. కార్యాలయ ఆవరణలో ఫైళ్లు పెద్ద మొత్తంలో గుట్టలుగా ఉండటాన్ని గమనించి ముఖ్యమైన ఫైళ్లన్నంటిని రికార్డు రూమ్‌కు తరలించాలని ఆదేశించారు. అత్యవసరమైన వాటిని సత్వరమే పరిశీలించి పంపిచాలని అధికారులు సూచించారు. సెక్షన్నంటిని పరిశీలించి వారు చేసే పనులపై ప్రతి రోజు ఎన్ని సమస్యలు ఎదురవుతున్నాయి వాటటి పరిష్కారాలు ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. కింది స్థాయి అధికారులు చేస్తున్న పనులపై ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. క్రింద ఉన్న ఉద్యోగుల గ్రంథాలయానికి వెళ్లి ఎంతమంది ఉద్యోగులు గ్రంథాలయాన్ని సందర్శిస్తున్నారని, ఎంతమందది గ్రంథ పఠనం చేస్తున్నారో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం సెంట్రల్ రికార్డు రూమ్‌ను సందర్శించి భద్రపరిచే ప్రక్రియను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఉద్యోగుల ≫2



సమీక్షా సమావేశానికి హాజరైన మంత్రులు, ఎంఎల్ఏలు,ఇతరులు

# గెలుపువైపు కలిసి నడుద్దాం

వారిలో ఎవ్వరు రాష్ట్రంలో గృహ సారథులు,సచివాలయాల కన్వీనర్లు కాకూడదన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమాభివృద్ధి వల్ల జరిగిన మేలును ప్రజలకు వివరించి, ఆశీస్సులు కోరేందుకు చేపట్టిన గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీ ప్రజాప్రతినిధులకు కీలకాదేశాలు జారీ చేసారు.శుక్రవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు,వైఎస్సార్సీపీ నియోజకవర్గాల్లో సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో-ఆర్డినేటర్లు తదితరులతో వర్క్‌షాపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన పలు అంశాలపై సమగ్ర సమీక్షను నిర్వహించారు.ఆయా అంశాలు,నియోజకవర్గంలో గడప,గడపకు కార్యక్రమం,ఎంఎల్ఏ తమ నియోజకవర్గంలో ఏ ఏ అంశాలపై దృష్టి కేంద్రీకరించాలనే అంశాలపై సీఎం జగన్ ఎంఎల్ఏలు, కోఆర్డినేటర్లు,మంత్రులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.మనం ప్రజలు అడిగిన పనులు చేస్తున్నామన్నారు.అలా చేస్తున్నాం కాబట్టే మాకే పని కావాలని,కాలేదనో ప్రజలు ఇంటి ముంగిటకు వచ్చిన ప్రతినిధులు అడుగుతున్నారన్నారు. ఈ అంశాన్ని అత్యంత స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు.ఇలాంటి సందర్భాల్లో సమన్వయంతో వ్యవహరించాలన్నారు.మన పార్టీ అధికారంలోకి వచ్చాక చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాల వల్ల ప్రతి ఇంటికి జరిగిన మేలును వివరించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు మే11న గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం అమలు విషయంలో సీఎం జగన్ పూర్తి స్థాయి దృష్టిని కేంద్రీకరిస్తున్నారు.ఎప్పటికప్పుడు ఈ కార్యక్రమంపై సమీక్షను నిర్వహిస్తున్నారు.ప్రతి మూడు నెలలకు ఒక పర్యాయం గడప,గడపకు కార్యక్రమంపై సీఎం జగన్ సమీక్షను నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలోనే సీఎం జగన్ గతంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో గడప,గడపకు వెళ్ళని ఎంఎల్ఏలు,నియోజకవర్గాల్లో పరిస్థితులు పట్టించుకోని ప్రజాప్రతినిధులు,మంత్రులు ఆయన తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్రంలో వైఎస్సార్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి అత్యంత శక్తివంతంగా రూపొందించేందుకు ఆయన ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీపరంగా రాష్ట్రంలో 5.20లక్షల గ్రామ సారథులను నియమించాలని పార్టీ నేతలను ఆదేశించారు.క్లస్టర్ కి ఇద్దరు గ్రామ సారథులు నియమించాలన్నారు, ప్రతి సచివాలయం పరిధిలో ముగ్గురు కన్వీనర్లు నియామకం చేపట్టాలన్నారు.ప్రతి 50కుటుంబాలకు ఒక క్లస్టర్ గుర్తించాలన్నారు,నియోజకవర్గాలకు నియమించిన పార్టీ పరిశీలకులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.తమకు కేటాయించిన నియోజకవర్గంలో వారు పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.పరిశీలకులు సెంటరు పాయింట్లుగా మారి సమస్యలు సృష్టించకూడదన్నారు. మనం చెప్పిన పనులన్నీ కచ్చితంగా చేస్తామని నమ్మకం వారిలో ఉందన్నారు. పార్టీలో కొంత మంది నేతలు భోరోసా ముందుకు వెళ్లిపోతే సరిపోతున్నారు. ప్రజల్లోకి వచ్చి పనిచేయాలన్నారు. పనిచేసిన వాళ్లకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు.అబ్జర్వర్లకు వారి విధులపై ఈ సమావేశంలో సీఎం జగన్ మార్గ దర్శనం చేసారు. వారి బాధ్యతలు స్పష్టీకరించారు.పరిశీలకులతో సీఎం జగన్ పలు అంశాలపై ఆదేశాలు జారీ చేసారు. నియోజకవర్గాలకు కేటాయించిన పరిశీలకులు తమకు కేటాయించిన నియోజకవర్గాలను గెలిపించుకుని తీసుకుని రావాలని ఆదేశించారు డిసెంబరు 20 కల్లా గ్రామ,వార్డు సచివాలయాలస్థాయిలో పార్టీ కన్వీనర్లు నియామకం పూర్తవుతుందన్నారు.తరువాత 10నుంచి 15 రోజుల పాటు ఇంటింటికి పార్టీ సచివాలయ కన్వీనర్లు వచ్చే విధంగా కార్యచరణ ఉంటుందన్నారు.గ్రామ సచివాలయాల పరిధిలో మనం ఒక్కో సచివాలయానికి రూ.20లక్షలు నిధులు ఇస్తున్నామన్నారు.వీటితో రోడ్లు,మంచినీటి సరఫరా, మురుగునీటి వ్యవస్ద పారుదల పనులు చేపట్టాలన్నారు.గ్రామాల్లో రోడ్ల నిర్మాణం,నిర్వాహణ పనులపై దృష్టిని కేంద్రీకరించాలన్నారు.గత సమీక్షలోఇచ్చిన లక్ష్యాలను అధిగమించడానికి ఎంఎల్ఏలు చేసిన కృషిమరువలేనిదన్నారు.75రోజుల్లో 2700కవర్ చేయగలిగారన్నారు.అనుకున్న లక్ష్యానికన్నా 50 అధికంగా కవర్ చేసారన్నారు.ఈ సమావేశానికి ముందు సీఎం జగన్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మంటల్లో మాచర్ల

సుమారు 200 మంది కర్రలు, రాళ్లతో పట్టణంలో తిరుగుతూ భయానందోళనకు గురి చేశారు.మాచర్ల పట్టణాన్ని రణరంగంగా మార్చారు. ఇంత జరుగుతున్నా పోలీసులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫల మయ్యారు. పట్టణంలో కర్ఫ్యూ పెట్టారు. వందలాది మంది పోలీసులు పట్టణానికి చేరుకున్నారు. రింగురోడ్డు, బస్టాండ్ ప్రాంతాల్లో మోహరించారు. ఎటువంటి దాడులు జరగకుండా ఉండేదుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. జిల్లా ఉన్నతాధికారులు సైతం వీరికి టచ్‌లో ఉంటూ సూచనలు చేస్తున్నారు.

**టీడీపీ కార్యాలయం అగ్నికి ఆహుతి**

సమయంలో వైసీపీ నేతలు గుంపుగా టీడీపీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. పెట్రోలు పోసి ఫర్నీచర్‌ను తగులబెట్టారు. కార్యాలయంలోకి జొరబడి ధ్వంసం చేసి నిప్పంటించారు. అలాగే పలువురు టీడీపీ కార్యకర్తల గృహాలను ధ్వంసం చేశారు. వారి గృహాల ముందు ఉన్న వాహనాలను ధ్వంసం చేసి పనికి రాకుండా చేశారు. దీంతో ఒక్కసారిగా పట్టణంలో భయాందోళనలు నెలకొన్నాయి. ఇంతకు ముందెన్నడూ పట్టణంలో ఇలా జరగలేదని పట్టణ వాసులు చర్చించుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంఘటన సంచలనంగా మారింది. ఎప్పుడు ఏం జరుగుతుందోనని



దగ్ధమవుతున్న టీడీపీ కార్యాలయం

**మాచర్ల క్రైం, డిసెంబరు 16 ప్రభవార్త:** వైసీపీ నేతలు శుక్రవారం రాత్రి పట్టణంలోని టీడీపీ కార్యాలయాన్ని దగ్ధం చేశారు. సాయంత్రం సమయంలో జరిగిన టీడీపీ, వైసీపీ నేతలు బాహాబాహీకి దిగగా అది కాస్తా ముదిరింది. రాత్రి చర్చనీయాంశంగా మారింది.ఆధిపత్య పోరు కోసం జరిగిన ఈ సంఘటనతో రాష్ట్రం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

# కట్టుకున్న వారే కాలయములయ్యారు..

గ్రామంలో ఉమ్మడి కాపురం ఉంటున్నారు.ఆ రెండు జంటలకు పిల్లలు లేరు వారి కుటుంబ పెద్ద మామగారైన గోగన్న పిల్లలు పుట్టేందుకు హాస్పిటల్లో చూపించడానికి కూడా డబ్బులు ఖర్చులు పెట్టేందుకు నిరాకరించేవాడు.అయినా మహిళల తల్లిదండ్రులతో ద్వారా దగ్గర చూపించుకున్న పిల్లలు కాలేదు ఇదే అదునుగా చూసుకున్న కుటుంబ పెద్ద గోవర్ధన తన ఇద్దరు కోడలుకు కోడళ్లే మర్లు మందు పెట్టారని కుమారులను నమ్మించి కర్నూలు సమీపంలో గల జోహరాపురం గ్రామంలో నాటు వైద్యురాలైన మఠం పార్వతమ్మను కలిశారు.ఆమె వారి వద్దకి వచ్చి మర్లు మందు మీ ఇంట్లో ఆడవాళ్లే మీకు పెట్టి ఉంటారని చెప్పింది.విరుగుడు మందు తీసుకోకపోతే మీ ఆరోగ్యం దెబ్బతిని చనిపోయే ప్రమాదం ఉందేని చెప్పడంతో అనుమానం పెనుభూతంగా మారింది.దానికి తోడు చిన్న కోడలు రేణుక పై అనుమానం వారికి బలంగా ఏర్పడింది పథకం ప్రకారం ముగ్గురు కలిసి నన్నూరు నుండి తడకనపల్లె గ్రామానికి వెళ్లు మార్గమధ్యంలో మంగలి లక్ష్మన్న కంది చేనులో రామేశ్వరుని రేణుకలను హతమార్చినట్లు దర్యాప్తులో తేలింది.దీనంతటికీ కారణమైన మర్లు మందు పెట్టే మఠం పార్వతమ్మను కలిపి మొత్తం నలుగురు ముద్దాయిలను జైలుకు పంపుతున్నట్లు అడిషనల్ ఎస్పీ ప్రసాద్ కర్నూలు డిఎస్పీ మహేష్ కర్నూలు దిశ డిఎస్పీ వెంకట్రామయ్య తెలిపారు.వారి వెంట కర్నూలు సర్కిల్ సిఐ శ్రీనివాసులు రెడ్డి ఓర్వకల్ ఎస్సై మల్లికార్జున ఎస్ఐలు ఉలిందకొండ ఎస్సై నల్లప్ప తదితరులు ఉన్నారు.



శుక్రవారం మాచర్లలో పోలీసులతో వాగ్వివాదం చేస్తున్న బ్రహ్మారెడ్డి

# నా రికార్డును మార్చలేరు..

తెలిపారు.

భవిష్యత్తులో ఐటికి ఉన్న ప్రాధాన్యం గుర్తించి మైక్రోసాఫ్ట్‌ను తీసుకువచ్చానని,దీని కోసం 45 నిమిషాల పాటు బిల్‌గేట్స్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చానని చెప్పారు. భారతీయులు గణితంలో స్వతహాగా ప్రతిభావంతులు,గణితం, ఇంగ్లీష్ కలిస్తేనే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇదే విషయం బిల్‌గేట్స్‌కు చెప్పానని తెలిపారు. తర్వాత పలుమార్లు చర్చలు జరిపానని, కేవలం స్నేహంతో మైక్రోసాఫ్ట్‌ను ఇక్కడికి తీసుకురాగలిగానని తెలిపారు. ఒక్క మైక్రోసాఫ్ట్ తీసుకొస్తే దానివెనుక అనేక సంస్థలు వస్తాయని అప్పటి ఆలోచన అని, చెన్నై,ముంబయి,బెంగుళూరు వంటి నగరాలకు వెళ్లి వచ్చాకే హైదరాబాద్‌ను ఎంచుకున్నారన్నారు. నా ప్రయత్నాల తర్వాత అమెరికా వెలుపుల తొలిసారి మైక్రోసాఫ్ట్ కార్యాలయం పెట్టారన్నారు. అలా వచ్చిన మైక్రోసాఫ్ట్ సంస్థకు నేడు ఒక ఇండియన్ సీఈవోగా ఉన్నారని పేర్కొన్నారు. తర్వాతఎంతో శ్రమించాక హైదరాబాద్‌లో ఐఎస్‌బీ పెట్టాలన్న కలసాకారమైందన్నారు. సంస్థ ఏర్పాటుపై చర్చలు, ప్రతిపాదనల సమయంలో ఐఎస్‌బి ప్రతినిధులను ఆహ్వానించి గౌరవించానని, స్వయంగా బ్రేక్ ఫాస్ట్‌వడ్డించానని అతిథి మర్యాదలతో ఐఎస్‌బి ప్రతినిధులను అకట్టుకునే ప్రయత్నం చేశానని తెలిపారు. హైదరాబాద్ ఫ్యూచర్‌నాలెడ్జ్‌హబ్ అని నాడు ప్రజెంటేషన్ ఇచ్చానని,ఇప్పుడుఅదేనిజం అయ్యిందన్నారు.

**20 యేళ్లలో హైదరాబాద్ ఎంతో ప్రగతి సాధించింది:** 20 ఏళ్ల క్రితం హైదరాబాద్, ఇప్పటి హైదరాబాద్‌ను పోల్చుకుంటే ఊహాకందని మారు ఉందని, ఐటీ,బయోటెక్ రంగాల్లో హైదరాబాద్ ఎంతో ప్రగతి సాధించిందని పేర్కొన్నారు. 162 కిలోమీటర్ల ఓఆర్ఆర్ హైదరాబాద్‌కు మణిహారమని, ఓఆర్ఆర్ పక్కన వచ్చిన పచ్చదనం హైదరాబాద్‌కు గ్రీన్‌సిటీ అవార్డు తెచ్చిందని పేర్కొన్నారు. ఇప్పుడు నేను కొత్తగా ప్రతిపాదిస్తున్నది డెమొగ్రఫిక్ అడ్వాంటేజ్ తెలిపారు. యూరప్,జపాన్ లాంటి దేశాలు వృద్ధాప్యంలోకి చేరుకుంటున్నాయని, ఇప్పుడు భారత్‌కు ఉన్న అడ్వాంటేజ్ యువత అని,వారిని అవకాశాలుగా మలచుకోవాలని పేర్కొన్నారు. 2047 నాటికి భారతీయులు అధిక తలసరిఆదాయం ఉన్నవారుగా మారుతారని, 2047 నాటికి 1,2,3 స్థానాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ఉంటుందని తెలిపారు. స్వాతంత్ర శతాబ్ది ఉత్సవాల నాటికి బలమైన శక్తిగా భారత్ ఎదుగుతుందని, ప్రజలు ఆర్థిక, సామాజిక సాధికారత సాధించినప్పుడే దేశం సమ్మున్నతంగా ఎదుగుతుందని చంద్రబాబు తెలిపారు. 20 ఏళ్ల తర్వాత నన్ను గుర్తు పట్టకున్నా, నేను హ్యాపీ, రాష్ట్రం విడిపోయింది, అయినా నా రికార్డును ఎవరూ మార్చలేరు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# సచివాలయంలో సిఎస్ ఆకస్మిక తనిఖీలు

క్యాంటీన్‌కు వెళ్లి రాయితీపై అందజేస్తున్న అల్పాహారాలు, భోజన సదుపాయాలను ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల విభాగాన్ని సందర్శించి ఏ విధమైన సేవలు అందిస్తున్నారు.. మెరుగైన సేవలు అందించేందుకు ఎలాంటి ప్రభుత్వ సహకారం కావాలో అడిగి ఉద్యోగుల పిల్లల ప్లే స్కూలు, బ్యాంకులను, రిజర్వేషన్ కౌంటర్ అన్నింటిని సందర్శించి సేవలపై పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## వారం - వర్జ్యం

**17-12-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తె మూల

నవమి రా.10-32; హస్త తె.06-18

వర్జ్యం మ.02-04 ల 03-43

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్మహూర్తం ఉ.6-00 ల 7-36 వ

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:16/12/22

DAY - SINGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 224790
2nd Prize Rs.7000/- 30830
3rd Prize Rs.3500/-
06956 11061 28205 29456 32966
33647 35679 76501 77501 98540
4th Prize Rs.200/-
1631 2169 2195 3391 4923 5785 6392
6600 7125 9229
5th Prize Rs.100/-
1149 2312 5407 6076 6742 6966 7173
7480 8081 9909
6th Prize Rs.50/-
0064 1987 3103 4721 5833 7093 8821
0335 2069 3163 4778 5889 7097 8892
0437 2364 3200 4824 5952 7135 8960
0576 2437 3377 4885 5963 7435 9233
0666 2535 3410 5036 6016 7439 9271
0802 2569 3485 5130 6056 7812 9483
1023 2601 3561 5222 6397 7938 9704
1040 2689 3931 5293 6456 7942 9801
1084 2738 3953 5392 6522 8023 9858
1105 2946 4127 5411 6587 8161 9868
1136 2962 4247 5519 6648 8203
1216 3020 4266 5562 6818 8400
1506 3033 4502 5612 6941 8404
1879 3059 4605 5709 7031 8640
1891 3069 4678 5777 7060 8804

DAY - KUIL SERIES Dr No:165
1st Prize Rs.100000/- 149289
2nd Prize Rs.7000/- 47487
3rd Prize Rs.3500/-
21235 43029 51017 56398 62811
64839 68578 70976 74633 95274
4th Prize Rs.200/-
1119 2352 2858 4232 5762 6777 6910
7986 8399 9596
5th Prize Rs.100/-
0164 1393 4267 4317 5419 5898 5973
7611 9342 9885
6th Prize Rs.50/-
0032 1558 3619 4590 5463 6564 8984
0179 1738 3655 4753 5476 6761 8985
0289 1931 3745 4773 5640 6959 9273
0364 2162 3796 4850 5662 6980 9274
0366 2349 3825 4862 5741 7102 9522
0369 2355 3826 4886 5769 7229 9528
0403 2454 3994 4915 5938 7418 9661
0499 2499 4053 4916 6046 7569 9684
0752 2791 4170 4996 6124 7586 9727
0786 2893 4369 5034 6173 7633 9864
0863 2909 4372 5100 6178 7660
1171 3074 4373 5157 6266 8309
1278 3099 4396 5168 6309 8369
1436 3168 4455 5368 6403 8587
1439 3350 4550 5393 6531 8916

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:16/12/22

DAY - ROSA SERIES Dr No:165
1st Prize Rs.100000/- 598599
2nd Prize Rs.7000/- 94498
3rd Prize Rs.3500/-
13073 13215 31147 39926 50624
55814 58016 64513 68834 89611
4th Prize Rs.200/-
2114 2524 5271 5677 6203 6617 7894
9132 9246 9927
5th Prize Rs.100/-
0034 1881 2457 2991 3697 3944 5387
8253 8761 8813
6th Prize Rs.50/-
0030 1777 3294 4689 6318 7523 8905
0218 1778 3299 4965 6341 7613 9107
0322 1982 3568 5048 6376 7623 9118
0394 2141 3682 5182 6600 7643 9289
0524 2234 3779 5268 6721 8050 9299
0809 2252 3924 5364 6772 8158 9409
0882 2265 4001 5447 6834 8198 9465
0883 2275 4009 5514 6918 8257 9672
1372 2619 4050 5748 6956 8472 9920
1401 2644 4147 5916 6996 8515 9993
1501 2666 4222 5923 7101 8601
1522 2893 4309 6199 7141 8618
1524 3019 4433 6256 7241 8663
1627 3110 4508 6271 7384 8727
1725 3135 4604 6295 7438 8821

DAY - DEER SERIES Dr No:165
1st Prize Rs.100000/- 632707
2nd Prize Rs.7000/- 49547
3rd Prize Rs.3500/-
06839 07931 25310 35034 36556
43976 50644 52726 61100 75815
4th Prize Rs.200/-
1206 2593 3646 3712 3902 4876 6703
7239 9548 9620
5th Prize Rs.100/-
0751 0927 2849 3514 4253 4332 4845
6135 6735 7447
6th Prize Rs.50/-
0310 2171 3995 4980 6533 8291 9123
0335 2411 4185 5148 6675 8384 9177
0337 2415 4198 5223 6732 8508 9181
0345 2488 4261 5370 6817 8545 9521
0375 2636 4280 5454 6894 8559 9575
0458 3154 4292 5633 6899 8638 9580
0564 3199 4457 5656 6997 8738 9592
1153 3227 4469 5670 7014 8803 9715
1214 3293 4493 5696 7279 8847 9847
1435 3516 4596 5713 7348 8858 9888
1701 3581 4693 5870 7371 8865
1707 3742 4757 6182 7632 8948
1806 3793 4821 6331 7915 9016
2025 3878 4860 6350 8139 9023
2109 3958 4905 6423 8219 9091

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:16/12/22

DAY - THANGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 789104
2nd Prize Rs.7000/- 63029
3rd Prize Rs.3500/-
05635 38478 39409 39481 43438
49449 52643 64902 92985 93160
4th Prize Rs.200/-
0991 1117 1680 2438 4262 4414 5026
6306 6382 6538
5th Prize Rs.100/-
0844 0999 1225 3437 4089 4715 6192
6745 8874 9358
6th Prize Rs.50/-
0062 1639 3194 4173 5661 7690 9208
0090 1692 3305 4205 5685 7759 9294
0293 1749 3306 4246 5773 7770 9425
0554 1891 3309 4417 6020 8019 9452
0642 1911 3315 4506 6077 8158 9515
0757 2022 3351 4646 6228 8175 9519
0995 2115 3522 4807 6271 8441 9549
1075 2181 3589 4953 6324 8468 9557
1236 2314 3611 4960 6617 8480 9812
1264 2362 3702 5034 6672 8726 9908
1359 2564 3762 5120 7007 8896
1375 2683 3767 5307 7102 8926
1410 2899 3771 5377 7125 8968
1472 2910 3837 5451 7503 9134
1579 3167 3971 5598 7540 9207

DAY - VAIRAM SERIES Dr No:24
1st Prize Rs.50000/- 482655
2nd Prize Rs.7000/- 75557
3rd Prize Rs.3500/-
05675 17333 42496 47647 53834
57074 62100 74715 74980 80076
4th Prize Rs.200/-
0746 1146 1472 6448 7433 7539 8434
8588 9400 9824
5th Prize Rs.100/-
0222 2169 2930 3123 5038 5070 5876
6512 9028 9215
6th Prize Rs.50/-
0002 1693 2961 3937 5266 7051 8850
0053 1694 3227 3949 5332 7194 9023
0059 1918 3236 4068 5350 7374 9094
0251 1923 3273 4132 5535 7441 9236
0383 1944 3384 4181 5710 7584 9367
0404 1953 3421 4297 5806 7640 9409
0537 2109 3529 4345 6012 7867 9421
0569 2142 3564 4447 6167 7891 9437
0717 2215 3720 4845 6205 7920 9604
0867 2308 3749 4872 6258 8161 9849
1068 2749 3757 4920 6401 8164
1150 2759 3791 5053 6424 8283
1158 2870 3833 5184 6497 8427
1541 2894 3911 5198 6952 8474
1667 2915 3912 5219 7007 8815

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:16/12/22

DAY - NALLANERAM SERIES Dr No:165
1st Prize Rs.50000/- 876713
2nd Prize Rs.7000/- 36700
3rd Prize Rs.3500/-
06925 16334 36655 53632 54769
76845 79127 89303 91637 95284
4th Prize Rs.200/-
0125 0597 1071 2059 3910 5950 7200
8094 8613 9066
5th Prize Rs.100/-
0671 2830 2931 2937 3372 4123 4165
6489 7925 9236
6th Prize Rs.50/-
0038 1716 3272 4416 5349 7488 8759
0070 1889 3315 4546 5463 7637 8867
0225 2069 3402 4593 5599 7726 9147
0687 2148 3418 4619 5698 7789 9215
0791 2175 3470 4625 5708 7791 9380
0881 2190 3501 4645 5953 7820 9728
0891 2379 3516 4782 6060 7860 9784
1001 2407 3532 4801 6211 7873 9879
1078 2513 3571 4894 6217 7879 9937
1262 2535 3644 4956 6235 7902 9963
1301 2734 3654 4999 6427 8046
1373 2763 3705 5021 6612 8166
1413 2792 3966 5157 6699 8239
1525 3118 4131 5237 7217 8412
1541 3167 4278 5255 7230 8711

DAY - MANI SERIES Dr No:24
1st Prize Rs.50000/- 624100
2nd Prize Rs.7000/- 57350
3rd Prize Rs.3500/-
18413 19053 23377 36084 62523
75528 76113 78792 85509 94492
4th Prize Rs.200/-
0527 1876 2063 2156 2558 4538 5257
5872 7070 9079
5th Prize Rs.100/-
0243 2724 3103 5452 5692 6569 7164
8047 8529 9831
6th Prize Rs.50/-
0067 1314 2353 3818 5658 7156 9396
0248 1347 2420 4018 5662 7250 9531
0291 1384 2611 4042 5739 7984 9611
0300 1487 2650 4109 5756 8034 9691
0327 1579 2672 4197 5781 8092 9699
0328 1702 2705 4304 5899 8167 9726
0379 1722 2721 4430 5951 8339 9729
0510 1833 2788 4494 6663 8394 9745
0588 1853 2862 4756 6783 8728 9765
0624 1887 3025 4975 6791 8791 9788
0699 1923 3259 4982 6866 8972
0776 2024 3336 5078 7015 8977
0853 2086 3421 5090 7027 9085
1037 2307 3449 5134 7088 9141
1057 2347 3767 5389 7103 9283

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:16/12/22

DAY - KUMARAN SERIES Dr No:165
1st Prize Rs.50000/- 734408
2nd Prize Rs.7000/- 32718
3rd Prize Rs.3500/-
07848 12516 35633 41280 51360
56538 59307 64860 65811 81202
4th Prize Rs.200/-
2190 3844 4876 5577 6563 7960 8265
8377 8671 9448
5th Prize Rs.100/-
0961 2145 4916 5329 5402 5793 6416
6831 8937 9693
6th Prize Rs.50/-
0360 1944 3309 5197 6652 7610 9276
0433 1987 3596 5312 6827 7720 9340
0578 2030 3706 5436 6858 8311 9375
0639 2093 3740 5488 6894 8358 9376
0875 2177 3800 5662 7041 8497 9407
0920 2355 3948 5787 7088 8504 9432
1091 2361 4016 5883 7353 8513 9789
1229 2444 4076 5940 7414 8522 9939
1343 2596 4181 5946 7421 8691 9978
1417 3013 4378 5969 7435 8716 9980
1621 3015 4669 6113 7481 8899
1632 3079 4888 6204 7499 8984
1691 3110 5055 6459 7538 9177
1714 3166 5101 6562 7576 9188
1731 3266 5163 6616 7594 9229

DAY - VISHNU SERIES Dr No:165
1st Prize Rs.50000/- 937520
2nd Prize Rs.7000/- 53642
3rd Prize Rs.3500/-
07443 32099 39185 40521 52339
60851 83052 91117 92090 96483
4th Prize Rs.200/-
0423 1417 1709 1904 3471 5383 5776
5816 6266 7647
5th Prize Rs.100/-
0432 0902 2727 3216 3981 6478 8750
9173 9351 9889
6th Prize Rs.50/-
0023 0674 2667 4180 6519 7650 8735
0028 0737 2730 4199 6733 7717 8855
0089 0835 2737 4352 6831 7762 8921
0094 0988 2835 4660 6903 7784 9108
0110 1052 3065 4958 7124 7808 9250
0127 1370 3086 5096 7134 7849 9411
0139 1386 3209 5233 7178 7940 9674
0189 1794 3323 5634 7219 8114 9833
0220 2170 3331 5662 7260 8206 9844
0386 2220 3704 5877 7349 8352 9890
0452 2335 3710 5957 7383 8424
0530 2479 3866 6207 7467 8481
0534 2487 3886 6389 7493 8531
0593 2502 3939 6477 7531 8569
0629 2646 4012 6488 7645 8591

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:16/12/22

SWARNALAXMI SERIES Dr No:165
1st Prize Rs.50000/- 379918
2nd Prize Rs.7000/- 35519
3rd Prize Rs.3500/-
13214 24111 46143 57133 57504
68403 79211 79687 81512 92761
4th Prize Rs.200/-
0249 3772 5119 5461 5574 7319 7626
8205 8820 9216
5th Prize Rs.100/-
3797 4899 5340 6062 6768 6800 9237
9487 9489 9544
6th Prize Rs.50/-
0194 1184 2211 4449 5943 7506 8614
0268 1240 2248 4537 6029 7537 8635
0284 1288 2266 4574 6083 7582 8647
0287 1318 2275 4696 6190 7590 8681
0472 1321 2531 4924 6460 7920 8831
0504 1384 2608 5283 6716 7982 9258
0822 1538 2859 5314 6811 8043 9385
0832 1592 3299 5411 6828 8106 9568
0855 1735 3393 5414 6900 8119 9785
0884 1748 3691 5723 7037 8209 9912
0890 1946 3768 5724 7057 8274
1012 1979 3912 5763 7180 8363
1029 2013 4032 5830 7328 8500
1080 2077 4181 5895 7436 8522
1082 2200 4407 5931 7487 8525

DAY - LION SERIES Dr No:24
1st Prize Rs.50000/- 745842
2nd Prize Rs.7000/- 67984
3rd Prize Rs.3500/-
12379 23504 34550 45439 56773
67381 78515 89276 89959 91289
4th Prize Rs.200/-
1693 1946 2486 4451 6195 6376 7864
7893 8419 9106
5th Prize Rs.100/-
0206 0308 1029 1272 2920 3184 4634
4810 5629 8706
6th Prize Rs.50/-
0317 1618 3022 4255 5540 7508 8949
0330 1784 3047 4403 5614 7788 8959
0356 1847 3113 4656 5656 7989 8980
0424 1886 3215 4811 5825 8092 9224
0426 1972 3269 4814 5948 8171 9566
0527 2014 3322 4828 5963 8189 9707
0645 2102 3350 4911 6017 8192 9743
0743 2232 3430 4968 6051 8323 9829
0958 2299 3636 4999 6139 8357 9946
1111 2572 3779 5033 6225 8377 9999
1330 2748 3809 5161 6791 8439
1349 2803 3997 5210 6823 8552
1427 2814 4033 5219 7173 8585
1533 2829 4201 5264 7370 8687
1534 2837 4233 5363 7470 8875

# 'సుప్రీం' బెంచ్‌లకు విరామం

నంగా శుక్రవారం మాత్రమే ఉంటుందని కూడా తెలియజేసారు. టాప్‌కోర్టు జనవరి రెండవ తేదీ పునఃప్రారంభం అవుతుందని ప్రకటించారు. అంతకుముందు కూడా ఇలా కోర్టు వెకేషన్లపై చర్చలు వచ్చాయి. మాజీ చీఫ్‌జస్టిస్ ఎన్‌విరమణ కూడా గతంలో ఈ విషయమై స్పందిస్తూ న్యాయమూర్తులు కేవలం హాలిడేలు ఎంజాయ్‌చేయడంకోసం కాదని ఈ కోర్టు వెకేషన్లు అని వెల్లడించిన సంగతి తెలిసిందే. రాంచిలో గత జులైలో జస్టిస్‌ఎస్‌బి సిన్హా మెమోరియల్ ప్రసంగంలో మాట్లాడుతూ లైఫ్ ఆఫ్ జెడ్జి అన్న అంశంపై రమణ స్పందించి ఈ వ్యాఖ్యలుచేసారు. న్యాయమూర్తులు కొన్ని సందర్భాల్లో నిద్రలేని రాత్రులు కూడా గడుపుతారని, వారి నిర్ణయాలు పునరాలోచనకు ఈ సమయం పడుతుందని అన్నారు. కొంతమందిలో న్యాయమూర్తులు ఎంతో సుఖవంతమైన జీవనం కోసం కోర్టు వెకేషన్‌లలో ఉంటారని వచ్చిన వాదనలు కేవలం అపోహలు మాత్రమేనని ఉదయం పదినుంచి సాయంత్రం నాలుగు గంటలవరకే విధులు ఉన్నాయని వారి శెలవుల్లో వారు ఎంజాయ్‌చేస్తారన్న వ్యాఖ్యలు అపోహలు మాత్రమేనన్నారు. కొన్నిసార్లు వారాంతాల్లోకూడా పనిచేస్తారని, కోర్టు శెలవుల్లోకూడా పనిచేయాల్సి ఉంటుందని, పెండింగ్ తీర్పులను సిబ్బందికి వివరించాల్సిన అవసరం ఉంటుందని, కొన్నిసార్లు ఎలాంటి సుఖసంతోషాలకు కూడా దూరంగా ఉండాల్సి ఉంటుందని ఆనాడు జస్టిస్‌రమణ పేర్కొన్నారు. అదేవిధంగా ఢిల్లీహైకోర్టుమాజీ జడ్జి జస్టిస్ జయంత్‌నాథ్ గత ఏడాది నవంబరులో ఒక అంశంపై మాట్లాడుతూ స్కూళ్ల మాదిరిగా కోర్టులు కూడా వెకేషన్లకు వెళుతుండటం మంచిది కాదని,వారి ప్రాజెక్టు పనులు పూర్తిచేసేందుకు ఈ వెకేషన్లు ఉపకరిస్తాయని, సవ్యదిశలో ఈ అపోహలను తొలగించాలని సూచించారు. దీర్ఘకాలం పెండింగ్‌కేసులతో కోర్టులు సతమతం అవుతున్నాయని, కోర్టుల్లోనే జాప్యం జరుగుతోందని సామాన్య మానవునికి అపోహలున్నాయని, వెకేషన్లవల్లనే జాప్యం అన్న అపోహలు మరింతగా ఉన్నాయని అయితేఖాళీల భర్తీగురించి ఎవ్వరూ మాట్లాడటంలేదన్నారు. జస్టిస్ నాథ్‌మాట్లాడుతూ ప్రజల అపోహలు వాస్తవంకాదన్నారు. అలాగే గురువారం పార్లమెంటులో కేంద్ర మంత్రి రిజిజు మాట్లాడుతూ మొత్తం 1108 మంది న్యాయమూర్తులకుగాను 777 మంది పనిచేస్తున్నారని, 25 హైకోర్టుల్లో వీరంతా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికీ 30శాతం అంటే 331 మంది ఖాళీలను భర్తీచేయాల్సి ఉందని చెప్పారు. 331 ఖాళీల్లో ప్రస్తుతం 147ప్రతిపాదనలు వివిధ హైకోర్టులకు సంబంధించి అందాయని, వాటిని ప్రభుత్వం, సుప్రీంకోర్టు కొల్లిజియం వ్యవస్థలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. హైకోర్టు కొల్లిజియంలనుంచి 184 ఖాళీలకు సంబంధించి ప్రతిపాదనలు రావాల్సి ఉందన్నారు. అంతేకాకుండా రిజిజు మాట్లాడుతూ ఈనెల 9వతేదీవరకూ ప్రభుత్వం రికార్డుస్థాయిలో 165మందిన్యాయమూర్తులను వివిధ హైకోర్టుల్లో నియమించిందని తెలిపారు.

# ఇఒకు ఊరట

లంటూ ముగ్గురు ఉద్యోగులు హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. ఈ కేసు విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి ధర్మాసనం ఉద్యోగులకు అనుకూలంగా తీర్పుచెప్పింది. వారిని కోర్టు తీర్పు గడువులోపు క్రమబద్దీకరించాలని టిటిడి ఇఒకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు అమలుచేయడంలో టిటిడి జాప్యం చేసింది. దీనిపై ఉద్యోగులు మరోసారి కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారంటూ టిటిడి ఇఒ ధర్మారెడ్డికి శిక్ష, జరి మానా విధిస్తూ మూడురోజుల క్రిందట సింగిల్‌జడ్జి తీర్పుచెప్పారు. అయితే అప్పటికే ఈ వ్యవహారంపై టిటిడి తరపున హైకోర్టు డివిజన్‌బెంచ్‌ను ఆశ్ర యించి, అప్పీలు దాఖలు చేశారు. సింగిల్ జడ్జి తీర్పువెలువడిన రోజే కొన్నిగంటల్లోపే డివిజన్ బెంచ్ స్టే విధించింది. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్, సింగిల్ జడ్జి తీర్పుపై తాత్కాలికంగా స్టే విధించింది. ఇదిలా ఉండగా టిటిడిలో కాంట్రాక్టు విధానంలో అన్ని విభాగాల్లో వేలాదిమంది ఉద్యోగులు సేవలందిస్తు న్నారు. నిబంధనల ప్రకారం ఏళ్లతరబడి సేవలం దిస్తున్న వారి విషయంలో టిటిడి వ్యవహరించే విధానం ఏమనేదిపూర్తి వివరాలతో హైకోర్టుకు మరోసారి నివేదిక సమర్పించనున్నారు.

# మే 7న నీట్ పరీక్ష

హించే నగరాలను ప్రకటిస్తారు. అడ్మిట్ కార్డులను జనవరి 3వ వారంలో డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తారు. పరీక్షలను జనవరి 24, 25, 27, 28, 29, 30, 31 తేదిల్లో నిర్వహించనున్నారు. విద్యార్థులకు సంబంధించిన పరీక్షా కేంద్రం, తేది, ఏ షిఫ్ట్ అనేది అడ్మిట్ కార్డులో ఉంటుందని ఎన్‌టీఏ ప్రకటించింది. జెఇఇ మెయిన్-2023ని మొత్తం 13 భాషల్లో నిర్వహించనుంది. జేఈఈ మెయిన్-2023 సెషన్-2ను ఏప్రిల్‌లో 26 నుంచి 29 వరకు నిర్వహించనుంది. సెషన్-1లో పేపర్-1, పేపర్-2కి పరీక్షను నిర్వహించనుండగా.. సెషన్-2లో పేపర్-1కి మాత్రమే పరీక్షను నిర్వహిస్తారు. రెండు సెషన్‌ల అనంతరం అర్హత సాధించిన వారికి జెఇఇ అడ్వాన్స్‌డ్‌ను నిర్వహిస్తారు. మే 7న నిర్వహించనున్న నీట్-2023కి సంబంధించిన నోటిఫికేషన్‌ను త్వరలోనే విడుదల చేసే అవకాశం ఉంది.

# అగ్రశ్రేణికి చేరిన విశాఖ నగరం

(చెన్నై) రాష్ట్రాల మాదిరగా ఆంధ్రప్రదేశ్‌కు కూడా పోర్ట్ సిటీ, ఎమర్జింగ్ గ్లోబల్ సిటీ అయిన విశాఖ పట్నం రాజధాని కావడం నిజంగా ప్రజలకు మేలు చేసే పరిణామమని చెప్పారు.ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంటే టిడిపి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతే ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా తెలుగుదేశం పార్టీ ఎందుకు పారిపోయిందని ప్రశ్నించారు. అధికారంపోతే ఎవరైనా అందుకు కారణాలేమిటో విశ్లేషించుకుంటారని, కాని చంద్రబాబు మాత్రం జనాన్ని తిట్టడంతోనే పొద్దు పుచ్చుతున్నాడని అన్నారు. చంద్రబాబునాయడు ఒకసారి జమిలీ అంటాడు మరోసారి ముందస్తుంటూ ముచ్చటిస్తాడు, ఇంకోసారి రేపే ఎన్నికలంటూ పొంతన లేని వ్యాఖ్యాలు చేస్తున్నాడని చెప్పారు. బాబు తన భవిష్యత్తు తలుచుకుని కుమిలిపోతున్నాడని, ఆయన రాజకీయ భవష్యత్ అంతా అంధకారంగా కనబడుతోందని విజయసాయిరెడ్డి తెలిపారు.

## వార్తాఫలం

**మేషం:** ప్రముఖులతో పరిచయం. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. గృహ యోగం.

**వృషభం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. నూతన వ్యక్తులతో పరిచయం.

**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** అకారణంగా మానసిక ఆందోళనకు లోనవుతారు. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** సామాన్యంగా ఉంటుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కన్య:** అనాథాశ్రమాలకు ఇతోధికంగా సహాయం చేస్తారు. ప్రయాణం లాభిస్తుంది.

**తుల:** ఊహించని సంఘటనలు ఎదురవుతాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**ధనుస్సు:** విద్యార్థులకు శుభ యోగం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**మకరం:** వ్యాపారులకు అనుకోని చోట స్వల్ప నష్ట సూచనలున్నాయి.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**మీనం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు. సంయమనంతో వ్యవహరించండి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.66 కోట్లు

మరణాలు-66.68 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 162

మరణాలు - 0

**తెలంగాణలో**

తాజా కేసులు- 4

మృతులు -0



# తిరుమలలో అన్నమయ్య ఇల్లు, మండపం పునర్ నిర్మించాలి

### అన్నమయ్యకళాక్షేత్రం భారీ ర్యాలీ

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రియభక్తుడు, పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమయ్య నివసించిన ఇంటిని, కొండపై మండపాన్ని టిటిడి పునర్నిర్మించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకరస్వామి డిమాండ్ చేశారు. అన్నమయ్య గృహసాధన సమితి ఆధ్వర్యంలో అన్నమయ్య కళాక్షేత్రం,జైభారత్, చినుకు కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో భక్తులు శుక్రవారం మధ్యాహ్నం తిరుపతి కపిల తీర్థం కూడలి నుంచి అన్నమయ్య కీర్తనలను పాడుకుంటూ భారీగా ర్యాలీగా టిటిడి పరిపాలన భవనం వద్దకు చేరారు. ఇక్కడ అన్నమయ్య ఇంటిసాధన కోసం ఉమ్మడిరాష్ట్రంలో సేకరించిన 11.50లక్షలమంది సంతకాలను టిటిడి జెఇఒ వీరబ్రహ్మంకు అందజేశారు. ఈ సందర్భంగా అన్నమయ్యకళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకరస్వామి మాట్లాడుతూ పదకవితా పితామహుడు ,తొలి వాగ్గేయకారుడుఅన్నమయ్యఇంటిని తిరుమల కొండపై మాస్టర్‌ప్లాన్‌లో 2003 లో కూల్చేశారని, టిటిడి ఘోరమైన అపచారానికి పాల్పడిందని అన్నారు. కోట్లాదిమంది తెలుగుప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆలయాల నిర్మాణం, అభివృద్ధి చేపడుతున్న టిటిడి తిరుమలలో మళ్ళీఅన్నమయ్య ఇంటిని, మండపాన్ని పునర్‌నిర్మించాలని ఈ సందర్భంగా కళాకారులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్యగృహసాధన సమితికమిటీ రాష్ట్రకార్యదర్శి త్రిమూర్తులు, వీరబ్రహ్మేంద్రస్వామి ముని మన వళ్ళు వీరభట్లయ్య, కోవిదా సహోదయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు అనూహ్యారెడ్డి, పిఎన్ మూర్తి, కళాకారులు పాల్గొన్నారు.

# నెల్లూరు కోర్టులో ఫైళ్లు గల్లంతుపై దర్యాప్తు చేపట్టిన చెన్నై సీబీఐ

### సిబిఐ అడిషనల్ ఎస్పీ టి.ఆనంద్ కృష్ణ, సిఐ టి.రాజశేఖర్‌లు నెల్లూరు రాక

**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోర్టులో క్రితం ఫైళ్లు చోరీ జరిగిన వ్యవహారంపై చెన్నై సీబీఐ రంగంలోకి దిగింది. ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కేసు వ్యవహారానికి చెందిన ఫైళ్లు నాలుగో మున్సిపల్‌స్టేట్ కోర్టులో చోరీకి గురయ్యాయి. ఈ కేసుపై అనేక అనుమానాలు ఉన్నాయంటూ జిల్లా జడ్జి యామిని ఏపీ ధర్మస్థానానికి నివేదించింది. దానిపై స్పందించిన ఏపీ హైకోర్టు ధర్మాసనం ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ కేసును చెన్నై సీబీఐ విభాగం దర్యాప్తు చేపట్టింది. శుక్రవారం చెన్నై సీబీఐ అడిషనల్ ఎస్పీ ఆనందకృష్ణ, సీఐ టి.రాజశేఖర్‌లు జిల్లాకు రెండు బృందాలుగా నెల్లూరు నగరానికి చేరుకున్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాల సేకరణ చేపట్టారు. కోర్టులో ఫైల్ చోరీ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే నిందితులను పోలీసులు అరెస్టు చేసిన నేపథ్యంలో ఆ ఫైళ్ల వివరాలను సీబీఐ అధికారులు క్షుణ్ణంగా సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. నెల్లూరు జిల్లా ఎస్పీ అందుబాటలో లేరని తెలిసింది. సీబీఐ అధికారులకు జిల్లా ఎస్పీ విజయరావు అందుబాటులోకి వచ్చిన తరువాత పూర్తి స్థాయిలో వివరాలను సేకరించనున్నారని సమాచారం.

# ఏపి ఎన్జీఓ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్

### రూ.500 నామినేషన్ ఫీజు, జనవరి 31న ఎన్నికలు

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఏపీ ఎన్జీఓ హోంలో 2023 జనవరి 31న ఎన్నికలు జరుగనున్నాయి. అదే రోజున ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తారు. వచ్చే సంవత్సరం జనవరి 18న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరుగుతుంది. రూ.500లు నామినేషన్ ఫీజుగా నిర్ణయించారు. జనవరి 19న తుది జాబితాను ప్రకటిస్తారు.ఏపీలో ఉద్యోగులు పలు కీలకసమస్యలపై ముఖ్యంగా సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.అదే సమయంలో ఉద్యోగులు అతితక్కువ పిట్‌మెంట్‌పై పీఆర్సీ అమలు విషయంలో ప్రస్తుత ఎన్జీవో కార్యవర్గం వ్యవహ రించిన తీరు పట్ల కొంత మంది ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంలో ప్రభుత్వంపై సరైన వత్తిడి చేయలేదని ఆరోపించారు.11వ పీఆర్సీ అంశంలోను ఉద్యోగసంఘం సరిగ్గా వ్యవహరించడం లేదనే అభియోగాన్ని ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్జీవోల సంఘ ఎన్నికలకు ప్రాధాన్యత చోటు చేసుకుంది. అయితే ఎన్జీవోస్ సంఘానికి ఎన్నికలు కేవలం లాంఛనమేనని,ప్రస్తుత కార్యవర్గమే ఏకగ్రీవమవుతుందని పలువురు సీనియర్ ఉద్యోగులు వ్యాఖ్యానిస్తున్నారు.ప్రస్తుత కార్యవర్గం అత్యంత సమర్ధవంతంగా వ్యవహరించిందని, పీఆర్సీ గడువు మీరకుండాసమయస్ఫూర్తితో వ్యవహరించిందని వారంటున్నారు.

# 2023 సంవత్సరానికి అధికారిక సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం 2023లో అమలు చేసే సెలవులను ప్రకటించింది.ఇందులో ప్రభుత్వ కార్యాలయాలకు 23 సాధారణ సెలవులు,22ఐచ్ఛిక(ఓహెచ్)సెలవులున్నాయి.రంజాన్,బక్రీద్,మొహరం,మిలాద్ ఉన్ నబీతో పాటు తిథులను బట్టి వచ్చే హిందు పండుగల్లో మార్పులుంటాయని, వాటిని ముందుగానే పత్రికా ప్రకటన ద్వారా,మెయిల్‌లో ఉత్తర్వుల ద్వారా తెలియజేస్తామని ప్రభుత్వం వెల్లడించింది.ఉగాది, శ్రీరామనవమి, వినాయక చవితి పండగల్లో యథావిధిగా పనిచేస్తాయని తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నతాధికారుల అనుమతితో ఐదు ఐచ్ఛిక సెలవులను పొందేందుకు వీలు కల్పించింది.వచ్చే ఏడాది మూడు సాధారణ సెలవులు,సంక్రాంతి,దుర్గాష్టమి, దీపావళి పండుగలు ఆదివారం వచ్చాయి. ఒక పండుగ రెండవ శనివారం వచ్చింది.ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ప్రకటించిన సెలవుల పట్ల యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.సంప్రదాయక పండుగులైన ఉగాది, శ్రీరామనవమి, వినాయక చవితికి సెలవులు ఇవ్వకపోవడం సరికాదని వ్యాఖ్యానించింది.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎన్జీవోల నాయకుడు బండి శ్రీనివాసరావు

# వైఎస్సార్సీ అధికారిక సమావేశానికి హాజరైన వల్లభనేని, రాపాక

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనకు చెందిన ఏకైక శాసనసభ్యుడు రాపాక వరప్రసాద్, తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఎ వల్లభనేని వంశీలు అధికార పార్టీకి శాసనసభ్యులు,నియోజకవర్గ ఇన్‌చార్జీ,సమన్వయకర్తల సమావేశానికి హాజరయ్యారు.వీరు అధికార పార్టీకి శాసనసభలో మద్దతుగా ప్రకటించారు. రాపాకపై జనసేన పార్టీ అధికారికంగా చర్యలు తీసుకోకున్నా, అతన్ని పట్టించుకోవడం మానేసింది. టీడీపీ వంశీని పార్టీ సస్పెండ్ చేసింది.ఈ క్రమంలో వంశీ, రాపాకలు సీఎం జగన్ నిర్వహించిన వైకాంగ్రెస్ ప్రజాప్రతినిధుల సమావేశానికి హాజరయ్యారు. దీంతో వీరిని వైకాంగ్రెస్‌పార్టీ తమ వారిగా అధికారికంగా గుర్తించినట్లవుతుందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించే దిశలో తమ పార్టీ ఎంఎల్ఏలకు తరచు దశదిశా నిర్దేశనం చేస్తున్నారు. గడప,గడపకు కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని ఆదేశిస్తున్నారు. రాపాక,వల్లభనేని ఇప్పటికే తమ గ్రామాల్లో గడప,గడపకు కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అయితే ఈ ఇద్దరు శాసనసభ్యులకు తమ,తమ నియోజకవర్గాల్లో వర్గపోరు స్పష్టంగా ఉంది. తరచు ఈ పోరు బజారున పడుతుంది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరికీ వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్దిత్వం లభిస్తుందా? అనే సందేహాలు తలెత్తాయి.వంశీ వచ్చే ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గం నుంచి తానే అధికార పార్టీ అభ్యర్ధినని ప్రకటించుకున్న సందర్భాలు ఉన్నాయి. ఆ మేరకు ఆయన నియోజకవర్గంలో స్థానికంగా అధికారపార్టీలోని ఒకవర్గం నుంచి విమర్శలను ఎదుర్కొన్నారు. రాపాకకు రాజోలులో దాదాపు ఇదేపరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో రాపాక, వల్లభనేనిలు వైకాంగ్రెస్ పార్టీ అధికారిక సమావేశానికి హాజరు కావడం విశేషం.

# ఉద్యోగుల జీవితాలను చులకన చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది

### ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల జీవితాలను చులకన చేసే విధంగా వ్యవహరిస్తోందని ఏపీ ఎన్జీవోస్ సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివారావు ఆరోపించారు. దీనికి ప్రభుత్వం భవిష్యత్తులో గట్టి మూల్యం చెల్లించాల్సి వస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి కూలీలకన్నా అత్యంత దారుణంగా మారిందన్నారు.ప్రభుత్వ విధానాల కారణంగా ఉద్యోగులు పాలు, కూరగాయలు,బ్యాంకుల వాళ్ళ దగ్గర కూడా ఉద్యోగులు లోకువగా మారే పరిస్థితులు ప్రభుత్వం కల్పించిందన్నారు.ఇటువంటి దుస్థితి ఎప్పుడు లేదన్నారు.ఉద్యోగులకు బ్యాంకులు రుణాలు కూడా ఇవ్వడం లేదన్నారు. విజయవాడలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలు కేవలం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసమే శ్రమిస్తాయన్నారు.పోరాటాల విషయంలోను ఉద్యోగ సంఘాలు రాజీపడవన్నారు.కొందరంటున్నట్లు ఏ ప్రభుత్వంతోను ఉద్యోగ సంఘాలకు లాలూచీ లేదన్నారు. ఉద్యోగుల ఉద్యమాన్ని ఎప్పుడు నేతలు తాకట్టు పెట్టలేదన్నారు.ఉద్యోగులు నెలంతా పనిచేస్తే 30న జీతం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతన్నారు. ఒక్క నెల జీతం రాకపోతేనే ఇబ్బందులు పడతామన్నారు. అటువంటిది కాంట్రాక్టు,ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాల బకాయిలు పెడితే ఎలా?,ఉద్యోగులకు జీతాలు చెల్లించాకే ఐఏఎస్‌లేకు ఇస్తామని నోటి మాటగా చెప్పిన ప్రభుత్వం ఆ మాటపై నిలడడలేదన్నారు.ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి 62యేళ్ల ఉద్యోగ విరమణ వయసు వర్తింపచేయాలన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగులకు బదిలీ ప్రక్రియను చేపట్టాలన్నారు.జీపీఎఫ్ నిధులను ఉద్యోగులకు ఇవ్వకుండా ప్రభుత్వం వాడకోవడమేంటని ప్రశ్నించారు.వైఎస్సార్ సామాజిక ఫించన్లను ఒకటో తేదీనే ఇస్తున్న ప్రభుత్వం పెన్షనర్లుకు కూడా అదే ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఉద్యోగుల సమస్యల విషయంలో తాము చూస్తు ఊరుకునేది లేదన్నారు. సంక్షేమపథకాలు అమలుచేస్తున్న ఉద్యోగులను సంక్షోభంలోకి నెడుతున్నాం న్నారు.ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంపై ప్రత్యక్ష కార్యచరణ చేపడతామన్నారు. విద్యాసాగర్ సహా పలువురు ఎన్జీవోస్ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వేదవిజ్ఞానాన్ని మరింత వ్యాప్తి చేయాలి

### వేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో వక్తలు



**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకొండపై ధర్మగిరిలో ఉన్న వేద విజ్ఞానపీఠం దక్షిణ భారతదేశంలోనే అతి పు రాతన వేద శిక్షణ సంస్థఅని, ఇక్కడ పట్టభద్రులైన వేదవిద్యార్థులు వేదవిద్యను మరింత అభివృద్ధి చేసి, వేదవిజ్ఞానాన్ని వ్యాప్తిచేయాలని కోరారు. భవిష్యత్ తరాల కోసం వేదవిజ్ఞానాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్తున్న టిటిడి యాజమాన్యాన్ని అభినందిం చారు. తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం స్నాతకోత్స వం శుక్రవారం ఉదయం వేడుకగా జరిగింది. ఈ వేదవిజ్ఞానపాఠశాలలో వేదవిద్యనభ్యసించి, నేడు తిరుమల ఆలయంలో స్వామివారి కైంకర్యాలు నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్న పెద్దజీ యంగారు, చిన్నజీయంగారు ముఖ్యఅతిథులుగా పాల్గొని వేదవిద్యార్థులకు అనుగ్ర హభాషణం చేశారు. టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొని పట్టభద్రులైన 2019-20, 2020-21 సంవత్సరాలకు సంబంధించిన 113మంది వేదవిద్యార్థులకు సర్టిఫికెట్లతోబాటు వెండి డాలర్లు ప్రదానం చేశారు. తిరుమల ధర్మగిరిలో 138ఏళ్ళ చరిత్ర కలిగిన వేదవిజ్ఞానపీఠం 128వ స్నాతకోత్స వం జియ్యంగార్ల సమక్షంలో జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని, టిటిడి విద్యాశాఖాధికారి భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు, వైదిక విభాగాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదవులకు రెండేళ్లు.. నాయకులకు కన్నీళ్లు



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, డిసెంబరు 16 ప్రభాతవార్త బ్యూరో:** ఎలాంటి ఫలితాలివ్వని బిసి కార్పొరేషన్ల ఏర్పాటు ద్వారా జగన్‌రెడ్డి చేసిన మోసానికి రెండేళ్ల గడువు ముగిసిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు దుయ్యబట్టారు. ఆయన శుక్రవారం అనంతపురంలో విలేకర్లతో మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల వారిని ఉద్ధరించేందుకని నమ్మించిన 56 బిసి కార్పొరేషన్ల పాలకవర్గాల పదవీ కాలం ముగిసిందని, వాటి వల్ల ఒకరికి కూడా మేలు కలగలేదని పేర్కొన్నారు. వైసీపీకి పని చేసిన 56 మంది ఛైర్మన్లుగా, మరో 672 మంది డైరెక్టర్లుగా పదవులు పొందినా అవి అలంకార ప్రాయంగా మిగిలాయన్నారు. పది మందికి సాయం చేయలేని సదరు పదవులు పోయినందుకు చాలా మంది ఈ రోజు సంతోషపడి ఉంటారన్నారు. ఛైర్మన్లుగా ఎంపికైన వారు తొలినాళ్లలో తమతమ సామాజిక వర్గాలకు ఎంతో సాయపడతామని భావించారన్నారు. రెండేళ్ల తరువాత వెనక్కి తిరిగి చూసుకుంటే మునుపటి గౌరవం కూడా వారికిప్పుడు ఆయా సామాజిక వర్గాల్లో లభించడంలేదన్నారు. ఎందుకూ కొరగాని పదవులిచ్చి జగన్‌రెడ్డి సొంతపార్టీ నాయకులనే అవమానాలకు, మానసిక క్షోభకు గురిచేశారని విమర్శించారు. తెలుగు దేశం పాలనలో 4.40లక్షలమంది బిసిలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించిన బిసి కార్పొరేషన్లను జగన్‌రెడ్డి పూర్తినిర్వీర్యంగా మార్చికోటిమంది బిసిలకు నమ్మకద్రోహం చేశారన్నారు. ఆదరణ ద్వారా ఆధునికపనిముట్లు అందుకునేఎందరో బిసిలు తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయాన్ని పొందే అవకాశాన్ని జగన్‌రెడ్డి పోగొట్టాడన్నారు. ఇలాంటి అన్ని అంశాల్లో బిసిలను మోసగించిన జగన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో బుద్ది చెప్పేందుకు బిసిలందరూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# కళా భరితం- యువజనోత్సవ సంబరం




విభిన్న రూపాలతో ప్రదర్శనలిస్తున్న విద్యార్థులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబరు16, ప్రభాతవార్త:** యూనివర్సిటీ వేదికగా జరుగుతున్న యువజనోత్సవాల్లో యువత ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. జానపద కళలు ఉట్టిపడేలా చేసిన గిరిజన నృత్యాలు ఆలోచింప చేశాయి. రెండవ రోజు యువజనోత్సవాలు నేత్రోత్సవంగా జరిగాయి. వికసనమే తప్ప ముకుళనం ఎరుగని విద్యా కేంద్రంగా విశ్వాస ఎగురవేసిన మేధో చైతన్య బావుటాగా ఏఎన్‌యు ఖ్యాతి మరోసారి ఈ యువజనోత్సవాలతో విఖ్యాతి గాంచినది. విద్యార్థుల సాహిత్య, నృత్య, నాటక రంగాల ప్రదర్శనల్లో చూపిన చాతుర్యం వీక్షకులను ఆనందపరవశుల్ని చేసింది. మనిషి జీవితాన అతన సమగ్ర వికాసానికి దోమదపడే విద్య ప్రాధాన్యత తెలియజెప్పే ప్రదర్శన విలువలతో సాగి అందరి మెప్పును పొందింది. ప్రభుత్వ, అభ్యుదయ, సంక్షేమ పథకాలను ఎలా వినియోగించుకుని లబ్ధిపొందాలో అవగాహన కలిగించేలా విద్యార్థులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ దేశ సంస్కృతిని, సాంప్రదాయాన్ని నిలబెట్టడంలో నేటి యువత తక్కువ కాదని ఇచ్చిన సందేశం ఆదర్శంగా నిలిచింది. సంక్రాంతి వంటి పండుగల వేళ తెలుగు లోగిళ్ళ వాతావర్ణాన్ని, కళ్ళకు కట్టినట్లు చూపుతూ వాటిని సంరక్షించుకోవల్సిన బాధ్యతను గుర్తు చేస్తు సాగిన ప్రదర్శన ఆద్యంతం రసవత్తరంగా సాగింది. రెండవ రోజు ప్రదర్శనలను వైస్-ఛాన్సలర్ ఆచార్య పట్టేటి రాజశేఖర్, రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, యువజనోత్సవాల కో ఆర్డినేటర్ ఆచార్య కె.సునీత, ఇరత కమిటీల కన్వీనర్లు, సభ్యులు పర్యవేక్షించారు. కాగా, శనివారంతో యువజనోత్సవాలు ముగియనున్నాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన సర్వీసుల శాఖా మంత్రి ఆర్.కె.రోజా, బర్నింగ్ స్టార్‌గా ఎదిగిన వర్ధమాన హీరో సంపూర్ణేష్‌బాబులు రానున్నారని వీసి తెలిపారు.

# డబ్లింగ్ రైలు మార్గం పనులతో వాస్కో వెళ్లే రైళ్లు హుబ్లీ వరకే..!

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 16 ప్రభాతవార్త:** హౌరా-వాస్కోడిగామా-హౌరా ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలురైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నైరుతి రైల్వే, హుబ్లీ డివిజన్ పరిధిలోని, క్యాజల్ రాక్-వాస్కోడిగామా సెక్షన్‌లో డబ్లింగ్ రైలు మార్గం పనులు తుదివరకు చేరుకున్నాయి. దీంతో ఈ మార్గంలో తిరిగే నెంబర్ 18047 పెద్ద అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 02, 03, 05, 07, 09, 10, 12, 14, 16, 17 షాలిమార్ నుంచి వాస్కోడి గామాకు బయల్దేరే నెంబర్ 1807 పెద్ద అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతోపాటు, వాస్కోడి గామా నుంచి షాలిమార్ వెళ్లే నెంబర్ 18048 పెద్ద అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జనవరి 05, 06, 08, 10, 12, 13, 15, 17, 19, 20 తేదీల్లో హుబ్లీ-వాస్కోడి గామా-హుబ్లీల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దీంతో రైల్వే శాఖ ప్రకటించినర ఈ నిర్ణీతతేదీల్లో షాలిమార్-వాస్కోడిగామా-షాలిమార్‌ల మధ్య తిరిగే నెంబర్ 1804/48పెద్ద అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు జనవరి నెలలోని ఈతేదీల్లో షాలిమార్-హుబ్లీల మధ్య మాత్రమే రాకపోకలు సాగిస్తాయన్నారు.



డిఆర్‌ఎంకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

# అనంతపురం, ధర్మవరం రైల్వే స్టేషన్లలో లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేయండి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ డిఆర్‌ఎంకు వినతి

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 16 ప్రభాతవార్త:** అనంతపురం, ధర్మవరం రైల్వే స్టేషన్లలో లిఫ్టులు ఎస్కలేటర్లు ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం గుంతకల్లు డిఆర్ఎం కార్యాలయంలో డి.జగదీష్ డిఆర్ఎం వెంకటరమణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా అనంతపురం, ధర్మవరం స్టేషన్లలో ప్రయాణించే ప్రయాణికులకు ప్లాట్ ఫారం నుంచి మరో ప్లాట్‌ఫాంలోకి వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారిందని దక్షిణ మధ్య రైల్వే డిఆర్ఎం ప్రయాణికుల సమస్యను గ్రహించి లిఫ్టులు, ఎక్సలేటర్లు తక్షణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గుంతకల్లు రైల్వే స్టేషన్లలో ఒక్కొక్క ప్లాట్‌ఫారంలో ఒక్కొక్క లిఫ్ట్ ఉందని ప్రయాణికులకు ప్రతి ప్లాట్‌ఫాంలో ఎస్కలేటర్ అవసరం ఉందన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, తల్లులు, వృద్దులు, అనేక మంది ఇబ్బందులు పడుతూన్నరని అన్నారు. రాత్రి వేళల్లో ఎస్కలేటర్లు లిఫ్టులు పనిచేయడం లేదన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని ప్లాట్‌ఫారం నుంచి లిఫ్టులు ఎస్కలేటర్లు 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలని డిఆర్‌ఎంను కోరారు. కరోనా సమయంలో గుంతకల్లు స్టేషన్ నుంచి వచ్చిపోయే రైళ్లను కొన్ని రద్దు చేశారని వాటిని మరల పునరుద్ధరించాలని కోరారు. వాటిలో యశ్వంతపూర్ నుంచి విజయవాడకు, అదే విధంగా కొల్లాపూర్ నుంచి సికింద్రాబాద్, అదే విధంగా యశ్వంతపూర్ నుంచి గుంతకల్లు మీదుగా టాటా నగర్, అదే విధంగా ట్రైన్ నెంబర్ 22157 మెయిల్ ట్రైన్ మధ్యాహ్నం కాకుండా సాయంత్రానికి టైం మార్పు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సిపిఐ పట్టణ కార్దయర్శి గోపినాథ్, సిపిఐ మండల కార్యదర్శి రాముురాయల్, సిపిఐ నాయకులు దేవేంద్ర, మల్లయ్య, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# గోవిందనామస్మరణలతో మార్మోగిన రామనగర జిల్లా స్టేడియం

# కన్నులపండువగా వెంకన్న కల్యాణం

**తిరుమల, డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక బెంగుళూరు నగరంలోని రామనగర జిల్లా స్టేడియం శుక్రవారం సాయంత్రం గోవింద నామస్మరణలతో, విద్యుత్‌దీపాల వెలుగుల్లో దేదీప్యంగా ప్రతిధ్వనించింది. భక్తుల కళ్ళుమిరుమిట్లు గొల్పేలా శోభాయమానంగా వేదిక నిర్మాణం చేపట్టిన టిటిడి అందుకు తగ్గట్లు నిర్వాహకులు పుష్పాలంకరణలకు సహకరించారు. దీంతో శుక్రవారం సాయంత్రం గార్డెన్‌సిటీ బెంగుళూరు రామనగర స్టేడియం వేలాదిమంది భక్తులకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారి కల్యాణానికి వేదికగా మారింది. కల్యాణోత్సవం నిర్వాహకులు మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, ఆయన సతీమణి ,ఎమ్మెల్యే అనితకుమారస్వామి దంపతులు వేలాదిమంది భక్తులకు వెంకన్న కల్యాణం వీక్షించే భాగ్యం కల్పించారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డిల సూచనల మేరకు టిటిడి జెఇఒ సదాభార్గవి పర్యవేక్షణలో జరిగిన కల్యాణోత్సవ ఘట్టంలో తొలుత శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప ఉత్సవర్లనుకల్యాణవేదిక వద్దకు తీసుకవచ్చారు.

తిరుమల ఆలయంలో నిర్వహించే తరహాలోనే వేదోక్తంగా అర్చకులు అమ్మవార్లకు మాంగళ్యధారణతో అత్యంత వైభవంగా కల్యాణం జరిపించారు. అన్నమాచార్య కళాకారులు వీనులవిందుగా స్వామివారి అమ్మవార్లపై కీర్తనలు ఆలపించారు. వేలాదిమంది భక్తుల గోవిందనామస్మరణలతో ఆవరణ మార్మోగింది. కల్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణశేషాచల దీక్షితులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, హెచ్‌డిపిపి ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, విజిఒ గిరిధర్, కల్యాణం ప్రాజెక్టు ఎఇఒ శ్రీరాములు భక్తులు, రామనగర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ధనుర్మాసం ఘడియలు ఆరంభం!

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** దేవతలకు పవిత్రమైన ,అత్యంత ముఖ్యమైన ధనుర్మాసం ఘడియలు శుక్రవారం సాయంత్రం 6.12గంటలకు ఆరం భమయ్యాయి. 2023 జనవరి 14వతేదీ వరకు ఈ ధనుర్మాసం కొనసాగుతుంది. ఈసందర్భంగా శనివారం వేకువజామున దేవదేవుడు శ్రీవేంక టేశ్వర స్వామి ఆలయంలో సుప్రభాతసేవ బదులు గోదాదేవి తిరుప్పావై ప్రవ చనాలు పఠించి గోవిందుని ఆలయ అర్చకులు, పరిచారకులు మేల్కొలిపారు. జనవరి14వరకు రోజుకో తిరుప్పావై ప్రవచనంతోనే వెంకన్నను మేల్కొ లుపుతారు. నెలరోజులు పాటు రోజుకో పాశురం వంతున 30 రోజులు పాటు ఈ పాశురాలు ఏకాంతంగా పఠిస్తూ మేల్కొలుపుతారు. 12మంది ఆళ్వారులలో ఆండాళ్ (గోదాదేవి) ఒకరు. ఏడాదిలో తిరుమల ఆలయంలో నెలరోజులు తప్ప మిగిలిన

### తెల్లవారుజామున తిరుప్పావైతో గోవిందుని మేల్కొలుపు

రోజుల్లోప్రతిరోజూ బ్రహ్మీముహూర్తంలో తెల్లవారుజామున 2.30గంటల నుంచి 3గంటల మధ్యలో శ్రీనివాసుడికి జయవిజయుల అనుజ్ఞతో 'కౌసల్యా సుప్రజా రామా పూర్వా సంధ్యా ప్రవర్తితే'అంటూ సుప్రభాతసేవ జరుగుతుంది. పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతులు సూర్యోదయానికి ఒకటిన్నర గంటముందుగా నిద్రలేచి బ్రహ్మముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్ధిస్తారు.ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ధనుర్మాసంలో వెంకన్న ఆలయంలో తిరుప్పావై ప్రవచనాల సమ యంలో భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత సేవ నిర్వహిస్తారు.



ఎంఇపిజడ్ ప్రతినిధులతో శ్రీసిటి ఎండి రవీంద్ర సన్నారెడ్డి

# శ్రీసిటీని సందర్శించిన మద్రాస్ ఎగుమతి ప్రతినిధుల బృందం

**తడ, డిసెంబరు 16 ప్రభాతవార్త:** మద్రాస్ ఎగుమతి విధాన మండలికి చెందిన 40 మంది అధికారుల బృందం శుక్రవారం తడకు సమీపంలోని శ్రీసిటీ పారిశ్రామికవాడను సందర్శించింది. మద్రాస్ ఎక్స్‌పోర్ట్ ప్రాసెసింగ్ జోన్‌కు చెందిన ఈ బృందం డెవలప్‌మెంట్ కమిషనర్ డాక్టర్ ఎంకె షణ్ముగసుందరం ఆధ్వర్యంలో ఈ పర్యటన చేశారు. శ్రీసిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి వీరికి సాదర స్వాగతం పలికి శ్రీసిటీలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా షణ్ముగసుందరం మాట్లాడుతూ మెగా ఇండస్ట్రియల్ పార్కులో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణం చాలా బాగుందని పేర్కొన్నారు. దేశంలో పారిశ్రామిక అభివృద్ధికి ఇటువంటి వాడలు చక్కటి ఉదాహరణగా చెప్పారు. శ్రీసిటీ విస్తరణ కార్యకలాపాలను వీక్షించి ప్రతినిధులంతా ఈ అభివృద్ధిపై దృష్టి సారించడం కాకుండా తమకున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. శ్రీసిటీ సెజ్ అధికారులు మధుబాబు, సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు. వెర్మిరిన్, ఆస్టోస్టిక్ స్టీల్స్, ఎవర్టన్, ఎన్‌జిసి ట్రాన్స్‌మిషన్ పరిశ్రమలను ఈ బృందం సభ్యులు సందర్శించారు.

# నేటి నుంచి ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల జాతీయ క్రీడలు

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఈ నెల17నుంచి 22వ తేదీవరకు ఏకలవ్యఆదర్శ గురుకులపాఠశాలల జాతీయక్రీడలు జరుగుతాయి. విలువిద్య, క్రీడలు, బ్యాడ్మింటిన్, బాక్సింగ్, చదరంగం, జిమ్నాస్టిక్స్, జ్యూడో, షూటింగ్, ఈత, టెబుల్ టెన్నిస్,టెన్నిస్,టైక్వాండో, రెజ్లింగ్,యోగా,కబడ్డీ, హాకీ, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్, ఖో,ఖో, వాలీబాల్ తదితర పోటీలు ఉంటాయి.వివిధ రాష్ట్రాలకు చెందిన ఆదివాసి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారు. ఆయా ఆటలు,క్రీడలు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, ఆంధ్ర లయోలా కళా శాల, ఆచార్యనాగార్జున విశ్వవిద్యాల యంలో జరుగుతాయి.ఈ క్రీడలను ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఏపీ సీఎం జగన్, కేంద్ర గిరిజన వ్యవహారాల మం త్రి రేణుకా సింగ్, ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, విద్యామంత్రి బొత్స సత్య నారాయణ, క్రీడా మంత్రి ఆర్‌కె రోజా పాల్గొంటారు.

# లడ్డూకౌంటర్లలో డిప్యుటేషన్ సిబ్బంది సేవలు పొడిగింపు

### నెలాఖరువరకు వీరితోనే లడ్డూల విక్రయాలు

**తిరుమల,డిసెంబర్ 16ప్రభా తవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వ రస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్ర సాదం విక్రయాలకు టిటిడి డిప్యూటేషన్ ఉద్యోగులు సేవలందిస్తున్నారు. సుమారు 60మంది ఉద్యోగులను డిసెంబర్ మొదటి వారంనుంచి డిప్యూటేషన్‌పై తిరుపతి నుంచి తిరుమల లడ్డూవితరణశాలలో నియమించిన విషయం విదితమే.

**FORM -15**
**[Pursuant to Section 13(3) of LLP Act, 2008 and Rule 17 of LLP Rules, 2009]**
Advertisement to be published in the newspaper for change of registered office of the LLP from one state to another
**Before the Central Government**
**Andhra Pradesh**
In the matter of the Section 13(3) of LLP Act, 2008 and Rule 17 of LLP Rules, 2009
AND
In the matter of Provenio Astral International LLP having its registered office at D.No:11-3-7/1, Plot No: HIG:4, Block No:43, Covered By T.S.No.1027, Waltair Uplands, Siripuram, Visakhapatnam 530003, Andhra Pradesh, Petitioner
Notice is hereby given to the General Public that the LLP proposes to make application to the Central Government under section 13 of the LLP Act, 2008 seeking confirmation for consent of partners of the LLP in terms of a resolution passed at the Partners Meeting held on 18th Day of October, 2022 to enable the LLP to change its Registered office from "State of Andhra Pradesh" to "State of Telangana".
Any person whose interest is likely to be affected by the proposed change of the registered office of the LLP may deliver either on MCA portal (www.mca.gov.in) by filling investor complaint form or cause to be delivered or send by registered post of his/her objections supported by an affidavit stating the nature of his/her interest and grounds of opposition to the Registrar of Companies at the Address: 29-7-33, First Floor, Vishnuvardhanarao Street, Suryaraopet, Vijayawada -520002, Andhra Pradesh, India within Fourteen days from the date of publication of this notice with a copy of the applicant LLP at its registered office at the address mentioned below:
D.No:11-3-7/1, Plot No: HIG:4, Block No:43, Covered By T.S.No.1027, Waltair Uplands, Siripuram, Visakhapatnam 530003, A.P., India.
For and on behalf of the Applicant
Sd/- **Narenderreddy Kethireddy**
(Designated Partner) DPIN: 00051517

17-12Pg4:Layout 1 12/17/22 1:10 AM Page 1



వార్త

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.

-లాస్కీ

# ఆగని ఆత్మహత్యలు

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనేది పాతకాలపు నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమి పైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమించే దురదృష్టపు రోజులు దాపురించాయి. దేశంలో అన్నదాతల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనేఉంది. మొన్న బుధవారం తెలంగాణాలోని నాగర్‌కర్నూల్ జిల్లాలో ఒకరు కుమురం భీమ్ జిల్లాలో ఒకరు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఒకరు అన్నదాతలు ఆత్మహత్య చేసుకొన్నారు. ఈరోజు, ఆరోజు అనికాదు ప్రతిరోజూ ఎక్కడో ఒకదగ్గర రైతులు పిట్టల్లా రాలిపోతున్నారు. మొన్నపొగాకు రైతులు, నిన్నపత్తి రైతులు, మిర్చి రైతులు, చివరకు వరి రైతులు ఒకరేమిటి అందరి పరిస్థితి అలానేఉంది. రైతుల సంక్షేమమే ధ్యేయమని, వారి అభ్యున్నతే తమ లక్ష్యమని పాలకులు ఎంత గట్టిగా చెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో రైతులు కష్టాలఊబిలో కూరుకు పోతున్నారు. ఒకపక్క ప్రకృతి బీభత్సాలు, మరొకపక్క తోటిమానవుడు చేస్తున్న దోపిడీలతో రైతులు రోజురోజుకు కృంగిపోతున్నారు. పంట సాగులో పడుతున్న కష్టాల గురించి పండిన పంటలు అమ్ముకోవడంలో కూడా రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. అనేక ఆటుపోట్లను తట్టుకొని ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని, ఉత్పత్తులను ఇంటికి తెచ్చుకొని ఊపిరిపీల్చుకునే రైతులు అవి అమ్ముకోవడంలోనేకాదు డబ్బులు చేతికివచ్చేవరకు ఎన్నెన్ని మోసాలకు గురవుతున్నారో పరిశీలిస్తే ఆవేదనకలుగుతుంది. వాణిజ్య పంటల సాగు ఒక జూదంలా తయారైంది. ఎప్పుడు ఏమవుతుందో, ధరలు ఎందుకు పెరుగుతాయో, ఎందుకు తగ్గుతాయో అర్థం కాకుండాపోతున్నది. రైతుల దగ్గర పంటలు ఉన్నప్పుడు ధరలు అడుగంటిపోతున్నాయి. వారు పూర్తిగా అమ్ముకున్న తర్వాత ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ మాయాజాలంలో రైతులు ఇటు వినియోగదారులు భారీగా నష్టపోతున్నారు. పాలకులు ఎన్ని మాటలు చెప్తున్నావారిలో విశ్వాసం కలిగించలేకపోతున్నారు. ఏదో ఒకసమస్య అయితే పోరాడవచ్చు, తట్టుకోవచ్చు భరించవచ్చు. కానీ విత్తేదగ్గర నుండి పంటలు అమ్మిచేతికి వచ్చేవరకు అన్నీ సమస్యలే. ప్రకృతి సృష్టించే బీభత్సం కొంతమేరకు తట్టుకోగలరు. కానీ తోటిమానవుడు చేస్తున్న మోసాన్ని భరించలేకపోతున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు వేస్తే పంటలు పండే సమయంలో బయటపడుతుంది. పెట్టుబడి అంతాపెట్టి, చేయాల్సిన శ్రమంతా చేసి పంట చేతికి వస్తున్న దశలో నాసిరకం అని బయటపడడంతో రైతులు కుప్పకూలిపోతున్నారు. ఈదశలో ఏంచేయాలో తోచకఅప్పుల వాళ్లముందు ఆత్మాభిమానం చంపుకొని తలవంచుకొని జీవనం సాగించలేక మరోదారి కానరాక నిస్సహాయంగా ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతున్నారు. ఈసారి ఖరీఫ్‌లో వర్షాలు అవసరానికి మించి కురవడంతో మెట్టపంటలపై ఆశ వదులుకున్న రైతులు వరిపంటను భారీగానే సాగుచేశారు. చేతికి అందుతున్న ఈ తరుణంలో మాండౌస్ తుఫాన్ రూపంలో ప్రకృతి చేసిన బీభత్సంలో తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల పంటలుదెబ్బతిన్నాయి. కల్లాల్లో ఉన్న వరిధాన్యం తడిచి ముద్దయింది. వారాల తరబడి పొలాల్లోనే ధాన్యం కుప్పలవద్ద పడిగాపులు కాస్తున్నారు. మహదేవపూర్‌మండలం సూరారంకు చెందిన బానయ్య అనే రైతు 15రోజుల క్రితం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చారు. కొనుగోలు చేపట్టకపోవడం ఇటీవల కురిసిన వర్షాలతో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. మనస్తాపం చెందిన ఆ రైతు బుధవారం రాత్రి కొనుగోలు కేంద్రలోనే పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకొన్నాడు. ఇక కౌలు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగాఉంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు సంబంధించి వాతావరణ పరిస్థితులు అంత అనుకూలంగాలేవు. అయితే అనావృష్టి, లేకుంటే అతివృష్టి అన్నట్లుగా ప్రకృతి రైతుపై పగబట్టినట్లుగా వ్యవహరిస్తున్నది. ఇక వాణిజ్యపంటల విషయం పరిశీలిస్తే విత్తనం నాటినప్పటి నుండి పంట చేతికి వచ్చేవరకు భవిష్యత్ మీదనే భారం వేసిగుండెలు అరచేతిలో పెట్టుకొని కాలం గడపాల్సి వస్తున్నది. చీడపీడలు ఆశిస్తే రైతుల ఆశలు ఆరంభంలోనే అడుగంటిపోతున్నాయి. నకిలీ, నాసిరకం మందులు, విత్తనాలు వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నాయి. అన్ని బాగుండి కాలం కలిసివచ్చి పంటచేతికి అంది, మార్కెట్‌కు తీసుకువెళ్లితే తూకంలో మోసం, ధరల్లో దగా ఒకటేమిటి ఎవరికి వీలైతే వారు రైతులను దోచుకుంటున్నారు. రైతులకు ఏమీ మిగలడంలేదు. 'చారాణ రాబడికి భారాణ' ఖర్చుఅన్నట్లుగా తయారైంది రైతుల పరిస్థితి. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల్లో తొంభైశాతానికిపైగా వాణిజ్య పంటలు వేసి దగా పడినవారేనని అందరికి తెలిసిందే. ఇక సంప్రదాయికంగా ఏనాటినుంచో వస్తున్న జొన్న, పెసర, లాంటిపంటలకు ధరలేకపోగా ఉత్పత్తి కూడా అంతంత మాత్రంగానే ఉండడంతోఆవైపు రైతులు మొగ్గు చూపడంలేదు. ఇక మిగిలింది వరి. వరి సాగు రైతులు కూడా అష్టకష్టాలుపడుతున్నారు. పెరిగిన కూలీల రేట్లు, అందుకోలేని ఎరువుల ధరలు ఒకటేమిటి పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. గిట్టుబాటు ధర లభించడం లేదు. అయినా మరోమార్గం లేక నష్టాల ఊబిలో రోజు రోజుకు దిగబడుతూ తమకు తెలిసిన ఏకైక జీవన విధానం వ్యవసాయంలోనే కొనసాగుతున్నారు. నిజమైన భారతదేశం గ్రామాల్లోనే ఉన్నదని గ్రామస్వరాజ్యం సాధించిన రోజే స్వాతంత్ర్యఫలాలు అందినట్లు మహాత్మాగాంధీ చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారం అన్న వాస్తవాన్ని గ్రహించి నూతన ఆర్థిక విధానాలకు రూపకల్పన చేస్తేనే నిజమైన ఆర్థికాభివృద్ధిని చూడగలుగుతాం. ఈ అన్నదాతల ఆత్మహత్యలకు కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టించగలుగుతాం.

యాచన వల్ల మానవుడు అల్పుడవుతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసి వచ్చింది.



రామకృష్ణ పరమహంస

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.



జాన్ కెనడీ

## ప్రజావాక్కు

### హద్దులు దాటరాదు

చైనా తన హద్దు దాటింది. భారత్‌లో రాజకీయాలు కూడా హద్దు దాటుతున్నాయి. సరిహద్దుప్రాంతంలో చైనా అతిక్రమణలు తరచుగా జరగడం ఒక గంభీరమైన విషయం. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైనఅంశం. ఆ అంశంపై దేశమంతాఒకే గళంగా ఉండాలి. అయితే అదే అంశంపై చర్చించడానికి పార్లమెంట్‌లో ఏకాభిప్రాయం కొరవడడం బాధాకరం. చైనా, భారత్ సరిహద్దులో తవాంగ్ ప్రాంతంలో వందలాది ఆ దేశపు సైనికులు నిబంధనల్ని అతిక్రమించిన భారత్ భూభాగంలోకి చొచ్చుకురాగా, ఘర్షణ నెలకొంది. ఇరువైపులా పదుల సంఖ్యలో గాయపడ్డారు. 2020లో గల్వాన్‌లో ఇదే తరహా ఘటనలో సైనికులు మరణించారు. ఈసారి అంతవరకూ వెళ్లకుండానే సమస్య పరిష్కరించబడడం సైనిక, దౌత్యవిజయం. ఈ విషయాన్ని రక్షణశాఖామంత్రి దేశానికి తెలియబర్చారు. అయితే పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున చర్చజరిగితే బాగుండేది. చర్చజరిగే వాతావరణం అధికారపక్షం కల్పించలేదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### అంతా మన మంచికే

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాలా మంది పార్టీని వీడిపోయారు. వీరిలో కొంతమంది కూడా ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్‌కి అత్యంత సన్నిహితంగా మసలినవారు. ఆయనకి వీరాభిమానులు. ఆయనే ప్రచారం చేయడం వల్ల గెలిచిన వారు, ఆయన ఇచ్చినపదవులను అనుభవించినవారు, ఇప్పుడు బిజెపి, టిఆర్ఎస్ పార్టీలలో చేరి ఆపార్టీ నాయకులకి గొడుగులుపడుతున్నారు. వారికి భజనబృందంలా తయారయ్యారు. అయితే తెలుగు రాష్ట్రాలలోనే కాదు ఉత్తరాది రాష్ట్రాలలోను ఇలానే కాంగ్రెస్ సీనియర్లు పార్టీని వీడిపోతున్నారు. అయితే పార్టీని వీడిపోతున్న ఈ నాయకులకు ఏమాత్రం జనాకర్షణ లేదు. సొంతంగా గెలిచేసత్తా అంతకన్నాలేదు. ఇలాంటి వారు పార్టీని వీడిపోవడమే మంచిది. సమర్థులు, నిజాయితీపరులు వారి స్థానంలోకి వచ్చే అవకాశం కలుగుతుంది.

-బి.పెంటయ్య, హైదరాబాద్

### నాణ్యత లోపించిన గోరుముద్దలు!

జగనన్న గోరుముద్దలు తిన్న పాఠశాల విద్యార్థులు అస్పత్రుల పాలవుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో చోటు చేసుకుంటున్నాయి. నిర్వాహకులకుబిల్లులు చెల్లించకపోవడంతో వారునాసిరకం పదార్థాలతో మమ అనిపిస్తున్నారు. వండి వడ్డించే వారికి వేతనాలు కూడా సరిగా ఇవ్వడం లేదు. పాలకులు వాస్తవ పరిస్థితిని గుర్తించి గోరుముద్దలు కాస్త నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

-వి. శశిధర్, విశాఖపట్నం

### మానవీయకోణం ఎక్కడ?

పనిఒత్తిడి, అధికారుల వేధింపులు, జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. పోలీసు శాఖతోసహా వివిధ ప్రభుత్వ శాఖల్లో సంవత్సరాల తరబడి ఖాళీలు భర్తీ చేయకపోవడంతో ఉన్న సిబ్బందిపై పనిభారం పెరిగిపోయింది. వీటికితోడు మంత్రుల వ్యంగ్య వ్యాఖ్యలు కూడా ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. చర్చలకు పిలవడం, ఆపైన అవసరమైతే కాళ్లు పట్టుకోవాలని బెదిరింపుధోరణితో మంత్రులు మాట్లాడడం ఉద్యోగులపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. ఉద్యోగ సంఘాల నేతల్లోకూడా చిత్తశుద్ధి, నిజాయితీ కొరవడటంపరిస్థితిని మరింత జటిలం చేసింది. ఇప్పటికైనా ప్రభుత్వం వివిధ శాఖల్లో ఖాళీలను పూర్తి స్థాయిలో యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### సలహాదారు వివరణ ఎలా ఇస్తారు?

సాంకేతిక సమస్యల వలన ఉద్యోగులకు జీతాలు ఆలస్యం అవుతున్నాయని రాష్ట్ర ఆర్థిక మంత్రి పత్రికల వారికి చెప్పారు. ఆ తర్వాతప్రభుత్వ సలహాదారు సజ్జలశాశ్వత, ఒప్పంద ఉద్యోగుల జీతాలు కూడా ఒకేసారి చెల్లించే విధానం వలన ఆలస్యం అవుతున్నాయనిపొంతనలేని వివరణఇచ్చారు. గతంలో ఒప్పంద ఉద్యోగుల వేతనాలే ఆలస్యంగా అందేవి. ఇప్పుడు అందరికీ ఆలస్యం చేస్తున్నారు. అదీ దఫాలుగా ఇవ్వడం జరు గుతుంది. అంటే స్థూలంగా అందరికీ ఆలస్యంగానే ఇస్తున్నారు. మంత్రి బుగ్గన చెప్పింది నిజంకాదని సజ్జల వివరణ ధృవ పరుస్తున్నది. అసలుసలహాదారుడు ఉద్యోగుల జీతాలచెల్లింపు మీడియా ముందుకు వచ్చి మాట్లాడడం ఏమిటి?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పేదలకు రక్షణ కరవే

జార్ఖండ్‌లో దశాబ్దాలుగా నివసిస్తూ ప్రభుత్వం అందించే అన్ని పథకాలు పొందుతుంటూ ఆ గ్రామవాసులుగా గుర్తింపబడ్డ వారి మధ్య భూ వివాదాలు చోటు చేసుకుంటే ఆ వివాదాలను పరిష్కరించి న్యాయాన్ని అందించవలసిన అధికారులు, ప్రభుత్వం ఆ వివాదాలనే ఆసరాగా చేసుకొని సైబర్ నేరస్తుల వలె గ్రామస్తులెవ్వరికి తెలియకుండా ఆరు నెలల క్రితమే ఒక ప్రైవేట్ కంపెనీకి మొత్తం ఆ గ్రామాన్ని డబ్బుకు అమ్మివేయడం కొత్తగా, వింతగా అనిపిస్తుంది. గ్రామస్తులకు చేసి ద్రోహంగానే భావించవలసి వస్తుంది. ప్రభుత్వాలే ఇటువంటి నేరాలకు మార్గాలు తెరవడం దిగ్భ్రాంతి కలిగించే విషయమే.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

# ముంచుకొస్తున్న 'మత్తు' ముప్పు!

**ఇలాంటి సంఘటనలు ఒకటి,రెండు కాదు. దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. నగరాల శివార్లలో జరుగుతున్న రేవ్‌పార్టీల్లో యువతీయువకుల్లో అధికశాతం ఈ మత్తులో జోగుతున్నట్లు పోలీసుల దర్యాప్తుల్లోనే బయటపడుతున్నాయి. యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాలును సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపి నిర్మూలించాల్సిన సమయమిది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.**

దామెర్ల సాయిబాబ

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం, పూర్తి చేయడం సామర్థ్యం. మానవజాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలనేది పాలకులతోసహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తున్నదని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు పదేపదే చెబుతున్నారు. దీనిని ఎలా నిరోధించాలో కూడా స్పష్టంగా తెలుసు. కానీ ఆ రక్కసిని పారద్రోల్లేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి, దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. ఆధునాతనమైన శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసిపోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ మత్తు సామ్రాజ్యం విస్తరిస్తూపోతున్నది. మొన్న మంగళవారం చెన్నైలో 160 కోట్ల విలువైన మత్తు మందులు పట్టుబడితే హైదరాబాద్‌లో ఎనిమిది కోట్లకుపైగా విలువ చేసే మాదకద్రవ్యాలను పోలీసులు పట్టుకున్నారు. అంతకు ముందు గుజరాత్‌లోని ముంద్రాపోర్టులో 21వేలకోట్లరూపాయల విలువైన హెరాయిన్ పట్టుబడింది. ఈ రోజు, ఆరోజు అని కాదు. దేశవ్యాప్తంగా చూస్తే ప్రతిరోజూవేలాది కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. మరొకపక్క నగరాల శివార్లలో మత్తుపదార్థాల తయారీకి ఏకంగా కర్మాగారాలనే ఏర్పర్చుకుంటున్నారు. ఈ మత్తు వ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అంతర్జాతీయంగా హెరాయిన్ వాడకం దాదాపు వెయ్యి టన్నులకు మించిందంటే పరిస్థితి ఏస్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తు పదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటియాభై ఎనిమిది లక్షలమందివరకు మైనర్లు మత్తుపదార్థాలకు అలవాటు పడినట్లు తాజాగా సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. కోర్టు ఆదేశాలమేరకు దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించినట్లు దాదాపు పదహారు కోట్లమంది మద్యానికి అలవాటు పడ్డారని, మూడు కోట్ల పదిలక్షల మందివరకు గంజాయి తాగుతున్నారని, మరో రెండు కోట్ల ఇరవైఆరులక్షల మందిడ్రగ్స్‌కు అలవాటుపడ్డారని ఆ నివేదికలో స్పష్టంచేసింది. మారుతున్న జీవన విధానం, అధికమొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, మరికొన్ని వ్యాయామశాలలు, ఇంకొన్ని రెస్టారెంట్లు మొదలు, విద్యాలయాలు, ప్రయాణ ప్రాంగణాలు, నగర శివార్లలోని పారిశ్రామిక వాడల దాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీనిని నిరోధించేందుకు చేస్తున్నప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. దేశంలో సరఫరా, వినియోగం అవుతున్న మత్తుమందుల్లో వందోవంతు కూడా పట్టుబడడం లేదు. పట్టుబడిన కేసుల్లో కూడా తొంభైశాతానికిపైగా న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. అందుకే పట్టుబడి, జైలుకు వెళ్లివచ్చినవారు సైతం మళ్లీ అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. పోలీసులన్నా నార్కోటిక్ విభాగం అధికారులన్నా ఈ మత్తుమందు వ్యాపారుల్లో భయభక్తులు లేవు. తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందురుజువు చేసి నిందితులకు శిక్షలువేయించడంలో అధికారగణం విఫలమవుతున్నారు. తెలంగాణ వరకు తీసుకున్నా దర్యాప్తులోపాల కారణంగా నిందితులకు శిక్షలు పడడంలేదు. కేసులు నమోదుచేసినప్పుడు ఉన్న శ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తులోనూ, న్యాయస్థానం ముందు రుజువు చేయడంలోనూ అధికారులలో ఉండడం లేదనేవాదనను తోసిపుచ్చలేము. గత యేడాది నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రోఫిక్ సబ్‌స్టాన్స్ యాక్ట్ కింద 457 కేసులు నమోదు చేసి 723 మందిని అరెస్టు చేశారు. దాదాపు ఒక్కకేసులో కూడా కఠినమైనశిక్షలు పడలేదనే చెప్పొచ్చు. డ్రగ్స్ సంబంధిత కేసుల్లో నిందితులకు శిక్షలుపడాలంటే చార్జ్‌షీట్ పకడ్బందీగా ఉండాలి. న్యాయస్థానాల ఎదుట నిరూపించదగిన సాక్ష్యాలు సేకరించాలి. అందులో విఫమౌతున్నారనేది రికార్డులే వెల్లడిస్తున్నాయి. యువతను నిర్వీర్యం చేసి జాతి ప్రయోజనాలను

## ఒక్క మాట

దెబ్బతీసే ఈ మత్తుమందులను నిర్మూలించేందుకు ఎన్నో దేశాలు పకడ్బందీ వ్యూహాలతో, పదునైన చట్టాలతో అడుగులు ముందుకు వేస్తున్నాయి. చైనా, వియత్నాం, ఇరాన్, థాయిలాండ్, సౌదీ అరేబియా, కాంబోడియా, ఇండోనేషియా ఉత్తరకొరియా, కొలంబియా తదితర దేశాలు మత్తుమందుల నేరాల్లో మరణశిక్ష విధిస్తున్నాయి. ఫిలిప్పీన్స్‌లో అయితే ఆ పాలకులు మరో అడుగులు ముందుకు వేసి ఈ మత్తుమందుల వ్యాపారంలో భాగస్వామ్యులైన వందలాది మందిని కాల్చి చంపింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందుల నియంత్రణ, నిరోధం చేసేందుకు యేటా వేలాదికోట్లు ఖర్చుపెడుతున్నాయి. ఇలా ఎన్నోదేశాలు రకరకాల వ్యూహాలతో ఈ మత్తుపై యుద్ధాన్నే ప్రకటిస్తుంటే మనదేశంలో ఏదోనామమాత్రపు కేసులతో చేతులు దులుపుకుంటున్నారు. ఉన్న చట్టాలను కూడా సమర్థవంతగా అమలుచేయలేకపోతున్నారు. ఫలితంగా ఈ మత్తువ్యాపారం అంతకంతకు పెరిగిపోతున్నది. గతంలో హైదరాబాద్‌లో కూడా పెద్ద రాకెట్ బయటపడింది. అప్పటి పోలీసు కమిషనర్ పత్రికా విలేకరుల సమావేశం పెట్టికొందరిని అరెస్టుచేశామని, మరికొందరి పేర్లు తమవద్ద ఉన్నాయని దర్యాప్తుచేసి ఆధారాలు లభిస్తే వారిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రకటించారు. అప్పుడు చాలా మంది రాజకీయనాయకుల పుత్రరత్నాలు, సినీప్రముఖులు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారం జరిగాయి. ఆ తర్వాత ఆ కేసు ఏమైందో ఇప్పటికీ వెలుగుచూడలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా డ్రగ్స్‌వ్యాపారంలో పలువురు సినీ ప్రముఖుల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. వారిని పిలిపించి విచారణ చేశారు. ఆ విచారణకు కూడా పెద్దఎత్తున ప్రచారం చేసుకున్నారు. ఆ తర్వాత ఆ కేసులు కూడా విచారణల పేరుతో అటకెక్కించారు. ఇటువంటి సంఘటనలు ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఈ వ్యాపారాన్ని, వాడకం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా నిర్దాక్షిణ్యంగా కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. అందులో మరో వాదనకు తావులేదు. ఇక గంజాయి సాగు అంతకంతకు విస్తరిస్తుండడం కూడా ఆందోళన కలిగించే అంశం. ఆంధ్రప్రదేశ్‌లోని పాడేరు ప్రాంతంలో వేలాది ఎకరాలు గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం. మొత్తం మీద మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను కూడా ఒకవ్యూహం ప్రకారంఎరవేసి మత్తులోకి దింపుతున్నారు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లో నిరోధించినా పొరుగు రాష్ట్రాల నుంచి తరలివస్తున్నది. రకరకాల మార్గాల్లో ఎప్పటికప్పుడు కొత్తకొత్త వ్యూహాలతో నిర్దిష్ట ప్రదేశాలకు చేరుస్తున్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో జరుగుతున్న అరిష్టం అంతాఇంతా కాదు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది చితికిపోతున్నారు. అనేక ప్రమాదాలకు, నేరాలకు ఇవి కూడా కారణమవుతున్నాయని ఎన్నోనివేదికలు, అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. దీనికి తోడు ఉగ్రవాదులకు కూడా ఈ వ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందని పోలీసుల దర్యాప్తులోనే బయటపడింది. ఈ మత్తులో ఉన్నప్పుడు వారుఏంచేస్తారో వారికే తెలియకుండాపోతున్నది. మొన్న మంగళవారం తమిళనాడులో మత్తులో తన ఐదుగురు పిల్లలను, భార్యను గొడ్డలితో ముక్కలు ముక్కలుగా నరికిచంపిన సంఘటన దిగ్భ్రాంతికి గురి చేస్తున్నది. కుటుంబం మొత్తాన్ని చంపి ఆ తర్వాత ఆ వ్యక్తి కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. కేవలం ఆ మత్తులో తనకుతాను ఒళ్లుమరిచి ఈ దారుణానికి తెగబడ్డాడని పోలీసులు చెప్తున్నారు. అంతకుముందు రోజు సొంత తండ్రినే కిరాతకంగా నరికిచంపాడు ఒకయువకుడు. ఆ యువకుడు కూడా పూర్తిగా మత్తులో ఉన్నట్లు దర్యాప్తు అధికారులు చెప్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఒకటి,రెండు కాదు. దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. నగరాల శివార్లలో జరుగుతున్న రేవ్‌పార్టీల్లో యువతీయువకుల్లో అధికశాతం ఈ మత్తులో జోగుతున్నట్లు పోలీసుల దర్యాప్తుల్లోనే బయటపడుతున్నాయి. యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాలును సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపి నిర్మూలించాల్సిన సమయమిది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు. ●

# శాంతి ఫార్ములా అమలు జరిగేనా?

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోవడానికి కనుచూపు మేరలో ఏ సంఘటనలు కనిపించడం లేదు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కికి పరిస్థితి అంతు చిక్కడం లేదు. చర్చలు జరిగి ఫలవంతం అయితే అతను యుద్ధం విరమించాలనే కృతనిశ్చయంతో ఉన్నారు. కాని రష్యా అందుకు అవకాశం ఇవ్వడం లేదు. ఇదిలావుండగా జెలెన్స్కి, ఫ్రాన్స్, టర్కీ అధ్యక్షులను విడివిడిగా వారితో చర్చించడం చూస్తే ఉక్రెయిన్ తమ పౌరుల పట్ల ఎంత నిబద్ధత కలిగి ఉందో అర్థంఅవుతుంది. ఈ మధ్యనే జెలెన్స్కి, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మానుయెల్ మాక్రాన్‌తో చర్చలు జరిపారు. ఫ్రాన్స్ ఐరోపాలో ఓ బలమైన దేశం. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కూడా శాశ్వత సభ్య దేశం. చాలా శక్తివంతమైన దేశం కూడా. జెలెన్స్కి, మాక్రాన్‌తో ముఖ్యంగా రక్షణ గురించి, పౌరుల భద్రత గురించి చర్చించడం, ఇంధన స్థిరత్వ విషయాలలో కూడా సహకారం కావాలని అభ్యర్థించడం ముఖ్యంగా యుద్ధం జరుగు సమయంలో పౌరులు బీతావాహులవుతున్నారు. ఉక్రెయిన్ శాంతి ఫార్ములా కొరకు, శాంతి సహకారం కొరకు చేయూత నివ్వాలని కోరింది. శాంతి ఫార్ములా అనేది దేశాల మధ్య, దేశాల సంరక్షణ కొరకు వుండే ఓ ఫార్ములా. నేడు ప్రతి దేశం శాంతినే కోరుకుంటోంది. శాంతి లేనిదే ఏ దేశాలు కూడా మనుగడ సాధించలేవు. అశాంతి అనేదిదేశాల ప్రగతికి పెద్ద అవరోధం. ప్రస్తుతం ఉక్రెయిన్ పరిస్థితి అవరోధంగానే కనపడుతోంది. చాలా వరకు ఆ దేశం చితికిపోయిన స్థితిలో ఉంది. పౌరులకు భద్రత లేదు. రక్షణ చర్యలు మృగ్యం. అందుకు ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌తో చర్చలు జరిపింది. జెలెన్స్కి చేసిన శాంతి ఫార్ములా కొరకు తీవ్రంగా కృషి చేస్తానని రష్యాతో యుద్ధ విరమణ తాను కోరుకుంటున్నట్లు చెప్పడం విశ్వశాంతి చరిత్రలో ఓ నవశకం వంటిది. అదే సందర్భంగా టర్కీ అధ్యక్షుడు రీసెప్ తయూప్ ఎర్డోగ్‌న్‌తో కూడా చర్చలు జరిపారు. టర్కీ ఎప్పటి నుంచో ఉక్రెయిన్‌కు బాసటగా నిలిచింది. ముఖ్యంగా యుద్ధ సమయంలో టర్కీ పూర్తిగా ఉక్రెయిన్‌ను సమర్థించింది. రష్యా దాడి అమానుషమని పేర్కొంది. అందుకు టర్కీతో జెలెన్స్కీ చర్చలు జరిపారు. నల్ల సముద్రం ద్వారా ఆహార ధాన్యాల ఎగుమతి చేయడం, అందుకు టర్కీ సహకారం అందించడం ముదావహం. ఆపద సమయంలో టర్కీ ఆపన్నహస్తంతో ఆదుకుంది. చాలావరకు ఉక్రెయిన్‌కు టర్కీ అండగా నిలుస్తోంది. యుద్ధం భీకరంగా సాగుతున్న సమయంలో ఉక్రెయిన్‌లోని పిల్లలకు ఆశ్రయం కల్పించింది. మానవతా దృక్పథంతో టర్కీ వ్యవహరించింది. అలాగే చీకటిలో మగ్గిపోతున్న ప్రాంతాల్లో జనరేటర్లు ఇవ్వడానికి కూడా టర్కీ ముందుకు వచ్చి ఈ సహాయాన్ని చేసింది. ఉక్రెయిన్‌లోని పసిపిల్లలను ఆదుకోవడం, వారికి ఆశ్రయం కల్పించడం తాను జీవితంలో మరువను అని జెలెన్స్కి వక్కాణించాడు. ఉక్రెయిన్‌లోనే అత్యంత పెద్దదైన అణు కేంద్రం జపారియాజ్ సమస్యకు తగిన పరిష్కారం కొనుగొంటామని ఎర్డగన్ పేర్కొన్నారు. జపారియాజ్ అనేది ఉక్రెయిన్‌లోని బలమైన అణు కేంద్రం. రష్యా దాడిలో ఇది చాలా వరకు దెబ్బతింది. ప్రస్తుతం జపారియాజ్ దగ్గర మరమ్మతు పనులు సాగుతున్నాయని త్వరలోనే అందులో ఉండే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఎర్డోగన్ ప్రస్తావించడం గమనార్హం. ఫ్రాన్స్, టర్కీలు, ఉక్రెయిన్‌కు సహాయం అందివ్వడం ఉక్రెయిన్‌కు కొత్త ఊపు వచ్చినట్లయింది. భవిష్యత్‌లో ఉక్రెయిన్‌కు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామని ఇరు దేశాధినేతలు పేర్కొన్నారు. సహాయ సహకారాలు బాగానే ఉన్నాయి. కానీ యుద్ధ విరమణకు తగిన సూచనలు రష్యాతో చర్చించి ఉంటే బాగుండేది. ఉక్రెయిన్ ఓ శాంతి ఫార్ములా అన్నప్పుడే అది యుద్ధం విరమణ చేయాలనే మిషతోనేఉంది. ఆ దిశలోనే టర్కీ, ఫ్రాన్స్ దేశాల్లో కూడా రష్యాతో చర్చలు జరిపి యుద్ధ విమరణ జరిగితే అందరూ హర్షిస్తారు. విశ్వంలో ఏ దేశానికి రాని ఖ్యాతి ఈ రెండింటికి వస్తాయి. ప్రపంచ యవనికలో శాంతి దేశాలుగా మరో ఐక్యరాజ్యసమితి శాంతి దేశాలుగా టర్కీ, ఫ్రాన్స్ నిలబడతాయని ఆశించవచ్చు. ఇప్పుడు బంతి రష్యా చేతిలోనే ఉంది. ఉక్రెయిన్‌తో యుద్ధం విరమింప చేస్తున్నామని ఓ ప్రకటన చాలు. ఆ ప్రకటన కోసమే విశ్వమంతా ఎదురుచూస్తోంది. చరిత్రలో ఎక్కడైనా బలహీనులకే మద్దతు ఉంటుంది. ఇక్కడ బలహీనంఉక్రెయిన్ కాబట్టి బలిష్టమైన రష్యామానవతా దృక్పథంతో ముందడుగువేయాలి. ఫ్రాన్స్ ఈ సందర్భంగా చొరవ తీసుకుంటుందని, చాలావరకు రష్యాతో శాంతికావాలని కోరతామని ఉక్రెయిన్ శాంతిఫార్ములా రష్యా ముందుంచుతామని సాధ్యమైనంతవరకు యుద్ధం విరమణజరిపి తీరుతాం అనేబలమైన దృక్పథం ఫ్రాన్స్ తీసుకువస్తుందని, దీనికి అనుగుణంగాటర్కీకూడా ఉక్రెయిన్‌కు అండగానిలిచి తగిన సహయ సహకారాలు అందిస్తామని పేర్కొనడంశుభపరిణామం. మరి ఉక్రెయిన్ అందించిన శాంతి ఫార్ములా మాక్రాన్ ఎంతవరకు రష్యా ముందుకు తీసుకువెళతాడో, దానికి రష్యాఎలా స్పందిస్తుందో చూడాలి. తగిన సమయం కాలమే నిర్ణయించాలి. ●

# గల్ఫ్ వలసలు ఎలా ఆపగలం?

నేదునూరి కనకయ్య

బతుకు భారమై జీవనోపాధి కొరకు గల్ఫ్ దేశాలకు కార్మికులు వలస పోతున్నారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే గల్ఫ్ దేశాలకు కార్మికుల వలస ఎక్కువగా ఉందని నిపుణుడు 'ఇంటర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ పాపులేషన్ సైన్సెస్ మైగ్రేషన్ అర్బన్ స్టడీస్' విభాగా అధిపతి తెలిపారు. గల్ఫ్ దేశాల వలస కార్మికుల్లో ఎక్కువ మంది దక్షిణ భారత దేశంలోని ఐదు రాష్ట్రాలైన కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఏపి, తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చినట్లు పేర్కొన్నారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో ప్రతి ఊరిలో గల్ఫ్ కార్మికులున్నారు. భూమిలేని సామాజికంగా బలహీనవర్గాల కుటుంబాల నుండి గల్ఫ్ వలసలు ఎక్కువ ఉన్నాయి. వ్యవసాయానికి భూమిలేక కూలీలు లభించక పండినపంటకు గిట్టుబాటు ధర రాక, సాగునీరు లేక ఎలాంటి పనిలేని, పనిదొరకని స్థితిలో ఉన్న భూమిని అమ్ముకొని ఏజెంట్ల మాయమాటల్లో పడి ఉచితంగా వచ్చేవీసా కొరకు లక్షలు ఖర్చు చేసి అప్పుల పాలై ఏజెంట్ల మోసాలకు బలై ఆర్థికంగా దివాలా తీసిన కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. కుటుంబ సభ్యులందరిని వదిలి గల్ఫ్ దేశాలకు వలస వచ్చి యువత దుర్భర జీవితాలను వెళ్లదీస్తున్నారని అనేక సర్వేల్లో తేలింది. గల్ఫ్ దేశాల కార్మిక చట్టాల మీద అవగాహన లేకపోవడం వల్ల కార్మికుల చేత కంపెనీలు తక్కువ వేతనాలకు ఎక్కువ పని గంటలు పనిచేయించుకొని శ్రమదోపిడీకి పాల్పడుతున్నాయి. పోలీసుల రైడింగుల్లో పట్టుబడి చేయని నేరానికి జైళ్లలో మగ్గుతున్న అనేక మంది కార్మికులు దుర్భర జీవితాలను గడుపుతున్నారు. వారికి ఎలాంటి న్యాయసహాయం అందడం లేదు. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనే కోటి ఆశలతో ఆకాంక్షలతో ఎదురుచూసిన తెలంగాణ యువతకు నిరాశే మిగిలింది. బతుకుదెరువుకోసం గల్ఫ్‌దేశాలకు వలస వెళ్లే కార్మికుల సంఖ్య తగ్గలేదు. వలసలు ఆగలేదు. గల్ఫ్ బాధిత కుటుంబాల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. గల్ఫ్ దేశాల్లో పనిచేయడానికి భారతదేశం నుండి వెళ్లినకార్మికుల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. బతుకుపోరాటంలో గల్ఫ్‌దేశాలకు వలస వెళ్లినవారి వివరాలు విదేశీ మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసింది. 2021 జనవరి నుండి అక్టోబరు వరకు 2022జనవరి నుండి అక్టోబర్ వరకు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారి వివరాలు తెలియచేసింది. 2022 జనవరి నుండి అక్టోబరు



నాటికి 9576 మంది కార్మికులు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లారు. వీరి సంఖ్య గత సంవత్సరం 2021 జనవరి నుంచి అక్టోబరు నాటికి 4375 మంది మాత్రమే వలస వెళ్లగా 2022 నాటికి ఇది రెట్టింపు అయింది. ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాల కల్పన ఆశించిన మేరకు లేకపోవడం వల్ల వలసలు ఆగలేదు. ఉపాధి అవకాశాలు పెరిగాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ రాష్ట్రంలో పేదరికం నిరుద్యోగం, బాలకార్మికులు, ఆర్థిక అసమానతలు, ప్రకృతి వైపరీత్యాలు, కరవులు అతివృష్టి, అనావృష్టి పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం గ్రామీణ చేతివృత్తుల క్షీణత, ఆర్థిక అవసరాలు పెరగడం వల్ల గల్ఫ్‌దేశాలకు వలస వెళ్లక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. 2016 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ దేశాలకు వలసలు అరికట్టడానికి సాధారణ పరిపాలన శాఖ ఎన్ఆర్ఐసెల్ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. ప్రైవేట్ ఏజెంట్ల బారినపడకుండా వారిమోసాలను అరికట్టడానికి ప్రభుత్వమే 'మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్‌ను నెలకొల్పింది.' ఎన్ఆర్ఐసెల్ గల్ఫ్ వలసలను ఆపలేకపోయింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ముఖ్య నగరాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల నుండి లక్షలాది కార్మికులు వచ్చి ఇక్కడ ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. పొందుతున్న ఆదాయాలను తమ రాష్ట్రాలకు పంపుతున్నారు. ఇక్కడి కార్మికులు ఉపాధి కొరకు గల్ఫ్ దేశాలకు వెళ్లే విచిత్రమైన పరిస్థితుల పట్ల సామాజిక ఆర్థికపాలనావేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఆయా ప్రాంతాల్లో లభించే వనరులు, అవసరాలు దృష్టిలో పెట్టుకొని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నెలకొల్పి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడం మీద ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్న విమర్శలున్నాయి. ప్రభుత్వం ఐదువందలకోట్లతో గల్ఫ్‌కార్మికుల సంక్షేమ నిధితో ఎన్ఐసెల్ ఏర్పాటుచేసి గల్ఫ్‌దేశాల్లో పనిచేస్తూచనిపోయిన కార్మికుని కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలి. గల్ఫ్‌బాధిత కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యం, న్యాయం అందించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమ అభివృద్ధి వ్యూహాన్ని అమలుచేసి కార్మికుల ఆర్థిక సామాజిక ఆరోగ్యస్థితిగతులను మెరుగుపరిచే చర్యలు చేపట్టాలి. కార్మికులకు జీవితభీమా, ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో గల్ఫ్ బాధిత కుటుంబాలకు మూడు శాతం రిజర్వేషన్ సౌకర్యం ప్రవేశపెట్టి ఆర్థికంగా ఆదుకోవాలి. రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలోగల్ఫ్‌వలసల నివారణ కొరకుచేపట్టే కార్యాచరణ ప్రకటించాలి. గల్ఫ్‌దేశాలకు వలసలుఅరికట్టి గల్ఫ్ బాధిత కుటుంబాలలో వెలుగులు తెచ్చే విధానాలకు ప్రభుత్వం పూనుకోవాలి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

17-12Pg5:Layout 1 12/17/22 12:51 AM Page 1



# ప్రపంచదేశాల్లో 65.66 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 66.68 లక్షలకు చేరుకున్న కరోనా మరణాలు

**జెనీవా, డిసెంబరు 16:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. వ్యాక్సిన్ సరఫరా సక్రమంగా లేని చిన్న దేశాల్లో అయితే ఈ వైరస్ భయాలు వెంటాడుతున్నాయి. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 65.66 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.68 లక్షల మంది చనిపోయారు. మరో 37,982 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.06 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.93 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.10 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.71 లక్షలమంది చనిపోయారు. మరో 7793 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 43.16 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.04 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.72 లక్షలమంది చనిపోయారు. మరో 9256 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.53 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.29 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.04 లక్షలమంది చనిపోయారు. మరో 9728 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 94.79 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.60 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.38 లక్షలమంది చనిపోయారు. మరో 10,197 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.36 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.11 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.



ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,275 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,42,206 మంది ఇప్పటికా వైరస్‌తో ఆసుపత్రుల్లో కొట్టుమిట్టాడు తున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.34 కోట్లమందికి కరోనాసోకి వారిలో 22,865 మందిచనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగామరో 5,39,626 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు.

# ఆప్ మంత్రి సత్యేంద్రజైన్‌కు 60 కోట్లు ఇచ్చింది నిజమే



## ప్రభుత్వ కమిటీ ముందు సుకేష్ చంద్రశేఖర్ వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** ప్రముఖులను మోసంచేసిన కేసులో జైలుపాలయిన సుకేష్ చంద్రశేఖర్ తాను ఆప్ మంత్రి సత్యేందర్‌జైన్‌కు లంచం ఇచ్చానని వెల్లడించాడు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నియమించిన కమిటీ ముందు ఆవాంగ్మూలం ఇస్తూ ఆప్ మంత్రి జైన్‌కు తాను సొమ్ములు ఇచ్చినట్లు వెల్లడించారు. జైలులో తనకు రక్షణ కల్పించడం, అంతేకాకుండా రాజ్యసభ స్థానం కల్పించేందుకు ఈసొమ్ములు ముట్టజెప్పినట్లు అంగీకరించాడు. 50 కోట్లరూపాయలు రాజ్యసభ సీటుకోసం, మరోపదికోట్లు తనకు జైలులో రక్షణకల్పించేందుకు ఇచ్చినట్లు తెలిపాడు. ఈ ఆరోపణలపై ఢిల్లీప్రభుత్వంనుంచి కానీ, ఆమ్ ఆద్మీపార్టీనుంచి కానీ ఎలాంటి స్పందన రాలేదు. అంతకుముందు పార్టీనాయకులు చంద్రశేఖర్ అభియోగాలను కొట్టివేస్తూ బిజెపి అధికారప్రతినిధిగా మారాడని, అందువల్లనే ఆపార్టీనేతలు చెప్పినట్లుగా నాటకమాడుతున్నాడని జైలునుంచి బయటపడేందుకే ఈ కల్లబొల్లిఆరోపణలని అన్నారు. హోంశాఖప్రిన్సిపల్ కార్యదర్శి అధ్యక్షతన ఉన్న ముగ్గురుసభ్యుల కమిటీ చంద్రశేఖర్ ఆప్‌నేతలపై చేసిన ఆరోపణలపై విచారణకు లెఫ్టినెంట్ గవర్నర్ నియమించారు. సుకేష్, మంత్రి జైన్ ఇద్దరూతీహార్‌జైలులోనే ఉన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ అభియోగాలునమోదుచేయడంతో ఆయన జైలుపాలయ్యారు. కమిటీసభ్యులు తాజాగా మండోలి జైలులో చంద్రశేఖర్‌ను కలిసి విచారణచేసారు. కమిటీ ప్రభుత్వానికి అంటే ఎల్జీకి నివేదిక ఇచ్చింది. తాను సొమ్ములిచ్చినమాట వాస్తవమేనని సుకేష్ చంద్రశేఖర్ చెప్పినట్లు తేలింది. అంతేకాకుండా అప్పటి జైళ్లశాఖ డైరెక్టర్‌జనరల్ సందీప్ గోయల్‌కు 12.50 కోట్లు ఇచ్చినట్లు కూడా తెలిపాడు. జైన్‌కు తనకు మధ్య జరిగిన సంభాషణల వాట్సాప్‌రికార్డు ఉందని, ఎక్కడ ఇవ్వాలని, ప్రాంతం, మొత్తం వివరాలు అన్నీ ఉన్నాయని సుకేష్ కమిటీ సభ్యులకు, దర్యాప్తుఏజెన్సీలకు చెప్పినట్లు సమాచారం. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌తో కూడా తాను జైన్ ఫోన్‌లో సంభాషించానని, వాయిదాల్లో సొమ్ము తీసుకున్నట్లుగా జైన్ ఫోన్‌లోనే ధృవీకరించాలని చెప్పినట్లు తెలిపాడు. కేజ్రీవాల్, జైన్; కైలాష్ గెహ్లాట్‌లు తానిచ్చిన ఒక విందులో పాల్గొన్నట్లుతెలిపాడు. 2017లో ఆర్‌కెపురంలోని ఒక హోటల్‌లో విందు ఇచ్చినట్లు తెలిపాడు. చెన్నై బెంగళూరు కేంద్రంగాపనిచేస్తున్న ఒక రియల్ ఎస్టేట్ డెవలపర్ 2015లో తనను జైన్‌కు పరిచయంచేసినట్లు సుఖేస్ ప్రభుత్వ విచారణకమిటీ ముందు తెలిపాడు.



# పార్లమెంటు మెట్లపై నుండి జారిపడ్డ ఎంపి శశిథరూర్

## స్వల్పంగా గాయాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ కాలికి గాయమైంది. గురువారం పార్లమెంట్ సమావేశాలకు హాజరైన ఆయన మెట్లు దిగుతుండగా కాలుజారీ కిందపడ్డారు. ఈ క్రమంలో ఎడమ కాలి మడమ బెణికింది. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం ఆయన ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. నడవలేని పరిస్థితిలో ఉన్నందున నియోజకవర్గ పరిధిలో తాను హాజరుకావాల్సి ఉన్న కార్యక్రమాలను రద్దు చేసుకున్నట్లు శశిథరూర్ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. కాలికి పాస్లర్ వేసి ఉన్న కొన్ని ఫొటోలను షేర్ చేశారు. ఒకింత అసౌకర్యానికి గురయ్యాను. పార్లమెంట్‌లో మెట్లు దిగుతున్నప్పుడు కాలు జారింది. ఎడమకాలి మడమ కాస్త బెణికింది. కొద్దిసేపు పెద్దగా పటించుకోలేదు. కానీ, నొప్పి తీవ్రం కావడంతో ఆసుపత్రికి వెళ్లాను. ప్రస్తుతం నడవలేని పరిస్థితిలో ఉన్నాను. నియోజకవర్గంలో కార్యక్రమాలను రద్దు చేసుకున్నాను అని శశిథరూర్ ట్విట్టర్‌లో పోస్టు చేశారు. దీనిపై పలువురు యూజర్లు స్పందిస్తున్నారు. వేగంగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. మీ ఆరోగ్యం జాగ్రత్త సార్. ఈ వయస్సులో ఆరోగ్యంపై మీరు మరింత శ్రద్ధ పెట్టాలి అని ఒక యూజర్ కామెంట్ చేయగా, పార్లమెంట్‌లో మీరు లేని లోటు పూడ్చలేము. మిమ్మల్ని చాలా మిస్సవుతాం అని అంటూ మరొకరు స్పందించారు. ఆయన తొందరగా కోలుకోవాలంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు.

# అన్యాయంపై న్యాయం సాధించిన విజయం

## విజయ్‌దివస్ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** 1971లో జరిగిన యుద్ధం అమానుషత్వంపై మానవీయత, అన్యాయంపై న్యాయం సాధించిన విజయమని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌పై భారత్ విజయాన్ని పురస్కరించుకుని విజయ్‌దివస్ సందర్భంగా కేంద్రమంత్రి ఈ విధంగా మాట్లాడారు. 1970వ దశకంలో పాకిస్థాన్‌పై జరిగిన యుద్ధం బంగ్లాదేశ్ అవతరణకు దారితీసిన సంగతి తెలిసిందే. అసమాన ధైర్యం, శౌర్యపరాక్రమాలు, త్యాగవీరులైన సాయుధ బలగాలకు దేశం మొత్తం ఘన నివాళి అర్పిస్తోంది. 1971లో జరిగిన యుద్ధం క్రూరత్వంపై మానవత్వం, దుష్ప్రవర్తనపై ధైర్యం, అన్యాయంపై న్యాయం సాధించిన విజయం. సాయుధ బలగాలను చూసి యావత్ దేశం గర్వపడుతోంది అని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. యుద్ధంలో అమరులైన జవాన్లకు ట్విటర్ ద్వారా నివాళులు అర్పించిన విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జయశంకర్ సైన్యం సేవలు, త్యాగాలను కొనియాడారు. విజయ్ దివస్ సందర్భంగా ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే ఎట్ హోం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రితో పాటు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌కు విముక్తి కల్పించడంలో భారత సైన్యం కీలక పాత్ర పోషించింది. 1971లో తూర్పు పాకిస్థాన్లఓ మొదలైన స్వాతంత్ర్యపోరు భారత్, పాక్ మధ్య యుద్ధానికి దారి తీసింది. చివరకుభారత సైన్యం పాక్‌ను ఓడించి, బంగ్లాదేశ్ అవతరణకు అండగా నిలిచింది. ఈ సమయంలో సుమారు 93 వేల పాకిస్థాన్ సైనికులు భారత సాయుధ బలగా ముందు లొంగిపోయారు. ఆ విజయానికి గుర్తుగా భారత్‌లో ఏటా డిసెంబర్ 16న విజయ్‌దివస్‌ను నిర్వహిస్తారు.

# హిమాచల్ కాంగ్రెస్ చీఫ్‌పై గృహహింస కేసు

**సిమ్లా, డిసెంబరు 16:** హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్, ఎంపీ ప్రతిభా సింగ్, ఆమె కుమారుడు, నూతన ఎమ్మెల్యే విక్రమాదిత్యపై రాజస్థాన్‌లో గృహహింస కేసు నమోదైంది. అత్తింటివారు తనను వేధించారంటూ విక్రమాదిత్య భార్య సుదర్శనా సింగ్ చుండావత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈకేసులో విచారించేందుకు ప్రతిభా సింగ్, ఆమె కుమారుడికి ఉదయ్‌పుర్ పోలీసులు సమన్లు జారీచేశారు. విక్రమాదిత్య సుదర్శనకు 2019 మార్చిలో వివాహమైంది. అయితే పెళ్లి అయిన కొన్ని నెలలకే అత్తింటివారు తనపై గృహహింసకు పాల్పడ్డారని, మానసికంగా, శారీకంగా వేధించారని సుదర్శన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనపై నిఘా పెట్టేందుకు విక్రమాదిత్య గదిలో సిసిటివి కెమెరాలు పెట్టారని తెలిపారు. గతేడాది తన మామ వీరభద్రసింగ్ మరణించాక, తనను ఉదయ్‌పుర్‌లోని పుట్టింటికి పంపించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా తన భర్తకు చండీగఢ్‌కు చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం కూడా ఉందని ఆరోపించారు. ఇక విక్రమాదిత్య నుంచి తనకు భరణం ఇప్పించాలంటూ ఆమె మరో కేసు దాఖలు చేశారు. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన ఉదయ్‌పుర్ పోలీసులు, ప్రతిభా సింగ్, ఆమె కుమారుడికి సమన్లు జారీచేశారు. ఈ సమన్లపై విక్రమాదిత్య స్పందించారు. గృహహింస కేసులో తమకు ఎటువంటి వారెంట్లు రాలేదని తెలిపారు. ఇందులో తమ తప్పేవీ లేదని, అయితే ఇది పూర్తిగా తమ వ్యక్తిగత వ్యవహారమని పేర్కొన్నారు. దీన్ని కోర్టులోనే తేల్చుకుంటామని అన్నారు. ప్రతిభాసింగ్ భర్త వీరభద్రసింగ్, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేత. గతేడాది ఆయన మరణించారు. ఆ తర్వాత ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్న మండీ లోక్‌సభ స్థానం నుంచి ప్రతిభాసింగ్ ఎంపీగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత,

ప్రతిభా సింగ్ సిఎం అవుతారని జోరుగా ప్రచారం జరిగిన విషయం విదితమే.



# ఒక్కరోజులో కరోనా కేసులు 162

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,75,609

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 162 కేసులు నమోదయ్యాయి. ఎవ్వరూ మృతి చెందలేదు ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,75,609కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,41,255 మంది కోలుకోగా 3691 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,663కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,274కి చేరగా, 79,87,695 మంది వరకు కోలుకున్నారు. 1,48,409మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,441కి చేరింది. అందులో 67,54,450 మంది కోలుకున్నారు. 71,527మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,630కి చేరింది. 40,29,930కోలుకున్నారు.

# బ్రిటన్ వెళ్లే భారతీయ పర్యాటకులకు 15 రోజుల్లో టూరిస్టు వీసాలు



బ్రిటన్ రాయబారి అలెక్స్ ఎల్లిస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** బ్రిటన్‌కు వెళ్లే భారత పర్యాటకులకు శుభవార్త. ఇంతకాలం భారతీయులకు యుకె వీసాల జారీకి జాప్యం జరుగుతుండగా, ఆ సమస్యను పరిష్కరిస్తున్నామని భారత్‌లోని బ్రిటిష్ రాయబారి శుక్రవారం ప్రకటించారు. ఇకనుంచి యుకెను సందర్శిం చాలనుకునే భారతీయ పర్యాటకులకు 15 రోజుల వ్యవధి లోనే టూరిస్ట్ వీసాలు జారీ చేస్తారని ఆయన అన్నారు. యుకెకు వెళ్లే భారతీయులకు విజిట్ వీసాల జారీ విషయంలో జరుగుతున్న జాప్యానికి ఈ యేడాది చివరకల్లా ముగింపు పలకడమే తమ లక్ష్యమని తాను రెండు నెలల ముందే చెప్పానని భారత్‌లో బ్రిటన్ హైకమిషనర్ అలెక్స్‌ఎల్లిస్ అనా న్నరు. ఇకనుంచి 15 పనిదినాల్లో భారతీయులకు పర్యాటక వీసాలు జారీ చేస్తారని ఆయన అన్నారు. ఈ విషయంలో తమ బృందం ఢిల్లీతోపాటు మొత్తం వీసా నెట్‌వర్క్‌లో అద్భుతమైన పురోగతి సాధించడం గొప్పవిషయమని హైకమిషనర్ ఎల్లిస్ అన్నారు. ఈ విషయాన్ని ఆయన తన ట్విట్టర్ ఖాతా ద్వారా తెలియజేశారు. అయితే వీసా కోసం దరఖాస్తు చేసుకునే సమయంలోనే అన్నివిధాలా సరైన సమాచారాన్ని అందించాల్సి ఉంటుందని, విద్యార్థులతోపాటు పర్యటనకు వచ్చే ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వచ్చే యేడాది జనవరి నుంచి విద్యార్థి సెషన్ మొదలవుతుందని, తాము పెద్దఎత్తున స్టూడెంట్ వీసాలు జారీ చేస్తున్నామని బ్రిటిష్ హైకమిషనర్ అన్నారు. విద్యార్థి వీసాలకు ఎక్కువగా డిమాండ్ ఉన్న దృష్ట్యా బ్రిటన్‌కు రావాలనుకునే విద్యార్థులు సాధ్యమైనంత త్వరంగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. యుకెను సందర్శించే భారతీయులకు సులభతరమైన వీసా ప్రక్రియ చాలా సాయపడుతుందని ఆయన అన్నారు. బ్రిటన్ నుంచి భారత్ వచ్చేవారికి ఇ-వీసాల సదుపాయం కూడా కల్పిస్తున్నామని, ఈ విధానం ద్వారా వీసా కావాలనుకుంటే ఐదు రోజుల వ్యవధిలో అందుబాటులోకి వస్తుందని బ్రిటన్ హైకమిషనర్ ఎల్లిస్ అన్నారు.

# కొండచరియలు విరిగిపడి 50 మంది గల్లంతు

**కౌలాలంపూర్, డిసెంబరు 16:** మలేషియా రాజధాని కౌలాలంపూర్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. ఓ క్యాంప్‌పై కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతి చెందారు. 50 మందికిపైగా ఆచూకీ గల్లంతైంది. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. కౌలాలంపూర్‌కు సమీపంలోని సెలాంగోర్ రాష్ట్రంలో శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడించారు. రోడ్డు పక్కన ఉన్న ఓ ఫామ్‌హౌజ్‌ను క్యాంప్ సౌకర్యాల కోసం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో కార్మికులు, అధికారులు క్యాంపులో నిద్రపోతున్న సమయంలో కొండచరియలు విరిగిపడినట్లు పేర్కొన్నారు. ప్రమాద సమయంలో మొత్తం 79 మంది క్యాంప్‌లో ఉండగా అందులో 23 మంది సురక్షితంగా బయటపడ్డారు. ఇద్దరు మరణించారు. 51 మంది ఆచూకీ గల్లంతయింది. క్యాంప్ వెనకాల ఉన్న కొండ సుమారు 100 అడుగుల ఎత్తు నుంచి విరిగిపడినట్లు విపత్తు నిర్వహణ విభాగం డైరెక్టర్ నరో జమ్ ఖామిస్ తెలి పారు. సుమారు ఒక ఎకరం విస్తీర్ణంలో క్యాం ప్‌పై కొండ చరియలు పడినట్లు చెప్పారు. ఏడాది క్రితం భారీ వర్షా ల కారణంగా సుమారు 21 వేల మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు.



# ఆర్మీ క్యాంప్ సమీపంలో కాల్పులు.. ఇద్దరు మృతి

**శ్రీనగర్, డిసెంబరు 16:** జమ్మూ-కశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఓ సైనిక శిబిరం వెలుపల జరిగిన కాల్పుల్లో ఇద్దరు పౌరులు మృతి చెందారు. మరొకరు గాయపడ్డారు. శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకున్నట్లు రక్షణ శాఖ అధికారులు తెలిపారు. గుర్తుతెలియని ఉగ్రవాదులు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు వెల్లడించారు. ఆర్మీకి చెందిన వైట్ నైట్ కోర్ ఈ మేరకు ఓ ట్వీట్ చేసింది. మరోవైపు ఈ ఘటనపై స్థానికులు పెద్దఎత్తున నిరసనలకు దిగారు మిలిటరీ క్యాంప్‌పైకి రాళ్లు రువ్వారు. పట్టణంలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నప్పటికీ, అదుపులోనే ఉందని అధికారులు తెలిపారు. మృతులను రాజౌరికి చెందిన కమల్ కుమార్, సురీందర్ కుమార్‌గా గుర్తించారు. ఈ ఘటనలో ఉత్తరాఖండ్‌కు చెందిన అనిల్ కుమార్ గాయపడ్డాడు. అతడిని ఆర్మీ ఆసుపత్రిలో చేర్చినట్లు అధికారులు తెలిపారు. ఉదయం పలువురు స్థానికులు విధుల కోసం ఆర్మీ క్యాంప్ ఆల్ఫా గేటు వద్దకు వస్తుండగా కాల్పులు జరిగినట్లు వారు చెప్పారు. ఈ ఘటనను నిరసిస్తూ స్థానికులు వీధుల్లోకి వచ్చారు. సౌర హత్యలను ఖండిస్తూ సైనిక శిబిరంపైకి రాళ్లు రువ్వారు. ఈ ఘటనపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ, జమ్మూ-పూంచ్ జాతీయ రహదారిని దిగ్బంధించారు. మరోవైపు వారిని సముదాయించేందుకు సీనియర్ అధికారులు రంగంలోకి దిగారు.

# రాష్ట్రంలో బిజెపి పాలన మరో 100 రోజులే

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 136 స్థానాలు ఖాయం

### కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్



**బెంగళూరు, డిసెంబరు 16:** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో కాంగ్రెస్‌కు 136 స్థానాలు వస్తాయని తేలిందని, బిజెపి కేవలం 60 నుంచి 70 స్థానాలకు మాత్రమే పరిమితమవుతుందని చెప్పారు. జెడిఎస్ పరిస్థితి ఏమిటనే విషయం గురించి మరోసారి చెపుతానని అన్నారు. రాష్ట్ర ప్రజలతరపున నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉన్నామని, రెండేళ్లుగా ప్రజల మధ్యే ఉంటూ బిజెపి ప్రభుత్వ అవినీతిని ఎండగడుతున్నామని చెప్పారు. కొవిడ్ కష్ట సమయంలో సైతం నిద్రను కూడా మానుకుని ప్రజల మధ్యే ఉన్నామని తెలిపారు. మరో 100 రోజులు మాత్రమే బిజెపి పాలన ఉంటుందని అన్నారు. గత మూడేళ్ల కాలంలో ప్రజల కడుపు నింపే ఒక్క పథకాన్ని కూడా బిజెపి ప్రభుత్వం అమలు చేయలేదని శివకుమార్ చెప్పారు. దేశంలోనే అత్యంత అవినీతి రాష్ట్రంగా కర్ణాటకు పేరు వచ్చిందని మండిపడ్డారు. గుజరాత్ ఎన్నికల ప్రభావం కర్ణాటకపై ఉండదన్నారు. కాంగ్రెస్ లో సిఎం ఎవరనే విషయం గురించి బిజెపి నేతలు చర్చించడం వారు ఓటమిని అంగీకరించడమేనని అన్నారు. తనను రౌడీషీటర్ అంటున్నారని దానికి ఎక్కడైనా ఆధారాలు ఉంటే చూపించాలని సవాల్ విసిరారు.

# 2012 నాటి పరిస్థితులే నేటికీ

## ఎన్ని శిక్షలు విధించినా మృగాళ్లలో మార్పులేదు

### నిర్భయ తల్లిదండ్రులు ఆవేదన



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** అది 2012డిసెంబరు 16. సరిగ్గా పదేళ్ల క్రితం దేశ రాజధాని ఢిల్లీలో దారుణం చోటుచేసుకుంది. ఓ అమ్మాయిపై ఢిల్లీ నడిబొడ్డున సామూహిక అత్యాచారం జరిగింది. నిర్భయ ఘటనగా పేరొందిన ఈ అత్యాచార ఘటన అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పార్లమెంట్‌ను సైతం కుదిపేసింది. దీంతో ప్రభుత్వం నిర్భయ పేరుతో చట్టం తీసుకొచ్చింది. తర్వాతి కాలంలో నిర్భయ ఘటనలో దోషులకు శిక్ష పడింది. ఎన్ని చట్టాలు తెచ్చినా కఠిన శిక్షలు విధించినా మృగాళ్లలో మార్పు రావడం లేదు. మహిళలపై దాడులు, అత్యాచారాలు ఎప్పటిలాగే కొనసాగుతున్నాయి. నిర్భయ ఘటన జరిగి 10 ఏళ్లయిన ఈ పరిస్థితుల్లో ఏ మాత్రం మార్పు కనిపించడం లేదని నిర్భయ తల్లిదండ్రులు సైతం వాపోతున్నారు. గడిచిన పదేళ్లలో ఏ మాత్రం మార్పు రాలేదని, నిర్భయకు తప్ప ఎవరికీ న్యాయం జరిగిందని తాను అనుకోవడం లేదని నిర్భయ తల్లి ఆశాదేవి అన్నారు. దేశంలో ఇప్పటికీ మహిళకు భద్రత లేదని నిర్భయ తండ్రి బద్రీనారాయణతెలిపారు. ఇప్పటికీ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతూనే ఉన్నారన్నారు. అయితే లైంగిక వేధింపుల నుంచి బయటపడిన వారు ఇప్పుడు ధైర్యంగా ముందుకొచ్చి మాట్లాడుతున్నారని, ఇదొక్కటే కొత్తగా వచ్చిన మార్పు అని ఆశాదేవి పేర్కొన్నారు.

# విధుల్లో ఉండి డ్యాన్స్ చేసారని నలుగురు మహిళా కానిస్టేబుళ్ల సస్పెన్షన్

**లక్నో, డిసెంబరు 16:** ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక మహిళా కానిస్టేబుల్ డ్యాన్స్ విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చాలా బాగాచేసారని మెచ్చుకుంటూనెటిజన్లు ఆవిడియోను నెట్టింట వైరల్‌చేసారు. ఈ విడియో తమ దృష్టికి చేరడంతో ఉన్నతాధికారులు ఆ కానిస్టేబుల్‌తోపాటు విడియోలో ఉన్న నలుగురు మహిళా కనిస్టేబుళ్లను సస్పెండ్ చేసారు. విదినిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్నందుకు ఈచర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అయోధ్య లోని రామజన్మభూమి వద్ద సెక్యూరిటీకసం నలుగురు మహిళాకానిస్టేబుళ్లను అధికారులు నియమించారు. ఆ నలుగురు కానిస్టేబుళ్లలో ఒకరు మంచి డ్యాన్సర్ భోజ్‌పురి సాంగ్‌కు ఆమె డ్యాన్స్ చేయగా మిగతా వారు చప్పట్లతో ఎంకరేజ్‌చేసారు. మరో మహిళా కానిస్టేబుల్ దీనిని విడియోతీసి సోసల్ మీడియాలో అప్‌లోడ్‌చేసారు. మహిళా సిపాయిల డ్యాన్స్ అంటూ ఆ విడియోకు క్యాప్షన్ జత చేయడంతో అదికాస్తా వైరల్‌గా మారింది. డ్యాన్స్ చేసిన కానిస్టేబుల్‌తోపాటు మిగతా వాళ్లుకూడా సివిల్‌డ్రెస్‌లోనే ఉన్నారు. అయినప్పటికీ ఈఘటనపై ఉన్నతాధికారులు సీరియస్‌గా స్పందించారు. నలుగురిని సస్పెండ్‌చేసి విచారణకు ఆదేశించారు.

# అద్దెకున్న వ్యక్తిని హత్యచేసిన ఇంటి ఓనర్!

## కోటిరూపాయలున్న సమాచారంతోనే ఘాతుకం

**లక్నో, డిసెంబరు 16:** తన ఇంట్లో అద్దెకుండే వ్యక్తి వద్ద కోటి రూపాయలు ఉన్న విషయం తెలిసిన ఇంటి యజమాని అతడిని చంపేసి మూడు ముక్కలుగా నరికేశాడు. ఒళ్లు గగుర్పొడిచే ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే స్థాని మోదీ నగర్‌లోని ఉమేశ్ శర్మ ఇంట్లో అంకిత్ ఖోకర్ అనే వ్యక్తి అద్దెకు ఉంటున్నాడు. లక్నో యూనివర్సిటీలో పిహెచ్‌డి చేస్తున్న అంకిత్ తల్లిదండ్రులు కొన్నేళ్ల క్రితం కన్నుమూశారు. దీంతో ఆయన ఒంటరిగా ఉమేశ్ శర్మ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. తనకు వారసత్వంగా వచ్చిన భాగ్‌పట్‌లోని భూమిని అంకిత్ ఇటీవల విక్రయించాడు. వచ్చిన కోటి రూపాయలను బ్యాంకులో దాచుకున్నాడు. విషయం తెలిసిన ఇంటి యజమాని ఉమేశ్ ఆ సొమ్ముపై కన్నేశాడు. అక్టోబర్6న అంకిత్‌ను దారుణంగా హత్య చేశాడు. ఆపై శరీరాన్ని మూడు ముక్కలుగా నరికి వాటిని అల్యూమినియం పేపర్‌లో ప్యాక్ చేశాడు. ఒకదానిని తీసుకుని ముజఫర్ నగర్‌లోని ఖటౌలీ వద్ద కాలువలో , మరో భాగాన్ని మురోరి కాలువలో, మూడో దానిని ఓ రహదారి పక్కన పొదల్లోకి విసిరేశాడు. మరోవైపు కొన్ని నెలలుగా ఫోన్ చేస్తున్నా స్పందించకపోవడంతో అంకిత్ స్నేహితులకు అనుమానం వచ్చింది. ఆ తర్వాత కొన్నిసార్లు అంకిత్ ఫోన్ నుంచి మెసేజ్‌లు వచ్చినా అవి తేడాగా ఉండడంతో వారి అనుమానం బలపడింది. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఉమేశ్ శర్మను అదుపులోకి తీసుకుని విచారించడంతో హత్య విషయం వెలుగులోకి వచ్చింది. అంకిత్‌ను హత్య చేసిన తర్వాత అతడి ఎటిఎం కార్డు ద్వారా పలు దఫాలుగా ఉమేశ్‌రూ.20 లక్షలు డ్రా చేశాడు. ఆ తర్వాత ఆ డెబిట్ కార్డును తన స్నేహితుడైన పర్వేశ్‌కు ఇచ్చి ఉత్తరాఖండ్ పంపాడు. పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు అంకిత్ మొబైల్ ఫోన్‌ను కూడా ఇచ్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడయింది. ఉమేశ్, పర్వేశ్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## 18న శ్రీ సుదర్శనయాగ సహిత గోదాకళ్యాణ మహెూత్సవం

**విశాఖపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

ఈ నెల 18వతేది, ఆదివారం స్థానిక ఎంవిపి కాలనీ, సెక్టార్-6లోగల భద్రం కమ్యూనిటీ హాల్‌లో శ్రీ సుదర్శన యాగ సహిత గోదాకళ్యాణ మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వి.వి.ఆది నారాయణమూర్తి, దొంతకుర్తి శ్రీనివాస్ తెలియజేశారు. జ్యోతిషాచార్య ఎం.ఆర్.ఎల్.రావు శిష్యులు కందాళ వేంకట సత్యశ్యామ్, అరుణగాయత్రీ దంపతుల ప్రధాన పర్యవేక్షణలో ధనుర్మాస సందర్భంగా బర్ఫానీ దాదాజీ, కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య (మాస్టర్ ఇ.కె) దివ్యాశీస్సులతో తి.తి.దే. శ్రీ ధర్మగిరి వేదపాఠశాల పంచరాత్ర ఆగమ నిష్ణాతులు పీసపాటి శ్రీనివాస అప్పలాచార్య బృందం ఆధ్వర్యంలో ఉదయం 8గం.నుండి సాయంత్రం 8గం.వరకు జరిగే ఈ పూజాది క్రతువులలో భాగంగా కోలాటం, సంగీతసభ, కె.కృష్ణవేణి బృందంచే శ్రీ లలితా సహస్ర నామ స్తోత్ర పారాయణాది కార్యక్రమాల్లో ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డా.వి.కృష్ణ మోహన్, డెక్కన్ ఫెల్లో అలాయ్స్ అధినేత శివరామరాజు, శ్రీ వంశీ క్లాత్ షోరూమ్ అధినేతలు డబ్ల్యు.భాస్కర్‌రావు, డబ్ల్యు.పాపారావు మాస్టర్ ఇ.కె.జనకులం- శ్రీవారి సేవాబృందం కో-ఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాసరాజు దంపతులు పాల్గొననున్నారు. అత్యంత ఘనంగా జరిగే ఈ యాగాది క్రతువుల్లో భక్తి, శ్రద్ధ, ఆసక్తిగల భక్తులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మినీ జనరల్ బాడీ మీటింగ్



**మాధవధార, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీసులో చౌదరి అప్పారావు అధ్యక్షతన మినీ జనరల్ బాడీ మీటింగు నిర్వహించారు. పోర్టు పెన్షనర్లకు కావలసిన డ్రాప్ ఇన్ పెన్షనర్స్‌ను వెంటనే చెల్లించాలని బీడబ్ల్యుఎన్‌సీ చర్చ లు జరపాలని, పెన్షనర్లకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని, మందులు అందుబాటులో ఉంచాలని, బీపీ, షుగర్ పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించాలని లేనిచో ధర్నా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో చైర్మన్ వెల్ఫేర్ అసోసియేషన్ బంగారు రాజు, సెక్రటరీ పులిశివప్రకాష్, అడ్వైజర్ నారాయణరావు, కోశాధి కారి గణేష్, వుమెన్స్ ప్రెసిడెంట్ రెడ్డి పాల్గొన్నారు.

## సాయి నగర్ వీధిలో నూతన బోరు



**చింతపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త**

పంచాయితీలో మంచినీటి ఎద్దడిని నివారించటానికి సాయి నగర్ వీధిలో బోరు వేయిస్తున్నామని సర్పంచ్ దురియా పుష్పలత తెలిపారు. శుక్రవారం ఆమె బోరు కొట్టాడానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి నీటి కొళాయి కనెక్షన్ల ఇవ్వాలని ఉద్దేశంతో ఈ బోరు ఇక్కడ కొట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. రెండు లక్షల యాభై వేల రూపాయలు పంచాయితీ నిధులతో ఈ బోరు వేస్తున్నట్టు చెప్పారు. ట్యాంకు కట్టి వాటికి ప్రతి ఇంటికి కుళాయి కలెక్షన్లను ఇస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ నాయుడు ఎంపీటీసీ, దాసరి ధారలక్ష్మి పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు మెడికిల్ కిట్లు పంపిణీ



**కోటవురట్ల, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

కోటవురట్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో శుక్రవారం అంగన్వాడీ కార్యకర్తలకు ఐసిడిఎస్ పిఓ సుజాత మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగ న్వాడీ కేంద్రాలు, మిని అంగన్వాడీ కేంద్రాల కు కలిపి మొత్తం 247 మెడికల్ కిట్లు పం పిణీ చేశారు. మెడికల్ కిట్‌లో పిల్లలకు అవసరమైన మందులు, కళ్లకు, చెవి పోటుకు సంబంధిం చిన డ్రాప్స్, వివిధ చర్మవ్యాధులకు సంబంధించి అయింట్ మెంట్స్ ఉన్నాయన్నారు. ఈకార్య క్రమంలో సూపర్ వైజర్లు సత్యశ్రీ తదితరుల పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ బాధ్యతారాహిత్యం వల్లే గిరిజన విద్యార్థి మృతి


**మృతుని కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియ చెల్లించాలి -కొండబాబు కుటుంబ సభ్యునికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి -ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి -గిరిజన విద్యార్థుల మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలి : గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ**




**జి.మాడుగుల, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

జి.మాడుగుల గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థి జర్త కొండబాబు మృతి చెందడానికి ప్రిన్సిపాల్ బాధ్యత రాహిత్యాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాస్తా రోకో చేపట్టారు. అనంతరం గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్, జిల్లా నాయకులు జగ్గందొర దీనబంధు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పాంగి జీవన్ కృష్ణ, కొర్ర కార్తీక్‌లు మాట్లాడుతూ మండలంలో గల గిరిజన గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి జర్త కొండబాబుకు తోటి విద్యార్థులు (సాయిశరత్, దిలీప్, మహేంద్ర సాయి)ల మధ్య 6వ తేదీ సాయంత్రం ఘర్షణ చోటు చేసుకున్న ఘటనలో తీవ్ర గాయాలు పాలైన జర్త కొండబాబు కేజీహెచ్ విశాఖపట్నంలో చికిత్స పొందుతూ 15వ గురువారం సాయంత్రం మరణించిన విషయం తెలిసిందే. తీవ్ర గాయాలు పాలైన విద్యార్థి జర్త కొండబాబును 7న పాఠశాల హెల్త్ అసిస్టెంట్ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించిన అనంతరం తీవ్ర జ్వరం 102.8డిగ్రీలు ఉండగా తెలిసి కూడా ప్రిన్సిపాల్ బాధ్యత రాహిత్యంగా సెలవిచ్చి ఒక విద్యార్థికి తోడుపెట్టి ఇంటికి పంపించి వేయటం వల్లే చికిత్స అందక గాయాలు తీవ్రమై ప్రాణపాయ స్థితిలో ఉండగా జి.మాడుగుల ఆరోగ్య కేంద్రంలో తల్లి తండ్రులు 14న తీసుక వచ్చిన విషయం తెలిసి కూడా పక్కనే ఉన్న ప్రిన్సిపాల్ కనీసం వెళ్లి ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకోలేదంటే గిరిజన విద్యార్థుల పట్ల విపక్ష పూరితమైన వైఖరి స్పష్టమవుతుందని దాడిచేసిన విద్యార్థులపై నేటికి ఏటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని జరిగిన ఘటన విద్యార్థి తల్లి తండ్రులకు తెలియజేయకుండా ప్రిన్సిపాల్ బాధ్యత రాహిత్యంగా వ్యవహరించడం వల్లే విద్యార్థి మరణించాడన్నారు. ఇంట్లో మరణిస్తే తల్లి తండ్రులపై నెపం నెట్టి కుట్ర చేయడం తగదన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వెంటనే గిరిజన విద్యార్థుల మరణాల పట్ల స్పందించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన కొండబాబు కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు మల్లేశ్ భగీరథ భాస్కర్ శ్రీను విద్యార్థులు సీఐటీయు పాల్గొన్నారు.


## విద్యార్థి మృతిపై చట్టపరమైన చర్యలు : ఎస్టీ కమిషన్



**జి.మాడుగుల, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

జి.మాడుగులలో ఎస్టీ కమిషన్ సభ్యుడు ఎ.వి.శ్వేశ్వరరావు సందర్శించి విద్యార్థి మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థి మృతి చెందినట్లు, విద్యార్థి మరణానికి కారకులైన వారందరిపై ఎస్టీ కమిషన్ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు.

## విద్యార్థి మరణాలు కాదు.. ప్రభుత్వ హత్యలే ..




**పాడేరు, డిసెంబర్16, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలికి లక్కు, మాట్లాడుతూ మొన్న, నిన్న, నేడు జరిగిన గిరిజన బిడ్డల మరణాలు ప్రభుత్వ హత్యలుగా భావించవచ్చునని. శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరణించిన గిరిజన విద్యార్థి కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి. మరణానికి కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టించుకోని పిఓ ఉంటే పాఠశాలలో మరణాలు పెరుగుతూనే ఉన్నాయని తప్ప తగ్గదని ఆరోపించారు. గిరిజన ప్రాంతంలో జి.మాడుగుల మండలం గురుకుల పాఠశాలలో చదువుతున్న కొండబాబు అనే విద్యార్థి కేజీహెచ్ విశాఖపట్నంలో మరణించాడని పాఠశాలలో విద్యార్థులు పోష్టికాహార సరిగా అందక విద్యార్థులకు అనేక రోగాలు వస్తున్నాయన్నారు. నెంబర్ వన్ స్కూల్ పాడేరులో విద్యార్థి మృతి చెందడం, డోక్కూల విద్యార్థి అనారోగ్యంతో ఇంటికి వెళ్లి చనిపోవడం ఇప్పుడు జిమాడుగుల విద్యార్థి కొట్టుకొని చనిపోవడం పాడేరు జూనియర్ కాలేజీలో ఒక విద్యార్థి బలవంతంగా నలుగురు విద్యార్థులు తలమీ కొట్టడం ఇలా ఎంత జరుగుతున్నా స్కూల్ యాజమాన్యం దానిపై క్రమ శిక్షణ ఇచ్చే దాంట్లో చాలా బలహీనంగా ఉందని భావించవచ్చని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలికి లక్కు అన్నారు. వీరందరిని సరిచేసే ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ బాధ్యతారహితంగా ఉందన్నారు. ఇంతమంది విద్యార్థుల మరణాలు ఈ పాఠశాలలో ఏ ఉపాధ్యాయుడు పైన కూడా చర్య తీసుకోకపోవడం ఆలోచించవలసిందే అన్నారు. దీనికి ఐటిడిఏ పూర్తి బాధ్యత వహించాలని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ పర్యవేక్షణ చేసే దాంట్లో బలహీనత కనిపిస్తోందని ఆయన అన్నారు. ఐటిడిఏకి గోపాలకృష్ణ పిఓ వచ్చిన తర్వాత స్పందనకు ఇచ్చిన ఏ సమస్య కూడా పరిష్కారం కాలేదని లక్కు ఆరోపించారు. మృత్యువాత పడిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని, రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని గిరిజన సంఘంగా డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి చిట్టిబాబు గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరసయ్య పాల్గొన్నారు.

## సాధారణంగా సర్వ సభ్య సమావేశం



**జి.మాడుగుల, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మండల సర్వ సభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ కొర్ర పద్మ ఆధ్వర్యంలో జరిగింది. సచివాలయంలో సిబ్బంది సరైన సమయ పాలన పాటించడం లేదని పలువురు సభ్యులు సభా దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ పథ కాలు ఆన్‌లైన్ చేయడంలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఎంపీపీ పద్మ, జడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి తెలిపారు. సర్వసభ్య సమావేశంలో శాఖాల వారిగా అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు వివరించారు. వంజరి సచివాలయ సిబ్బంది ఫ్యామిలీ మెంబర్ ధృవ పత్రం మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రెండవ ఉప ఎంపీపీ సత్యనారాయ ణ తెలిపారు. పలు సచివాలయాల్లో ఇదే పరిస్థితి నెలకొందని గురుకుల పాఠశాల విద్యార్థి మృతిపై పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని, కుటుంబానికి తగిన న్యాయం చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థుల మరణాలు జరుగుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సంబంధిత విద్యాశాఖ అధికారులను నిలదీశారు. బ్యాంకు పినోలు లబ్ధిదారులను మోసం చేసి వారి నుంచి డబ్బులు వసూలు చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై శ్రీనివాసరావు హెచ్చరించారు.

## ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు వైద్య పరీక్షలు

**పాడేరు, డిసెంబర్16,ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా ఆదేశానుసారం శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వివిధ శాఖల సిబ్బందికి రక్తపోటు, హిమోగ్లోబిన్ మున్నగు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా కార్యాలయ వైద్యాధికారి డా.బి.రాణా ప్రతాప్ తెలియజేశారు. 54 మందికి చికిత్సలు నిర్వహించి 4 మంది రక్తహీనత గల వారికి రక్త హీనత నివారణకై ఐరన్ మాత్రలను వాడాలని తెలిపారు. 6 మంది రక్తపోటు ఉన్న వారికి సమీప ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో వెళ్లి పరీక్షలు చేసుకొని మందులను తీసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా చెకప్‌లు చేసుకుంటూ రోజువారి ఆహారంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన ఆరోగ్య సూత్రాల గూర్చి వివరంగా తెలియజేశారు. ఏ విధమైన ఆరోగ్య సమస్యలు వచ్చినా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు మందులను వాడాలని సూచించారు. అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, పాడేరు ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, పి.హెచ్.సి మినుములూరు వైద్య సిబ్బంది ఎస్.నాగరాజు, కృష్ణవేణి, సంధ్య హుకుంపేట వైద్యసిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సహాయకుల ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**పాడేరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

పాడేరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న పాడేరు మండలం పి.గొందురు, దేవరాపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ సహాయకులు పోస్టులను అర్హత గల స్థానికులతో ఖాళీలను ఎస్టీ మహిళా అభ్యర్థులచే భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాడేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి పి.ఝాన్సీరాణీ శుక్రవారం పేర్కొన్నారు. దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలని నివాసమై ఉండాలని 10వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని, 10వ తరగతి పాసు కాలేకపోయినా పై విద్యార్హత ఉన్న వ్యక్తులు దరఖాస్తులు పరిశీలించనున్నామని పిఓ తెలిపారు. 21 ఏళ్ళు నిండి 35 ఏళ్ళు వయస్సు నిండి 1.07.22కి వయస్సు నిండి ఉండాలన్నారు. ఈ ఖాళీ పోస్టులకు ఎస్టీ అభ్యర్థులు మాత్రమే అర్హులని పిఓ స్పష్టం చేశారు. దరఖాస్తులు ఈనెల 17 నుంచి 27వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు పాడేరు ఐసిడిఎస్ కార్యాలయాని అందజేయాలని లేదా పోస్టు ద్వారా గాని అందజేయాలని పిఓ ఝాన్సీరాణి తెలియజేశారు. నిబంధన ప్రకారం వచ్చిన దరఖాస్తులు చేసిన అభ్యర్థులను మాత్రమే ఇంటర్వ్యూలకు పిలువనున్నామని పిఓ ఝాన్సీ రాణి స్పష్టం చేశారు.

## గిరిజన విద్యార్థుల వరస మృతులకు అధికారులే కారణం

### ఏఐటీయూసీ జిల్లా కో-కన్వీనర్ అమర్




**పాడేరు, డిసెంబర్16, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాఠశాలలలో గిరిజన విద్యార్థుల వరస మృత్తులకు కారణం అధికారులేనని ఏఐటీయూసీ అల్లూరి జిల్లా కో కన్వీనర్ అమర్ మండిపడ్డారు. దాదాపు రెండు నెలల వ్యవధిలోనే విద్యార్థులు వరసగా చనిపోతున్నారని దీనికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్య వ్యవహారమేనని అన్నారు. ఆరోగ్యం బాగోక ఉన్న పరిస్థితులలో విద్యార్థులను ఆసుపత్రులకు తీసుకెళ్లి మెరుగైన వైద్యం అందించకుండా తల్లిదండ్రుల వద్దకి తమ గ్రామాలకు విద్యార్థులను తరలించడం వలన అక్కడ సరైనటువంటి వైద్య సదుపాయాలు అందక అతి చిన్న వయసులోనే విద్యార్థులు ప్రాణాలు విడుస్తున్నారన్నారు. జి.మాడుగుల ఏపిఆర్ స్కూల్‌లో విద్యార్థుల కొట్లాటలో కొండబాబు అనే విద్యార్థి విషయంలో కూడా అదే పరిస్థితి కనబడిందని ఆ నిర్లక్ష్య కారణంగా ఒక పసి ప్రాణం కోల్పోవడం జరిగిందని ఈ మధ్యకాలంలో డుంబ్రిగుడా, పాడేరు, డోకులూరు, జి.మాడుగులలో ఏపిఆర్ స్కూల్‌లో విద్యార్థుల మృతులకు కూడా కారణం ఇదేనని ఆయన మండిపడ్డారు. విద్యార్థుల మృతులకు పాఠశాల అధికారులే కారణం కనుక విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షలు యిచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## 30న జరగబోవు ఆదివాసి గర్జనను విజయవంతం చేయాలి

**బోయ వాల్మీకులను ఆదిపత్య కులాలను ఎస్టీ జాబితాలో చేరిస్తే ఊరుకునేది లేదని ఈనెల 18 19 తేదీల్లో ఆదివాసి హక్కుల పరిరక్షణ యాత్రను జయప్రదం చెయ్యాలని గిరిజన ఉద్యోగుల సంఘం, ఆదివాసి జేఏసీ**

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



ఆదివాసి హక్కుల పరిరక్షణ యాత్ర 18,19 తేదీల్లో ముంచంగిపుట్టు మండలంలో నిర్వహించడం జరుగుతుందని అనంతరం ఈనెల 30న పాడేరులో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ఆదివాసి గిరిజనులు మేధావులు అంతా విజయవంతం చేయాలని గిరిజన ఉద్యోగుల సంఘం, ఆదివాసి జేఏసీ నాయకులు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ముఖి రామకృష్ణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సీసా కృష్ణారావు సొలగం మాలయ్య కొండపడాల్ నాగేశ్వరరావు చినుగున్ని పడాల్ రాజు పడాల్ బాలరాజు కామేష్ మాజీ సర్పంచ్ బలరాము బిఎస్పి నాయకులు వంతెనప మాధవరావు డిటిఎఫ్ మండల అధ్యక్షులు కిముడు సురేష్ కుమార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆదివాసీ పరిరక్షణ యాత్రకు సంబంధించి పోస్టర్ను సైతం ఆవిష్కరించారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆదిపత్య కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధమని వారు అభిప్రాయపడ్డారు. అదే విధంగా జీవో నెంబర్ 52 శామ్యూల్ ఆనంద్ కమిషన్‌ను రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు. స్థానిక ఆదివాసీలకు వందశాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ షెడ్యూల్ ప్రాంతాల ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని డిమాండ్ చేశారు. పాలకపక్షాల ఆదివాసీ వ్యతిరేక విధానాలను అందరూ సభిష్టిగా ఎండగట్టాలని, జీవో నెంబర్ 3 రద్దు విద్య ఉద్యోగ ఆర్థిక రంగాల్లో తీవ్ర ప్రభావం చూపిస్తుందని వారు అన్నారు. టిడిపి మిత్ర పక్షమైన బిజెపి మౌనంగా అంగీకరించిందని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చడానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారన్నారు. మనకంటే అభివృద్ధి చెందిన కులాలను ఎస్టీల్లో కలపడం వలన ఏజెన్సీ ప్రాంత ఆదివాసులు పూర్తిగా నష్టపోతారని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## మినీ అంగన్వాడి కార్యకర్తల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**హుకుంపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ హుకుంపేట పరిధిలో అంగన్వాడీ కేంద్రాలలో సహాయకులు మిని అంగన్వాడీ కార్యకర్తలు కోసం అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు చేసుకోవచ్చని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి మనీ పేర్కొన్నారు. గన్నేరు పుట్టు సంతారి రంగశీల గడుగుపల్లి కొత్తపల్లి తదితర అంగనవాడి కేంద్రంలో ఖాళీగా ఉన్నాయని ఈనెల 17వ తేదీ నుండి 27వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు నేరుగా గాని లేకపోతే పోస్టల్ ద్వారా గాని దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. అయితే 21 సం.ల నుండి 35 సం.ల వయసు కలిగిన మహిళ వివాహిత అభ్యర్థులు మాత్రమే అర్హులని అదే కాక పదోతరగతి ఉత్తీర్ణ పొంది ఉండాలని ఆమె తెలిపారు. కావున అర్హులైన మహిళా అభ్యర్థులు తప్పక దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

## ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలు

**యలమంచిలి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



యలమంచిలి పురపాలక సంఘ పరిధిలో శుక్రవారం క్లాప్ ఐఈసీ ఇంటెన్సివ్ ఆక్టివిటీస్‌లో భాగంగా మున్సిపల్ ఆఫీస్ నందు ఐదవ రోజు కమిషనర్ కృష్ణవేణి, వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. మొదటి నాలుగు రోజులు జరిగిన కార్యక్రమాలను వివరించడంతో పాటు మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ సిబ్బంది శానిటేషన్ విధుల లో భాగంగా చేసే వివిధ కార్యక్రమాలను ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. దానితో పాటుగా శానిటేషన్ వర్కర్లు ఉపయోగించే పరికరాలు ప్రదర్శన, మెప్మా, యూనిసెఫ్ సహకారంతో ఏర్పాటు చేసినటువంటి సాంకేతిక వాటర్ ట్యాంక్ ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, టిపిఓ, మెప్మా సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతులు నోచుకున్న బోర్లు



**హుకుంపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో సాయిబాబా గుడి వద్ద గత కొన్ని నెలలుగా మరమ్మతులకు గురైన బోర్లను పంచాయితీ అధికారులు శుక్రవారం మరమ్మతులు చేయించారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన బోర్లు మరమ్మత్తులు చేయించడానికి ముందుకు రాకపోవడంతో స్థానికులు కొంతమంది ప్రతి వ్యాపా రుల వద్ద నుండి కొంత సొమ్మును సేకరించి మరమ్మతులు చేయించుకుందామని అనుకు న్నారు. అయితే ఈ విషయం తెలుసుకున్న పంచాయితీ అధికారులు హడావుడిగా శుక్రవారం బోర్లు మరమ్మత్తు చేయించి నీటి సరఫరాను అందుబాటులో తెచ్చారు.

## మృతుని కుటుంబానికి వైఎస్సార్ బీమా సహాయం

**భీమునిపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



భీమిలి జీవీఎంసీ 3వ వార్డ్ తోటవీధి సచివాలయం పరిధిలో రెల్లి వీధి వాస్తవ్యులు కి.శే.చెన్న శ్రీను అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం ముక్కి కృష్ణకి తెలిసిన వెంటనే స్థానిక సచివాలయం సిబ్బందితో మాట్లాడి వారికి వై.ఎస్.ఆర్ బీమ పథకం కింద రూ.1లక్ష వచ్చేలా చేశారు. తక్షణం రూ.10,000 తక్షణ సహాయం కింద ఇవ్వడం జరిగింది. సచివాలయం వెల్ఫేర్ ఎం.జయశంకర్, విఆర్వో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



### చిట్టివలస - తగరపువలస నాగవంశ సంక్షేమ సంఘం

## వ్యవస్థాపకుడు కాళ్ళ గురు నాయుడు మృతి

**భీమునిపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

చిట్టివలస-తగరపువలస నాగవంశ సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకుడు, కె.జి.హెచ్. మొట్టమొదటి రేడియాలిస్ట్ కాళ్ళ గురునాయుడు(80) శుక్రవారం చిట్టివలసలో స్వగృహంలో మృతి చెందారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన కేజీహెచ్ లో మొట్టమొదటి రేడియాలిస్ట్‌గా 42సంవత్సరాలు పనిచేశారు. నాగవంశ సంఘానికి సేవలందించారు. ఆయన కుమారుడు కాళ్ళ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీలో చాలా కాలం అనేక పదవులు చేపట్టారు. కె.జి.హెచ్. ఎముకలు విభాగం చీఫ్ డా.శివానంద, భీమిలి మండలం వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, చిట్టివలస -తగరపువలస నాగవంశ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు చిలక నర్సింగరావు, అధ్యక్షులు ఎన్నింటి వెంకట్రావు, కార్యదర్శి లచ్చుబుగత గణపతిరావు, బోని శ్రీనివాసరావు, జోగారావు, కె.ముత్యాల నాయుడు, రవి, శ్రీనివాసరావు నివాళులర్పించారు.

## కుంతీ మాధవ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

**పద్మనాభం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభంలో వెలిసిన శ్రీ కుంతీమాధవ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. నెల రోజుల పాటు జరుగుతాయని ఆలయ ఉత్సవ నిర్వహణ నిర్వాహకులు తెలిపారు. పల్లకిలో స్వామివారిని ఊరేగింపు కార్యక్రమం మొదలుకొని లక్ష్మీదేవికి కుంకుమార్చన చేస్తారు. వచ్చే నెల జనవరి 14న భోగి రోజు గోదా కళ్యాణంతో ఉత్సవాల ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులందరూ ఈ ఉత్సవాలలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## 18న మెగా ఉచిత వైద్య శిబిరం

**పద్మనాభం డిసెంబర్ 16 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం నేరెళ్లవలస గ్రామపంచాయితీ విజయానందపురంలో ఉన్న జడ్పీహెచ్ స్కూల్ ప్రాంగణంలో 18న ఉచిత వైద్య శిబిరాన్ని సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ స్టీల్ ప్లాంట్ల సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు సత్యసాయి జిల్లా గ్రామ సేవా సమితి ఇన్‌చార్జ్ ఎం.ఈశ్వరరావు తెలిపారు. ఈ శిబిరంలో కంటి సమస్యలు ఎముకలకు సంబంధించి కీళ్ల నొప్పులు ఊపిరితిత్తులు గుండె వ్యాధులు దంత సమస్యలు నోటి సమస్యలు స్త్రీలు పిల్లల సమస్యలకు సంబంధించి పరీక్షలు చేస్తారని తెలిపారు. రోగులు తమ వద్ద ఉన్న పాత రిపోర్టులను తప్పక తీసుకురావాలని ఈ శిబిరం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని శిబిరాన్ని అనారోగ్య సమస్యలతో ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపద్దు : ట్రాఫిక్ ఎస్సై ఈశ్వరరావు

**యలమంచిలి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**


మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 8మందికి యలమంచిలి న్యాయస్థానం జైలు శిక్ష, జరిమానా విధించినట్లు శుక్రవారం ట్రాఫిక్ ఎస్సై డి.ఈశ్వరరావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇటీవల నమోదు చేసిన 8కేసులకు కోర్టు జైలు శిక్ష, జరిమానా విధించినట్లు తెలియజేశారు. వీటిల్లో ముగ్గురికి, 5 గురికి ఒక రోజు జైలు శిక్ష, ఒకరికి నాలుగు రోజులు శిక్ష, ఒకరికి మూడు రోజులు జైలు శిక్ష విధించినట్లు, ఒకరికి రూ.10,000 జరిమానా విధించారన్నారు. మద్యం సేవించి వాహనం నడిపడం వలన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

## 18న హాకీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**యలమంచిలి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

హాకీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న సబ్ జూనియర్, జూనియర్ బాలుర బాలికల రాష్ట్ర పోటీలలో పాల్గొనుటకు, హాకీ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసిన తాత్కాలిక అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ ఎడిహెచ్‌ఓసి కమిటీ ఆధ్వర్యంలో సబ్ జూనియర్, జూనియర్ బాలుర బాలికల విభాగాలకు ఎంపిక పోటీలు ఆదివారం 18న మధ్యాహ్నం 1 గంటకు యలమంచిలి ప్రభుత్వ కళాశాల మైదానంలో జరుగునని కమిటీ తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న హాకీ క్రీడాకారులలో ప్రతిభ గల వారిని ప్రోబబుల్స్‌గా ఎంపిక చేసి వారికి కోచింగ్ క్యాంపు నిర్వహించి, మంచి ప్రతిభ కనబరిచిన వారిని అనకాపల్లి జిల్లా హాకీ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని కమిటీ తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని హాకీ క్రీడాకారులు అందరూ ఆదివారం జరుగు ఈ ఎంపిక పోటీలలో పాల్గొనవలసిందిగా కమిటీ కోరారు.


## గొర్రెలు మేకలకు వచ్చే మసూచి వ్యాధిపై జాగ్రత్తగా ఉండాలి



**పద్మనాభం డిసెంబర్ 15 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కొవ్వాడ పెంట గ్రామాలలో గొర్రెలకు మేకలకు వచ్చే మసూచి వ్యాధులపై పాండ్రంగి పశు వైద్యాధికారి డా.నిరుపమ గొర్రెలు మేకలు పెంపకం దారులకు తగు సూచనలు తెలిపారు. ఈ వ్యాధి వేసవి కాలం లేదా చలికాలంలో జీవాలకు సోకే వ్యాధుల్లో ముఖ్యమైనదని మసూచి వ్యాధి మేకల కంటే గొర్రెలలో తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఈ వ్యాధి కాప్రి ఫాక్స్ అనే సూక్ష్మ జీవి వల్ల వస్తుందని తెలిపారు. వ్యాధి లక్షణాలలో భాగంగా అధిక జ్వరం వెంట్రుక లేని భాగంలో తొడ క్రింద తోక క్రింద ముక్కు రంధ్రాలు పెదవుల మీద జననేంద్రియాలు కనురెప్పలు పొదుపు మీద ఎక్కువగా మసూచి లక్షణాలు కనిపిస్తాయని వ్యాధి సోకిన వారం రోజుల్లో ఈ లక్షణాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ముందు ఎర్రని దద్దుర్లు పొక్కులు ఏర్పడి కళ్ళనుండి నీరు నోటి నుండి పొంగు ముక్కు నుండి చీము కారుతుందని ఈ వ్యాధి చర్మం మీదనే కాకుండా శ్వాస జీర్ణకోశ వ్యవస్థ పై ప్రభావం ఉంటుందని ఈ ప్రభావం వల్ల శ్వాస తీసుకోకపోవడం రక్త విరోచనాలు వస్తాయని చూడి గొర్రెలు మేకలు ఈసు కొనిపోయే అవకాశాలు ఉంటాయని ఆడ గొర్రెలలో పొదుగుకు ఈ వ్యాధి సోకి వ్యాప్తి చెందుతుందని తెలిపారు. నీటి తొట్టెలు ఇతర తాకే వస్తువుల ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని మందలోకి ప్రవేశించాక ఎక్కువ జీవాల కు వ్యాప్తి చెందుతుందని కావున గొర్రెలకు మేకలకు మసూచి టీకాలను వేయించుకోవాలని కోరారు. గొర్రెలు మేకల పెంపకం దారులు లాభసాటిగా ఉండాలంటే తప్పనిసరిగా ఈ మసూచి టీకాలను వేయించుకోవాలని పెంపకం దారులకు సూచనలు చేశారు. ఈ టీకాలను కొవ్వాడ పెంట గ్రామాలలో ఉన్న 400 మేకలకు వంద గొర్రెలకు మసూచి టీకాలను వేట జరిగిందని తెలిపారు. డా.అనుపమతో పాటు పాండ్రంగి వైద్య సిబ్బంది విఎల్‌వో ఎస్.దేశాయ్ పాల్గొన్నారు.

## క్రిస్‌మస్ న్యూఇయర్ వేడుకలకు సిద్ధం



**పిఎం పాలెం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

స్థానిక బీచ్ రోడ్‌లోని పార్క్ హెూటల్ నందు అంతర్జాతీయ బ్రాండెడ్ రెడీమేడ్ దుస్తుల ప్రదర్శన, అమ్మకాలను నిర్వహిస్తున్నారు. గత ఏడాది విశాఖ ప్రజలు చూపిన ఆదరణ తోనే ఈ ఏడాది కూడ తమ వార్షిక స్టాక్ క్లియరెన్స్ అమ్మకాలను విశాఖ నగరంలో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శన కమ్ అమ్మకాలు ఈ నెల 17వ తేదీ నుండి 20 వ తేదీ వరకు నాలుగు రోజులు పాటు నిర్వహిస్తున్నమని, కుటుంబంలోని ప్రతి ఒక్కరికి నచ్చే వేలాది రకాల తాజా స్టాక్ ప్రదర్శనలో ఉంచినట్లు చెప్పారు. సకుటుంబంగా విచ్చేసి ఈ అపుర్వ అవకాశం వినియోగించుకుని రాబోయే క్రిస్ మస్ న్యూఇయర్, సంక్రాంతి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకోవలసినదిగా నిర్వాహకులు కోరుచున్నారు.



# కొండవాలు ప్రాంతాలకు అదనంగా నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రికి విన్నవించిన కె కె రాజు

**అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

కొండవాలు ప్రాంతాలకు అదనంగా నిధులు కేటాయించాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ మేరకు గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమంపై అమరావతి సీఎం క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కె కె రాజు పాల్గొన్నారు అనంతరం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి ఉత్తర నియోజకవర్గంలో కొండవాలు ప్రాంతాల అభివృద్ధి కొరకు ప్రత్యేకమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.

నియోజకవర్గంలో ఉన్న గెడ్డల నిర్మాణంకు సంబంధించిన త్వరితగతిన నిధులు మంజూరు చేయానలి కోరుతూ ఈ సందర్భంగా వినతిపత్రం సమర్పించారు. అందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు కె కె రాజు తెలిపారు.

# మంత్రులు ఎమ్మెల్యేలకు సీఎం జగన్ డెడ్ లైన్..?

**విశాఖపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

గడప గడపకు మన ప్రభుత్వంపై అమరావతి తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో వర్క్ షాప్ జరిగింది. సీఎం జగన్ అధ్యక్షతన జరుగుతున్న ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, రీజనల్ కో ఆర్డినేటర్లు, పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, ఇతర సీనియర్ నేతలు హాజరయ్యారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం జగన్‌కు నివేదికలు అందాయి. ఎమ్మెల్యేల పనితీరుపై ఐ ప్యాక్ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రెండున్నర నెలల తర్వాత ఈ సమీక్ష జరుగుతోంది. గత సమావేశంలో కొంతమంది మంత్రులు సహా 27 మంది వెనకబడ్డారని సీఎం జగన్ చెప్పారు. జనవరి నుంచి ఎమ్మెల్యేలకు సపోర్ట్‌గా గడప గడప కార్యక్రమంలో కొత్త నెట్‌వర్క్ అందుబాటులోకి రానుంది. ఎమ్మెల్యేలకు సహాయంగా పార్టీ గృహ సారధులు, సచివాలయాల కన్వీనర్లు రానున్నారు. 2023 జూన్, జూలై నాటికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సీఎం జగన్ డెడ్ లైన్ పెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. జనవరి నుంచి మరింత వేగం పెంచే విధంగా కసరత్తు జరుగుతోంది. నియోజవర్గం అంతా పూర్తి చేయడానికి 8, 9 నెలల సమయం సరిపోదని, ఒక ఏడాదిలో 60 సచివాలయాలను మాత్రమే పూర్తి చేయగలమని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తి చేయడానికి మరో ఐదారు నెలల సమయం పడుతుందని వివరించారు. సచివాలయాల పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని రోడ్ల విషయంపై ఇంకాస్త దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. పనితీరు మెరుగు పరుచుకోకపోతే టికెట్ విషయంలో ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత ం కార్యక్రమంలో వైకాపా ఎమ్మెల్యేల పనితీరుపై చేసిన సర్వే నివేదికను సీఎం జగన్ వెల్లడించారు. ఈ కార్యక్రమం నిర్వహణలో 32 మంది ఎమ్మెల్యేలు వెనుకబడినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయ కర్తలతో సీఎం జగన్ సమావేశమై కార్యక్రమం అమలు తీరుపై చర్చించారు. నివేదికలో వెనుకబడిన 32 మంది ఎమ్మెల్యేలు తీరు మార్చుకోవాలని గట్టిగా హెచ్చరించారు. ఒకవేళ తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో సీట్లు ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.



# రైతు భరోసా కేంద్రాలతో సేవలన్నీ ఒకేచోట

**-రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**

**(అల్లిపురం) డిసెంబర్ 16, ప్రభాబతవార్త**



రైతుల అవసరాలు తీర్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు) వన్- స్టాప్ సొల్యూషన్‌గా పని చేస్తున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్‌తో మర్ వెల్లడించారు. రాజ్యసభలో శు క్రవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాభిస్తూ మిగతా11లో

## ఉపమాక వెంకన్న ఆలయంలో

# ధనుర్మాసోత్సవాలు ప్రారంభం





**నక్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శుక్రవారం రాత్రి ధనుర్ లగ్న ప్రారంభంతో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. దీనిలో మిగతా11లో

# దేశంలో అగ్రశ్రేణి నగరాల సరసన విశాఖపట్నం



**జాతీయ సర్వేలో వెల్లడి : ఎంపీ వి.విజయసాయిరెడ్డి**

**అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ కార్యనిర్వాహక రాజధాని కావడానికి సిద్ధమౌతున్న విశాఖపట్నం జాతీయ స్థాయిలో అగ్రశ్రేణి నగరాల సరసన నిలిచినట్టు ఆలిండియా సర్వేలో వెల్లడయ్యిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సర్వేలో (సులభతరజీవనం అనే అంశంలో) మొదటి పది భారత నగరాల్లో వైజాగ్ స్థానం సంపాదించిందని వెల్లడించారు. నవ్యాంధ్ర రాజధాని కావడానికి అన్ని అర్హతలు ఉన్న విశాఖ ఇలా దేశవ్యాప్తసర్వేలో ఉత్తమ ర్యాంక్ సంపాదించడం సంతోషదాయకమే గాని, ఆశ్యర్యం కలిగించే విషయం కాదన్నారు. నవంబర్ 9న మొదలైన సిటిజెన్ పర్సెప్షెన్ సర్వే ఫర్ ఈజ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్-2022 ఆన్‌లైన్ సర్వే ప్రకారం చూస్తే దేశంలో సులభతర జీవనంలో అగ్రస్థానంలో నిలిచినట్లు తెలిన, నగరాల్లో విశాఖపట్నం 9వ స్థానం సంపాదించింది. కిందటేడాది సులభతర జీవనం అనే అంశంపై పది లక్షల జనాభా దాటిన సిటీల కేటగిరీలో జరిగినసర్వేలో విశాఖపట్నం 15వ స్థానం మిగతా11లో

# తాడేపల్లిలో సీఎం సమీక్షా సమావేశం

**అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



విశాఖ ఉమ్మడి జిల్లాలోని అధికార పార్టీ ఎమ్మెల్యేలకు వచ్చే ఎన్నికల్లో సీటు వస్తుందో రాదో ఓ స్పష్టత వచ్చేసింది. సీఎం మాత్రం మరో అవకాశం ఇచ్చినట్టుగా మాట్లాడినా అందిరిలోనూ కలవరం మొదలైంది శుక్రవారం తాడేపల్లిలో సీఎం నిర్వహించిన సమీక్షలో విశాఖ ఎమ్మెల్యేలకు చేసిన దిశ నిర్దేశం సీఎం లక్ష్యాలను తేట తెల్లం చేసింది. ఐ ప్యాక్‌లో సమస్త సమాచారం.. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కీలకమైంది. దీనికి ఐ ప్యాక్ నివేదిక ఎమ్మెల్యేల మెడకు చుట్టుకుంది. ఎవరు ఫుల్ టైం చేస్తున్నారు. ఎవరు మొక్కుబడిగా చేస్తున్నారు. ఎమ్మెల్యేల కదిలికలు నివేదికల ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడంతో ఎమ్మెల్యేలు ఇంచార్జిలు తెల్ల ముఖం వేశారు. అయినా సీఎం ప్రస ంగం ఐ ప్యాక్ నివేదిక మిని ఎమ్మెల్యే ల ప్రగతి ను తెలిపాయి. విశాఖలో గాజువాక, అనకాపల్లిలో మాడుగులకు ప్రధమ స్థానం దక్కింది ఐదుగురు ఎమ్మెల్యేల పని తీరు అసంతృప్తిగా ఉందని తేలింది వీరిలో ఒకరు అనకాపల్లి జిల్లా బాధ్యులు విశాఖలో టీడీపీ నుంచి వచ్చిన ఎమ్మెల్యే ఒకరు వీరి ప్రాంతాల్లో రోజుకు ఒక రెండు గంటల పాటు గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నారని సీఎం అగ్రహం ఆయా నియోజకవర్గాలకు నిధులు నిలిపి వేస్తారని చెప్పినట్టు సమాచారం.అనంతరం ఆయన సచివాలయానికి 12 గంటలు తిరగాల్సినదే సచివాలయం పరిధిలో ఖచ్చితంగా 12 గంటలు తిరగాలని సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారు. కొందరు నామమాత్రంగా ఒక రోజులోనే గడప గడప పూర్తి చేస్తున్నట్టు గుర్తించారు. వారికి సీఎం సైతం క్లాస్ తీసుకున్నారు. జిల్లాలో నంబర్ వన్‌గా నిలిచిన నాగిరెడ్డి ఇప్పటి వరకూ 50 సచివాలయాలు తిరిగారు. దీనికి గాను నాగిరెడ్డిని సీఎం ప్రత్యేకంగా అభినందించినట్టు సమాచారం.

# ఏయూలో పూర్వ విద్యార్థుల సమావేశానికి సర్వం సిద్ధం

**ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఇన్ఫోసిస్ జిఎంఆర్ గ్రూప్స్ ఛైర్మన్ జిఎం రావు**

**అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్న కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇన్ఫోసిస్ లిమిటెడ్ వ్యవస్థాపకులు ఆర్ ఎన్ నారాయణమూర్తి ముఖ్యఅతిధిగా హాజరవు తున్నారు. కార్యక్రమానికి ఏయూ జిఎంఆర్ సంస్థల ఛైర్మన్ ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక ఛైర్మన్ జిఎంరావు అధ్యక్షత వహిస్తారు. కార్యక్రమంలో ఏయూ విసి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఆచార్య బిలా సత్యనారాయణ పాల్గొంటారు అవంతి ఫీడ్స్ లిమిటెడ్ మిగతా11లో

# నేను ప్రధాని అయితే పార్లమెంట్‌లో బిల్లు పెట్టి న్యాయం చేస్తా

**కె ఏ పాల్ ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు**

**అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



విశాఖ కోర్టు సముదాయం బయట మాట్లాడిన కెఎపాల్ మన దేశంలో ఉన్న అవినీతి మరెక్కడ లేదు 2007 సెప్టెంబర్ నుంచి నా కేసు నడుస్తోంది. 2014 హైకోర్టులోనే ఈ కేసును డిస్మిస్ చేయమంటే ఎందుకు విశాఖలో ఈ కేసు నడుస్తోంది. 16ఏళ్ల నుంచి నా కాళ్ళు చేతులు కట్టేశారు. అనాధలకు వితంతువులకు సహాపడకుండా అడ్డుపడుతున్నారు. అవినీతి కేసులు మద్దతు ఇస్తున్న న్యాయవాదులు తీరు మార్చుకోవాలి. జడ్జిలు, న్యాయవాదులు దగ్గర జరుగుతున్న అవినీతి మీద పోరాడుతాను. నేను ప్రధాని అయితే పార్లమెంట్ లో బిల్ పెట్టి న్యాయం జరిగేలా వ్యవస్థను తీసుకొస్తాను అని తెలిపారు. ఈ వి ఎంలు మార్చుకుని టిఆర్ఎస్ ..బిజెపిలు రాజకీయలు చేస్తున్నారు అని, ప్రజాపాలన రావాలి అంటే ప్రజా శాంతి పార్టీ రావాలి. ఇంకో రెండేళ్లలో మన రాష్ట్రం శ్రీలంక అవుతుంది అని ఆంధ్రలో 5 లక్షలు కోట్లు, తెలంగాణలో 3 కోట్లు అప్పులపాలయ్యారు అని వివరించారు.

# 18 నుంచి సీఎం బాక్సింగ్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**విశాఖపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నగరంలో వైఎంసీఎ బీచ్‌రోడ్డులో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు సీఎం బాక్సింగ్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రెసిడెంట్ ఆంధ్రా బాక్సింగ్ అసోసియేషన్, ఏపీ మారీటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకట రెడ్డి తెలిపారు.



# సింహగిరిపై మోగింది నెలగంట

**ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం - స్వామి అమ్మవార్ల తిరువీధి**



**సింహాచలం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

సిరులొలికించే సింహాద్రి నాధుడు ఆలయంలో శుక్రవారం సాయంత్రం ధనుర్మాస ఉత్సవాలు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. సింహాద్రినాధుడు, శ్రీదేవి, భూదేవి ఉత్సవమూర్తుల ప్రతినిధిగా గోవిందరాజు స్వామిని ఆలయ కళ్యాణ మండపంలో ఆసీనులు చేసి విశేష పూజలు, పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాద్రి నాధుడు, గోదాదేవి, అమ్మవారి తిరువీధి వైభవంగా జరిపించారు. అనంతరం గోదాదేవి సన్నిధిలో అర్చక వర్గాలు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జరిపించారు. సరిగ్గా శుభముహూర్తాన జేగంట మోగించి నెలగంటకు శ్రీకారం చుట్టారు. ఆలయ గోపురంలో ఈ కార్యక్రమం వేద మంత్రాలు, మృదు మధుర మంగళ వాయిద్యాల నడుమ ధనుర్మాస ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్థానాచార్యులు టిపి రాజగోపాల్ పురోహితులు కరి సీతారామాచార్యులు, ప్రధానార్చకులు, ఇరగవరపు వెంకట రమణాచార్యులు, గొడపర్తి మిగతా11లో

# ఎమ్-ఈఎస్‌లో ఘోర ప్రమాదం

**కార్మికులపై పడిన కాంక్రెట్ మిక్సర్**

**ఒకరు మృతి - మృతుని బంధువుల ఆందోళన**

వార్త 11లో



# పంచాయితీ నోటీసులకు బేఖాతరు

**- యధావిధిగా అపార్టుమెంట్ నిర్మాణ పనులు**

**- అక్రమ లేఅవుట్ నుంచి 3లక్షల 50వేలు ముడుపులు అందినట్టు ఆరోపణలు**

**పాయకరావుపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



వుడా లేఅవుట్‌లో నిర్మిస్తున్న అక్రమ అపార్టుమెంట్ నిర్మాణాన్ని ఆపాలని పాయకరావుపేట పంచాయితీ నోటీసులు జారీ చేసినప్పటికీ పంచాయితీ అధికారుల నోటీసులు బేఖాతరు చేసి అపార్టుమెంట్ బిల్డర్ యధావిదిగా నిర్మాణపనులు చేపడుతున్నారు. పాయకరావుపేటలోభారీ అపార్టుమెంట్ల నిర్మాణం నిబంధనలకు త్రిలోదకాలు కోట్లలో డబ్బులు సంపాదిస్తున్న బిల్డర్లు అనే శీర్షికన వార్త దినపత్రికలో డిసెంబర్ 12వ తేదీన ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కధనంపై మిగతా11లో

# అఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముత్తంశెట్టి



**అల్లిపురం/పిఎంపాలెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



మధురవాడ గల శిల్పారామంలో శుక్రవారం అఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శనను మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మొదటిగా జ్యోతి మిగతా11లో

# మరోసారి నర్సీపట్నం ఆర్డీవో ఆకస్మిక బదిలీ



**నర్సీపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

మరోసారి నర్సీపట్నం ఆర్డీవో ఆకస్మిక బదిలీపై వెళ్లిన ఆర్డీవో భవాని శంకర్ తిరిగి రాక అని, ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు నర్సీపట్నం ఆర్డీఓ జయరామ్ బదిలీ అయ్యారు. గత ఆర్టీఓగా పనిచేసిన భవానీ శంకర్‌ను తిరిగి నర్సీపట్నం ఆర్డివోగా అధికారులు శుక్రవారం నియమించారు.

# గంజాయిపై ఉక్కుపాదం

**సీపీ శ్రీకాంత్ ఆదేశాల మేరకు పటిష్ట నిఘా**

**టూటౌన్, ఫోర్త్ టౌన్, ఆరిలోవ పోలీస్ స్టేషన్ల పరిధిలో దాడులు**

**మూడు కేసుల్లో 10 మంది నేరస్తులు అరెస్ట్**

**36,320 కేజీల గంజాయి. కారు, నాలుగు మొబైల్స్ రూ. 2,300లు స్వాధీనం**



11లో

# ఎకరాకు 25వేలు నష్టపరిహారం చెల్లించాలి

నక్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త



మాండూస్‌తుపాన్ కారణంగా నష్టపోయిన వరిసాగురైతులకు ఎకరాకు 25వేలు నష్టపరిహారం చెల్లించాలని నక్కపల్లి తహసిల్దార్‌కు అందచేసిన వినతిపత్రం ద్వారా కోరారు. ఇటీవల సంభవించిన మాండూస్ తుపాన్‌ప్రభావం అనకాపల్లిజిల్లాలో వరిసాగురైతులు కౌలురైతులకు తీవ్రమైన నష్టాన్ని కలిగించిందన్నారు. ఈతుపాన్ కారణంగా రైతులకు చేతికిఅందివచ్చిన వరిపంటనీట మునిగి తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. వెంటనే ప్రభుత్వంరెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులను గ్రామాలలో క్షేత్రస్థాయికి పంపించి ప్రతిరైతూ వరిపంటను పరిశీలించి ఏవిధంగా ఎంత విస్తీర్ణంలో పంటనష్టం జరిగినా నమోదుచేసితక్షణం నష్టపరిహారం అందించాలని కోరారు. జిల్లాలో అనేకప్రాంతాల్లో వరిపంట కోసిన పనలు తుపాన్ ప్రభావానికి నీటమునిగిన ధాన్యం బాగా తడిసినానిపోయి అనేక ప్రాంతాల్లోమొలకలు రావడం రంగుమారడం జరిగిందని దీనికారణంగా కూడా రైతులు అపారంగా నష్టపోయారని దీనినికూడా పరిగణలోనికి తీసుకోవాలన్నారు. తుపాన్‌పోయి నాలుగురోజులుఅవుతున్నా ఎక్కడాకూడా వ్యవసాయ రెవెన్యూ అధికారులు రైతులపంటలు పరిశీలించడం,నష్టాన్ని నమోదుచేయడం జరగలేదన్నారు. రోజులు గడిచేకొలదీ రైతులు వరిపంటను కుప్పలు వేసుకోవాలని వెంటనే నష్టాన్ని గుర్తించకపోతే రైతులు మరింత నష్టపోవలసివస్తుందన్నారు. ఎస్‌రాయవరం మండలం తిమ్మాపురం రెవెన్యూపరిధిలో తుమ్మశంకర్రావతోపాటుగా అనేకమంది నష్టపోయారన్నారు. అదే మండలంలో గుడివాడ రెవెన్యూలోమైలపల్లి పెద్దసోమోదు అలాగే మైలపల్లితాతయ్యలుతో పాటుగా చాలామంది రైతులు పంటలనష్టపోవడం జరిగిందన్నారు. నక్కపల్లిమండలం ఉపమాక రెవెన్యూ మనబాలవానిపాలెం,గునుపూడి రెవెన్యూపరిధిలోనూ గొడ్డిచెర్ల, ఉద్దండపురం, ఒడ్డిమెట్ట, వేంపాడు రెవెన్యూపరిధిలో అపారనష్టంను రైతులు చవిచూసారన్నారు. తక్షణం నష్టపోయిన వరిరైతులకుకౌలురైతులకు ఎకరాకు రూ25వేలు చెల్లించి ఆదుకోవాలని ఈసంధర్భంగా నక్కపల్లి డిప్యూటీతహసిల్దార్ నీరజకు ఇచ్చిన వినతిపత్రం ద్వారా వీరు కోరారు. ఈకార్యక్రమంలో ఆ ంధ్రప్రదేశ్‌రైతుసంఘం అనకాపల్లిజిల్లాప్రధానకార్యదర్శి ఎంఅప్పలరాజు, నాయకులుబిరాము, బికన్నయ్య, ఎంజాన్, పివీరన్న, పివెంకన్న తదితరులు పాల్గొన్నార

# ఎస్‌ఐ, కానిస్టేబుల్ ఉద్యోగల కోసం కోచింగ్ సెంటర్ ప్రారంభం

నక్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త



పాయకరావుపేట, తుని ప్రాంతాలకు చెందిన ఎస్‌ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకోసం ధరఖాస్తులుచేసుకున్న అభ్యర్దులకు రాష్ట్రరోడ్లు భవనాలశాఖామంత్రి దాడిశెట్టిరాజా ఉచిత కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. మంత్రివర్యులు దాడిశెట్టిరాజా తమసొంతనిదులతో ఈకోచింగ్‌సెంటర్‌ను ఏర్పాటుచేసారు. ఈకార్యక్రమంలో పాయకరావుపేట శాసనసభ్యులు ఎపి అసెంబ్లీఎస్సీ వెల్ఫేర్‌కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీపోటీలకు నక్కపల్లి క్రీడాకారులు

నక్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త



నక్కపల్లి గర్ల్స్ హైస్కూలులో చదువుతున్న 5గురు విద్యార్థినులు రాష్ట్రస్థాయి బాలికలఅండర్-14 హాకీపోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం పుష్యరాగం, పిడి లక్ష్మి తెలిపారు. వీరు నక్కపల్లి మూడు జిల్లాల హాకీపోటీలలో ప్రతిభచూపడంతో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లుఅలాగే అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. హాకీఫౌండర్ సూరిబాబు, చిన్నఅప్పారావు, కార్యదర్శి కొల్నాటితాతాజీ, టీచర్సు పద్మావతి,ఉషారాణి, ప్రమీలారాణి, గణపతి కనక గ్రామపెద్దలు ఈసంధర్భంగా తమ అభినందనలు తెలియచేసారు.

# చుక్కలవాని లక్ష్మీపురంలో పశువైద్యశిబిరం

నక్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం జానకయ్యపేట పరిధి చుక్కలవానిలక్ష్మీపురంగ్రామంలో విశాఖపట్నం పశుగణాభివృద్ధి వారి ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో 58పశువులకుగర్భ కోశవ్యాదులకు చికిత్సలు 15పశువులకు పరీక్షలు నిర్వహించి 40దూడలకు నట్టలనివారణమందులు పంపిణీ చేసారు. ఈకార్యక్రమానికి అనకాపల్లిజిల్లా పశుసంవర్ధకఅధికారిడిఎహెచ్‌ఓ జాయింట్‌డైరెక్టర్ డాప్రసాదరావు, పశుగణాభివృద్ధి అధికారి విశాఖపట్నం డాక్టర్ రామ్మోహన్‌రావు, నక్కపల్లి మండల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వీర్రాజు, చినదొడ్డిగల్లుపశువైద్యాదికారి డాక్టర్ కీర్తి పశువైద్యాదికారి డాక్టర్ దీప్తి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయన అరాచకాలు అవినీతిపై విచారణ జరిపించాలి

## జిల్లాకలెక్టర్‌కు డికెఎస్ఎస్ నాయకులు విజ్ఞప్తి

పాయకరావుపేట, డిశెంబర్ 16 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా సోషల్‌వెల్ఫేర్ జాయింట్‌డైరెక్టర్ రమణమూర్తి అరాచకాలు అవినీతిలపైవిచారణ జరిపించి ఆయన ఆగడాలకు అడ్డుకట్టవేయాలంటూ దళితకులాలసం క్షేమసేవాసంఘంప్రతినిదులు ఈమేరకు జిల్లాకలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంద్వారా సమస్య తెలియచేసినట్లుపాయకరావుపేట డికెఎస్ఎస్ ప్రతినిదులు శుకృవారం స్థానిక విలేఖరులకు తెలియచేసారు. ఈసందర్భంగా వీరు తెలియచేస్తూ రమణమూర్తి జిల్లాలో ఉన్న దళితులు దళితసంఘాలనాయకులు సంభందిత శాఖల్లో ఉన్న ఉద్యోగులపట్ల అవహేళనగా వ్యవహరిస్తూ వారిపట్లచిన్నచూపుచూస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో దళితనాయకులతో సత్సంభందాలు లేవన్నారు. దళితగ్రామాలు సందర్శించి దళితులసమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. మహిళలపట్లఅమర్యాదగా ప్రవర్తిస్తున్నారని ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తున్నట్లు తెలిపారు. డిపార్టుమెంట్‌లోపలువురు మహిళా ఉద్యోగినులు రమణమూర్తి వేదింపు చేష్టలపై సంఘంను ఆశ్రయించి పిర్యాదులుచేసినట్లు తెలిపారు. 2004నుండి ఇదే జిల్లాలో ఉద్యోగంచేస్తున్న ఆయన అవినీతినిబయటపెట్టి దళితులకు రక్షణకల్పించాలని కోరుతూ జిల్లాకలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదుద్వారా పైనపేర్కొన్నఅంశాలను తెలియచేసినట్లు డికెఎస్ఎస్‌నాయకులు నెలవర్తిఅర్జునరావు, చిరుకూరిపేర్రాజు,కశింకోటసత్తిబాబు, శివలంకనాగమల్లి, చోడిశెట్టివెంకటేష్, ఏనుగుపల్లిశ్రీను ఈసంధర్భంగావీరంతా తెలియచేసారు.

# ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టు కార్యక్రమంలో భాగంగా వ్యాధిగ్రస్తులకు వైద్యసేవలు

పాయకరావుపేటరూరల్, డిశెంబర్ 16 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం శ్రీరామపురం పిహెచ్‌సి పరిధి అం కంపేట, పాల్తేరు గ్రామాలసచివాలయాల వద్దనిర్వహించిన ఫ్యామిలీడాక్టర్ కాన్సెప్టు క్లినిక్‌లో ధీర్ఘకాలిక వ్యాదిగ్రస్తులైనవారికి బిపి, షుగర్, థైరాయిడ్, పక్షవాతం, గుండెజబ్బులు, క్యాన్సర్, హెచ్ఐవి, టిబి,లెప్రసీ రోగులను వ్యాదిగ్రస్తులను అలాగే బాలింతలు, గర్భిణీమహిళలు, పిల్లలనుమెడికల్‌ఆఫీసర్ వైతులసినవీన, 104వైద్యాధికారి బత్తులరత్నశేఖర్ సంయుక్తంగా పరీక్షలుచేసి రక్తపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీచేసారని కాంట్రాక్టుహెల్తుఅసిస్టెంటుమలేరియా ఇంచార్జి నోడల్‌ఆఫీసర్ పిఎస్‌విఎస్ ప్రసాద్ తెలిపారు. మంచానపడిఉన్న దీర్ఘకాలికవ్యాదిగ్రస్తుల ఇంటికివైద్యబృందం వెళ్ళి తనిఖీలుచేసి వారికి సూచనలు సలహాలుఇచ్చినట్లు ప్రసాద్ ఈసంధర్భంగా తెలియచేసారు. ఈకార్యక్రమంలో కమ్యూనిటీహెల్తుఆఫీసర్‌గ్లోరీ, స్థానిక సచివాలయం హెల్తుసెక్రటరీ ఉమామహేశ్వరి, హెల్తువిజిటర్‌రాజ్యలక్ష్మి, గ్రామసర్పంచ్‌గోసలకృష్ణ, ఎంపీటీసి ఇసరపుసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బర్త్‌డేకు వెళుతూ... అమ్మాయి డెత్

## లారీ ఢీకొని 10వతరగతి విద్యార్థిని మృతి

పాయకరావుపేట, డిశెంబర్ 16 ప్రభాతవార్త



పాయకరావుపేట గర్ల్సు హైస్కూల్లో విషాదచ్చాయలు అలుముకున్నాయి. నిన్నటివరకూ కళ్ళముందుస్నేహితులతో ఆడుతూ తిరిగిన పోసినమాధవి(15) మరుసటిరోజు అందనంతదూరాలకు వెళ్ళిపోవడంతో తోటిస్నేహితులంతా మాధవిమృతిపట్ల జీర్ణించుకోలేకపోయారు. విద్యనేర్పిన ఉపాధ్యాయుల కళ్ళల్లో విషాదం అలుముకుంది. మాధవిమరణానికి చెందినవివరాలు ఇలా ఉన్నాయి. పాయకరావుపేట పోసినవారివీదికి చెందిన మాధవి స్థానికమంగవరం రోడ్‌లో గల బాలికోన్నతపాఠశాలలో 10వతరగతి చదువుతుంది. గతరోజు గురువారం ఉదయం యధావిదిగా పాఠశాలకు వచ్చి స్నేహతులతో ఆడుకుని పాఠశాలలో ఉపాధ్యాయులుచెప్పిన పాఠాలు వింది. అందరితో కలసిఉన్న మాధవి హఠాత్తుగా అందనిలోకాలకు వెళ్ళిపోతుందనిఎవరూ ఊహించలేదు. కాగా స్థానిక చెక్కాసూర్యనారాయణనగర్‌లో నివాసం ఉంటున్నమాధవిపుట్టినరోజు సంధర్భంగా స్నేహితులందరిని పుట్టినరోజుకు రమ్మనిపిలిచింది. అందులోభాగంగా మాధవి మరోఇద్దరు స్నేహతులతో కలసి గురువారం రాత్రి 10గంటలప్రాంతంలోచెక్కాసూర్యనారాయణనగర్ వెళ్ళేందుకు వైజంక్షన్‌వద్ద జాతీయరహదారి దాటుతుండగా తునినుంచి నక్కపల్లివైపుగా వెళ్తున్న లారీ మోటార్‌సైకిల్‌ను ఢీకొంది. దీంతో మోటారుసైకిల్‌పైప్రయాణిస్తున్న మాధవి, మోసే, రాణి ముగ్గురు జాతీయరహదారిపై మోటార్‌సైకిల్‌తో సహాపడిపోయారు. ఈముగ్గురిలో మాధవి లారీ వెనుకటైరు క్రింద పడిపోవడంతో అక్కడికక్కడేమృతిచెందింది. మాధవిమృతితో ఆమె కుటుంబం సోకసంద్రంలో మునిగిపోయింది. గర్ల్సుహైస్కూలు ఉపాధ్యాయులు మాధవిమృతికి సంతాపం వ్యక్తంచేస్తూ పాఠశాలకుశెలవు ప్రకటించారు. ఎస్‌ఐ రమేష్ కేసమోదుచేసి దర్యాప్తుసాగిస్తున్నారు.

# పంప్‌హౌస్‌ప్రాంతాన్ని పరిశీలించిన ఈవో

వార్త ప్రభావం



పాయకరావుపేట, డిశెంబర్ 16 ప్రభాతవార్త

మందుబాబులకు అడ్డా పంప్‌హౌస్ గడ్డ,, అనే శీర్షికన ప్రభాతవార్తలో శుక్రవారం వార్తాకధనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీంతో ఇప్పటివరకూ కళ్ళుమూసుకున్న అధికారులు ఎట్టకేల కు స్పందించారు. పంప్‌హౌస్ ప్రాంగణానికి ఈవో చంద్రశేఖర్ సిబ్బందితో వెళ్ళి పరిశీలించారు.

# ధాన్యం కొనుగోలు ప్రారంభం

రంపచోడవరం.డిసెంబర్ 16ప్రభాతవార్త.



రంపచోడవరం మండలం బంధపల్లి రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మరియు హమాలి చార్జీలు, గన్ని బ్యాగ్స్, ట్రాన్స్‌పోర్టు చార్జీలు ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని జాయిట్ కలెక్టర్ శివశ్రీనివాస్ తెలిపారు. ఈ కార్య క్రమంలో రంపచోడవరం మండల అగ్రికల్చర్ అడ్వైజర్ బోర్డు చైర్మన్ దొక్కుల రత్నరాజు మాట్లాడుతూ రైతులందరూ ధాన్యం కొనుగొలు కేంద్రాలను రైస్ మిల్లులతో అనుసందానం చేసి దళారుల బాధ లేకుండా చేసి గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యంపిపి బంధం శ్రీదేవి, జడ్పిటిసి పండాలక్ష్మి, స్థానిక సర్పంచ్ కారం వెంకటేశ్వరరావు, సివిల్‌సప్లై డిఎం శేఖర్, వ్యవసాయ అధికారి లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గోన్నారు.

# సత్యసాయి కార్మికులకు ఆర్థికసహాయం అందించిన అగ్రికల్చర్ అధికారి లక్ష్మణరావు

రంపచోడవరం.డిసెంబర్ 16ప్రభాతవార్త.



రంపచోడవరం ఐటిడిఏ ఎదురుగా పది నెలల జీతం చెల్లించాలని గత 20 రోజులుగా 59 మంది సత్యసాయి మంచినీటి కార్మికులు సమ్మె చేస్తున్నారు. చాలిచాలని జీతాలతో పదినెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న కార్మికుల బాధలు అర్థం చేసుకుని రంపచోడవరం అగ్రికల్చర్ అధికారి కె. లక్ష్మణరావు కార్మికులకు ఆర్థిక సహాయం చేసారు. వీరికి కార్మికులు కృతజ్ఞతలు తెలియజేసారు.

# సీఐటీయు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

చోడవరం, నవంబరు 16, ప్రభాతవార్త



ఈ నెల 18, 19తేదీల్లో పరవాడలో జరగనున్న సీఐటీయు జిల్లా మహాసభలు కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు జీ.వరలక్ష్మీ కోరారు. 18న ఉదయం పరవాడ తహసీల్దారు కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున ర్యాలీ, అనంతరం పరవాడ సెంటర్‌లో బహిరంగ సభ వుంటుంది. ఈ మహాసభలకు అంగన్‌వాడీ మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశ, ఐకేపీ ఆటో, ముఠా బిల్డింగ్ గ్రామ పంచాయతీ వీఆర్‌వోలు ఇతర రంగాల కార్మికులు అందరూ పాల్గొంటారు. పబ్లిక్ సెక్టార్ అయినటువంటి స్టీల్‌ప్లాంట్, ఎల్ఐసీ, విద్యుత్, రైల్వే వంటి సంస్థలను ప్రైవేటు పరం చేయకూడదని బ్రాండెక్స్, ఎస్ఈజెడ్ ఫార్మా కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచడంతో పాటు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు భద్రతా ప్రమాణాలు పాటించాలని అలాగే స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని ఉద్యోగభద్రత కల్పించాలని జరుగుతున్న ఈ మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుంది. కనుక కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా కమిటీ పిలుపునిస్తోంది.

# 8వ విద్యార్థులకు ట్యాబ్‌లు రెడీ

చోడవరం, నవంబరు 16, ప్రభాతవార్త



చోడవరం మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్లు అందించేందుకు సిద్ధమవుతున్నారు. చోడవరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులు 756మంది వుండగా మొదటి విడతగా మండలానికి 180ట్యాబ్లు చేరుకున్నాయి. ఈ ట్యాబ్‌లను బైజూస్ యాప్ వినియోగించడానికి మాత్రమే పనికి వచ్చేలా తయారీ జరిగింది. ట్యాబ్‌లతో పాటుగా మెమరీ కార్డులు వేరేగా సరఫరా చేయడం జరిగింది. ఎంఈవో కార్యాలయంలోని సీఆర్‌పీలు, ఎంఐఎస్, ఐఈఆర్‌టీ మరియు అకౌంట్స్ లుమెమరీ కార్డులు ఇనస్టాల్ చేసి బైజూస్ యాప్‌ను లోడ్ చేసి పంపిణీకి సిద్ధం చేస్తున్నారు. డిసెంబరు 21న ముఖ్యమంత్రి జగన్ జన్మదినం సందర్భంగా ఈ ట్యాబ్‌లు పంపిణీ ప్రారంభించనున్నారు.

# యువతకు కౌన్సెలింగ్



చోడవరం, నవంబరు 16, ప్రభాతవార్త

చోడవరం పరిసర ప్రాంతాల్లో గల పార్కులు మరియు స్కూల్స్ కాలేజీ ప్రాంతాల్లో తిరిగి అక్కడ వుండే విద్యార్థులు మరియు ఇతరులు వున్నవారందరికి చోడవరం ఎస్‌ఐ కౌన్సెలింగ్ ఇచ్చారు. గంజాయి మరియు ఇతర చెడు అలవాట్ల పట్ల వారి జీవితాలు ఎలా నాశనం అవుతాయో వారికి చెబుతూ వాళ్లందరికి కౌన్సెలింగ్ ఇచ్చారు

# రూ.25 కోట్లు ఉపాధిహామీ పనుల ఆడిట్‌కు రికార్డులు సిద్ధం : ఏపిఓ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, డిసెంబరు 16, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో 2020..21 సం., 21..22 సం. మార్చి నెలాఖరువరకూ ఉపాధిహామీ పథకంలో చేసిన రూ.25 కోట్ల 55 లక్షల 43 వేల విలువైన 1,200 పనిదినాలు, మెటీరియల్ కలిపి రికార్డుల పనులకు సంబందించిన రికార్డులను సామాజిక తనిఖీకి సిద్దం చేయడం జరిగిందని యంపిడిఓ బాపన్నదొర, ఏపిఓ సురేష్‌కుమార్ అన్నారు. 10 లక్షలు పనిధినాలను వేతనదారులు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో అన్ని శాఖలు కలిపి రూ.25 కోట్లు విలువైన పనులు చేసినట్లు యంపిడిఓ బాపన్నదొర వెల్లడించారు.

# పాత గంజాయి కేసులో ముగ్గురు అరెస్టు : రిమాండ్

రాజవొమ్మంగి, డిసెంబరు 16, ప్రభాతవార్త

మూడు నెలలు క్రితం పట్టుకున్న గంజాయి కేసులో ముగ్గురుని 15 తేదీ శుక్రవారం మద్యాహ్నాం పట్టుకుని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చాగా రిమాండ్ విధించడంతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించినట్లు రాజవొమ్మంగి సిఐ రవికుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల శివారున బోయిపాడు జంక్షన్ వద్ద ఈ ఏడాది సెప్టెంబరు 26 తేదీన మద్యాహ్నాం రెండు గంటలు సమయంలో యాక్టివా మోటార్ బైక్, 60 కిలోలు గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లుతో నలుగురుని పట్టుకుని రాజవొమ్మంగి ఎస్‌ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ నమోదు చేయగా ఇన్‌చార్జి అడ్డతీగల సిఐ అరెస్టు చేసిన పిదప కోర్టులో హాజరుపర్చడం జరిగింది. ఈకేసులో 11 మందిలో ఇంకా ఏడుగురులో మరో ముగ్గురుని డిసెంబరు 15 తేదీన గూడెం కొత్తవీధి మండలం రింతాడ గ్రామశివారున రాజవొమ్మంగి సిఐ రవికుమార్ పట్టుకుని అరెస్టు చేయడం జరిగింది. వీరిలో సాగిన శ్రీరామ్ (43),రింతాడ గ్రామం, గూడెం కొత్తవీధి మండలం, బొబ్బిలి వెంకట్రావు (43), రింతాడ , గూడెం కొత్తవీధి మండలం, జనుమూరి లోవరాజు (28) కొయ్యూరు మండలం, దొడ్డవరం గ్రామామని సిఐ వెల్లడించారు. ముగ్గురుని అడ్డతీగల కోర్టులో శుక్రవారం హాజరుపర్చగా రిమాండ్ విధించారని సిఐ అన్నారు. ఈకార్యక్రమంలో సిఐ రవికుమార్, ఎస్‌ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, ఎఎస్‌ఐ చిన్నబ్బాయిరెడ్డి, కానిస్టేబుల్ రమణ, హోంగార్డు కిరణ్ విధులను నిర్వహించారు.

# రాజవొమ్మంగిలో మన ఊరు మన భద్రత కార్యక్రమం

రాజవొమ్మంగి, డిసెంబరు 16, ప్రభాతవార్త



రాజవొమ్మంగిలో శుక్రవారం గ్రామపంచాయతీ సర్పంచ్ గొల్లపూడి రమణి అద్యక్షతన మన ఊరు..మన భద్రత కార్యక్రమాన్ని వార్డుమెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు నిర్వహించుకోవడం జరిగింది. గ్రామంలో సమస్యలు పరిష్కారానికి ఈకార్యక్రమంలో చర్చించుకుని తీర్మానం చేసుకోవడం జరిగింది. అల్లూరి జంక్షన్ నుండి జయలక్ష్మి సినిమాహాలు వరకూ ప్రాంతాల్లో రోడ్డుకు ఇరుప్రక్కల ఆక్రమణల తొలగింపుకు నోటీసులు ఇవ్వాలని, పశువులు పంటలను నష్టం చేయకుండా చర్యలు, యంపి, పంచాయతీ, యంపిపి నిధులుతో ఇప్పటికే నిర్మించిన రోడ్లకు ఇరుప్రక్కల పాత డ్రెయిన్ల స్థానంలో కొత్త డ్రెయిన్లను నిర్మించాలని, ఎత్తు తక్కువగా ఉన్న విద్యుత్ స్థంబాలు ఉన్న ప్రాంతాల్లో కొత్తవాటిని ఏర్పాటు చేయడం వంటి పనులను చర్చించుకుని తీర్మానం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి,. లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు, రాజవొమ్మంగి యంపిటిసి కనిగిరి గంగదుర్గ, వైస్ యంపిపి సప్పా సత్యచంద్రరాణి, మాజీ సర్పంచ్ చీడిపల్లి అప్పారావు, మండల టిడిపి ప్రదాన కార్యదర్శి ముప్పన కేశవ్, బంటుపల్లి చంద్రరావు, పెదిరెడ్ల సత్యనారాయణ, చీడిపల్లి శాంతకుమారి, షేక్ మహ్మద్ యూసఫ్ (బాజీ), పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ సర్వే వేగంగా పూర్తి చేయించండి : యంపిడిఓ కె.బాపన్నదొర

రాజవొమ్మంగి, డిసెంబరు 16, ప్రభాతవార్త



ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా జాతీయ ఆరోగ్య సంరక్షణ భీమా పథకంలో అందరికీ లబ్ది చేకూరే విధంగా వలంటీర్లుతో ఇంటింటా సర్వే వేగంగా పూర్తి చేయించాలని సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులకు యంపిడిఓ బావన్నదొర సూచించారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలపరిషత్ మీటింగుహాల్లో మండలంలో గల అన్ని సచివాలయ ఉద్యోగులుతో యంపిడిఓ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ వలంటీరు తన సెల్ ఉన్న యాప్‌లో ఆధార్ నెంబరు నమోదు చేసిన వెంటనే ఓటిపి వస్తుందనన్నారు. అప్పుడు వేలిముద్ర వేసి ఐరిస్ చేయగా ఆ వివరాలు సంబందిత ఎఎస్ఎమ్ మొబైల్ వెళ్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో జాప్యం చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ బాపన్నదొర, ఇఓపిఆర్డీ వి.వి.శ్రీనివాసరావు, అన్ని సచివాలయాల ఎఎన్ఎమ్‌లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పశువైద్య సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# తప్పెడు గుళ్ళ ఆర్గనైజరు పల్లా రమణకు ఘన సత్కారం

కశింకోట డిసెంబర్ 16,ప్రభాతవార్త



తప్పెడుగుళ్ళు ఆటల నిర్వాహకుడు పల్లా రమణను శ్రీపడమటమ్మ పుట్టుక మహోత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కశింకోట గోవిందరావుపేటకు చెందిన పల్లా రమణకు తప్పెడుగుళ్ళు కళ అంటే ఎంతో మక్కువ,ఈ కళాకారులు ఎక్కడ ఆటలు ఆడినా అక్కడకు వెళ్ళి తప్పెడుగుళ్ళు ఆటను తిలకించి వస్తాడు. కశింకోట మండలంలో గల గ్రామాలలో ఉన్న తప్పెడుగళ్ళు కళాకారులు గ్రూపులు,చుట్టుపక్కల ఉన్న మండలాలలో గల గ్రామలలో ఉన్న కళాకారులు ప్రోత్సాహించి జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తాడు. ప్రతీ రెండోళ్ళకోసారి కశింకోటలో శ్రీపడమటమ్మ పుట్టుక మహోత్సవం ఘనంగా జరుపుతారు. ఈ ఉత్సవంలో ఒక వంతు తప్పెడుగుళ్ళు ఆటలు ప్రత్యేకం. ఈ ఆటలకు ఉత్సవ కమిటీ వారు పల్లా రమణకు అప్పజెప్పుతారు. రమణ ఈ భాధ్యత తీసుకొని ఉత్సవంలో తన వంతు భాధ్యత నిర్వహిస్తాడు. ఈ సంధర్భంగా ఉత్సవ కమిటీ వారు పల్లా రమణను శాలువా కప్పి అమ్మవారి చిత్రపటమును అందజేసి సత్కరించారు. ఈ సంధర్భంగా ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ నేటి కాలంలో ప్రాచీన కళలు అంతరించే పోయే సమయంలో రమణ తప్పెడు కళకు జీవం పోస్తున్నాడని కొనియాడారు. పల్లా రమణ మాట్లాడుతూ యదవుల ప్రాచీన గ్రామీణ కళ అయిన తప్పెడుగుళ్ళాటకు కశింకోట పడమట్మ అమ్మవారి పుట్టుక మహోత్సవ కమిటీ వారు నగదు మహుమతులు,బహుతులు ఇచ్చి ఇచ్చి తప్పెడుగుళ్ల కళను ద్రతికించడం చాలా గర్వకారణంగా ఉందని రమణ తెలిపారు. ఉత్సవకమిటీ సభ్యులకు రమణ కృతజ ఒతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమటి సభ్యులు ద్వారపురెడ్డి వరమేశ్వరరావు,సిదిరెడ్డి శ్రీనివాసరావు,సూరా భాస్కరరావు,కలగా శివానంద్,గొంతిన రమణాజీ,గొంతినరాజు,నడిపల్లి సన్యాసిరావు,శిష్టి అప్పారావు,వై.ఏ.రాజు తదితరులు పాల్గోన్నారు.

# భరించలేకపోతున్నాం బయటికి పోతాం..

## టిడిపికి ఓ సర్పంచ్‌సహా వందమంది నేతల గుడ్‌బై..?

కొయ్యూరు, డిసెంబర్16, ప్రభాతవార్త



పాడేరునియోజకవర్గ టిడిపిలో వర్గవిభేదాలు తారాస్థాయికి చేరుకున్నట్టు కనబడుతోంది. నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ నడుమ పార్టీలో గతకొంతకాలంగా పొసగనట్టు గుసగుసలు వినబడుతున్నాయి. వీరిద్దరి వేర్వేరు కుంపటితో కార్యకర్తలు, మండలస్థాయినేతలు విసిగిపోతున్నారు. ఇదిలా ఉండగా మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి పార్టీలో ఒంటెద్దుపోకడగా వ్యవహరిస్తున్నారం టూ, తమను ఎటువంటి పార్టీకార్యకలాపాలకు ఆహ్వానించకుండా అవమాపర్చుతున్నారంటూ మండలంలోని ఒకవర్గంటిడిపినేతలు, రావణాపల్లి టిడిపి సర్పంచ్‌సహా సుమారు వందమందివరకు పార్టీకి గుడ్‌బై చెప్పేందుకు నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. పార్టీలో తమకు ఏమాత్రం ప్రాధాన్యతనివ్వకుండా, కనీసం తమకు ఎటువంటి సమాచారం తెలియజేయకుండా కేవలం ఇద్దరు,ముగ్గురునేతల సూచనలతో మండలంలో పార్టీకార్యకలాపాలు సాగించడం తమకు అవమానకరంగా ఉందని మండలటిడిపినేత అనిశెట్టిచిరంజీవి వాపోయారు. విలువలేనిచోట ఉండేకంటే బయటకు పోవడమే ఉత్తమమని భావించి పార్టీకి రాజీనామాచేసేందుకు నిర్ణయించుకున్నామని అసమ్మతినేతలు తెలిపారు. అయితే ఏపార్టీలో చేరాలనేది ఇంకా నిర్ణయించుకోలేదని వారు వివరించారు.

# వైసీపీకి పోయేకాలం..టిడిపికి వచ్చేకాలం!

## 'ఇదేం ఖర్మ, మనరాష్ట్రానికి'లో మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి

కొయ్యూరు, డిసెంబర్16, ప్రభాతవార్త



ప్రస్తుతం రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తున్న వైసిపిప్రభుత్వానికి పోయేకాలం దాపురించిందని, అభివృద్ధి,సంక్షేమం సమపాళ్లలో అందించనున్న టిడిపిప్రభుత్వం రానుందని టిడిపి పాడేరునియోజవర్గ ఇన్‌ఛార్జి, మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి అభివర్ణించారు. శుక్రవారం మండలంలోని నల్లగొండ, బంగారంపేట, అంతాడ పంచాయితీల్లోని పలుగ్రామాల్లో టిడిపినేతలు 'ఇదేమి ఖర్మ, మనరాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధిగాపాల్గొన్న ఆమె మాట్లాడుతూ-నిత్యావసరధరలు అమాంతంగా పెంచేసి, పింఛన్లను, రేషన్‌కార్డులను తొలగించి, బస్సు,విద్యుత్,ఇంధనం ఛార్జీలను అమాంతంగా పెంచేసిన సిఎంజగన్ ఇదేమిఖర్మ మనరాష్ట్రానికి అని ప్రజలు అనుకునేటట్టు పాలిస్తున్నాడన్నారు. ప్రజలకు ప్రశ్నించే అవకాశంలేకుండా నియంతగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ ఒక్కరోడ్డు మరమ్మతులు చేయలేదని, ఒక్క పక్కాగృహం నిర్మించలేదని ఎద్దేవాచేసారు. అన్నక్యాంటీన్‌లు తొలగించి పేదోళ్లనోటిదగ్గర కూడు తీసేసాడన్నారు. చంద్రన్నబీమా తొలగించడంతో ఎంతోమంది పేదలు నష్టపరిహారాలకు నోచుకోలేకపోయా రన్నారు. ఇక చంద్రన్నను సిఎం చేయడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆమె జోస్యం చెప్పారు. కార్యక్రమంలో మండలటిడిపినేతలు గొలిసింగిసత్యనారాయణ, తోటదొరబాబు, ఉల్లివెంకటేశ్వర్లు, కొర్రురామ్మూర్తి, రాజేంద్రపాలెంసర్పంచ్ పీటాసింహాచలం, లేగులపుష్పలత, బోనంగిసత్యవతి, శ్యామలవరలక్ష్మి, ఎస్‌కెబిఖాన్, వై.వరహాలబాబు, సుమర్లసాంబశివరావు, కొర్రుపుల్లయ్య, పొటుకూరిసన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా మనం,మరలా తప్పకుండా గెలిచితీరుతాం!

## మండల వైసిపినేతల,కార్యకర్తల సమావేశం

కొయ్యూరు, డిసెంబర్16, ప్రభాతవార్త



కన్వీనర్లు, గృహసారధుల ఎంపికతో ఇంటింటా మనమే ఉంటామని, తద్వారా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరలాగెలిచితీరుతామంటూ మండల వైసిపినేతలు ధీమా వ్యక్తంచేసారు. శుక్రవారం మండలకేంద్రంలోని అల్లూరిసీతారామరాజు స్మారకమందిరం ఆవరణలో మండలవైసిపి అధ్యక్షులు జల్లిబాబులు అధ్యక్షతన, ఎంపిపి బడుగురమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు , వైస్ ఎంపిపి అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ ఆధ్వర్యంలోమండలవైసిపిముఖ్యనేతల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా నేతలు మాట్లాడుతూ-త్వరితగతిన పార్టీకన్వీనర్లు, గృహసారధుల నియామకం జరపాలన్నారు. సిఎంజగన్ చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి పథకాలతోనూ, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రత్యేకకృషితోనూ మరలా వైసిపి గెలిచితీరుతుందన్నారు. పార్టీబలోపేతమే లక్ష్యంగా, వర్గవిభేదాలను విడనాడి ప్రతీఒక్కరూ పనిచేయాలని నేతలు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంచేసిన, చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో ఇంకా పిఎసిఎస్ చైర్మన్ గజ్జయదొర, సీనియర్‌నేత గాడిసత్యనారాయణ, ముసిలినాయుడు, కొప్పురాజులమ్మ, పొట్టికశ్రీను, జంపారాజకుమారి, వనంబాబు, సురేష్‌పట్నాయక్, బండిసుధాకర్, శివరామరాజు, నరశింహమూర్తి, గుమ్మాచిన్ని తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారాపై పోలీసుదాడి-6వేలలీటర్ల పులుపు ధ్వంసం



కొయ్యూరు, డిసెంబర్16, ప్రభాతవార్త

ఆపరేషన్ పరివర్తన్'లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం కొయ్యూరు పోలీసుస్టేషన్‌సిబ్బంది, ఎపిఎస్పీసిబ్బంది నాటుసారాపై దాడులు నిర్వహించారు. మండలంలోని మర్రిపాలెం, చిట్టింపాడు శివారుప్రాంతాల్లో దాడులు నిర్వహించిన పోలీసులు సుమారు 6వేలలీటర్ల నాటుసారా పులుపును ధ్వంసంచేసారు. అంతేగాక నాటుసారా వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి సారా మహమ్మారి జోలికి వెళ్లవద్దంటూ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

# హమ్మయ్య..కల్వర్టు నిర్మాణానికి ముందడుగు

## గింజర్తిలో రూ.8లక్షలు, కంపరేగులలో రూ.8లక్షలు

కొయ్యూరు, డిసెంబర్16, ప్రభాతవార



ఎన్నోఏళ్లుగా కనీసం మరమ్మతులకు కూడా నోచుకోని మండలంలోని గింజర్తి-చింతలపూడి నడుమ కల్వర్టుకు, అలాగే శరభన్నపాలెందరి కంపరేగుల కల్వర్టు నిర్మాణదిశగా ఎట్టకేలకు ముందడుగుపడింది. ఎంపిపి బడుగురమేష్‌బాబు ప్రత్యేకచొరవతో, ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి కృషితో ఈ రెండు కల్వర్టుల నిర్మాణాలకు చెరొక రూ.8లక్షలచొప్పున నిధులు మంజూరై, టెండర్‌ప్రక్రియ కూడా పూర్తయింది. ముఖ్యంగా గింజర్తివద్ద కల్వర్టు శిధిలమై ఎన్నో గ్రామాలనడుమ రాకపోకలు నిలిచిపోయి ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్న సంగతి పాఠకులకు విధితమే. ఈ కల్వర్టులను మరమ్మతులు చేయించాలని ఎన్నోసార్లు స్థానికులు వినతులు కూడా అందించారు. ఎట్టకేలకు టెండర్‌ప్రక్రియ పూర్తవడంతో చింతలపూడిసర్పంచ్ సెగ్గెరమాదేవి, వైసిపినేత దూపంశ్రీను తదితర గ్రామస్థులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. నిధుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగురమేష్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు



**భీమునిపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

భీమిలి నియోజకవర్గం 7వ వార్డు వైఎస్సార్ నగర్ సచివాలయం-1 వాంబేకాలనీలో శుక్రవారం జీవీఎంసీ 7వ వార్డు పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అవంతికి అడుగడుగునా స్థానికులు సాదర స్వాగతం పలికారు. సంక్షేమ పథకాలు అమలు రివ్యూలో భాగంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు 606 ఇళ్ల గడప గడపకు తిరిగి జగనన్న 3 ఏళ్ల పరిపాలనా కాలంలో వార్డులో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కూడా అందాయని మహిళలు ముక్త కంఠంలో చెప్పారు. వార్డులో ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని స్థానికులను అవంతి అడుగగా 2004 సం.లో ప్రభుత్వం నిర్మించిన వైఎస్సార్ కాలనీలు పాడైపోయి పెల్లుపెల్లుగా పడిపోతున్నాయని మరమ్మతులు చేపట్టాలని, 100 మీటర్ల బీటీ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, బ్లాక్ ఏబి 24లో చేతి బోరు వేయించాలని, 5 క్రాస్ రోడ్లలో కల్వర్టులు నిర్మాణం చేపట్టాలని, వాంబేకాలనీలో సుమారుగా అధిక జనాభా గల ప్రాంతం ఇక్కడ ప్రజలకు అందుబాటులో రైతు బజార్, మినీ బస్టాండ్ సామాజిక భవనం కావాలని ప్రజలు ముక్తకంఠంతో కోరారు. సమస్యలని త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చేయాలని అధికారులకు అవంతి ఆదేశాలు జారీ చేశారు. సమస్యల పరిష్కారంపై సంపూర్ణ హామీ ఇచ్చిన అవంతికి ప్రజలు ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, వార్డు ప్రెసిడెంట్లు, ఆయా పదవుల్లో ఉన్న వారు మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ఆర్పీలు పాల్గొన్నారు.



## 18న పెద్దాలి చెట్టు పత్రితో భువనేశ్వరి అమ్మవారికి ఆదివాస మహోత్సవం



**అల్లిపురం డిసెంబర్ 16, ప్రభాతవార్త**

శ్రీ భువనేశ్వరి సంస్థాన్ ట్రస్టు ఆధ్వర్యంలో పెద్దాలి చెట్టు పత్రితో మణిపపురం, యాతపాలెం గ్రామం సబ్బవరం మండలం విశాఖ జిల్లాలో గల ఓం భువనేశ్వరీ దేవి పీఠంలో అమ్మవారికి పెద్దాలి చెట్టు పత్రితో ఆదివాస మహోత్సవాన్ని ఈనెల 18న ఆదివారం నిర్వహించనున్నట్లు ట్రస్ నిర్వహకులు మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం పీఠంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భువనేశ్వరీదేవి ఆరాధన పీఠంలో పెద్దాలి చెట్టుపత్రితో ఆదివాసం చేస్తామన్నారు. ఈ పెద్దాలి చెట్టు పత్రి దేహబాధల్ని తొలగిస్తాదన్నారు ఇది సర్వ ఔషధపత్రి, ఈ పత్రిఫలం దైవాంశ సంభూతమైనది. ఆరోజు యధావిధిగా అమ్మవారికి మంగళస్నానం, దివ్యపంచామృతములతో పాలు తదితర కర్పూరాది సుగంధి, గంధాదాదులతో చేయించి శుద్ధి చేసి అలంకరణ చేసి, అర్చనాది కార్యక్రమాలు చేయించి అమ్మవారి ఆశీస్సులు పొందుటకు మీ అందర్నీ ఆహ్వానిస్తున్నాము. పూజకు విచ్చే భక్తులు పసుపు కుంకుమ చీర జాకెట్టు ఇతర సామాగ్రితో వచ్చి పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని నిర్వహకులు తెలిపారు.

## సక్రమంగా ధాన్యం కొనుగోలు జరగాలి

### మిల్లర్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు : జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్



**విశాఖపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా సక్రమంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని, దీనివల్ల రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖ, సూక్ష్మ సేద్యం, పశు సంవర్ధక శాఖ అధికారులతో జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం సేకరణ సమయంలో మిల్లర్లు అవకతవకలకు పాల్పడినట్టుగా తేలితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డివిఎ ప్రసాదరావు మాట్లాడుతూ మండోస్ తుఫాన్ వర్షాలకు తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికార అప్పలస్వామి మండల, గ్రామ స్థాయిలో చర్చించిన విషయాలు జాయింట్ కలెక్టర్‌కు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జెడీ ఫిషరీస్ టి.సుమలత, పశుసంవర్ధక శాఖ జెడి డా.రామస్వామి, ఉద్యానవన శాఖ అధికారి మన్మధరావు, ఎల్‌డిఎంఎస్ శర్మ, డిఇ ఇరిగేషన్ హరిప్రసాద్, డిఇఇ ఈపీడీసీఎల్ తదితరులు పాల్గొన్నారు.

## కొండవాల ప్రాంతాల్లో 'ఇదేం ఖర్మ'



**ఆరిలోవ, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

స్థానిక 9వ వార్డు పరిధిలోగల హనుమంతవాక కొండవాల ప్రాంతాల్లో టీడీపీ వార్డు ఇంచార్జ్ బుదుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. ప్రతి గడపకు వెళ్ళి వాళ్ళ సమస్యలను అడిగితెలుసుకున్నారు. ముఖ్యంగా సింహాచలం దేవస్థానం భూసమస్యను ప్రజలు టీడీపీ నాయకులకు తెలియజేశారు. గత 40 ఏళ్ళగా నివాసముంటున్న ఇల్లులు పూర్తిగా శిధిలవ్యవస్థకు చేరాయని, ఈ ప్రభుత్వంలో ఇంటి మరమ్మతులకు కూడా అనుమతులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఇంటి మరమ్మతులకు అనుమతులు ఇచ్చేవారని స్థానిక ప్రజలు తెలియజేశారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో పేదవాడు మరింత పేదవాడిగా మారిపోయాడని, రానున్న రోజుల్లో జగన్‌కు ప్రజలు ఖచ్చితంగా బుద్ధిచెప్పుతారన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి పోలరావు, తూర్పు ఐటీడీపీ ఇంచార్జ్ బాదరు బాలరాజు, ఒమ్మి రాజు, కర్రి వీరుబాబు, రాజేష్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



## ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

**సింహాచలం, ప్రభాతవార్త**

శ్రీవరహలక్ష్మి నృసింహస్వామివారి దేవస్థానంలో శ్రీవైష్ణవ సంప్రదాయంలో అత్యంత ప్రాధాన్యత గల ధనుర్మాస ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. గోదావరి శ్రీరంగనాధుడుని వరించి ఆరాధించిన గాధ ఆధారంగా ఈ ఉత్సవాలను చేస్తారు. ఈ నేపధ్యంలో సింహచలేశుని క్షేత్రంలో ఈ నెలరోజులు తెల్లవారుజామున 3 గంటలకే సుప్రభాతం సేవ చేస్తారు. గోదాదేవి శ్రీరంగనాధుని కీర్తిస్తూ విరచించి, గానాం చేసిన ముప్పై పాశురాలను రోజుకో పాశురం చొప్పున వైదికులు అమ్మవారి సన్నిధిలో విన్నపం చేయనున్నారు. దేవాలయ సంప్రదాయ వైదికాదికాలు, బాలభోగంతో పాటు రాజభోగం ఉదయాన్నే స్వామివారు, అమ్మవార్లకు నివేదన చేస్తారు. ఉత్సవాలు ప్రారంభాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం నాలుగున్నర గంటలకు దర్శనాలు నిలిపివేస్తామని అధికారులు ప్రకటించారు. గాలిగోపురంలో గంటను మ్రోగించి ఆరంభిస్తారు. ఉత్సవాల్లో భాగంగానే 23వ తేదీ నుంచి జనవరి 1వ తేదీ వరకు పగల్ పత్తు వేడుకలు, 2వ తేదీ ముక్కోటి ఏకాదశి నుండి పది రోజుల పాటు రాపత్తు ఉత్సవాలను నిర్వహిస్తారు. పగల్ పత్తుల్లో ఉదయం, రాపత్తులో సాయంత్రం వేళల్లో తిరువీధి జరిపిస్తారు. ఈ నేపద్యంలో రాత్రి 7 గంటలకు తరువాత భక్తులకు దర్శనాలు నిలిపివేయడం జరుగుతుందని అధికారులు వెల్లడించారు. ధనుర్మాసం నెలరోజుల మధ్యాహ్నం రాజభోగ విరామసమయం ఉండదని, ఉదయం నుండి మధ్యాహ్నం రెండున్నర గంటలు వరకు దర్శనాలు వుంటాయని తెలిపారు. జనవరి 10 నుంచి 14వ తేదీ వరకు విశేషంగా ధారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. గంగధార వద్ద స్వామివారికి సంప్రదాయ అభిషేకాలు, పూజాదికాలు నిర్వహించనున్నారు. ఇక 14వ తేదీన గోదాదేవి శ్రీరంగనాధుల (భోగి) కల్యాణం నిర్వహిస్తామన్నారు.

## జనవరి 3 నుంచి జర్నలిస్టుల ఆటల పోటీలు

### 25లోగా దరఖాస్తులు అందజేయాలి -మూడు రోజులు ఇండోర్, వారం రోజులు అవుట్‌డోర్ గేమ్స్



**అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

వైజాగ్ జర్నలిస్టుల ఫోరం సీఎంఆర్, విస్టా సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 3 నుంచి జర్నలిస్టుల క్రీడా పోటీలు (ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్) ను ఘనంగా నిర్వహించినట్లు ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. శుక్రవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో కార్యదర్శి దాడి రవికుమార్, ఉపాధ్యక్షులు మీడియా అవార్డుల కమిటీ చైర్మన్ ఆర్ నాగరాజు పట్నాయక్ కోశాధికారి పిఎన్ మూర్తి కార్యవర్గ సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర వేడుకలు, జర్నలిస్టుల క్రీడా పోటీలకు సంబంధించిన ఏర్పాట్లపై వీరంతా చర్చించారు. అనంతరం వీరు స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇక జనవరి 3 నుంచి పోర్టు ఇండోర్ స్టేడియంలో ఇండోర్ గేమ్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 5ననుంచి పోర్టు క్రికెట్ మైదానంలో జర్నలిస్టుల క్రికెట్ పోటీలు జరుగుతాయన్నారు అయితే ఆయా పోటీల్లో పాల్గొనే జర్నలిస్టులు ఈనెల 25లోగా డాబాగార్డెన్స్ ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో పనివేళల్లో తమ జాబితాలను అందజేయాలని కోరారు. అక్రిడేషన్, సంస్థ గుర్తింపుకార్డుల్లో ఏదో ఒకటి విధిగా కలిగి ఉండాలన్నారు గడువు దాటిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకునే అవకాశం లేదన్నారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు ఇరోతి ఈశ్వరరావు, ఎంఎస్ ప్రసాద్, గయాజ్, శేఖర్, మంత్రి, సనపల మాధవరావు, దేవిడ్ గిరిబాబు, వరలక్ష్మి, దివాకర్ పాల్గొన్నారు.

## 100 రోజులకు భారత్ జోడో యాత్ర



**అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర శుక్రవారం వంద రోజుల మైలు రాయి చేరుకుంది. రాహుల్ దాదాపు 2,600 కిలోమీటర్లు నడిచిన తర్వాత ఈ యాత్ర 100 రోజుల పూర్తి చేసుకుంది. రాహుల్ గాంధీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజస్థాన్‌లోని మీనా హైకోరుట దౌసా, నుంచి వందో రోజైన, శుక్రవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో యాత్రను పున:ప్రారం భించారు. భారత్ జోడో యాత్ర 100 రోజుల మార్కు చేరుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, కాంగ్రెస్ అధికారిక ట్విట్టర్ డీపీని వంద రోజుల యాత్రగా మార్చారు కాగా మీనా హైకోర్టు నుంచి ప్రారంభమయ్యే వందవ రోజు యాత్ర ఉదయం 11 గంటలకు గిరిరాజ్ ధరన్ ఆలయం వద్ద రాహుల్ కొన్ని గంటలు విరామం తీసుకున్నారు జైపూర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో యాత్ర వంద రోజులు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని రాత్రి లైవ్ కన్సర్ట్‌తో ప్రత్యక్ష ప్రదర్శనతో రాష్ట్ర కాంగ్రెస్ కచేరీని ఏర్పాటు చేసింది. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నిర్వహించ తలపెట్టిన భారత్ జోడో యాత్ర సెప్టెంబర్ 7న కన్యాకుమారిలో ప్రారంభమైంది. ఇప్పటివరకు తమిళనాడు కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తెలంగాణ, మహారాష్ట్ర మధ్యప్రదేశ్‌లను దాటుకుని రాజస్థాన్‌లోకి ప్రవేశించింది. రాజస్థాన్‌లో ప్రస్తుతం 12వ రోజు యాత్ర కొనసాగుతోంది రాజస్థాన్‌ను కవర్ చేసిన తర్వాత ఈనెల 21న హర్యానాలోకి ప్రవేశిస్తుంది.

## స్థాయి సంఘంలోని 44 అంశాలు ఆమోదం

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



**విశాఖపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలకసంస్థ స్థాయి సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన జీవీఎంసీ స్థాయి సంఘ సమావేశ మందిరంలో నిర్వహించారు. స్థాయి సంఘం అంశాలలో 45 అంశాలు పొందుపరచగా అందు 8వ అంశం రెవెన్యూకి సంబంధించినది వాయిదా పడిందని, 1 నుంచి 4 అంశాలు సిబ్బంది సర్వీస్‌కు సంబంధించినవని, నగర పరిధిలో ప్రజలకు సెంటు స్థలాన్ని కేటాయించడానికి సాఫ్ట్‌వేర్ సహాయం అందించిన సంస్థకు రూ.37.73 లక్షల చెల్లింపుకు ఆమోదం తెలిపారన్నారు. పాతనగరం పోస్ట్ ఆఫీస్ థామస్ వీధిలో షాది ఖానా మరమ్మత్తులకు మైనార్టీ శాఖ యాభై లక్షలు నిధులు మంజూరు చేసిందని ఆ మొత్తం సరిపోదు జీవీఎంసీ నిధుల నుంచి రూ.49.98 లక్షలు కేటాయింపుకు ఆమోదం తెలుపమన్నారు. 6వ అంశం మధురవాడ మార్కెట్, వారపు సంత ఆశీలు వసూలు మార్చి 31, 2023 వరకు రూ.7,11,000కు ఆమోదించామని, 7వ అంశం టిఎస్ఆర్ వాణిజ్య సముదాయం దుకాణం నెం.52 కె.విజయలక్ష్మి, రూ.10,800 నెలసరి అద్దెకు ఇచ్చుటకు ఆమోదించామని, 9 నుంచి 13వ అంశం వరకు రెవెన్యూకు సంబంధించి వివిధ రూపాలలో నెలసరి అద్దె రూ.56,981 ఆమోదించడం జరిగిందన్నారు. 14 అంశం నుంచి 45వ అంశం వరకు ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి జీవీఎంసీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు కొరకు సాయి సంఘంలో చర్చించి ఆమోదించడం జరిగిందని తెలిపారు. ఈ స్థాయిసంఘ సమావేశంలో సభ్యులతోపాటు అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి శాస్త్రి కార్యదర్శి నన్నయ్య, ఎగ్జామ్ రాఫ్ అకౌంటన్స్ పి.వాసుదేవరెడ్డి డీసీ రెవెన్యూ ఫణిరం పిడిఈసిడి పప్పు నాయుడు జాన్ల కమిషనర్ విజయలక్ష్మి చక్రవర్తి పర్యవేక్షక ఇంజనీర్లు శ్రీనివాసరావు, కెవిఎం రవి కార్యనిర్వహక ఇంజనీరు భాస్కరబాబు, ఏవో అడ్మిన్ పద్మజ పాల్గొన్నారు.



## గాయిత్రి కళాశాలలో ఐబీసీ ఆల్ట్ హ్యాక్ వైజాగ్ ఎడిషన్ ప్రారంభం



**అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

భారతదేశంలో సుప్రసిద్ధ బ్లాక్ చైన్ వెబ్ 3.0 ఎడ్యుకేషన్ అగ్రగామి సంస్థ ఐబీసీ మీడియా నేడు తమ ఆల్ట్ హ్యాక్ వైజాగ్ ఎడిషన్‌ను ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్‌లోనే విద్యార్థి ఆవిష్కర్తలు నూతన సాంకేతికతలు అభ్యసించడంలో తగిన సాధికారితను అందించడంతో పాటుగా వెబ్ 3.0 వినియోగించి పరిష్కారాలను సృష్టించేందుకు సైతం తోడ్పడనుంది. ఐబీసీ ఆల్ట్ హ్యాక్ వైజాగ్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అత్యాధునిక సాంకేతికతలు, బ్లాక్ చైన్, వెబ్ 3.0 వంటి అంశాలలో కీలకమైన పరిశ్రమ నాయకుల నుంచి పరిశ్రమ ధోరణి తెలుసుకునేందుకు తగిన అవకాశాలు కల్పించడంతో పాటు గా ఫంక్షన్ ల్ టెక్నాలజీ వంటి అంశాలలో తగిన శిక్షణనూ అందిస్తూ విప్లవాత్మక ఆలోచనలతో వచ్చేందుకు సహాయపడుతుంది. ఈ కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ, ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ, టెక్ మహీంద్రా మద్దతు అందిస్తున్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రొఫెసర్ పీ.శ్రీనివాసరావు, బీటెక్ (హానర్స్) ఎంటెక్,డాక్టర్ ఇంగ్ (మునిచ్),ప్రెసిడెంట్, గాయిత్రి విద్యాపరిషత్ పూర్వ ప్రొఫెసర్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ డీన్ ఆఫ్ ఇండస్ట్రీయల్ కన్సల్టెన్సీ, ఐఐటీ మద్రాసు, డీన్ ఆఫ్ అకడమిక్ కోర్సెస్, ఐఐటీ మద్రాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ మంగళపల్లి, డైరెక్టర్ నాస్కమ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఐఓటీ అండ్ ఏఐ, లావణ్య చిమట, జాయింట్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



**పీఎం పాలెం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

స్వర్ణభారతి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం సందర్శించి వైద్యులను, సిబ్బందిని సమీక్ష చేశారు. ఆరోగ్య సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని, బయో మెట్రిక్ హాజరు వేయాలని ఆదేశించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేసి తగు సలహాలు, సూచనలు చేశారు. రిజిస్టర్‌లు, రికార్డులు తనిఖీ చేశారు. రివైజ్డ్ ఎంసిహెచ్ ఇండికేటర్స్, ఓపీ, డ్రగ్స్ అందుబాటులో ఉన్నవో లేవో అని కనుక్కున్నారు. ఈసీ డేటా, 5 గర్భిణీ టెస్టింగ్ కిట్స్ ప్రతి ఆశా దగ్గర ఉండాలని, స్పెషలిస్టు సేవలు ప్రదర్శించాలని, గర్భిణుల వివరాలు అందుబాటులో ఉండాలని, హై రిస్క్ గర్భిణులను గుర్తించి వారికి సత్వర వైద్యం అందించాలని తెలియజేశారు. స్టాఫ్ అందరు బయోమెట్రిక్, ఫేషియల్ ఆఫ్ హాజరు వేయాలని, డ్రెస్ కోడ్ విధిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు బి.నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సూరే సతీష్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకంక్షలు తెలియజేసిన పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

అనకాపల్లి పట్టణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సూరే సతీష్ జన్మదిన వేడుకలు గవరపాలెం లోని స్థానిక పార్టీ కారా ్యలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు తెలుగుదేశం పార్టీ నాయకులు సత్కరించారు. టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సూరే సతీష్ మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాధంశెట్టి నీల బాబూ, రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాధ్, 84వ వార్డు పార్టీ అధ్యక్షుడు సిరసపల్లి సన్యాసిరావు, పార్టీ నాయకులు ఆకుల నానాజీ, కొప్పాక బాబురావు, వల్లి, కచ్చళ్ల సత్తిబాబు కరణం కోటి, కరణం వపన్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ పిట్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భాషా నైపుణ్యాల్ని అభివృద్ధి పరచుకోవాలి

### కళాశాల ప్రిన్సిపాల్ విజయబాబు



**అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

డా.విఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్కోర్ ఇంగ్లీష్ క్లబ్, ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో వన్ యాక్ట్ ప్లే ది రిఫండ్ అనే నాటికను ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ సాహిత్యం, బాష నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి డ్రామా ఒక మంచి మాధ్యమం అని సామాజిక చైతన్యంను తీసుకురావడానికి మరింత చురుకుగా ఆత్మస్థైర్యంతో పాల్గొనాలని విద్యార్థులకు ఉద్బోధించారు. విద్యార్థులను ప్రశంసించారు ఆంగ్ల విభాగాధిపతి డా.విసుధీర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భావవ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఎన్‌కోర్ క్లబ్ అద్భుతమైన వేదిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ విజయబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కె రవిబాబు, ఆంగ్ల విభాగాధిపతి డా.విసుధీర్, ఇంగ్లీష్ క్లబ్ కోఆర్డినేటర్ డా.పి పద్మప్రియ, జెకెసి కోఆర్డినేటర్ డా.జిరాజశేఖర్, ఉషాజ్యోతి, డా.రామారావు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నాడు-నేడు అదనపు తరగతి గదులు ప్రారంభోత్సవం చేసిన ముత్తంశెట్టి



**అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

భీమిలి జోన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాడు నేడులో భాగంగా 2కోట్ల 8 లక్షల భరోసా నిధులతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులును మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు.



ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి డిగ్రీ కళాశాల ఎన్‌సిసి క్యాండెట్లు రక్షణ దళ సాంప్రదాయ మార్చ్‌తో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన తరగతి గదులు ప్రారంభోత్సవంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి కళాశాల మైదానంలో మొక్కలను నాటడం జరిగింది. జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించి పతకాలు సాధించిన విద్యార్థిని ముత్తంశెట్టి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో నవరత్నాలు అమలుచేసిన సంక్షేమ పాలనతో పాటు ఆయన విద్యవైద్యం అనే రెండు విషయాలకు ప్రాముఖ్యమైన ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. అందులో ఒకటైన విద్య విషయం లో చూసుకుంటే ఒకప్పుడు మేము చదువుకునే రోజుల్లో పుస్తకాలు గురువులు వారు చెప్పే వాటిపైనే ఆధారపడేవాళ్ళం ఇప్పుడైతే మంచి టెక్నాలజీ కూడిన విద్యా విధానాలు ఉన్నాయి. వాటిని సరైన రీతిలో ఉపయోగించుకొని మంచి క్రమశిక్షణ తో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ రోజుల్లో అపారమైన మెదస్సు కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వం విద్యాలయాల్లో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మౌళిక సదుపాయాలు కల్పించింది. అబ్దుల్ కలాం చెప్పిన విధంగా విద్యతోనే అపారమైన సదస్సు వస్తుంది. అదే భావితరాలకు పునాది అని ప్రపంచంలో కొన్ని దేశాలు అగ్ర స్థానంలో ఉన్నాయంటే అది వారి విద్యా మేదస్సుతోనే సాధ్యం అయింది. కనుకనే రాష్ట్రంలో ఏ పేదవాడు ఫీజులు కట్టుకోలేక విద్యకు దూరం కాకూడదని ఆయన చెప్పిన సంస్కరణ దేశంలో పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా చేశాయని ప్రభుత్వ విద్యాలయాల్లో ఉత్తీర్ణత శాతంతో పాటు ప్రవేశాలు కూడా అధికంగా ఉన్నాయని విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని మాట్లాడారు ఈ కార్యక్రమం ఉపాధ్యాయు బృందంతో పాటు నియోజకవర్గం వర్గం వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు మనోధైర్యం కలిగించాలి

### -దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు -చైర్మన్ ఎంఎస్ ముంతాజ పఠాన్



**అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ దివ్యాంగులు, వయోవృద్ధుల సహాయక కార్పొరేషన్ శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్, శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ సంయుక్త నిర్వహణలో ప్రకృతి చికిత్సలయం మహారాణిపేట ఆవరణలో దివ్యాంగులకు ఉపకరణ ములు వినికిడి యంత్రములు క్లచెస్ ఎల్ బోలు, పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ముంతాజ్ పఠాన్ ముందుగా జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ప్రసంగిస్తూ దివ్యాంగులలో మనోధైర్యం కల్పించాలి ఇతరుల మీద ఆధారపడవద్దు అని సమాజంలోని సకలఅంగులు లాగా వీరిని గుర్తించాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి అభ్యున్నతికై కృషి చేయస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ్‌కుమార్ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత రాపర్తి జగదీష్‌బాబు డాక్టర్ సిస్టల శ్రీలక్ష్మి రాజీవ్ గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత రుపాకుల రవికుమార్, డా.ఎస్ లక్ష్మీనారాయణ, డా.వై లక్ష్మణరావు, సరేంద్రరాజు గేదెల శ్రీహరి, శ్రీనివాస్ గిరిజ, లక్ష్మీ, మంగా ప్రదీప్, పైడ్రాజు, దాకమర్రి బాలాజీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఉపకరణములు, భోజనం అందజేశారు.

## దార్శనికత.. మొక్కవోని పోరాట పటిమ

### విజయ రహస్యాలు బోల్లా శ్రీకాంత్ -శ్రీప్రకాష్ విద్యార్థులకు ఉద్బోధ



**అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

విలక్షణ విజయదార్శనికుడు.. నవతరం పారిశ్రామిక వేత్తలకు ప్రేరణ అయిన బొల్లా శ్రీకాంత్ అనేక వైఫల్యాల నుంచి ఎంఐటి క్యామ్‌బ్రిడ్జి యుఎస్ఏను ఉత్తీర్ణుడైన తొలి ఆంధ్ర విద్యార్థి గాను తిరుగులేని వ్యాపార ఔత్సాహికునిగా జీవితంలో ఎదిగిన వైనాన్ని అనేక అనుభవాలను శ్రీప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థులతో పంచుకున్నారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు తన జీవితానుభవాలను మేళవించి దార్శనికత, లక్ష్యసాధనలపై అవగాహన కల్పించారు. సదస్సులో భాగంగా ఒక విద్యార్థి అడిగిన లక్ష్య సాధన దిశగా మనం తీసుకునే నిర్ణయాలకు చివరివరకు కట్టుబడి ఉండటం ఎలా అనే ప్రశ్నకు సమాధానంగా మనం తీసుకున్న నిర్ణయాలు మనకు పదే పదే కనిపించే టట్లు చేసుకోగల్గితే మనం ప్రేరణను పొందవచ్చు, విజయసాధన దిశగా అడుగులు వేయవచ్చు అని చెపుతూ ఆ నిర్ణయాన్ని, లక్ష్యాన్ని నోట్ పుస్తకం మొదటి పేజీలో రాసుకొనమని చెప్పారు. అన్ని రకాల సమస్యలకు మూలం మనిషిలోని బద్ధకం, నిర్లిప్తత అని మనలోని బద్ధకాన్ని పారద్రోలి అనునిత్యం కార్యోన్ముఖులం కావాలి తెలిపారు. విద్యార్థులు వ్యక్తి ఎంత ఎత్తుకు ఎదిగినా తన మూలాలను మరువరాదని, అన్ని వేళలా నిరాడంబరమైన జీవన విధానాన్ని, ఒదిగి ఉండే వ్యవహార శైలిని కలిగి ఉంటే విజయ పరంపర అప్రతిహతముగా కొనసాగుతుందని తెలిపారు. తన వైఫల్యం కారణంగా ఎన్నో అవరోధాలను సవాళ్ళను ఎదుర్కొన్నప్పటికి ధృడసంకల్పంతో ఉన్నత లక్ష్యంతో అంకిత భావంతో కృషి చేసి తాను ఈ స్థితికి వచ్చానని చెప్పారు. జీవితంలో చిన్న లక్ష్యాన్ని కలిగి ఉండటం పెద్ద నేరం అని తెలియజేశారు. జీవిత ప్రతి ఒక్కరికి సవాళ్ళను, అవకాశాలను వివిధ సందర్భాలలో అందజేస్తుందని సవాళ్ళను సానుకూల దృక్పదంతో ఎదుర్కొని అవకాశాలను అందిపుచ్చుకుంటూ విజయ శిఖరాలను అధిరోహించాలని చెప్పారు. పాఠశాల పూర్వ విద్యార్థి లాస్ ఎంజిల్స్ కాలిఫోర్నియాలో సినిమాటోగ్రాఫర్‌గా ఉన్న సాగి శ్రీహరి వర్మ పిల్లలతో మాట్లాడుతూ కాలానుగుణంగా వచ్చే అవకాశాలను అందిపుచ్చుకునే నైపుణ్యం తనకు ఈ పాఠశాల నేర్పిందని ఇక్కడ నేర్చుకున్న నైపుణ్యాలు వివిధ వ్యక్తుల నుంచి నేర్చుకున్న విషయాలు తనను తాను తీర్చిదిద్దుకోవడానికి ఎంతో ఉపయోగపడ్డాయిని కాలానుగుత మార్పుకనుగుణంగా విజయపు మెట్లను అధిరోహించానికి ప్రతి విద్యార్థి సన్నద్ధం కావాలని ఉటకించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ పాల్గొన్నారు.



## విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్న్‌షిప్ కార్యక్రమం



**అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

విశాఖ ప్రభుత్వ మహిళ డిగ్రీ, పిజి కళాశాల విశాఖ మరియు ఐజిఎన్ఓయు విశాఖపట్నం త్వరలో సంయుక్తంగా ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ శోభారాణి తెలిపారు. ఏఐటిటిఈ నిర్దేశాలను అనుసరించి ఐజిఎన్ఓయు నిర్వహించే స్టూడెంట్ ఇంటర్న్‌షిప్‌లను విశాఖ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల లైబ్రరీ విభాగంతో మహిళా డిగ్రీ కళాశాల లైబ్రరీ విభాగంలో నిర్వహిస్తున్నామని అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఏ.లక్ష్మీపతిరావు తెలిపారు. ఐజిఎన్ఓయు ప్రాంతీయ డైరెక్టర్ డా. గోనిపాటి ధర్మారావు విద్యార్థులకు ఈ ఇంటర్న్‌షిప్స్ ద్వారా హెడ్స్ ఆన్ ట్రేనింగ్ తోడ్పడుతుందని తమ సంస్థ లక్ష్యాలను వివరించారు. కళాశాల అకడమిక్ గైడన్స్ ఆఫీసర్ డా.కె సుధ లైబ్రరియన్ డా.ఏ ధరణి పాల్గొన్నారు.


## స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 21-12-2022 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9848306312, 8500297996

## సత్య కళాశాలలో విద్యార్థులకు కరాటేలో పతకాలు



**మాధవధార, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కోచ్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ పొందుతూ మన జిల్లా తరపున కెన్యూ, కరాటేలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్, మేయర్ కప్-2022లో విద్యార్థులు వివిధ విభాగాల్లో పతకాలను పొందారు. ఈ కరాటే పోటీలు విశాఖపట్నం స్వర్ణ భారతి స్టేడియంలో ఈ నెల 10, 11వ తేదీలలో జరిగాయి. ఈ పోటీలలో వై.బిందుమాధవి-బంగారు, రజిత పతకాలు, పి.సాత్విక-రజిత, కాంస్య పతకాలు, బి.నివేదిత- రజిత, కాంస్య పతకాలు, ఆర్.వైష్ణవి-రజిత, కాంస్య పతకాలు, కే.భావన కృతి-బంగారు, రజిత పతాకాలు, జె.చైత్రిత-రజిత, కాంస్య పత కాలు, జె.నివాన్ నందన్-బంగారు, కాంస్య పతకాలు, ఎస్.ఋషి కేశవ్ కృష్ణ యాదవ్-రజిత, కాంస్య పతకాలు, ఎస్.చరణ్ కార్తికేయ -బంగారు, కాంస్య పతకాలు, ఎస్.శ్రీకాంత్-రజిత, కాంస్య పతకాలు, బి.శివ శ్రీహర్ష-రజిత, కాంస్య పతకాలు, బి. షణ్ముఖ శ్రీకర్-రజిత, కాంస్య పతకాలు, ఎస్.కె.రెహాన్ సిద్దిక్-రజిత, కాంస్య పతకాలు, పి.హేమంత్-రజిత, కాంస్య పతకాలు సాధించారు. సత్యా కళాశాలలో గెలిచిన విద్యార్థులందరినీ కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవమణి అభినందించారు.

## సబ్ ప్లాన్ అమలు చేయాలి






**మాధవధార, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

బీసీ, ఎస్టీ, ఎస్సి, మైనారిటీల సంక్షేమానికి సబ్ ప్లాన్ అమలు చేయడంతో పాటుగా వారికి సబ్సిడీ రుణాలు అందజేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ డాక్టర్ సనపల లక్ష్మి నర్సింహ్ అన్నారు. ఈమేరకు జీవీఎంసీ 51వ వార్డు పరిధి అంబేద్కర్ నగర్, వుడా కాలనీ, మాధవధార తదితర ప్రాంతాల్లో గురువారం బడుగు బలహీన జన జాగృతి యాత్ర నిర్వహించారు. ముందుగా ఆర్.అండ్.బి జంక్షన్ వద్ద నున్న పైడితల్లమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబేద్కర్ నగర్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో 80 శాతం జనాభా బీసీ, ఎస్టీ, ఎస్సి, మైనారిటీలు వున్నారని అన్నారు. వారి సంక్షేమానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. బీసీ, ఎస్టీ, ఎస్సి, మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం 26 వేల కోట్లు, కేంద్ర ప్రభుత్వం 8లక్షల బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను పూర్తి స్థాయిలో తెలుసుకొని త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిసి నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

## సింహగర్జన రాలీ సభకు మద్దతు : పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి యువి గిరి



**చింతపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త**

18న అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో ఏపీ సిపిఈ ఎస్ఏ ఆధ్వర్యంలో సింహగర్జన ర్యాలీ సభకుపూర్తి మద్దతు ఇస్తున్నట్టు పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి యువి గిరి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క పిఆర్టియు కార్యకర్త విధిగా ఈ సభకు హాజరు కావాలని అన్నారు. ప్రభుత్వం స్పందించి సిపిఎస్ ఉద్యోగుల ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు. పాతపెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని సిపిఎస్ రద్దు చేయాలని ఆయన తెలిపారు.

## వంతల రాజేశ్వరి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం



**రంపచోడవరం, డిసెంబర్, 16 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం మడిచర్ల పంచాయితీ మడిచర్ల గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు కలిసి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. వారితో తెలుగుదేశం పార్టీ చేసినటువంటి సంక్షేమ పథకాలు, ప్రోత్సాహ పథకాలు, అభివృద్ధి పథకాలు వివరించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని వారి దగ్గర హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కారం సురేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి అనంత మోహన్, అరకు పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షులు కారం సింహాచలం, అరకు పార్లమెంట్ బీసీ సెల్ దిడ్డి జనార్ధన్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వై నిరంజని దేవి, మహిళ ఉపాధ్యక్షురాలు కారం శేషయమ్మ, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మడకం పండుదొర, చక్రపాణి, సర్పంచ్ వంతల అచ్చియమ్మ, కొండపల్లి వెంకటలక్ష్మి, కొమరం బుచ్చిదొర, వర్మ, గ్రామ కమిటీ పండల వంటి అబ్బులు, కార్యదర్శి బొగ్గుల లక్ష్మి, మాజీ ఎంపీటీసీ వలాల మంగయ్య, మాజీ ఎంపీటీసీ కొండపల్లి దేవమ్మ, మాజీ సర్పంచ్ వలాల వెంకయ్యమ్మ, వలాల అబ్బులు, వలాల వెంకట్రావు, యేసు రత్నం, నాగిరెడ్డి, విజయ్‌కుమార్ వైస్ సర్పంచ్, వార్డ్ మెంబర్ మోహన్ రావు, రాజారావు, జోగమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అండగా టిడిపి



**ఎస్.రాయవరం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని వాకపాడు పంచాయితీ పరిధిలోని నేవల్ బేస్ నిర్వాసిత గ్రామమైన బంగారమ్మపాలెం మత్స్యకారులకు టిడిపి అండగా ఉంటుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, తెలుగు మహిళ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం వాకపాడు గ్రామంలో మత్స్యకారులు చేపట్టిన ధర్నాలో వంగలపూడి అనిత పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారులను ఉద్దేశించి అనిత మాట్లాడుతూ మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా ఆంక్షలు విధించి ప్రభుత్వం మత్స్యకారుల కడుపు కొడుతుందన్నారు. దేశ రక్షణకు ఉపయోగపడతుందనే లక్ష్యంతో ఎన్.ఎ.ఓ.బి.కి భూములు ఇచ్చి జీవనోపాధి కోల్పోయారన్నారు. గడచిన 35 రోజులుగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ధర్నా చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. మత్స్యకారులకు మొదట నుండి తెలుగుదేశం అండదండలుగా వుంటుందన్నారు. తక్షణం జెట్టీ నిర్మాణం చేపట్టడంతో పాటు వారికి ఇవ్వాల్సిన ప్యాకేజీలు వెంటనే అందించాలని సూచించారు. ఈయన వెంట మాజీ ఎంపిపి వినోద్‌రాజు, మండల శాఖ అధ్యక్షుడు అమలకంటి అబద్దం, టిడిపి నాయకులు నల్లపరాజు వెంకటరాజు, పి సూర్యనారాయణ గ్రామ సర్పంచ్ మైలపల్లి శ్రీను, కారే కృష్ణ పాల్గొన్నారు.

## విద్యార్థులు మృతి పట్ల స్పందించని అధికారులు



**జి.మాడుగుల, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

గిరిజన సంక్షేమ పాఠశాల్లో నిత్యం ఏదో ప్రాంతాల్లో విద్యార్థులు మృతి చెందిన దాఖలాలు జరుగుతున్నా పార్లమెంట్ సభ్యులు, గాని ఎమ్మెల్యేలు గాని ఎస్సీ కమిషన్ చైర్మన్ గాని కమిషన్ సభ్యులు గాని దీనిపై ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తోందని వైస్ ఎంపీపీ వంతల కళ్యాణి, సర్పంచ్‌లు జి.పద్మ, టి.సూరిబాబు, కె.అప్పలమ్మ, ఎం.రత్నకుమారి, ఎంపీటీసీలు కో-ఆప్షన్ సభ్యులు ఎస్.కె రెహమాన్, జి.అప్పారావు, కె.ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ జి.కొండబాబు, టిడిపి నాయకులు జి.వెంకట్ (యూనిట్ ఇన్‌చార్జి) వి.కృష్ణమూర్తినాయుడు, బొంజు దొర, జి.చిన్నారావు, పాల్గొన్నారు.

## నగేష్ కుటుంబానికి పైలా ఆర్థిక సాయం



**మాడుగుల డిసెంబర్ 16 ప్రభాతవార్త**

కొన్ని నెలల క్రితం దేవరాపల్లి మండలం ఎం.ఆలమండలో వైసీపీ నాయకుల ప్రోద్భలంతో వనుము నగేష్ కుటుంబానికి చెందిన చికెన్ సెంటర్ దుకాణాన్ని కాల్చివేశారు. అప్పట్లో మాడు గుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు వారిని పరామర్శించి, ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆరు నెలలు గడిచినా వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమయిందని విమర్శించారు. వారు దుకాణాన్ని అదే స్థలంలో పునర్నిర్మించుకుంటున్న విషయాన్ని పైలా ప్రసాదరావు దృష్టికి తీసుకురావడంతో స్పందించిన పైలా వారు చికెన్ సెంటర్ దుకాణాన్ని ఏర్పాటు చేసుకునేందుకు తనవంతుగా రూ.15 వేలను గురువారం మాడుగుల తెలుగుదేశం తరుపున ఆర్థిక సహాయంగా అందజేశారు. కష్ట పరిస్థితుల్లో చేయూత అందించిన పైలాకు తాము రుణపడి ఉంటామని నగేష్ కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. మాజీ జెడ్పిటిసి పోతల పాత్రునాయుడు, పోతల మహేష్, ఎల్లపు శంకరరావు, బండారు రమణ, సూర్రెడ్డి గోవిందు, బండారు గోవిందు, పైలా నాయుడు, లెక్కల సత్యనారాయణ, కడిమి నాగేష్, తేడా చిన్న, కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహ నాయుడు, దేవరాపల్లి పైలా యువసేన అధ్యక్షుడు గట్రెడ్డి కొండలరావు (జి.కే.) పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన



**పాడేరు, డిసెంబర్16, ప్రభాతవార్త**

విజయ్ దివస్ సందర్భంగా జాతీయ సేవా పథకం పాడేరు ఆధ్వర్యంలో రక్తచైతన్య కర్త రాష్ట్ర సేవ పురస్కార్ అవార్డు గ్రహీత గణేష్ కొమ్మోజు సహాయ సహకారంతో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హాజరు అయ్యి సైనికులకి నివాళులు అర్పించి మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. యువకులు ఆరోగ్యవంతులైన రక్తదాతలు ప్రతీ మూడు నెలలకి ఒకసారి రక్తదానం చేయాలని అన్నారు. అలాగే అల్లూరి అల్లూరి సీతారామ రాజు జిల్లాకి ఎలాంటి వైద్య సహాయం అయినా ప్రభుత్వం నుంచి సహకారం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టిఅబ్బాయి, జిల్లా కన్వీనర్ ఆరోగ్య అధికారి డా.శంకర్ ప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డా.కృష్ణారావు, జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు గౌరీ శంకర్‌రావు, పి.రమేష్ కుమార్, రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు సెక్రటరీ ఈశ్వరావు, రెడ్ క్రాస్ ఉపాధ్యక్షుడు గంగరాజు, కోశాధికారి పి.అప్పారావు, రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు, కొమ్మోజు రమణ, కొమ్మోజు గోవింద్, కే.ప్రసాద్ నాయుడు, డిగ్రీ కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు రక్తదాతలు పాల్గొన్నారు.

## కలెక్టర్ సమస్యలపై వినతిపత్రం అందజేత



**పాడేరు, డిసెంబర్16,ప్రభాతవార్త**

హుకుంపేట, అనంతగిరి మండలాల్లో త్రాగునీటి సమస్యలు అధికంగా ఉన్నాయని అలాగే ప్రధాన మంత్రి పీఎంఎవై గృహాలు సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వినతిపత్రం అంద నేసినట్టు బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు పేర్కొన్నారు. ఆయా మండలాల్లో పర్యటనకు వెళ్ళినప్పుడు ప్రజలు ఈ సమస్యలు దృష్టికి తీసుకు వస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లగా సానుకులంగా స్పందించినట్టు జిల్లా అధ్యక్షుడు రాజారావు తెలిపారు. వీటితో పాటు రహదారులు నిర్మాణాలు చేపట్టాలన్నారు.

## రాష్ట్ర స్థాయి ఆటల పోటీల్లో విజేతగా నిలిచిన జిల్లా అగ్నిమాపక అధికారి



**పాడేరు, డిసెంబర్ 16,ప్రభాతవార్త**

ఇటీవల రాష్ట్ర స్థాయిలో జరిగిన అధికారుల ఆటల పోటీలలో బ్యాట్మింటన్ డబుల్స్‌లో విజేతలుగా నిలిచిన ప్రాంతీయ అగ్నిమాపకాధికారి భూపాల్ రెడ్డి, అల్లూరి జిల్లా అగ్నిమాపకాధికారి పేరూరి శ్రీనివాస్‌లను ఆ శాఖ డైరక్టర్ జనరల్ ఎన్.సంజయ్ అభినందించి జ్ఞాపికను బహూకరించారు.

## మాజీ మంత్రిని కలిసిన గిరిజన మత్స్యకారులు



**పాడేరు, డిసెంబర్16,ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులు మర్యాదపూర్వకంగా కలిశారు. గిరిజన ప్రాంతంలో మత్స్యకారుల సమస్యలు తెలుసుకున్న అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జోలాపుట్టు రిజర్వేయేర్ కట్టడం వల్ల ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రాంతంలో 5800 ఎకరాలు 82 గ్రామాలు నష్టపోయారని అదే విధంగా ఒరిస్సా రాష్ట్రంలో 18200 ఎకరాలు 156 గ్రామాల ప్రజలు నష్టపోయారని అయితే గిరిజన ప్రాంతంలో మచ్‌ఖండ్, సీలేరులో పవర్ ప్రాజెక్టులు ఉన్నపటికీ గిరిజన ప్రాంతంలో ఉచిత ఉద్యుత్ ఇవ్వలేని పరిస్థితి ఉందని అదే విధంగా గిరిజన ప్రాంతంలో మత్స్యకారులకు కనీసం ఉచితంగా వలలు బోట్లు లైసెన్సులు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఉందని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన మత్స్యకారులకు ఉచితంగా వలలు బోట్లు లైసెన్సులు మంజూరు చేసే కార్యక్రమం చేస్తామని అదే విధంగా గిరిజన మత్స్యకారుల డిమాండ్లను వెంటనే పరిష్కరిస్తామని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, గిరిజన మత్స్యకారుల సంఘం నాయకులు పాంగి రాము, లక్ష్మణ్, గంగాధర్, గోపి, సహదేవ్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన బోర్ వెల్ పనులు ప్రారంభం



**హుకుంపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మండలం పరిధిలో గూడ పంచాయితీ మర్రిపుటులో ప్రభుత్వం చేపట్టిన జలజీవన్ మిషన్ పథకం ద్వారా నూతన బోర్ వెల్ పనులను మండల వైస్ ఎంపిపీ ఓంటుబు ప్రియాంక ప్రారంభించారు. వైస్ ఎంపిపి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఈ గ్రామానికి సుమారు రూ.7లక్షల 50వేలతో ఇంటింటికి కొళాయిలు పెట్టి నీళ్లు అంది స్తున్నామని ఆమె తెలిపారు. రానున్నది వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని గూడ పంచాయితీలో అన్ని గ్రామాలకు మంచినీటి సమస్య పస్కరించే విధంగా కృషి చేస్తున్నానని ఆమె తెలిపారు. స్థానిక సర్పంచ్ కంబిడి సరోజిని వైఎస్ఆర్ సీపీ నాయకులు శామ్యూల్, కంబిడి జ్ఞాన ప్రకాష్, గ్రామస్తులు, మత్స్యరాజు, అనిల్, వెంకటరావు, ప్రసాద్, రవి, చిన్నతల్లి, కాంతమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## వినియోగదారుల దారుల హక్కుల బాధ్యతలపై వ్యాసరచన పోటీలు



**అరకులోయ డిసెంబర్ 16 ప్రభాతవార్త**

అరకులోయలోని కంఠం బౌన్సుగుడ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జరిగాయి. ఈ నెల 24న జరగబోయే జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సివిల్ సప్లైస్ కమిషనర్ ఆదేశాల మేరకు వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అంతకుముందు వినియోగదారుల సంఘాల సమైక్య చైర్మన్ మర్రి సత్యనారాయణ, రఘునాథ్ తదితరులు మాట్లాడుతూ విద్యార్థులకు వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు.

## విద్యుత్ మరమ్మతులు చేయిస్తున్న ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర



**దేవీపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామ రాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, దేవారం గ్రామ పంచాయితీలోని పోతవరం గ్రామంలో జరిగింది. ఈ విద్యుత్ మరమ్మత్తుల కార్యక్రమానికి దేవీపట్నం మండలం వైఎస్సార్సీపి యూత్ కన్వీనర్, శరభవరం, దేవారం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర సారధ్యంలో పోతవరం గ్రామంలోని యువకుల సహకారంతో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలుం సూర్య ప్రకాష్, తుర్రం బోసు, తుర్రం సూరిబాబు, మడకం వీరభద్రం, కారం సూర్యరావు, లైన్మెన్లు కె.కృష్ణ జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేవీపట్నం పంచాయితీ సర్పంచ్‌ని పరామర్శించిన టీడీపీ మండల అధ్యక్షులు

**దేవీపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

ఇటీవల రాజమహేంద్రవరంలో శాస్త్ర చికిత్స చేయించుకున్న దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజామణిని ఇందుకూరు వన్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏనుగుల గూడెం గ్రామంలో ఆమె ఇంటి వద్ద దేవీపట్నం మండల టీడీపీ నాయకులు పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మర్రిసెట్ల వెంకటేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి మట్టా మోహర్ బాబా గౌడ్ అరకు పార్లమెంట్ ఎస్సీ కార్యదర్శి పెనుమాకుల రత్నం అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ముచ్చి నాగేశ్వరరావు తెలుగు యువత అధ్యక్షులు లంక హరిచంద్రుడు యువ నాయకులు రాజీవ్ మల్లేష్‌లు ఉన్నారు.

## లక్ష పుష్పాలతో కనకమహలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**యలమంచిలి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

పట్టణంలో ధర్మవరం వీధిలో కొలువైయున్న శ్రీ కనకమహలక్ష్మి అమ్మవారి మార్గశిరమాసోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రత్యేకంగా 1008 మంది స్త్రీలచే లక్ష పుష్పాలతో అమ్మవారికి ఆలయ పురోహితులు కోటి పంతులు ఆధ్వర్యంలో విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ విశిష్ట పూజా కార్యక్రమంలో కొఠారు రామకృష్ణ దంపతులు, యలమంచిలి, పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గుడి ఆవరణలో అన్ని ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం అమ్మవారి అన్న ప్రసాద్ అన్నకు భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కనకమహాలక్ష్మి అమ్మవారి కార్యవర్గ సభ్యులు కొట్టారు సాంబ, కె.వెంకటేశ్వరరావు, సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## భూ సర్వే కార్యక్రమాలలో భాగంగా డ్రోన్ సర్వే



**మాడుగుల, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

సమగ్ర భూ సర్వే కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్న డ్రోన్ సర్వే మాడుగుల పంచాయితీలో గురువారం సాయంత్రంతో ముగిసింది. ఈనెల 13న మాడుగుల్లో ప్రారంభమైన సర్వే మొత్తం 4800 ఎకరాల్లో సర్వే నిర్వహించింది. ఈ సర్వే ప్రకారం ఎవరికి ఎంత భూమి ఉంది ఈ సర్వే నంబరులో ఉంది ప్రభుత్వ భూమంతా పోరంబోకు భూమి ఎంత వాటిలో లోటుపాట్లు వంటి వివరాలు ఈ డ్రోన్ సర్వే ద్వారా స్పష్టం అవుతాయి. నెల రోజుల్లో ఈ సర్వే సంబంధించి పూర్తి నివేదికను అందజేస్తారు తద్వారా సమాధి రైతులకు సమగ్ర హక్కు పత్రాలను అందజేస్తారు. ఈ సర్వే కార్యక్రమంలో ఎన్ఆర్ఎల్ మణికంఠ వ్యవహరించగా సర్వేర్లు సిహెచ్ సత్యనారాయణ, చాణిక్య, నాగార్జున, కృష్ణ సాయి, ప్రసాద్, వసంత, రాధా వీఆర్వోలు ఈశ్వరరావు నాయుడు లీల తదితరులు పాల్గొన్నారు.

## 18న జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



**చోడవరం డిసెంబర్ 16 ప్రభాతవార్త**

చోడవరంలో 18న జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం చేయనున్నారు. చోడవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పివిఎస్ఎన్ రాజుచే చోడవరం గోవాడ రహదారిలో నిర్మించిన ఈ కార్యాలయాన్ని ఆదివారం 10 గంటలకు ప్రారంభించనున్నట్టు చోడవరం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పివిఎస్ఎన్ రాజు శుక్రవారం సాయంత్రం తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతున్నారని కాబట్టి నియోజకవర్గంలో గల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభ కూడా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

**మాడుగుల, డిసెంబర్ 16ప్రభాతవార్త**

ఏడాది చివరలో వచ్చే అత్యంత ప్రీతికరమైన భక్తి పరమైన ధనుర్మాస ఉత్సవాలు శుక్రవారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. అన్ని వైష్ణవ ఆలయాలను సాయంత్రం ఆరున్నర గంటలకు జై గంటలు మోగించడం ద్వారా ధనుర్మాస ఉత్సవాలకు తెర తీశారు. సందర్భంగా మాడుగుల పార్థసారథి స్వామి వారి కొండపై వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ పార్థసార స్వామి వారికి ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనవరి 14వ తేదీ గోదాదేవి కళ్యాణంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. ఈ నెల రోజులు పాటు అన్ని వైష్ణవి ఆలయాల్లో స్వామివార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తారు. ప్రజల దర్శనార్థం ప్రత్యేక వాహనాల్లో పురవీధుల్లో దేవత దేవతలను ఊరేగిస్తారు. ఈ మాసంలో ముక్కోటి ఏకాదశి అత్యంత ప్రీతికరమైనది ఆరోజు ముక్కోటి దేవతలు భూమిపై సంచరించి ప్రజల కష్టసుఖాలను స్వయంగా చూస్తారంటూ అనాదిగా వస్తున్న నా నుడి. అందుకే ఆ రోజున గ్రామాల్లో గల అన్నిదేవుళ్లను ప్రజలు దర్శనార్థం ప్రత్యేక వాహనాల్లో ఊరేగిస్తారు. అయితే ఆలయ ధూప దీపా నైవేద్యాలకు భారమవుతున్న ఈ రోజుల్లో దేవుళ్ళు ఊరేగింపు ఒక యజ్ఞంలో మారింది. దీంతో నెలలో సగం రోజులు కూడా దేవుని తిప్పేందుకు కష్టంగా మారుతుంది. మాడుగుల్లో ఆలయాలకు ఆస్తులున్న అనుభవించడానికి భగవంతుడికి కూడా అదృష్టం లేకుండా పోయింది ఫలితంగా ఉత్సవాలన్నీ ప్రజల ఆదరాభిమానాలపైనే ఆధారపడి ఉంటాయి. గత ఏడాది కూడా ధనుర్మాసంలో భక్తులు సహకారంతోనే దేవుని ఊరేగింపులు నిర్వహించారు. అదే రీతిలో ఇయాడది కూడా భక్తులు ముందు రావాలనీ పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈనెల రోజులు కూడా దేవాదాయ శాఖ ముందుకు వచ్చి ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## పైడంపేటలో దేశం ఇదేం ఖర్మ రాష్ట్రానికి



**మాడుగుల డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మాడుగుల నియోజవర్గం కే.కోటపాడు మండలం పైడంపేట గ్రామంలో శుక్రవారం కే.కోటపాడు మండల పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియెజకవర్గం పరిశీలకులు లొడగల కృష్ణ పాల్గొన్నారు. మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దుర్మార్గపు ప్రభుత్వం రాగానే ఐదు రూపాయలకే పేదల కడుపు నింపడానికి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన అన్నా క్యాంటీన్లు ఎత్తివేసారన్నారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఈ వైకాపా ప్రభుత్వం మూసివేసిన అన్న క్యాంటీన్లు వెంటనే తిరిగి మండలానికి ఒకటి ప్రారంభిస్తారని మన ప్రియతమ నాయకులు చంద్రబాబు నాయుడు తెలియజేశారని అన్నారు. అంతే కాకుండా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అనుగుణంగా ఆదరణ పథకం పెట్టి పనిముట్లు అందిస్తే ఆ పథకాన్ని కూడా ఈ దుర్మార్గపు ప్రభుత్వం రాగానే తీసివేసింది. ఈ వైకాపా పాలనలో మహిళలకు రక్షణ లేదని ఆరోపించారు. రాష్ట్రంలో పేదలు ఆకలి కేకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కారణమని అన్నారు. అంతేకాకుండా మూడు రాజధానులు అని చెప్పి అమరావతి రైతులను చిత్రహింస పడుతున్నారు. అలాగే విశాఖ పట్నంలో ఉన్న గోపాలపట్నం రైతుబజారు, సీతమ్మధార ఎంఆర్వో ఆఫీస్, సర్క్యూట్ హౌస్ ఇలా కొన్ని ప్రభుత్వ స్థలాలను తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్లు అప్పు తెచ్చి ఈ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి వేశారన్నారు. మళ్లీ మనకు మంచి రోజుల రావాలంటే ఈ మాడుగుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాని ఎగరవేసి, తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని నారా చంద్రబాబు నాయుడుని గెలిపించుకొని వారికి బహుమతిగా ఇద్దామని అన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులు పైల ప్రసాదరావు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పని చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు లెక్కల మల్లేశ్వరరావు, కన్నూరు సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌ఛార్జిలు బొలెం అక్కన్న పాత్రుడు, పూడి నారాయణమూర్తి, రాళ్ళపల్లి దేముడుబాబు, రెడ్డి ప్రభాకరరావు, ఎక్స్ ఎంపీపీ సబ్బవరపు రాము నాయుడు, సర్పంచ్లు రొంగలి రాఘవ నాయుడు, దాడి ఎరుకునాయుడు, బొడ్డు అక్కు నాయుడు, వెలగల పైడం నాయుడు, ఎంపీటీసీలు రాళ్ళపల్లి దేముడుబాబు, ఎక్స్ సర్పంచులు వేచలపు సింహాద్రి అప్పలనాయుడు, బండారు నరిసింహనాయుడు, అనకాపల్లి పార్లమెంటు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ పూడి శ్రీనివాసరావు, బూత్ ఇన్‌ఛార్జిలు, మహాలక్ష్మి నాయుడు, తదితర నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలపై ఓరియంటేషన్ కార్యక్రమం



**పిఎం పాలెం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం సబ్బవరంలో విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలలో గల డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలలో పనిచేస్తున్న గణితం, సైన్స్, సోషల్ స్టడీస్‌కు చెందిన 60 మంది ఉపాధ్యాయులకు పదో తరగతి పరీక్షలపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల సమన్వయ అధికారి ఎస్.రూపవతి ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 2022-23 సంవత్సరంలో జరిగే పదో తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సబ్జెక్టు వారీగా బృందాలుగా ఏర్పడి మినిమం స్టడీ మెటీరియల్ తయారు చేశారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు కొంచెం సబ్జెక్టులో వెనుకబడిన విద్యార్థులకు తర్ఫీదునిచ్చి మిగతా విద్యార్థులతో సమానంగా ఫలితాలను సాధించాలని, మిగతా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని ఈ సంవత్సరం మంచి ఫలితాలు సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం ప్రిన్సిపల్, కె విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.మాణిక్యం, ప్రిన్సిపల్, తాళ్లపాలెం, వి.కృష్ణతార ప్రిన్సిపాల్ కొక్కిరాపల్లి, సబ్బవరం సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## 26న వంగవీటి మోహన రంగా వర్ధంతి సభకు సంపూర్ణ మద్దతు



**పీఎం పాలెం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

రాధా రంగా రాయల్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదే బాలాజీ ఆధ్వర్యంలో ఈనెల 26న జరగబోయే వంగవీటి మోహన్ రంగ వర్ధంతి సభలో కుల మతాలకు అతీతంగా పాల్గొని మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎస్సీ ఎస్టీ మైనార్టీ సభ్యులు సంఘీభావం తెలియజేశారు. ఈ మేరకు నరసింహ నగర్‌లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో పోస్టర్, ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంగవీటి మోహన రంగ ఒక కులానికి మతానికి సంబంధించిన వ్యక్తి కాదని ఆయన అన్ని వర్గాల వారికి కూడా సామాజిక సేవ అందించారని అందుకోసం తమంత ఆయన ఆరాధిస్తున్నామని పేర్కొన్నారు. ఎదుటి వారికి కష్టమని చెబితే వెంటనే దాన్ని తీర్చే వరకు నిద్రపోయేవారు కాదని తెలిపారు. కనుక అలాంటి వ్యక్తికి వర్ధంతి సభకు అన్ని వర్గాలు వారు మతాలవారు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం కమిటీ ప్రతినిధులు గోరపల్లి గోవింద్, గుడివాడ ప్రభాకర్, తెలగారెడ్డి శ్రీనివాస్, మహమ్మద్ ఆసిన్, జియోకాన్, పి.గంగారత్నం, పలిశెట్టి అప్పన్న, డాక్టర్ రామకృష్ణ కీర్తి, సుబ్బు, గోపి కళ్యాణ్ పాల్గొన్నారు.

## జ్ఞానాపురంలో సెల్ టవర్ ఉద్రిక్తత

### భారీగా మోహరించిన పోలీసులు - స్థానికుల ఆందోళన మధ్య టవర్ ఏర్పాటు

జ్ఞానాపురం, డిసెంబరు 16, ప్రభాతవార్త

చుట్టూ పోలీసులు... సెల్ టవర్ వేసేందుకు స్థానికులు దరిదాపులకు రానీయకుండా భారీ బందోబస్తు ... జ్ఞానాపురంలో శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్కంఠ రేపే విధంగా సినిమా సీన్లు నడిచాయి. సెల్ టవర్ వద్దంటూ స్థానిక పెద్దలు ఎదురొడ్డినప్పటికీ వారిని పోలీసులు నిలువరించారు. జ్ఞానాపురంలో స్థానికుడైన వ్యక్తి అనుమతితోనే సెల్‌టవర్ ఏర్పాటు చేస్తున్న సెల్ సంస్థ పోలీసుల సహాకారంతో సెల్ టవర్‌ను రాత్రి 9 గంటలకు పూర్తి చేసింది. సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నంత సేపు కనీసం ఫోటోలు కూడా తీసుకునేందుకు పోలీసులు అనుమతించలేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు తాము సెల్‌టవర్ బందోబస్తు చేస్తున్నట్టు కంచరపాలెం సిఐ స్థానిక పెద్దలతో చెప్పడంతో స్థానికులు కూడా ఏమీ చేయలేని నిస్సాహాతతో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. జ్ఞానాపురంలో సెల్ టవర్ ఏర్పాట్ల కోసం గతంలో అనేక ఆందోళనలు జరిగాయి. తాజాగా జోనల్ కమిషనర్ కార్యాలయం సమీపంలో ఒక సంస్థ ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్‌ను స్థానికులు అడ్డుకున్నారు. చాలాకాలంగా ఈ సమస్య నడుస్తుండగా సెల్ సంస్థ ఉన్నతాధికారులను సంప్రదించి పోలీస్ కమీషనర్‌తో సంప్రదింపులు జరిపి పోలీసుల బందోబస్తుతోనే టవర్ ఏర్పాటు చేసినట్టు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెల్ సంస్థను స్థానికులు నిదింస్తున్నా సెల్ టవర్ కోసం స్థానిక యజమాని అంగీకరించడంతోనే సెల్ కంపెనీ ముందుకొచ్చిందని పలువురు చెబుతున్నారు. స్థానికంగా ఉన్న ప్రజలే సొమ్ముల కోసం ఇలా ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నట్టు స్థానికులు ఆందోలన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పోర్టు ద్వారా వస్తున్న దూళి కణాలతో ఊపిరితిత్తుల వ్యాధులతో పాటు నిమోనియా, బ్రాంకాటీస్, చర్మ సంబంధ వ్యాధులు ప్రబలి అనేకమంది జ్ఞానాపురాన్ని విడిచి వేరే చోటుకు తరలివెళ్ళి పోతున్నారు. అయినప్పటికీ అద్దె రూపంలో ఎక్కువ మొత్తంలో కలిసోస్తుందన్న అత్యాశతో కొంతమంది ఇలాంటి టవర్‌ల ఏర్పాటు కోసం సంస్థలకు అనుమతులు ఇవ్వడంతో స్థానికులు మండిపడుతున్నారు. సెల్ టవర్ ఏర్పాటు ద్వారా చర్మ సంబంద వ్యాదులతో పాటు క్యాన్సర్ వ్యాది వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నా అలాంటి సమస్యలే ఉండవని గతం నుంచి సెల్ టవర్ యజమానులు చెబుతున్నా ప్రజలు మాత్రం వారి మాటలను విశ్వసించడం లేదు. తాజాగా ఏర్పాటవుతున్న సెల్ టవర్‌పై కూడా స్థానిక పెద్దలు కూడా ఆందోళన వ్యక్తం చేయడం, జ్ఞానాపురం వ్యాధుల బారిన పడుతుందన్న ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ బారీ బందోబస్తుతో టవర్ ఏర్పాటు చేయడం ఆందోళనకు దారితీస్తుంది. ఇక్కడే పుట్టి పెరిగిన వ్యక్తులు ఆరోగ్యకరమైన కాలనీ కోసం ఆలోచన చేయకుండా టవర్‌ల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ. 5 లక్షలు వరకు ఆదాయం సమకూరుతుందన్న ఆరోపణలు ప్రజలు చేస్తున్నారు. సెల్ టవర్ ఏర్పాటు ద్వారా సెల్ సిగ్నలింగ్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్న ఆశాభావాన్ని సెల్ యజమానులు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎవరు ఏమన్నా ఉదయం నుంచి రాత్రి వరకు కంచరపాలెం పోలీసులు దగ్గరుండి ప్రజలకు ఇష్టం లేకపోయినా సెల్‌టవర్ ఏర్పాటు చేయడంతో ప్రజలు అసహానం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న స్థానిక నాయకులు దగ్గరకు రాలేదని మరికొంతమంది నాయకులను దుమ్మెత్తి పోస్తున్నారు. ఈ సమస్య సద్దుమణుగుతుందో భవిష్యత్‌లో ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సత్కారం

అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే విశాఖ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నియమితులైన పి.జగదీశ్వరరావును సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య సభ్యులు సత్యం జంక్షన్ వద్ద గల జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో గల వారి కార్యాలయంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. భవిష్యత్‌లో సింహాద్రి నాధుని అను గ్రహంతో చక్కని అధికారిగా పేరు ప్రతిష్టలను పొంది మరిన్ని ఉన్నతమైన పదువులు చేపట్టి విశాఖ కీర్తిని ఇనుమడింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ సింహాద్రి అప్పన్న ప్రచార సమైఖ్య ప్రతినిధులు నారాయణస్వామి జివి రమణ న్యాయవాది ఎస్.ధనుంజయ స్వామి, ఎస్ రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కనకమ్మవీధిలో డ్రైడే - ఫ్రైడే కార్యక్రమం

పీఎం పాలెం, డిసెంబర్ 16 ప్రభాతవార్త



డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు నగర పరిధిలో గల కనకమ్మ వారివీధిలో శుక్రవారం డ్రైడే –ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, మంచి నీటిపై మూతలు సరిగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. డెంగ్యూ నివారణ పద్ధతులు, మలేరియా నిర్మూలన పట్ల స్థానికులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఓపెన్ డ్రైనేజ్ శుభ్రంగా ఉంచుకోవాలని, స్థానిక ప్రజలు, ఆరోగ్య సిబ్బంది ప్రతి శుక్రవారం డ్రైడే –ఫ్రైడే పాటించాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందనకు 56 వినతులు

పాడేరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం నిర్వహించిన స్పందనకు 56 ఫిర్యాదులు వచ్చాయి. వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు అర్జీలను అందజేసి సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశాలు, వ్యక్తిగత సమస్యలు, సామాజిక సమస్యలపై అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. పెదబయలు మండలం పెదకోడాపల్లి గ్రామానికి చెందిన ఎస్.రత్నకుమారి జిల్లా ఆసుపత్రిలో ప్రసవించారని ఆమె ఆరోగ్యశ్రీ కార్డుకు ఆరోగ్యశ్రీ వెబ్‌సైట్లో నమోదు చేయాలని ఎస్.సింహాచలం కోరారు. పెదబయలు మండలం బొంగరం పంచాయితీ పోతుల గరువు గ్రామంలో ఖాళీగా ఉన్న ఆర్ వర్కర్స్ పోస్టు కోసం ముప్పల దీనాకుమారి వినతిపత్రం అందజేశారు. పాడేరు మండలం కొత్త పాడేరుకు చెందిన కురసా అనూషలక్ష్మి ఫార్మసిస్టు ఉద్యోగం కోసం దరఖాస్తును సమర్పించారు. చింతపల్లి మండలం కట్టబంధ గ్రామస్తులు కొత్తక్క క్రిష్ణవేణి ఎఎన్ఎం ఉద్యోగం కోసం దరఖాస్తును అందజేశారు. [illegible] 1986-87 సం. నుంచి సాగు చేస్తున్న జీడి తోటలకు పట్టాలు మంజూరు చేయాలని ముంచంగిపుట్టు మండలం మాకవరం గ్రామానికి చెందిన రమేష్ వినతిపత్రంలో కోరారు. పాడేరు మండలం తోటలగొంది గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి మరమ్మతులు చేపట్టాలని సర్పంచ్ వంతాల రాంబాబు, జి.ఈశ్వరరావు తదితరులు వినతిపత్రం సమర్పించారు. చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయితీ కోటల గరువు గ్రామానికి చెందిన పాంగి నాగమ్మ, కొర్రా ప్రసాద్, కొర్రా వసంత ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల కోసం దరఖాస్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.దయానిధి, ఐటిడిఏ ఏపీఓ వి.ఎస్.ప్రభాకరరావు, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఎం.కొండలరావు, [illegible] పంచాయితీ రాజ్ పిఐయు ఈఈ కె.లావణ్యకుమార్, రహదారులు, భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు, డిఎల్‌పిఓ పిఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దాసరి కిరణ్‌కు పొట్టిమూర్తి శుభాకాంక్షలు

గాజువాక, డిసెంబర్16, ప్రభాతవార్త.



రాష్ట్ర కాపు నాయకుడు, రాష్ట్ర వైసీపీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అత్యంత ఆప్తులు, గుంటూరు జిల్లాలో 2019ఎన్నికల్లో ఎంపి బాలసౌరి జిల్లాలోని ఎమ్మెల్యేల గెలుపుకు విశేష కృషి చేసిన ప్రముఖ సినీ నిర్మాత దాసరి కిరణ్‌కి దేశంలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీతిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యునిగా నియమితులయిన సందర్భంగా హైదరాబాద్ ఆయన కార్యాలయంలో రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షుడు, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి, మాజీ కార్పొరేటర్, సినీ నటుడు పొట్టిమూర్తి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఏపీ ట్రాన్స్‌కో అధికారులకు గుడివాడ అనూష లతీష్ వినతి





గాజువాక, డిసెంబర్16, ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు గుడివాడ అప్పన్నకాలనీ నుంచి బొజ్జన్నకొండ కాలనీ వరకు ఏపీ ట్రాన్స్‌కో నిర్మిస్తున్న బౌండరీవాల్ 10అడుగులు వదిలి నిర్మించాలని విజయవాడలో ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ బి.శ్రీధర్(ఐఏఎస్), విద్యుత్ కార్యదర్శి కె.విజయానంద్(ఐఏఎస్)లను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ లెటర్ హెడ్‌తో వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ వినతిపత్రం అందజేశారు.

## ప్రమాదస్థలాన్ని పరిశీలించిన ట్రాఫిక్ ఏడీసీపీ

గాజువాక, డిసెంబర్16, ప్రభాతవార్త



గాజువాక పోలీస్ స్టేషన్ పరిధి జాతీయ రహదారి పై శ్రీనగర్ జంక్షన్ వద్ద లారీ మోటర్ సైకిల్ వాహనాలు గుద్దుకోవడం వలన జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటర్ సైకిల్ నడుపుతున్న వ్యక్తి లారీ చక్రాల కింద పడిపోవడం వలన మరణించడం జరిగింది. ఈ విషయాలు తెలుసుకున్న విశాఖ పోలీసు ఉన్నతాధికారి ట్రాఫిక్ ఏడీసీపీ అరిఫ్‌ఉల్లా, గాజువాక ట్రాఫిక్ సత్యనారాయణరెడ్డి పర్యవేక్షణలో ప్రమాద స్థలమును పరిక్షించడం జరిగింది. ఈ విషయమై భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు మరలా పునరావృతం కాకుండా శ్రీనగర్ జంక్షన్ వద్ద ప్రమాదములు జరుగు ప్రదేశము, నెమ్మదిగా వెళ్ళుము అను హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది.

## దేశంలో అగ్రశ్రేణి నగరాల సరసన విశాఖపట్నం

7వపేజీ తరువాయి

సంపాదించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఈ సాగరతీరనగరం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందని తెలిపారు. ఆన్‌లైన్ సర్వేతో పాటు నగర పౌరులను ముఖాముఖి ప్రశ్నలు అడిగి తుది ర్యాంక్ ప్రకటిస్తారని చెప్పారు. ప్రాధమిక సర్వే ఫలితాలను బట్టి చూస్తే రాష్ట్ర ప్రభుత్వం జీవీఎంసీ పనితీరు బాగుందని స్పష్టమౌతోందని తెలిపారు. విశాఖ బలాన్ని, బలగాన్ని గుర్తించిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిగ్గా మూడేళ్ల క్రితమే ఏపీలోని అతిపెద్ద నగరం విశాఖపట్నంలో పాలనా రాజధాని ఏర్పాటు చేస్తామని ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. ఆ తర్వాత విశాఖ నగరంలో జరిగినవ్నీ శుభపరిణామాలేనని వెల్లడించారు. ఎందుకంటే మహారాష్ట్రా (ముంబై) పశ్చిమ బెంగాల్ (కోల్‌కత్తా) తమిళనాడు (చెన్నై) రాష్ట్రాల మాదిరగా ఆంధ్రప్రదేశ్‌కు కూడా పోర్ట్ సిటీ, ఎమర్జింగ్ గ్లోబల్ సిటీ అయిన విశాఖపట్నం రాజధాని కావడం నిజంగా ప్రజలకు మేలు చేసే పరిణామమని చెప్పారు. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంటే టిడిపి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతే ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా తెలుగుదేశం పార్టీ ఎందుకు పారిపోయిందని ప్రశ్నించారు. అధికారంపోతే ఎవరైనా అందుకు కారణాలేమిటో విశ్లేషించుకుంటారని, కాని చంద్రబాబు మాత్రం జనాన్ని తిట్టడంతోనే పొద్దు పుచ్చుతున్నాడని అన్నారు. చంద్రబాబునాయుడు ఒకసారిజమిలీ అంటాడు మరోసారి ముందస్తుంటూ ముచ్చటిస్తాడు, ఇంకోసారి రేపే ఎన్నికలంటూ పొంతన లేని వ్యాఖ్యాలు చేస్తున్నాడని చెప్పారు. బాబు తన భవిష్యత్తు తలుచుకుని కుమిలిపోతున్నాడని, ఆయన రాజకీయ భవష్యత్ అంతా అంధకారంగా కనబడుతోందని విజయసాయిరెడ్డి తెలిపారు.

## ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

7వపేజీ తరువాయి

భాగంగా శుక్రవారం ఉదయం నిత్య కార్యక్రమాలు పూర్తి చేసి శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారికి, గోదా దేవి అమ్మవారి మూలమూర్తులకు ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు పీసపాటి వెంకట శేషాచార్యులు భాగవతం గోపాల ఆచార్యులు ఆధ్వర్యంలో తిరుమంజన (అభిషేకం) కార్యక్రమాలు, నూతన వస్త్ర అలంకరణలు నిర్వహించారు. సాయంత్రం గరుడాద్రి పర్వతంపై గల శ్రీ కల్కి వేంకటేశ్వరస్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకము కొండ దిగువన గల ఆలయంలోనూ ఉపాలయాలలోనూ సాయంకాల అర్చనలు పూర్తి చేసిన తర్వాత ఆరు గంటల 18 నిమిషాలకు ధనుర్ లగ్న ప్రారంభ సూచకంగా స్వామివారికి విశేష ప్రసాద నివేదనలు చేసిన తరువాత అర్చుకులు ఘంటానాదం చేశారు. అనంతరం గోదాదేవి అమ్మవారి వ్రత దీక్షలో భాగంగా తిరుప్పళ్లియలైచ్చి, తిరుప్పావై పాశురులతో విశేష సేవాకాలం నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పములతో శాత్తుమురై నిర్వహించి భక్తులందరికీ తీర్థ గోష్టి ప్రసాద వినియోగం నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి 30 రోజుల వ్రత దీక్షలో భాగంగా శనివారం ఉదయం జనవరి 14వ తేదీ భోగి పండుగ వరకు శ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తులు వేరు వేరు వాహనాలలోను గోదా దేవి అమ్మవారు ఉత్సవ మూర్తులు పల్లకిలోను అధిష్టింపజేసి గ్రామ తిరువీధి సేవలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది నవీన్ మహేష్ గ్రామానికి చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

## సింహగిరిపై మోగింది నెలగంట

7వపేజీ తరువాయి

శ్రీనివాసాచార్యులు, వేద, పండితులు, అధ్యాపకులు, పూజలు నిర్వహించారు. సహాయ కార్యనిర్వహణాధికారి నరసింహరాజు పర్యవేక్షకులు పిల్ల శ్రీనివాసరావు ఆలయ ధర్మకర్తలు గంట్ల శ్రీనుబాబు దినేష్ రాజ్ నెలగంట కార్యక్రమంలో పాల్గొని స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. నేటి నుంచి ఇక సింహగిరిపై ధనుర్మాస సందడి నెలకొంది. తొలిసారిగా పాసుపెర విన్నపం జరిగింది. ఇక ప్రతీ రోజు తిరుప్పాయి, నాలాయరి దివ్య ప్రబంధం నిర్వహిస్తారు. తొలి రోజు పెద్ద ఎత్తున వేద పండితులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పంచాయితీ నోటీసులకు బేఖాతరు

7వపేజీ తరువాయి

స్పందించిన జిల్లాకలెక్టర్ రవిసుభాష్ ఆదేశాలతో డిఎల్‌పిఓ మూర్తి పాయకరావుపేటకు వచ్చి బిల్డింగ్ నిర్మిస్తున్న ప్రదేశాన్ని పరిశీలించారు. బిల్డింగ్ నిర్మాణ పనులు ప్లాన్ అప్రూవల్‌కు విరుద్దంగా జరుగుతున్న విషయం గ్రహించి నిర్మాణపనులు నిలిపివేయాలని నోటీసులు జారీచేసిన విషయంకూడా తెలిసిందే. అయితే పంచాయితీ అధికారులు జారీ చేసిన నోటీసులు బేఖాతరు చేసి బిల్డర్ యధావిదిగా నిర్మాణపనులు చేపడుతున్నారు. పంచాయితీకి కాస్తంత దూరంలోనే ఈ నిర్మాణపనులు జరుగుతున్నా పంచాయితీ అధికారులు పట్టించుకోకపోవడం విచిత్రంగా ఉంది. వుడాలేఅవుట్‌లో రెండు అపార్ట్మెంట్‌లు నిర్మాణానికి పంచాయితీ ప్లాన్ అప్రూవల్ చేసినప్పుడు ఒక్కొక్క బిల్డర్ నుంచి 3 లక్షలు 50వేలు రూపాయలు చొప్పున 7లక్షల రుపాయలు పంచాయితీకి ముడుపులు అందినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ముడుపులు పంచాయితీ పైస్థాయి అధికారులు వరకూ ముడుపులు అందినట్టు సమాచారం. ఈ ముడుపులు అందుకున్న అధికారులు అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణదారులను ఏమీచేయలేకపోతున్నట్టు తెలిసింది. పత్రికలో వచ్చిన వార్త కధనాలతో జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు కంటితుడుపుగా అధికారులు పోటీసులు జారీచేశారని విమర్శలు గుప్పుమంటున్నాయి. నిజంగా ఈ అక్రమ నిర్మాణాలు ఆపాలంటే పంచాయితీ అధికారులకు పెద్దపనేమీకాదు. ఇదిలా ఉండగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అపార్టుమెంట్ బిల్డర్లు కోట్లకు పడగలెత్తిన వారు కావడంతో వారి పలుకుబడి ఉపయోగించి సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి నోటీసులు ఇచ్చినప్పటికీ వాటిని పక్కనపెట్టి యధావిదిగా నిర్మాణపనులు చేపట్టుకుంటున్నట్టు భోగట్టా. ఒకపక్క అధికారుల అవినీతి మరోపక్క అపార్టుమెంట్ బిల్డర్ల పలుకుబడితో ఈ అక్రమ అపార్టుమెంట్ నిర్మాణాలు కోకొల్లలుగా పెరిగిపోతున్నాయి. డైరెక్టుగా కలెక్టర్లే దిగివచ్చి ఈ అక్రమ అపార్ట్మెంట్లపై దృష్టిపెడితేతప్ప ఈ అక్రమ నిర్మాణాలు ఆపడం ఎవరితరం కాదని ప్రజలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## అఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముత్తంశెట్టి

7వపేజీ తరువాయి

ప్రజ్వలన చేసి చేనేత వారు ఏర్పాటు చేసిన 100 స్టాల్‌లను పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అప్పట్లో అగ్గిపెట్టెలో పట్టేంత చీరను తయారు చేసిన ఘనత మన దేశ చేనేత వారికే సొంతం అని దేశం గర్వించే విధంగా మన భారతదేశ సాంప్రదాయాలను గుర్తు చేసేలా చేనేత వస్త్రాలను ఎంతో కష్టంతో తయారు చేస్తున్నారు. కనుక వీటిని కొనగోలు చేయడం వారికి మనవిచ్చే గొప్ప గౌరవం కనుక అ స్టాల్‌ను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని భారతదేశంలో వివిధ రాష్ట్రాల నుంచి వస్త్రాలును ప్రదర్శించడం జరిగింది గతంలో దీనిపై పార్లమెంటులో ప్రస్థావించడం కూడా జరిగింది. నేటి కాలంలో తరాలు మారినా మోడ్రన్ టెక్నాలజీ పెరిగినా ఆనాటి తరం నుంచి నేటివరకూ పొందూరు కంచి ఇలా పలు చేనేత వస్త్రాలను ధరిస్తుండడం వాటికి ఉన్న ఆదరణ ఏమాత్రం తగ్గలేదు అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఏయూలో పూర్వ విద్యార్థుల సమావేశానికి సర్వం సిద్ధం

7వపేజీ తరువాయి

ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అల్లూరి ఇంద్రకుమార్ విశిష్ట అతిథిగా హాజరవుతారు. బీచ్ రోడ్డులోని కన్వెన్షన్ సెంటర్లో సాయంత్రం నాలుగు గంటల నుంచి మూడు గంటల పాటు కార్యక్రమం జరుగుతుంది. ముందుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏయూ సంగీత, నృత్యవిభాగం ఆధ్వర్యంలో ప్రదర్శిస్తారు. అనంతరం విశిష్ట స్థానాల్లో ఉన్న పలువురు పూర్వ విద్యార్థులు ప్రసంగాలు ఉంటాయి. పూర్వ విద్యార్థుల సంఘం వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ముఖ్యఅతిథి విడుదల చేస్తారు. అదేవిధంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది మహోతసవం ప్రత్యేక లోగోను ఆవిష్కరిస్తారు. అతిథుల ప్రసంగాలు అనంతరం సన్మాన కార్యక్రమంతో కార్యక్రమం ముగుస్తుంది.

## రైతు భరోసా కేంద్రాలతో సేవలన్నీ ఒకేచోట

7వ పేజీ తరువాయి

ముందుగా పరీక్షించిన వ్యవసాయ ఉత్పాదనలు సరఫరా నుంచి వివిధ సేవలు, సామర్థ్యం పెంపు చర్యలు, సాగుకు సంబంధించిన పరిజ్ఞానం ప్రచారం వంటి రైతాంగ అవసరాలన్నింటికి రైతు భరోసా కేంద్రాలు వన్-స్టాప్ సొల్యూషన్‌లా పనిచేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా అగ్రిక్లినిక్‌లు అగ్రి బిజినెస్ సెంటర్ల ఏర్పాటు రైతులకు భూసార ఆరోగ్య కార్డుల పంపిణీ వంటి రైతాంగానికి ఉపయోగపడే పలు పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతాంగం మేలు కోసం వివిధ రాష్ట్రాలు అమలుచేసే పథకాలు విధానాలను పరిగణలోనికి తీసుకుంటూ వాటి ఆధారంగా పథకాల రూపకల్పన చేసే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు మంత్రి వివరించారు.

## కాపునాడు గోడపత్రిక విడుదల

గాజువాక, డిసెంబర్16, ప్రభాతవార్త.



డిసెంబరు 26న తలపెట్టిన కాపునాడు గోడపత్రికను శుక్రవారం ఓ ఫంక్షన్‌హాల్‌లో కులమతాలకు అతాతంగా రాధా రంగా రాయల్ అధ్యక్షులు గాదె బాలాజీ నాయకత్వంలో పలిశెట్టి అప్పన్న, గొరపల్లి గోవిందు, రామకృష్ణ, తెలగారెడ్డి శ్రీనివాసరావు, తుమ్మల త్రినాథ్, కొప్పిశెట్టి శంకర్‌రావు ఆధ్వర్యంలో గుడివాడ ప్రభాకర్, బాల రాజేశ్వరరావు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుండుపల్లి సతీష్‌కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయి విజయవంతం చేయాలని కోరారు.

## రాజయ్యపేటలో ఎండిఓ దెందుకూరి ఆకస్మిక తనిఖీ

నక్కపల్లి, డిసెంబర్16, ప్రభాతవార్త:



మండలంలోని రాజయ్యపేటలో ఎండిఓ దెందుకూరి సీతారామరాజు శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా సచివాలయంలో నూతనంగా మంజూరు చేయాలి స్న ఫించన్‌లను పరిశీలించారు. నేరుగా పెన్షన్ లబ్దిదారులతో మాట్లాడారు. పంచాయితీ పరిధిలో ఇప్పటికే నీళ్ల సమస్యపైన, పారిశుద్యంపైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, అందుకు సంబంధించి చేపడుతున్న కార్యక్రమాలు ఎండిఓకు పంచాయితీ కార్యదర్శి వివరించారు.పి.వి.పి.రాజశేఖర్ వివరించారు. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండకుండా వార్డువాలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో వార్డుల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని కృషిచేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఎలిమెంటరీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం పిల్లలకు ఆహారాన్ని అందించాలని, మెనూ విషయంలో రాజీ పడవద్దని నిర్వాహకులకు ఆదేశించారు. మహిళా పోలీస్, పలువురు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## గంజాయిపై ఉక్కుపాదం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో గంజాయి నామరూపాలు లేకుండా చేయడానికి విశాఖ నగర పోలీసులు కంకణం కట్టుకున్నారు. గంజాయి రవాణా, విక్రయాలకు అడ్డుకట్ట వేయటానికి విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పోలీసుల కళ్లు గప్పి రవాణా, విక్రయాలు సాగిస్తున్న వారిపై నిఘా పెడుతూనే ఉన్నారు. వరుస దాడులు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున గంజాయిని పట్టుకుంటున్నారు. నిందితులపై కేసులు నమోదు చేసి తనిఖీలు మరింత ముమ్మరంచేస్తూనే ఉన్నారు. అందులో భాగంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి విక్రయాలు, రవాణాపై నిఘా పెట్టిన పోలీసులు నేరస్తులను అరెస్ట్ చేశారు. వీటికి సంబంధించిన వివరాలను శుక్రవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్స్ డీసీపీ నాగన్న తెలియజేశారు.

**టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో..**

నగరంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి మారుతీ లాడ్జ్, అల్లిపురం ప్రాంతంలో గంజాయి రవాణా జరుగుతున్నట్టు సమాచారం అందుకొన్న టాస్క్ ఫోర్స్ ఏసిపి త్రినాథరావు సీపీ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఎడిసిపి గంగాధర్ ఆదేశాల మేరకు తమ సిబ్బందితో నిఘా పెట్టించి దాడి నిర్వహించారు. ఈ మేరకు ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాహుల్ కుమార్ (30), బీహార్ కు చెందిన పప్పు కుమార్ (25)లను అదుపులోకి తీసుకొని వారి నుండి 12 కేజీల గంజాయి, 2 మొబైల్ ఫోన్లు, రూ.2300లను స్వాధీనం చేసుకుని వారిని టూటౌన్ పోలీసులకు అప్పగించారు.

**ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో..**

నగరంలోని నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి డిఎల్‌ఓ జంక్షన్ ప్రాంతంలో గంజాయి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్టు సమాచారం అందుకొన్న టాస్క్ ఫోర్స్ ఏసిపి త్రినాథరావు సీపీ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఎడిసిపి గంగాధర్ ఆదేశాల మేరకు తమ సిబ్బందితో నిఘా పెట్టించి దాడి నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణకు చెందిన మహ్మద్ అబ్దుల్ సమద్ (19), గుంటూరుకు చెందిన షేక్ మహ్మద్ ఇఫ్రాన్ (19), భద్రాద్రికి చెందిన పంజల వంశీకృష్ణ (20)లను అదుపులోకి తీసుకొన్నారు. వారి నుండి 22 కేజీల గంజాయి, 2 మొబైల్ ఫోన్లును స్వాధీనం చేసుకుని తదుపరి చర్య నిమిత్తం నేరస్తులను ఫోర్త్ టౌన్ పోలీసులకు అప్పగించారు. ఇదిలా ఉండగా పట్టుబడిన నేరస్తులు ఇంజనీరింగ్ విద్యార్థులుగా పోలీసుల విచారణలో తెలిసింది. రమ్మీ, క్రికెట్ బెట్టింగ్స్‌కు అలవాటుపడి ఇంట్లో ఇచ్చిన డబ్బులు సరిపోక గంజాయి విక్రయాలకు అలవాటుపడ్డారు. విద్యార్థులు ఏజెన్సీలో గంజాయి కొనుగోలు చేసుకొని హైదరాబాద్‌లో ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నట్టు పోలీసుల విచారణలో తేలింది.

**ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో..**

నగరంలోని ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధి సాగర్ నగర్ బీచ్ రోడ్లో పోలీసులమంటూ హడావిడి చేసి వచ్చిపోయే వాహనాలను ఆపి బెదిరిపులకు పాల్పడిన గంజాయి రవాణా నేరస్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. విజయనగరంకు చెంది రైల్వే న్యూ కోలనీ, హరిత అపార్ట్మెంట్స్ లో నివాసం ఉంటున్న బొమ్మి రాజా శేఖర్ (35), అంబటి మోహనరావు (25),పూడి కరుణాకరరావు (27), పల్లా రాము (25), మహాదస్య దివాకర్ (24) లు గురువారం తెల్లవారుజామున 3.30 ప్రాంతంలో సాగర్ నగర్, జోడుగుళ్లపాలెం వద్ద ఇద్దరు ద్విచక్రవాహనదారులు ఆపి తాము పోలీసులమని చెప్పి హడావిడి చేసి బెదిరించడంతో అనుమానం వచ్చిన ఆ ఇద్దరు అక్కడి నుండి తప్పించుకొని సబ్ కంట్రోల్ పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి అక్కడ ఉన్న పోలీసులకు సంచరం తెలిపారు. దీంతో రాత్రి డ్యూటీ పోలీస్ అధికారులకు తెలుపగా సాగర్ నగర్ వద్దకు చేరుకొని వచ్చి పోయే వాహనాలను తనిఖీలు చేస్తున్న సమయంలో పోలీసుల పేరిట హల్చల్ సృష్టించిన అదే ఐదుగురు వ్యక్తులు ఓ కారులో వేగంగా వెళ్లడాన్ని గుర్తించి ఆపి ఆరా తీశారు. దీంతో వాళ్ళు గంజాయి నేరస్తులుగా గుర్తించారు. ఈ మేరకు నిందితుల నుండి 2.320 కేజీల గంజాయి, ఓ కారును స్వాధీనం చేసుకొన్నారు. అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఎమ్ఈఎస్‌లో ఘోర ప్రమాదం

(విశాఖ క్రైమ్/గాజువాక, ప్రభాతవార్త)

ఏ ప్రమాదం ఎటువైపు నుండి వస్తుందో తెలియదు. మృత్యువు ఏ రూపాన వస్తుందో అస్సలు ఊహించలేం. ఇదే రీతిలో ఓ వ్యక్తి అనుకోని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధి ఎమ్ఈఎస్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో ఓ కార్మికుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే మల్కాపురం ప్రాంతంలో ఉన్న ఎమ్ఈఎస్‌లో శుక్రవారం కొందరు కార్మికులు పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఆ సమయంలో కార్మికులపై అకస్మాత్తుగా కాంక్రెట్ మిక్సర్ పడడంతో ఘోర ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆరిలోవ ప్రాంతానికి చెందిన దినేష్ అనే కార్మికుడు మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న మల్కాపురం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మృతుడు దినేష్ బంధువులు ఎమ్ఈఎస్ గేటు వద్ద బైఠాయించి ఆందోళనకు దిగారు. కంపెనీ అజాగ్రత్త కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు.

## వీళ్ళ రూటే సపరేటు..!!

**వీళ్ళు అందరిలాంటి నేరస్తులు కారు .. మామూలు నేరస్తులైతే నేరం చేస్తే టక్కున సీసీ టివి ఫుటేజ్లకు చిక్కుతారు .. కానీ వీళ్ళు మాత్రం సీసీ కెమెరాలకు చిక్కనేచిక్కరు .. కారణం ఏంటా అని ఆరా తీసిన పోలీసులే అవాక్కయ్యారు .. నేరం చేసిన తర్వాత జిగిజాగ్ డ్రైవింగ్ ద్వారా తప్పించుకొంటామని తద్వారా సీసీ కెమెరాలకు దొరకమని నేరస్తులు వెల్లడించారు .. ఏదిఏమైనా విశాఖ పోలీసుల ముందు ఆటలా .. నేరస్తులు ఎన్ని వేశాలు వేసిన వేటాడి తీరుతారు..**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడిన నేరస్తులను క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్స్ డీసీపీ నాగన్న వివరాలను తెలియజేశారు. పెందుర్తి, ప్రహ్లాదపురంకు చెందిన కార్మెల్ మైఖేల్(57)అనే మహిళ ఈ నెల 12న ఉదయం 6.20 సమయంలో డ్యూటీకి వెళ్ళే నిమిత్తం ప్రహ్లాదపురం, సింహాద్రి హాస్పిటల్ సమీపంలో ఉన్న బస్ స్టాప్ వద్దకు చేరుకొంది. ఆ సమయంలో ఇద్దరు దుండగులు స్కూటీపై వచ్చి ఆమె మెడలో ఉన్న 18 గ్రాముల బంగారు చైనును అపహరించుకొని పారిపోయారు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారులు క్రైమ్స్ డిసిపి జి నాగన్న, క్రైమ్స్ ఏడిసిపి డి.గంగాధరం, క్రైమ్స్ ఏసిపి సి.హెచ్.పెంటరావు సూచనలు, సలహాల మేరకు వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ సిఐ కె.దుర్గాప్రసాదరావు ఆధ్వర్యంలో పెందుర్తి క్రైమ్స్ ఎస్సై ఎండి సల్మాన్ బేగ్ ఇతర సబ్‌ఇన్‌స్పెక్టర్లు, సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దొంగల వేటకై రంగంలోకి దిగారు. చాకచక్యంగా దర్యాప్తు గావించి నిందితులు ఆరిలోవ ప్రాంతానికి చెందిన కుందల రాజు అలియాస్ అప్పలరాజు (30), జడిపిల్లి జనార్దన్ అలియాస్ జై (28), యల్లబిల్లి భాను (30)లను ఈ నెల 14న సింహపురి కాలనీ ఆర్చ్, భరత్ నగర్ వద్ద అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి ఈ కేసులో చోరీ సొత్తుతో పాటు మరో మూడు నేరాలలో చోరీ సొత్తు 30 గ్రాముల బంగారు పుస్తులతాడు, 20 గ్రాముల బంగారు చైను, 10 గ్రాముల బంగారు చైను పీస్, డియో స్కూటీ స్వాధీన పరుచుకున్నారు. చైన్ స్నాచింగ్ కేసును చాకచక్యంగా ఛేదించిన వెస్ట్ క్రైమ్ సిఐ దుర్గ ప్రసాద్ బృందానికి డీసీపీ నాగన్న అభినందించారు.

**సీసీ కెమెరాల్లో దొరకకుండా జిగిజాగ్ డ్రైవింగ్..**

స్నాచింగ్ కేసును దర్యాప్తు గావిస్తున్న పోలీసులు సీసీ టివి ఫుటేజ్ల ఆధారంగా నేరస్తులను కనిపెట్టి విచారించగా ఆసక్తికరమైన విషయాలు తెలిశాయి. నేరస్తులు స్నాచింగ్ చేసిన తర్వాత జిగిజాగ్ డ్రైవింగ్ చేసుకొంటూ తప్పించుకొంటారని పేర్కొన్నారు. అలా చేయడం ద్వారా సీసీ టివి ఫుటేజ్లకు దొరకరని నేరస్తులు చెప్పడం చూసి పోలీసులే అవాక్కయ్యారు.

## తాగి బండి నడిపారో ..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, నేరాలను అరికట్టడానికి, శాంతిభద్రతలను పరిరక్షించడానికి అటు ట్రాఫిక్ పోలీసులు ఇటు లా అండ్ ఆర్డర్, క్రైమ్ పోలీసులు అహర్నిశలు కృషి చేస్తూనే ఉన్నారు. పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించి మందుబాబులు గుర్తించి కొరడా ఝుళిపిస్తున్నారు. అందులో భాగంగా తాజాగా 47 మంది డ్రంక్ డ్రైవర్లను గుర్తించి కేసులు నమోదు చేశారు. అంతే కాదు వారి చేత ట్రాఫిక్ స్లొగన్స్‌తో కూడిన ప్లకార్డులను చేత బట్టించి జంక్షన్లలో నిల్చోబెట్టి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వచ్చిపోయే వాహనచోదకులకు తెలియజేసేలా సామజిక సేవా శిక్షను విధించారు. అలాగే అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా అండ్ ఆర్డర్, క్రైమ్ బీట్స్, మొబైల్స్‌తో గస్తీ నిర్వహించి 299 వెహికల్స్‌ను తనిఖీ నిర్వహించారు. పలు ప్రాంతాలలో 88 మంది పై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు దాడులు నిర్వహించి రెండు కేసులలో, ఇద్దరిని అరెస్టు చేసి 2.16 లీటర్ల అక్రమ మద్యం, ఒక కేసులో ఒకరిని అరెస్ట్ చేసి 10 లీటర్ల ఐడి లిక్కర్ (నాటు సారా) స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 130 మందిపై కేసులు నమోదు చేశారు. ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1240 కేసులు నమోదు చేశారు. వాహన తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, దిశా పెట్రోలింగ్, బీచ్ సాండ్ బందోబస్త్ నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పించారు.

## వేంపాడులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి - ఇంటింటికి టీడీపీ ప్రచారం

నక్కపల్లి, డిసెంబర్16, ప్రభాతవార్త:



టీడీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపాడులో టీడీపీ కార్యకర్తలు ప్లేకార్డులు పట్టుకొని ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. మన రాష్ట్రానికి ఈ ఖర్మ పోవాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు రావాలి స్పందేనని చెబుతూ, పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు, వేంపాడు ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, పార్టీ నాయకులు పల్లా రాంబాబు, నాగరాజు, కల్లేపల్లి వెంకటపతిరాజు తదితరులు ఉన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
శనివారం, 17 డిసెంబర్ 2022

## అవసరమైన మందులు అందుబాటులో ఉండాలి



**పార్వతీపురం, డిసెంబరు 16 ప్రభాతవార్త :**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మందులు అందుబాటులో ఉండాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ అన్నారు. జియ్యమ్మవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శుక్రవారం ప్రాజెక్టు అధికారి తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, మందుల లభ్యత, ఓపి తదితర వివరాలను ప్రాజెక్టు అధికారి పరిశీలించారు. మందుల నిలువ గది, కాజువాలిటి ఇతర గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అత్యవసర మందులు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. గర్భిణీల వివరాలు ఉండాలని, ప్రసవ సమయం తెలియజేసి ముందుగా ఆసుపత్రిలో చేర్చాలని సూచించారు. హై రిస్క్ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. రక్తహీనత గుర్తించాలని వారి పట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. అంగన్వాడీ కేంద్రాలలో పౌష్ఠిక ఆహారం అందుతున్నది లేనిది పరిశీలించాలని ఆయన అన్నారు. అంటువ్యాధులతోసహా అంటు వ్యాధులు కాని బి.పి, మధు మేహం, కేన్సర్, తదితర వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టరు విధానం అమలుపై అడిగి తెలుసుకున్నారు. వృత్తి పట్ల అంకిత భావం అవసరమని ఆయన పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో జరుగుతున్న వివిధ పనులను ఆరా తీశారు. గృహ నిర్మాణంపై శ్రద్ధ వహించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాదాన్యత పనులను పర్యవేక్షించాలని ప్రాజెక్టు అధికారి అన్నారు.

**ఇష్టంగా చదవాలి :**

ప్రాజెక్టు అధికారి పార్వతీపురం మునిసిపాలిటీ పరిధిలో చాకలి బెలగాం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ ఇష్టంగా చదవాలని తద్వారా పాఠాలు బాగా అర్థం అవుతాయని చెప్పారు. ఏ అంశంలో సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉన్నత లక్ష్యం పెట్టుకోవాలని అందుకు తగిన విధంగా చదవాలని అప్పుడు అది సాధ్యం అవుతుందని అన్నారు. ఈ పర్యటనలో వైద్యులు, ఎంపిడిఓ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో శిశువుల మృత్యుఘోష : సంధ్యారాణి



**సాలూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
అరకు పార్లమెంట్ పరిధిలో గల రెండు జిల్లాలు మన్యం పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో శిశు, విద్యార్థుల మరణాలు పెరుగుతున్నాయని టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షులు జి.సంధ్యారాణి ఆవేదన వ్యక్తపరిచారు. శుక్రవారం ఆమె సెల్‌ఫోన్ వాట్సప్‌లో స్థానిక విలేకరులకు ఒక ప్రకటన ద్వారా తెలియపరిచిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకు 280 మంది శిశువుల మృతి చెందారని, మన్యంలో శిశు మరణాలు అరికట్టడంలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం విఫలమైందని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో మాతా, శిశు మరణాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పాలకులు చెబుతున్న మాటలకు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులకు కనీస పొంతన ఉండటం లేదన్నారు. ఉప ముఖ్యమంత్రి, గిరి జన శాఖామంత్రి ఉన్నప్పటికీ మన్యంలో కొనసాగుతున్న చిన్నారులు మరణాల గురించి పట్టించుకోకపోవడం దారుణమని, అధికారులను అప్రమత్తం చేసే సమావేశాలు ఏర్పాటు చేయకుండా ప్రకటనలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా మారుమూల గ్రామాల్లో పరిస్థితి మరీ ఘోరంగా ఉందని, ప్రతి ఏడాది ఏజెన్సీలో 350 మంది శిశువులు మృతి చెందుతున్నారని, తాజాగా మూడు రోజులు వ్యవధిలో అరకు పార్లమెంటులో 5 గురు చిన్నారులు మృతి చెందారని, మారుమూల ప్రాంతాల్లో సేవలు డొల్లతనం ఏజెన్సీ ప్రాంతాల్లోకి వైద్య, ఆరోగ్య, ఐసిడిఎస్ సేవలో డొల్లతనమే శిశుమరణాలకు కారణమని వాదన వినిపిస్తుందని తెలిపారు. ఇప్పటికైనా గిరిజనశాఖమాత్యులు రాజన్నదొర మారుమూల ప్రాంత గిరిజన గర్భిణులను గుర్తించి, వారికి మెరుగైన వైద్య సౌకర్యాలను, పౌష్టికాహారం అందించి, గర్భిణీల, విద్యార్థుల వసతి గృహాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడలని, మాతా శిశు విద్యార్థుల మరణాలను తగ్గే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ పెద్దఎత్తున నిరసనలు, ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు.

## మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**కొమరాడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కొమరాడ మండలం బట్టి మొగవలస గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల కొండ ప్రాంత గ్రామాలకు రహదారులు, వైద్య సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. మెగా వైద్యశిబిరం నిర్వహించిన రోజునే గ్రామానికి రోడ్డు నిర్మాణం పూర్తికావడం చాలా ఆనందదాయకం మన్నారు. గుత్తేసు గ్రామానికి రోడ్డు నిర్మాణానికి, అవసరమైన చోట్ల వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి కుటుంబ వైద్య విధానాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులున్నా మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంకి అభినందనలు తెలిపారు. గ్రామాల్లో ఆరోగ్యకర పరిస్థితులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇటువంటి మెగా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా పేదలకు దుప్పట్లు, మెడికల్ కిట్లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ మెగా వైద్య శిబిరం లో ఎంఎస్ జనరల్ సర్జన్ డాక్టర్ బి రామ్మోహన్రావు, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి వాసుదేవరావు, స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ కె. శ్రీ రేఖా, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా, దుర్గా కల్యాణి, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి శాంతీశ్వర్ రావు, రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి బి.ఎన్.బి.రావు, మంచుపల్లి శ్రీరాములు, ట్రెజరర్ పి.సూర్యారావు, సభ్యులు పి.ప్రకాష్, బి.జయబాబు పాల్గొన్నారు.

## రాస్తాకుంటిబాయిలో గ్రామసభ



**కురుపాం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
కురుపాం మండలం రాస్తాకుంటి బాయి గ్రామంలో గ్రామసభను కురుపాం తహశీల్దార్ రమేష్ కుమార్ శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇళ్ళు మంజూరు చేస్తుందని కాబట్టి అర్హులు అంతా దరఖాస్తులు అందివ్వాలని అన్నారు. విఆర్ఓకు ఆదేశాలు జారీ చేశారు . అలాగే సచివాలయం పనితీరును పరిశీలించారు . ప్రజలకు సమస్యలుంటే వెంటనే తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలతో పాటు సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## చింతాడ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బొబ్బిలి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయడు ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ బంకురు తిరుపతినాయుడు ఆద్వర్యంలో ఎడి మజ్జి శ్యామ్ సుందర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తొందరపాటు పడి ధళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని తెలియజేసారు. సచివాయ సిబ్బంది సక్రంగా విదులు నిర్వహించి రైతులకు చేయూత నందించి నూర్చినవెంటనే కొనుగోలు జరిపి డబ్బులు వెంటనే పడేవిదంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సంకిలి శాంతకుమారి గొంగాడవలస సర్పంచి మూర్తి, ఎంపిడిఒ అల్లు భాస్కరరావురరావు తదిరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు రావాలి



**గంట్యాడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవా లంటే చంద్రబాబు మళ్ళీ అధికారంలోకి రావాలని గంట్యాడ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్‌నాయుడు అన్నారు. మండలంలోని బురదపాడు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయనగ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రస్తుత పాలక ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, పెరిగిన ధరలు, చేస్తున్న అరాచకాలు దౌర్జన్యాలు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రంధి రామునాయుడు, గణపతిరావు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరణం శివరామకృష్ణపై చర్యలు తీసుకోండి



**గజపతినగరం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
నియోజకవర్గంలో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్న టిడిపి రాష్ట్ర నాయకులు కరణం శివరామకృష్ణపై పార్టీ అదిష్టానం చర్యలు చేపట్టాలని గజపతి నగరం నియోజకవర్గ టిడిపి నాయకులు మాజీ ఎంపిపి గంట్యాడ శ్రీదేవి, మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ, రాష్ట్ర నాయకులు పి.వి.వి.గోపాలరాజు, మండలపార్టీ అద్యక్షులు అట్టాడ లక్ష్మునాయుడు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. శుక్రవారం వారు పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న కె.ఎ.నాయుడుకు వ్యతిరేకంగా పని చేస్తున్న కరణం శివరామకృష్ణ కార్యక్రమాలు పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. ఈ హోదాలో శివరామకృష్ణ నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపడుతున్నాడో చెప్పాలని డిమాడ్ చేశారు. పార్టీ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నాలు చేస్తున్న శివరామకృష్ణపై పార్టీ అదిష్టానం క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో నియోజకవర్గంలో తాము చేపట్టబోయే కార్యక్రమాలకు దూరంగా ఉంటామని పునరుద్ఘాటించారు. గత మూడున్నరేళ్ళుగా ఈ వ్యవహారంపై అదిష్టానం చోద్యం చూస్తున్నట్లుగా ఉందన్నారు. పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లకముందే జోక్యం చేసుకుని సయోధ్య కుదర్చాలన్నారు. పార్టీ కార్యకర్తలు తీవ్ర అయోమయంలో ఉన్నారని, ఇది పార్టీ శ్రేయస్సుకు భంగం కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే నాయకత్వం ఉంటేనే పార్టీ పూర్వవైభవం సాదించగలుగుతుందన్నారు. నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఎవరో తేల్చి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ, పార్లమెంటరీ సభ్యులు గుంట్రోతు గోవింద, వైకుంఠం, ప్రదీప్‌కుమార్, రుంకాన అరుణ, కోడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక శిక్షణతోనే మెరుగైన ఉద్యోగాలు



**గరివిడి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
గ్రామీణ విద్యార్థులను ఐ.టి.రంగ నిపుణులుగా తీర్చిదిద్దేందుకు గాను శ్రీరాంనగర్ శ్రీరాం విద్యాపీఠ్ కేంద్రంగా శిక్షణ ఇవ్వనున్నట్లు హెచ్.ఎం.ఐ ఇంజనీరింగ్ సంస్థ (విశాఖపట్నం) సిఇఒ దినేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కృష్ణాజీ శిక్షణా కేంద్రాన్ని జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించారు. దీంతో పాటు ప్రతీ విద్యార్థి ఉద్యోగ సాధనకు రోబోటిక్స్, పైతాన్ జావా వంటి కోర్సులు తక్కువ ఫీజులతో శిక్షణివ్వనున్నట్లు దినేష్ పేర్కొన్నారు. శ్రీరాం విద్యాపీఠ్ కేంద్రంగా ఇచ్చే శిక్షణలో విద్యార్థులు చురుకుగా పాల్గొనేందుకు గాను 300 మంది తమ తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ శిక్షణ కేంద్ర ప్రారంభ కార్యక్రమంలో విద్యాపీఠ్ కార్యదర్శి టి.కమలాకరరావు, ఎస్.డి.ఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ప్రసన్నలక్ష్మి, శ్రీరాం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.భాస్కంరావు, అడ్వయిజర్ బి.రవి తదితరులు పాల్గొన్నారు. ఐటి రంగంలో ఉద్యోగాలు పొందేందుకు ఆధునాతన సాంకేతిక శిక్షణలో ప్రతీ విద్యార్థి తర్ఫీదు పొందాలని వారన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన డిప్యూటీ సిఇఒ



**గరుగుబిల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
మండలపరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా ఉమ్మడి జిల్లాల జిల్లాపరిషత్ డిప్యూటీ సీ.ఈ.వో రాజ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించడంతో పాటు, పలు వివరాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి.పైడితల్లిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ సీఈవో మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో పైడితల్లికి సూచించారు. ఈ పరిశీలనలో కార్యాలయ సూపరింటెండెంట్ జి.చంద్రరావు, సీనియర్ సహాయకులు ఎన్.అర్జున్‌రావు ఉన్నారు.

## శ్రీనిధి లక్ష్యాలు శతశాతం సాధించాలి : ఏజీఎం



**గుర్ల, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
శ్రీనిధి లక్యాలు శతశాతం సాధించాలని శ్రీనిధి ఏజీఎం ఉమామహేశ్వర రావు సూచించారు. శుక్రవారం స్థానికి మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘ సహాయకులతో (విఒఎ) సమీక్షా సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆదాయం పెంచుకొనే విదంగా ప్రోత్సహిస్తూ మహిళా సంఘాల ను బలోపేతం చేయాలన్నారు. సకాలంలోఋణాలు చెల్లించిన సభ్యులను గుర్తిస్తూ వారికి స్త్రినిది ద్వారా రుణ సౌకర్యం ప్రోత్సహించి వారి ఆర్థికాభివృద్ధికి ప్రోత్సహించాలన్నారు. ఎపిఎం నారాయణరావు మాట్లాడుతూ వైస్సార్ ఆసరా ద్వారా ప్రతి సభ్యురాలికి జీవనోపాధి పొందే విదంగా అవగాహన కల్పించి వారితో చేయంచాలన్నారు. అలాగే గ్రూప్ ఆక్టివిటీ ద్వారా జీవనోపాధి కార్యక్రమాలను గుర్తించాలని సీసీలకు, విఒఏలను సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బి.సన్యాసమ్మ, ఎఫ్‌పిఓ భారతి, సీసీలు పాల్గొన్నారు.

### మహిళలు ఆర్థికంగా ఎదగడానికి

## చింతపండు కొనుగోలు దోహదపడుతుంది

**– వెలుగు ఏపిడి సత్యంనాయుడు**



**పాచిపెంట, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
ఆర్థికంగా మహిళా సంఘాలు అభివృద్ధి చెందడానికి చింతపండు కొనుగోలు ఎంతో దోదపడుతుందని తెలుగు ఏపీ డి వైసత్యం నాయుడు అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట వెలుగు కార్యాలయంలో సిబ్బందితో శుక్రవారం సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏపీడీ మాట్లాడుతూ మండలంలో గల వీడి వీకే కేంద్రాల ద్వారా ఈ చింతపండు కొను గోలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే ఏడాది మార్చి నెలలో అటవీ ప్రాంతంలో లభ్యమయ్యే ఫల సాయాల్లో ఒకటైన చింతపండును విడివికె ద్వారా కొనుగోలు చేసి వాటిని తీయించి మరల వీడివీకేల ద్వారా అమ్మకాలు జరపనున్నట్లు ఆయన సిబ్బందికి ఆదేశించారు. మండలంలో పనిచేస్తున్న సిబ్బందికి చింతపండు కొనుగోలుకు అవసరమైన ప్రణాళికలను తయారుచేసి నివేదికను సంబంధిత కార్యాలయం అందజేయాలని ఆయన కోరారు. సమావేశంలో డిపిఎం అప్పారావు ఏపీ యం సత్యనారాయణ వెలుగు సీసీలు లక్ష్మణరావు అప్పలనాయుడు జగన్మోహన్ గౌరు నాయుడు శంకర్రావు సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపిని నమ్మి మోసపోవద్దు



**భోగాపురం (ప్రభాత వార్త) :**
వైసిపి ప్రభుత్వాన్ని నమ్మి మళ్లీ మోసపోవద్దని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగారురాజు, మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ అన్నారు. గూడెపువలసలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోరాడ తాతారావు, భోగాపురం క్లస్టర్ ఇంఛార్జి దాసరి అప్పలస్వామి, పిడుగు తోటారావు, పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి కర్రోతు రాజు, భోగాపురం మండల ప్రధాన కార్యదర్శి సీరపు శ్రీను, ఉపాధ్యక్షులు కోల రామసూరి, ముంజేరు టిడిపి యువ నాయకులు పిడుగు చందు, దారపురెడ్డి మధు, దల్లిపేట టిడిపి యువ నాయకులు కిలుము రామారావు, గుడెపువలస గ్రామ టిడిపి అధ్యక్షులు కొండాపు రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతికి, కరుణకు ప్రతిరూపం యేసుక్రీస్తు

**– జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అవనాపు విక్రమ్**



**విజయనగరం (ప్రభాత వార్త) :**
శాంతికి, కరుణకు ప్రతి రూపం లోక రక్షకుడు యేసుక్రీస్తు అని విజయనగరం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అవనాపు విక్రమ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కంటోన్మెంట్ సిఎస్ఐ గ్రౌండ్స్‌లో జరిగిన విజయనగరం జిల్లా ఐక్య క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రిస్టియన్ సోదర, సోదరీమణులు అతి పవిత్రంగా భావించే క్రిస్మస్ పండగ ఆనందంగా జరుపుకోవాలని అవనాపు విక్రమ్ ఆకాంక్షించారు. జిల్లాలోని క్రైస్తవ సోదరులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఐక్య క్రిస్మస్ వేడుకల్లో భాగంగా క్రైస్తవ మత పెద్దలు అవనాపు విక్రమ్‌ను సత్కరించారు.

## ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా బ్యాంకు సేవలు

**– కెనరా బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విజయశ్రీ**



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా బ్యాంకు కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని కెనరాబ్యాంకు (విశాఖపట్నం) అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎల్.ఆర్. విజయశ్రీ అన్నారు. కెనరాబ్యాంకు పూల్‌బాగ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కంప్యూటర్లను మాన్సాస్ ఎగ్జిక్యూటివ్ అధికారి ప్రసాదరావు శుక్రవారం సాయంత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయశ్రీ మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడమే కాకుండా సామాజిక బాధ్యతను కూడా నిర్వర్తిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ బ్యాంకుల్లో డిపాజిట్‌లు చేసుకున్నట్లయితే ఖాతాదారుల సొమ్ముకు భద్రత ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు మెయిన్‌బ్రాంచ్ చీఫ్ మేనేజర్ శ్రీనివాసరావు, పూల్‌బాగ్ బ్రాంచిమేనేజర్ జి.మన్మథరావు, తాలాడ రవికుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## గళమెత్తిన రైతు కూలీ సంఘం



**పార్వతీపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద ధాన్యం వెంటనే కొనుగోలుచేయాలని, ధాన్యం సేకరించిన వారం లోపలే రైతులకు డబ్బులు చెల్లించాలనీ, స్వామినాథన్ కమీషన్ సూచనల ప్రకారం రైతాంగ పంటలకు మద్దతు ధరలివ్వాలని డిమాండ్ చేస్తూ శుక్ర వారం రైతుకూలీ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పార్వతీపురంలో ర్యాలీ, జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్, ఆర్.సి.ఎస్ (ఎపి), ఏఐకెఎస్, ఎపి రైతు సంఘం, గిరిజన సంక్షేమ సంఘం తదితర సంఘాల జిల్లా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగాలి



**శృంగవరపుకోట, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
గెలుపే లక్ష్యంగా ప్రతీ క్రీడాకారుడు బరిలోకి దిగాలని ఎస్ కోట వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు తెలిపారు. శుక్రవారం ఎస్.కోటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి అండర్14/17 బాలబాలికల బాడ్మింటన్ ఎంపిక పోటీలను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా సుధారాజు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ క్రీడల్లో బాగా రాణించి అత్యున్నత స్థాయికి ఎదగాలని అమే తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎస్.కోట సర్పంచ్ సంతోషి కుమారి, ఎంపిటిసి మజ్జి దేవి, పిడి పి.శ్రీరాములు, డాక్టర్ సత్యశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పింఛన్లు మంజూరుకై దరఖాస్తులు పరిశీలన



**గరుగుబిల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
మండలానికి సంబంధించి వచ్చే ఏడాది జనవరిలో మంజూరీకానున్న పింఛన్లకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలన చేయస్తున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి.పైడితల్లి అన్నారు. మండల కేంద్రంలో పెన్షన్లు మంజూరి కోసం ఆన్లైన్లో వచ్చినదరఖాస్తులనుగురువారంపరిశీలించారు. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పెన్షన్లకు సంబంధించి మండల పరిధిలోని ఆయా గ్రామాల సచివాలయాల్లో పెన్షన్ మంజూరు నిమిత్తం ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవడం జరిగిందన్నారు. వచ్చేఏడాది జనవరి నెలలో ప్రభుత్వం పెన్షన్లు మంజూరీ చేయనున్న దృష్ట్యా ప్రస్తుతం ఈ దరఖాస్తులు చేసుకున్నవారు పెన్షన్లకు అర్హులా?కాదా?అనే విషయాన్ని పరిశీలించనున్నామని పేర్కొన్నారు. మండలానికి సంబంధించి ఆయా గ్రామాల సచివాలయాల పరిధిలోని 339 దరఖాస్తులను పరిశీలన చేయనున్నామన్నారు. ఈ పరిశీలనలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారపురెడ్డి జగదీష్, వెల్ఫేర్ అసిస్టెంట్ పూడి మన్మథరావులు ఉన్నారు.

# వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**– డాక్టర్ పి.అనూష**

**పార్వతిపురం రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** గ్రామాల్లో నిర్వహించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్ద బొండపల్లి వైద్యాధికారి అనుష అన్నారు శుక్రవారం పార్వతిపురం మండలం సంగంవలస గ్రామంలో 104 వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి ప్రజలు అలాగే స్థానిక గ్రామంలో ఉన్న ప్రజలు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను అందజేశారు. అనంతరం డాక్టర్ పి.అనూష మాట్లాడుతూ ఈ సీజన్లో వచ్చే వ్యాధులు పట్ల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని రోగులకు స్థానిక గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.అనుష, గ్రామ సర్పంచ్, ఏఎన్ఎంల, 104 సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన సదస్సు



**బొబ్బిలి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయుస్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్యయోజన పథకంపై మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాస రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రక్రియకు సంబంధించి ప్రతీ సచివాయల సిబ్బంది పనితీరును అడిగి తెలుసు కున్నారు. వాలంటీర్ ఆప్‌లోడ్ ఇంకా పెండింగులో ఉన్న ఇకేవైసి పూర్తిచేయాలన్నారు. ఆఫ్‌లోడై ఆప్రూల్ అయినవాతటికి కార్డులు అందజేయాలని అన్నారు.మరోమూడు రోజులు గడువులోగాపూర్తి చేయాలని ఆదుశించారు. నిర్లక్ష్యం చేస్తే సంహించేదిలేదన్నారు.

# డీకేపర్తిలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు



**గంట్యాడ,డిసెంబర్ 16 ప్రభాతవార్త :** మండలంలోని గిరిజన గ్రామమైన డీకేపర్తి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆర్ ఆర్ జగదీష్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 71 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా అవసరం అయిన మేరకు ఇంటింటికి వెళ్లి వైద్య సేవలు అందజేశారు. అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించి విద్యార్థులకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు టి.రమణ, డి.నాగరాజు, 104 అర్జున్, రోగులు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలు పరిశీలించిన ఎంపీడీఓ



**సంతకవిటి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** మండలంలో శుక్రవారం ఎంపిడిఒ రఘునాథ్ ఆచారి బొద్దూరు గ్రామంలో గృహ నిర్మాణం ఎంతవరకు వచ్చాయో ఎవరెవరకి బిల్లులు అయ్యాయో చూడడం జరిగింది. సచివాలయాన్ని సందర్శించారు. ఆర్.అండ్.బి ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలని రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని సూచించారు. రైతులు ఎవరూ కూడా ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. వలంటీర్‌లు ద్వారా జరగాలని చెప్పారు. అలాగే మందరాడ సచివాలయాన్ని కూడా సందర్శించడం జరిగింది.

# లింగ వివక్షతను రూపుమాపడమే ప్రభుత్వ లక్ష్యం



**– ఎంపీపీ సురేష్ ముఖర్జీ**

**వంగర, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** స్త్రీలు, పురుషులు అనే బేధం లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎంపిపి. యు. సురేష్ ముఖర్జీ అన్నారు. శుక్రవారం స్థానిక ఐకేపీ కేంద్రం వద్ద లింగ వివక్షతను విడనడాలి అనే కార్యక్రమంలో మహిళలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే మా ప్రభుత్వం మహిళలు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టండం జరిగిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి మహిళలు కోసం 50 శాతం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి చట్టసభల్లో ఉంచారు అని అన్నారు.మహిళలు పట్ల అందరు మంచి ప్రాధాన్యత ఇవ్వాలని. లింగ వివక్షతను పారద్రోవలని ఆయన అన్నారు. అనంతరం మానవహారంలో పాల్గున్నారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషల్ ఆఫీసర్ శేషగిరి, ఎపిఎం. చక్రపని, శివ్వం సర్పంచ్ ప్రతినిధి బొక్కేల వెంకట అప్పలనాయుడు, ఆవు చిన్నప్పలనాయుడు, సీఎఫ్‌లు పాల్గొన్నారు.

# సచివాలయాలు, ఆర్‌బికె కేంద్రాలపై ఎంపిడిఒ ప్రత్యేక దృష్టి



**పాలకొండ, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** పాలకొండ మండలంలోని సచివాలయాల పనితీరు, కొత్తగా నిర్మాణమవుతున్న ఆర్‌బికె కేంద్రాలపై స్థానిక ఎంపిడిఒ దొంక త్రినాధులు ప్రత్యేక దృషి సారించారు. మండలంలోని వెలగవాడ గ్రామ ఆర్‌బికె కేంద్రాన్ని సందర్శించారు. ఆర్‌బికే కేంద్రాలకు అవసరమై విద్యుత్ సదుపాయంపై ఆరాతీశారు. అనంతరం మండలంలోని జంపరకోట, దోలమడ సచివాలయాలను సందర్శించారు. అక్కడ సిబ్బంది పనితీరు, హాజరుపై ఆరాతీశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు అవసరమైన లబ్ధిదారుల ఇకెవైసి జరుగుతున్న తీరు, పెన్షన్లపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అందిస్తున్న పెన్షన్లను సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. అలాగే కొత్తగా మంజూరైన పెన్షన్లను జనవరి 1 నుండి అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు ఎంపిడిఒ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జనవరి ఒకటో తేదీ నుండి పెన్షన్‌ను పెంపుదల చేసిన నేపథ్యంలో పెన్షన్ దారులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పెన్షను అందజేస్తామని వెల్లడించారు. ఈయన వెంట దోలమడ, జంపరకోట సచివాలయ అడ్మిన్ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక లోడ్లు వేస్తే ఊరుకునేది లేదు : ఎస్ఐ



**వంగర, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** వంగర మండలం నుండి సంకిలి సుగర్ ఫ్యాక్టరీకి తరలిస్తున్నటువంటి చెరకు వాహన చోదకులకు, సుగర్ ఫ్యాక్టరీ సిబ్బంది సూపర్వైజర్లకు వంగర ఎస్సై లోకేశ్వరరావు శుక్రవారం హెచ్చరించారు. అధిక లోడులు చెరకుతో వాహనాలు నడుపొద్దని, రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడం వలన ప్రమాదాలకు నిలియంగా మారాయని, వాహనాలు బ్యాలెన్స్ డు తప్పితే ప్రమాదాలకు ఆస్కారం తప్పదని అందు వలన శ్రుతి మించిన చెరకు లోడులను వినియోగించవద్దని హెచ్చరించారు. అధిక లోడుల వలన సింగిల్ రోడ్లు అయినందున ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనీసం తప్పడానికి కూడా వీలులేని పరిస్థితి వంగర మండలం సంబంధించిన రోడ్లు దుస్థితి ఉన్నందువలన జాగ్రత్తలు పాటించాలని లేదంటే ఊరుకునేది లేదని తెలిపారు. విద్యుత్ స్తంభాలు వైర్లు వంటివి ఉండటం వలన చెరుకు లోడులతో వెళుతున్న వాహన చోదకులు జాగ్రత్తలు పాటించాలని, ఆ విధంగా సూపర్వైజర్ చర్యలు చేపట్టాలని కోరారు.

# ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వాడాలి



**– కమిషనర్ శ్రీరాములునాయుడు**

**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని నగర పాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములు నాయుడు కోరారు. ప్లాస్టిక్ నిషేధానాన్ని అమలు చేస్తున్న దృష్ట్యా ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై ప్రజలు అవగాహన కల్పించేందుకు నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ప్రదర్శన శాల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు నగరంలో సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఇంతవరకు కొంతమేర ప్లాస్టిక్ నిరోధానికి అవకాశం ఏర్పడిందన్నారు. అదేపరిస్థితుల్లో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల వాడకం ద్వారా సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం అమలు అవుతుందన్న ఉద్దేశ్యంతో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రదర్శనశాల ఏర్పాటు చేశామన్నారు. ప్రజారోగ్య అధికారి డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, రవిశేఖర్‌నాయుడు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ రెండవ పూట పని రద్దు చేయాలి



**సాలూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** జాతీయ ఉపాధి హామి పనులు రెండవ పూట ఆపివేయాలని, అలాగే ఏడాదికి రెండువందల పని రోజులు, రోజుకూలీ ఆరువందలు ఉండాలని శుక్రవారం ఉదయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన ప్రజా సదస్సు(సోషల్ ఆడిట్) సమావేశంలో వ్య వసాయ కార్మిక మండల కమిటీ సభ్యులు వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్‌కు వినతిపత్రని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ రెండవ పూట పను లలో పలు అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని అందువలన ఆ విధానం రద్దు చేయాలని కోరారు. అలాగే ఏడాదికి 200 రోజులు పని ఉన్నట్టుగా చర్యలు తీసు కోవాలని, ప్రతిరోజు కూలీ 600 చెల్లించాలన్నారు. అవినీతి అక్రమాలు లేకుండా చట్టం ను అమలు చేయాలని, ఉపాధిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు బర్తీ చేయాలని కోరారు.ఈ సోషల్ ఆడిట్ లో ప్రజాప్రతినిధులు, అధికారులు, కమిటీ సభ్యులు టి.గౌరీ, ఎస్.సాయి, సీహెచ్.అప్పన్న పాల్గొన్నారు.

# సామూహిక గృహ ప్రవేశాలకు లబ్దిదారులు సిద్ధం కావాలి

**కొత్తవలస, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** ఈ నెల 21న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామూహిక గృహ ప్రవేశాలకు లబ్దిదారులంతా సిద్ధం కావాలని జగనన్న కాలనీల్లో ఇల్లు నిర్మించే లబ్దిదారులు త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని గృహనిర్మాణశాఖ ఇఇ శ్రీనివాసన్, హౌసింగ్ డి.ఇ శ్రీనివాస్, తుమ్మికాపల్లి సర్పంచ్ విరోతి కొండలరావులు కోరారు. శుక్రవారం మండలంలో బలిఘట్టం గ్రామంలో గల జగనన్న కాలనీలో హౌసింగ్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జగనన్న లేఅవుట్‌లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించి, లబ్దిదారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్మాణ బిల్స్ వెంటనే విడుదల చేస్తున్నందున త్వరితగతిన ఇల్లు నిర్మించుకోవలన్నారు. ఆహ్లాద కరంగా ఉన్న వాతావరణంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి ఆదర్శంగా ఈ లే అవుట్ నిలుస్తుందని పలువురు కొనియాడారు. 301 మంది లబ్దిదారులకు మంజూరు కాగా 74 పూర్తి చేసుకుని, 151 మంది నిర్మాణ దశలో ఉన్నట్లు తెలిపారు. 76 ప్రారంభం కాలేదని గురితంచారు. వారు త్వరితగతిన ప్రారంభించి నిర్మాణాలు పూర్తి చేయాలని, లేకుంటే పట్టా రద్దు చేసే అవకాశలు ఉన్నందున లబ్దిదారులు మేల్కొని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెనగంటి చెల్లయ్య, ఆదిరెడ్డి నాయుడు, మాధవరావు, ఇఒపిఆర్‌డి కర్రి ధర్మారావు, హౌసింగ్ ఎఇ కె.రాంప్రసాద్, వెలుగు ఎపిఎం శ్రీనివాసరావు, ఎపిఒ విజయలక్ష్మి, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ నారాయణరావు, సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక లావాదేవీలపై మహిళా సంఘాలకు అవగాహన కలిగించాలి



**గరివిడి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** మహిళా పొదుపు సంఘాలు బలోపేతమే ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ పని పని చేయాని వైఎస్సార్ క్రాంతి పథం జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ కె.సావిత్రి పిలుపునిచ్చారు. చిన్న, పెద్ద అన్ని సంఘాలు వాటి ఆర్థిక లావాదేవీలు సిఆర్పీలు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఆడిట్ సిఆర్‌పిల రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ పి.డి సావిత్రి ఉపన్యసిస్తూ ప్రతీ ఒక్కరూ డ్వాక్రా సంఘాల పురోగమననాన్ని నిశితంగా పరిశీలించి వాటి ద్వారా మహిళలు ఆర్థిక బలోపేతానికి కృషి చేయాలన్నారు. మహిళల్లో చైతన్యం నింపే బాధ్యత సిబ్బందిదేనని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం జె.లక్ష్మునాయుడు, ఏరియా కోఆర్డినేటర్ జి.సీతారామయ్య, ఎపిఎంలు లోపింటి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాలకు ఫీల్డ్ అసిస్టెంట్లు నియామకం



**గుర్ల, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** మండలంలో ముద్దాడ పేట, రౌతు పేట, గొలగాం గ్రామాలకు కొత్త ఫీల్డ్ అసిస్టెంట్లకు నియామక పత్రాలను జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, వైసీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అందజేశారు. గ్రామాల్లో ఉపాధి పనులను వేతన దారులకు ఇబ్బందులు లేకుండా పనులు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కళ్యాణి, ఏపిఓ కామేశ్వరరావు, సర్పంచ్ సురేష్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**పాలకొండ, డిసెంబర్ 16 ప్రభాతవార్త** ఈనెల 20,21,22 తేదీల్లో అనంతపురంలో నిర్వహిస్తున్న మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఫెడరేషన్ పాలకొండ అధ్యక్ష కార్యదర్శులు పడాల భాస్కరరావు, సిహెచ్ సంజీవి, పి.వేణులు కోరారు. శుక్రవారం మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో రెండు కోట్ల మంది ప్రజలకు పౌరసేవలు అందిస్తున్న కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్షం వహిస్తుందని తెలిపారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం తెగించి కార్మికుల అందించారని గుర్తు చేశారు. కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సభ్యులు విమల, శ్రీదేవి, మధు, రామారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సంగం యువకుడికి గాయాలు

**వంగర, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** వంగర మండల కేంద్రం సంగం గ్రామానికి చెందిన యడ్ల మహేష్ అనే యువకుడు శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో సంఘం గ్రామం నుండి వంగర బైక్ పై పని నిమిత్తం వెళ్లి తిరుగు ప్రయాణంలో వంగర ప్రభుత్వ కార్యాలయాలు ఎదురుగా తారు రోడ్డుపై బండి స్కిడ్ అవడంతో ప్రమాదం జరిగింది. యువకునికి గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వంగర ఎస్సై లోకేశ్వరరావు, పోలీసులు హుటాహుటిన ప్రమాదం జరిగిన స్థలం వద్దకు చేరుకొని, వివరాలు సేకరించారు. అనంతరం ఆ యువకుడును వంగర 108 సిబ్బందికి ఫోన్ చేయగా హుటా హుటీన చేరుకొని రాజాం ఆస్పత్రికి శుక్రవారం తరలించారు. యువకుడి పరిస్థితి బాగున్నట్లు తెలిసింది.

# విద్యతోనే ఉన్నత స్థితికి చేరుకోవచ్చు

**– డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు**

**– జెటిఎన్ఎం కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు**



**నెల్లిమర్ల, డిసెంబరు 16 ప్రభాతవార్త :** విద్యతోనే ఉన్నత స్థితికి చేరుకోవచ్చని డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ అన్నారు. మండలంలోని సతివాడలోని జెటిఎన్ఎం కళాశాలలో శుక్రవారం జరిగిన ఫ్రెషర్స్‌డే ఉత్సవ కార్యక్రమంలో విద్యార్డులను ఉద్దేశించి మాట్లాడారు.మంచి జీవితాన్ని నిర్మించుకునేందుకు కళాశాల విద్య పునాది వంటిదని అన్నారు. ప్రతి ఒక్కరు మంచి విద్యా ప్రమాణాలతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు.ఇతర విషయాలపై కన్నా విదపైనే దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు.విద్యార్డులకు క్రమశిక్షణ, పట్టుదల అవసరమని ఆయన అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర రేగాన శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్డుల సంక్షేమానికి సిఎం జగన్మోహనరెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు.అమ్మఒడితో మొదలుకొని ,జగనన్న విద్యా దీవెన తదితర సంక్షేమ పధకాలను అమలు చేసి విద్యార్డులకు ఆర్థిక సదుపాయం కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరావు, తెలుగు అధ్యాపకులు ఎండ సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్డుల నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.

# కొత్తవలస రవీంద్ర భారతి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**కొత్తవలస, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** స్థానిక రవీంద్ర భారతి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్యదర్శి కె.సన్యాసిపాత్రుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాత్రుడు మాట్లాడుతూ సమయపాలన పాటించకుండా ఉదయం 7 నుంచి రాత్రి 7 గంటల 30 నిమిషాల వరకు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ వారి ఇష్ట రాజ్యం పాఠశాల నడుపుతున్నారని అయినప్పటికీ విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషమని విద్యార్థి సంఘ నాయకులు చెప్తే తప్ప పట్టించుకోని స్థితిలో ఉన్న విద్యాశాఖ అధికారులు ఎందుకు ఉన్నట్లు తెలియజేయాలని డిమాండ్ చేశారు ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కూడా ఉందని బస్సులో వంద మందికి తక్కువ లేకుండా నడుపుతున్నారని కనీసం ఆటవిడుపు కూడా ఇవ్వటం లేదని వీటన్నిటిపై ఎంఈఓ మూడు రోజుల్లో చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పాఠశాల వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# గిరిజన గ్రామాల్లో 'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి'



**సీతంపేట,ప్రభాతవార్త డిసెంబర్ 16 :** మన్యం ప్రాంతంలో తెదేపా ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమానికి గిరిజనుల నుండి మంచి స్పందన లభిస్తోంది.శుక్రవారం మండలంలోని పొల్ల పంచాయతీ పరిధిలోని నాయకమ్మగూడ, టిటుకుపాయి, దుగ్గి, పెద్దపొల్ల, పొల్లకాలనీ, కొత్తవలస, ఒమ్మిగెడ్డ, మర్రిమానుగూడ, గడిగుజ్జి, చీడిమానుగూడ, కుసుమూరు, అంబలగండి, మానాపురం, కొత్తకోట గ్రామాల్లో ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజన గ్రామాల్లో పర్యటించిన తెదేపా ఇన్‌చార్జ్ జయక్రిష్ణకు అక్కడ గ్రామాల గిరిజనులు మేలతాళాలలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి ఘణ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం,మహిళా అధ్యక్షురాలు సువర్ణ,మండంగి ప్రకాశం,సర్పంచ్ బిడ్డిక అప్పారావు,రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి బి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అస్తవ్యస్థంగా పాలన : మాజీ మంత్రి పతివాడ విమర్శ



**నెల్లిమర్ల, డిసెంబరు 16 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పాలన అస్తవ్యస్థంగా ఉందని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకుడు పతివాడ నారాయణస్వామినాయుడు అన్నారు. మండలంలోని ఒమ్మిలో టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి 'ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి పతివాడతో పాటు పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి వైసిపి పాలనపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పతివాడ మాట్లాడుతూ రాష్ట్రంలో అప్రజాస్వామ్యం రాజ్యమేలుతున్నదని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు.ఆర్‌టిసి, విద్యుత్ చార్జీల పెంపుదలతో ప్రజలు, ప్రధానంగా పేదలు బెంబేలెత్తుతున్నారని అన్నారు. ప్రశ్నించే వారిని టార్గెట్ చేసి కేసులు నమోదు చేసే కొత్త సంస్కృతికి వైసిపి శ్రీకారం చుట్టిందని అన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించేందుకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పతివాడ నారాయణస్వామినాయుడుతో పాటు పార్టీ సీనియర్ నాయకుడు, భోగాపురం సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటి మాజీ చైర్మన్ పతివాడ తమ్మినాయుడు,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,ఎస్‌సి సెల్ రాష్ట్ర అదికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నల్లం శ్రీనివాసరావు,తాడ్డి సత్యనారాయణ,అంబళ్ల మురళి, దన్నాన రామ్మూర్తి, రెడ్డి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు



**సీతంపేట, ప్రభాతవార్త డిసెంబర్ 16 :** స్థానిక డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను విద్యార్థులు ఎంతో ఘణంగా జరుపుకున్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవనజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాయమాటలు నమ్మి మోసపోవద్దు

**మోసపూరిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ ఈ.శ్రీనివాస్**



**రేగిడి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** మాయమాటలు నమ్మి ఏ ఒక్కరు మోసపోవద్దని స్థానిక ఎస్ఐ ఈ.శ్రీనివాస్ రేగిడి మండల ప్రజలకు తెలిపారు. రేగిడి మండలంలో పలు గ్రామాలు సందర్శించి గ్రామ ప్రజలతో ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న సంక్రాంతి సీజన్ కావున ఇదే సమయంలో మోసపూరిత వ్యక్తులు తిరుగుతుంటారని బంగారంనకు మెరుగు పెడతామని రకరకాల మాటలతో మోసం చేస్తారని కావున ఏ ఒక్కరు వారి మాటలకు మోసపోవద్దని తెలిపారు. అలాగే ఏ ఒక్కరైనా తీర్థయాత్రలకు వెళ్లినట్లయితే పోలీసులకు ముందస్తు సమాచారం తెలిపినట్లయితే భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అపరిచితులు ఎదురైనట్లయితే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. ఎస్సై శ్రీనివాస్‌తో పాటు సిబ్బంది ఉన్నారు.

# వాల్తేరు వీరయ్య మాసియెస్ట్ థియేటర్ స్టాండీ విడుదల...

మెగాస్టార్ చిరంజీవి మాస్‌మహారాజా రవితేజ కలిసి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సంక్రాంతి 2023 మూవీ వాల్తేరు వీరయ్య, దర్శకుడు బాబీ కొల్లి ప్రతిష్టాత్మకగా దర్శకత్వం వహించిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వాల్తేరు వీరయ్య.. మైత్రీ మూవీ మేకర్స్ ఈ మెగా ఎంటర్‌టైనర్‌ను గ్రాండ్ కాన్వాస్‌లో నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. చిరంజీవి, రవితేజ కాంబినేషన్ బిగ్‌స్క్రీన్‌పై చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల విడుదలైన రవితేజ టీజర్ యూట్యూబ్‌లో భారీ స్పందన అందుకుంది..



ఎపి, తెలంగాణల్లో అన్ని థియేటర్లకు స్టాండీలను పంపించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. స్టాండీస్‌పై ఉండే పోస్టర్‌ను విడుదల చేశారు. పోలీసుస్టేషన్‌లో ఒక భారీ యాక్షన్ సన్నివేశం నుంచి మెగాస్టార్ చిరంజీవి స్టిల్‌ను విడుదల చేశారు.. ఇందులో వీరయ్యగా మెగాస్టార్‌చిరంజీవి ఒక చేతికి సంకెళ్లతో బ్యాగ్రౌండ్‌లో తుపాకీలతో గంభీరంగా కూర్చుని కన్పిస్తున్నారు. స్టైలిష్ ఇంకా భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం మేం సిద్ధంగా ఉన్నామని మెగాస్టార్ యొక్క స్వాగత వాగ్దానం చేస్తుంది. మసాలా జోడించి థియేటర్లలో ఈ ఎపిసోడ్‌కు పూనకాలు గ్యారెంటీ అనే విధంగా డైరెక్టర్ బాబీ ట్విట్టర్‌లో ఈ స్టిల్‌ను విడుదల చేశారు. ప్రేక్షకులు, మెగాఫ్యాన్స్ ఇంకెంతమాత్రం వెయిట్ చేయలేము అంటూ స్పందించారు. సినిమా టాకీ పార్ట్ పూర్తయింది.. చివరిపాటను ప్రస్తుతం చిరంజీవి, శ్రుతిహాసన్ పై యూరప్‌లోచిత్రీకరిస్తున్నారు. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'విషపూరిత కల్చర్ విధ్వంసకరం'



బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్ తాజా చిత్రం 'పఠాన్'. వార్ ఫేం సిద్ధార్థ్ ఆనంద్ తెరకెక్కిస్తున్నఈచిత్రాన్ని యష్‌రాజ్ ఫిలింస్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోంది. ఇప్పటికే రిలీజ్ డేట్‌ను ఖారారుచేశారు. ఇంతలోనే పఠాన్‌పై నెగిటివిటీ హాట్ టాపిక్ అయిన సంగతి తెలిసిందే. పఠాన్‌పై జరుగుతున్న ప్రచారంపై షారూఖ్ పరోక్షంగా ప్రస్థావించారు.. నెగెటివిటీ ఆలోచనలతోఉన్నవారు బతక లేదని పాజిటివ్‌గా ఆలోచించేవాడే బతకగలడని తనదైనశైలిలో సెటైర్లు వేశారు.. సోషల్ మీడియాలో విషపూరిత కల్చర్‌పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. పాజిటివిటీ కోసం పిలుపునిచ్చారు. తన తదుపరి చిత్రం పఠాన్‌కు వ్యతిరేకంగా నిరసనలను ఆయన తెలివిగా తిప్పికొట్టే ప్రయత్నంచేశారు. నేటికాలంలో సామూహికంగా విషం నూరిపోస్తున్నారని, సోషల్ మీడియాలు దీనికోసం సిద్ధం చేసి ఉంచారన్నారు. సినిమాపై ఇవన్నీ ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయని నేనుఅనుకోను అని అన్నారు. కాగా కోల్‌కతా అంతర్జాతీయ చలనచిత్రం ప్రారంభోత్సవం సభా వేదికగా షారూఖ్ ఈ వ్యాఖ్యలు చేశారు. తన కెరీర్ గ్యాప్ గురించి అభిమానులతో తన మనోగతాన్ని ఆయన షేర్ చేసుకున్నారు. కొంతకాలంగా మనం కలవలేకపోయామని, కానీ ఇపుడు ప్రపంచం మామూలుగా మారిందన్నారు. మేమంతా (ఇండస్ట్రీలోని వ్యక్తులు) సంతోషంగా ఉన్నామని, నేనుచాలా సంతోషంగాఉన్నానని అన్నారు. ప్రపంచం ఏంచేసినా దాన్ని బహిరంగంగా చెప్పటానికి నాకు ఎలాంటి సందేహాలు లేవని అన్నారు. ప్రపంచంలోని సానుకూల వ్యక్తులందరూ సజీవంగా ఉన్నారంటూ ఆయన నర్మగర్భంగా వాఖ్యలు చేశారు.

# 'ఇండియన్-2' తాజా ముచ్చట్లు

విశ్వనటుడు కమల్‌హాసన్ . శంకర్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం భారతీయుడు.. ఈసినిమా వచ్చి చాలా ఏళ్లు అయినప్పటికీ ఈసినిమాకు సీక్వెల్ ఇపుడు రాబోతున్న సంగతి తెలిసిందే.. అయితే మూడేళ్లక్రితం ఈసీక్వెల్ ఇండియన్-2ను స్టార్ట్‌చేశారు. అనివార్యకారణాల



వల్ల అప్పటి నుంచి ఈ ప్రాజెక్టు అలాగే ఉండిపోయింది. అన్ని సమస్యలను వీడి ఇండియన్-2ను ఇపుడు స్టార్ట్‌చేశారు. రచయిత జయమోహన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విష యాలు వెల్లడించారు.. ఇండియన్ సినిమాలో సేవాతపి, ఆయన కొడుకు కథను చూపించటం జరిగిందని, కానీ ఈసినిమాలో మాత్రం సేవాపతి ఆయన తండ్రి కథను చూపించబోతున్నట్టు తెలిపారు. సేవాపతి, ఆయన తండ్రి పాత్రను కమల్‌చేస్తున్నా రట.. ఇండియన్ సినిమా చూసిన అనుభూతులే ఇండియన్ 2 సినిఆ చూసినపుడు కూడ కలుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈచిత్రం కోసం కమల్‌హాసన్ గారు చాలా కష్టపడుతున్నారని కూడ చెప్పారు. తప్పకుండా ఈచిత్రం ఘన విజయం సాధిస్తుందని అన్నారు. షూటింగ్ ముగింపు దశకు చేరుకుందని, వచ్చే ఏడాది సమ్మర్‌లో ఇండియన్-2 ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు.

# 'అన్‌స్టాపబుల్' డేట్ ఫిక్స్...





బాలకృష్ణ హోస్ట్‌గా సాగుతున్న క్రేజీ షో 'అన్‌స్టా పబుల్' ఇప్పటికే ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.. తాజా సీజన్‌లో లేటెస్ట్ ఎపిసోడ్‌కు పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్, యాక్షన్ కింగ్ గోపీచంద్ కలిసి రావటం ఆకట్టుకుంది.. వీరిద్దరి ఎపిసోడ్ డిసెంబర్ 31న ప్రసారం కానుందనితెలిసింది. తాజా సమాచారం ప్రకారం డిసెంబర్ 27న పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఈ షోలో పాల్గొనబోతున్నారని తెలిసింది.. క్రిష్ జాగర్లమూడితో కలిసి పవర్‌స్టార్ రానున్న ఈ ప్రత్యేక ఎపిసోడ్ కోసం ఇప్పటికే 'ఆహా' అన్ని సిద్ధ చేసిందని తెలిసింది.



# గూగుల్.. శోధనలో నెంబర్1 భామ

గూగుల్.. వ్యక్తిగత అంశాలతోపాటు నిరంతరం వార్తల్లో నిలిచే స్టార్లకు ఎల్లప్పుడూ పట్టంకడుతూనే వస్తోంది. 2022లో గూగుల్ శోధనలో టాప్ 10లోని సౌత్ భామల వివరాలు పరిశీలిస్తే.. జాబితా వరుస ఇలా ఉంది.. కాజల్ అగర్వాల్. సమంత, రష్మిక, తమననఆన, నయనతార, అనుష్క, పూజాహెగ్డే, కీర్తిసురేష్, సాయి పల్లవి , రకుల్‌ప్రీత్‌సింగ్.. తొలి 10స్థానాల్లో ఉన్నారు. ఈ ఏడాది గూగుల్ లో అత్యధికంగా సెర్చ్‌చేసిన సౌత్ భామల్లో నంబర్ వన్ స్థానంలో 'చందమామ' కాజల్ అగర్వాల్ నిలిచింది. దీనికి చాలా కారణాలున్నాయని తెలుస్తోంది.. ఈ ఏడాది ఆచార్య సినిమాలో హాట్ టాపిక్‌గా మారింది.. కాజల్ ఈ మూవీ నుంచి వైదొలగటంపై మెగా అభిమానుల్లో ఎక్కువ చర్చకు దారితీసింది కూడ.. తర్వాత ఇదే ఏడాది ఆమె ప్రేమించిన బిజినెస్ మేన్ గౌతమ్ కిచ్లూని పెళ్లాడి పండండి బిడ్డకు జన్మనిచ్చింఇంది.. కెరీర్ కంటే ఇలాంటి వ్యక్తిగత విషయాలతో గూగుల్ లో ట్రెండ్ అయ్యింది. తర్వాత సమంత గురించి ఎక్కువగా గూగుల్‌లో సెర్చ్‌చేశారు.




# టిటిడి బోర్డు సభ్యుడిగా నిర్మాత దాసరి కిరణ్‌కుమార్

ప్రతిష్టాత్మక తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డుకు నూతన సభ్యుడిని నియమిస్తూ ఎపి ప్రభుత్వం ప్రత్యేక జీవోను జారీచేసింది. ఎపి ప్రభుత్వం అన్ని విభాగాలు,



మరియు రాష్ట్రాలకు ప్రాధాన్యత నిస్తూ బోర్డును జాగ్రత్తగా ఏర్పాటుచేసింది. టిటిడి బోర్డుకు ఇపుడు తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి కూడ ప్రాతినిధ్యం ఉంది. 24 మంది సభ్యుల బోర్డు సభ్యుల్లో నిర్మాత దాసరి కిరణ్‌ఉమార్ నియమితులయ్యారు మచిలీ పట్నం ఎంపి వల్లభనేని బాలశౌరికి దాసరి కిరణ్ అత్యంత సన్నిహితులు.. ఈ అవ కాశం కల్పించిన ఎపి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎంపి బాలశౌరికి, ఎంపి వైవి సుబ్బారెడ్డి తదితరులుకు దాసరి కిరణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా దాసరి కిరణ్‌మాట్లాడారు.. 'నేను జగన్ గారికి, వైఎఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీకి వీరాభిమానిని,, ఈ నియామకంతో విధేయుడికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని మరోసారి నిరూపించుకున్నారు.. అంటూ దాసరి కిరణ్‌కుమార్ తన ఆనందం వ్యక్తం చేశారు.



# వెండి'తెర'పై ప్రకంపనలు

జేమ్స్ కామెరూన్ 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' శుక్రవారం ప్రపంచవ్యాప్తగా విడుదలైంది.. ఇండియా లో అత్యధికంగా ఓపెనింగ్స్ సాధించిన హాలీవుడ్ చిత్రంగా అవతరించింది.. ఇప్పటిదాకా దేశంలో రిలీజైన అన్ని హాలివుడ్ చిత్రాల రికార్డులను అవతార్2 బద్దలు కొట్టి, కొత్త రికార్డులను రాసింది.. బిగ్ స్క్రీన్‌పై మహదాద్భుత దృశ్యాలతో సంభ్రమాశ్చర్యాలకు గురించేసింది. ఈచిత్రంపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు నమోదైన సంగతి విదితమే.. అవతార్2 ఇపుడు అంచ నాలను తగ్గకుండా రికార్డులను తిరగరాస్తోంది. ప్రపంచవ్యాప్తంగా టికెట్ విండోస్ కిటకిటలాడుతున్నాయని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి..

# గాడ్ ఆఫ్ మాసెస్ ..యాక్షన్ ప్యాక్డ్ స్టిల్

గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణను మునుపెన్నడూ చూడని మాస్ యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో బ్లాక్‌బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వస్తున్న క్రేజీ ప్రాజెక్టు వీరసింహారెడ్డి.. సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్స్ మైత్రీ మూవీ మేకర్స్, ఈ గ్రాండ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను భారీ కాన్వాస్స్‌మెంట్ చేస్తున్నారు. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 12న సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. టాప్ పామ్‌లో ఉన్న ఎస్ .థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటి వరకు విడుదలైన జైబాలయ్య , సుగుణ సుందరి అనే రెండు



సింగిల్స్ స్మాసింగ్ హిట్‌గా నిలిచి ట్రెండింగ్‌లో కొనసాగుతున్నాయి.. ఈ క్రమంలో యూనిట్ అవుడ్‌డోర్ ప్రమోషన్స్‌ను ప్రారంభించింది.. థియేటర్ స్టాండీలు సిద్ధ చేసి ఎపి, తెలంగాణ లోని అన్ని థియేటర్లకు పంపుతున్నారు.. బ్లాక్ షర్ట్ , లేత గోధుమ రంగు లుంగీతో గంభీరంగా కారు పక్కన నడుస్తున్న బాలకృష్ణ స్టిల్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ఐకానిక్ స్టిల్ ఇప్పటికే మాస్‌లో బాగా ప్రాచుర్యం పొందింది.. థియేటర్ స్టాండీలపై ఇంకా గొప్పగా కన్పిస్తోంది.. వీరసింహారెడ్డి చిత్రం చివరిపాట మినహా చిత్రీకరణ పూర్తయింది. సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. భారీ అంచనాలున్న ఈచిత్రం జనవరి 12న 2023న సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.

# ఎన్టీఆర్ 30..కి జాన్వీ ఫిక్స్!

అందాల తార జాన్వీకపూర్.. ఆమె అనుకున్నట్టుగానే టాలీవుడ్‌లోకి ఒక క్రేజీప్రాజెక్టుతో ఎంట్రీ ఇవ్వటానికి రెడీ అవుతోందని తెలుస్తోంది..ప్రముఖ దర్శకుడు కొరటాల శివ, ఎన్టీఆర్‌కాంబోలో రాబోతున్న చిత్రంలో హీరోయిన్‌గా ఎవరిని తీసుకోవాలి అని కొన్ని నెలలుగా హాట్ టాపిక్ నడుస్తున్న సంగతి తెలిసిందే.. తనకు ఈ ఆఫర్ రాక ముందే మిలి సినిమా ప్రమోషన్స్‌కు గానూ హైదరాబాద్‌కు వచ్చిన జాన్వీ తనమనసులోని మాట చెప్పింది.. ఎన్టీఆర్‌తో నటించే ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నానని చెప్పిన సంగతి తెలిసిందే.. ఎలాగూ ఆమె ఆసక్తి చూపుతోంది అంటూ మేకర్స్ కూడ జాన్వీనే ఎన్టీఆర్ మూవీకి హీరోయిన్‌గా ఫైనల్ చేశారని తెలుస్తోంది. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. తారక్‌తో తెలుగులో ఎంట్రీ ఇస్తున్న జాన్వీ కచ్చితంగా ఇక్కడి ప్రేక్షకులను అదరగొడుతుందని అంటున్నారు. యువసుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మి స్తున్న యంగ్ టైగర్‌ఎన్టీఆర్ 30వ చిత్రం ఫిబ్రవరి నుంచి రెగ్యులర్‌షూటింగ్ స్టార్ట్ కాబోతోంది.. ఈసినిమాను పాన్ ఇండియాస్థాయిలో మేకర్స్ నిర్మించనున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత ఎన్టీఆర్ చేస్తున్న చిత్రం ఇదే కావటంతో ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.



# 'ధమాకా'.డబుల్ ఇంపాక్ట్

మాస్ మహారాజా రవితేజ, ఔట్‌అండ్ ఔట్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించటంలో స్పెషలిస్టు అయిన త్రినాధరావు నక్కిన సమర్పణలో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న చిత్రం 'ధమాకా'.డబుల్ ఇంపాక్ట్ ఎంటర్‌టైన్‌మెంట్‌ని అందించటానికి మేకర్స్ సిద్ధంగా ఉన్నారు. అత్యున్నత ప్రమాణాలు, భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించటంలో పేరుపొందిన టివి విశ్వప్రసాద్ ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను



నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌లో సినిమాలోని యాక్షన్ యాంగిల్ ఎక్కువగా చూపించారు. రవితేజ ద్విపాత్రాభినయం చేస్తూ డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తున్న ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ శుక్రవారం విడుదల చేశారు.. స్వామి( రవితేజ) నిరుద్యోగి. స్లమ్‌లో నివసించే స్వామికి నెలకు కనీసం ఒక ఉద్యోగం సంపాదించటం చాలా కష్టంతో కూడుకున్న పని. మరోవైపు ఆనంద్ చక్రవర్తి (మరోరవితేజ) ఒక మల్టీ మిలియనీర్. అతను ఒక నెలలో1000 మందికి ఉపాధిని ఇవ్వగలడు.. మరోవైపు పావని (శ్రీలీల), వారిద్దరితో ప్రేమలో ఉంటుంది. స్వామి, ఆనంద్‌లు దారులువేరు.. కానీ విధి వారిని ఒక కామన్ శత్రువుతో పోరాడటానికి ఒకచోట చేరుస్తుంది.. టీమ్ సిసిరీలియో సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటికే ఆడియోకు మంచి స్పందన వచ్చింది..పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ ఈచిత్రాన్నిన నిర్మించాయి.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ప్రసన్నకుమార్ బెజవాడ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందిస్తున్నారు. డిసెంబర్ 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది.

## 2013 భూసేకరణ చట్టం తక్షణమే అమలు చేయాలని డిమాండ్



**కొత్తూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

వంశధార నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం తక్షణమే అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తూరులో జరిగిన సిపిఎం కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వం త్యాగం చేసిన వంశధార నిర్వాసితులను సంతృప్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు జాప్యం లేకుండా చేయాలని కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను షెడ్యూల్లో చేర్చాలని అలాగే జిల్లాలో ఐటిడిఎను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జి.సింహాచలం, జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్, నిమ్మక అప్పన్న, ఎస్.మోహనరావు, రమేష్, దుర్గారావు, చిన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆసక్తికరంగా గణిత అవధానం



**సోంపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

తెలుగుభాషలో ఎంతో ప్రాచుర్యం పొందిన అవధానంకు అనుసరణగా దాదాపు అదే రీతిలో జరిగిన గణిత దశావధానం ఆద్యంతం సభికులను ఆకట్టుకుంది. ఈ మేరకు గురువారం సోంపేట పట్టణంలో గల మహర్షి విద్యానికేతన్‌లో స్కూల్ డైరెక్టర్ వి.ఎల్.శకుంతల అధ్యక్షతన జరిగిన గణిత దశావధానంకు కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టారు హాజరై పృచ్ఛకులు వివిధ అంశాలపై అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో జవాబులు చెప్పి అందరినీ అబ్బురపర్చారు. గణితంలో ఘన మూలాలు, సమస్యాపూర్ణం, పంచమ మూలాలు, మనో సంకలనం, దత్త భిన్నాంకం, వార గణన, వ్యస్తాంకం, దత్తాంకం, మనో గుణకారంతో పాటు సరస ప్రసంగం మొదలగు అంశాలపైన అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ చివరిలో అవధాని చేసిన ధారణ కార్యక్రమం అందరినీ ఆశ్చర్యపర్చింది. ఈ సందర్భంగా అవధాని మద్దు తిరుపతిరావును స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జివిఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం వలన విద్యార్థులకు గణితంపైన ఉన్న భయాన్ని తొలగించి ఆసక్తి రేకెత్తించడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రిలయన్స్ హెల్త్ ఇన్ఫినిటి పాలసీతో అపరిమిత ప్రయోజనాలు

**అరసవిల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

రిలయన్స్ జనరల్ ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్ (ఆర్‌జిఐసిఎల్) మొట్టమొదటి ప్రీమియం ఆరోగ్య బీమా ఉత్పత్తిని ప్రవేశపెట్టింది. అపరిమిత ప్రయోజనాలను అందించే రిలయన్స్ హెల్త్ ఇన్ఫినిటి పాలసీ. ఇది రూ.5 కోట్ల వరకు అత్యధిక ఇన్సూర్డ్ మోర్ గ్లోబల్ కవర్, ప్రసూతి కవర్ , ఓపిడి కవర్, సం ఇన్సూర్డ్ అపరిమిత పునరుద్ధరణ 15 ప్లస్ ఉపయోగకరమైన యాడ్-ఆన్ ప్రయోజనాల వంటి ఉన్నతమైన విశేషాలతో వస్తుంది. ఇది భారతదేశపు మొట్టమొదటి క్రెడిట్ స్కోర్ ఆధారిత రాయితీని ప్రీమియంనై బిఎంఐ ఆధారిత రాయితీని అందించడం ద్వారా వినియోగదారులు ఆర్థికంగా, శారీరకంగా ఫిట్‌గా ఉన్నందుకు వారికి బహుమతులు అందిస్తుంది. ఆఫ్‌దిలైన్ ఉత్పత్తిని ప్రవేశంతో రిల యన్స్ జనరల్ బీమా ప్రమాద విముఖత కలిగిన, జాగ్రత్త వహించేవారు గరిష్ట రక్షణ కోసం తమ ఆరో గ్య పాలసీలో అపరిమిత ప్రయోజనాలను పొందాలని ఆశించే ఈనాటి ఔత్సాహిక, సంపన్న లేదా ఉన్న తమైన వినియోగదారుల ఉద్భవించే ప్రత్యేకమైన వైద్య అవసరాలను పరిష్కరించుట లక్ష్యంగా కలిగి ఉంది.

## ఇంటింటికి త్రాగునీటికి భూమిపూజ



**సంతబొమ్మాళి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం కోటపాడు గ్రామంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికి కుళాయి ఏర్పాటుకు సర్పంచ్ కోత ఇందిర శుక్రవారం భూమిపూజ చేశారు. కోటపాడులో ఇంటింటికి త్రాగునీరు అందించేందుకు జలజీవన్ మిషన్ ద్వారా 27 లక్షల రూపాయలు మంజూరు కాగా ఆ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్వచ్ఛమైన త్రాగునీరు కోసం ప్రజలకు ఇబ్బందులు పడకుండా జగనన్న ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. త్వరలోనే ఈ పనులు పూర్తి చేసి త్రాగునీరు ఇంటింటికి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి మరియు మండల వైసిపి కన్వీనర్ కోత సతీష్ మాట్లాడుతూ పంచాయతి పరిధిలోని అన్ని గ్రామాలకు ఇంటింటా కుళాయి త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాట్ల అప్పలరాజు, కోత చిన్నబాబు, కోత హేమలత, వార్డు సభ్యులు గిన్ని రమేష్, చాట్ల లోకేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ కొన్ని రవికుమార్, పంచాయతీ కార్యదర్శి వాసవి,సచివాలయం సిబ్బంది వాలంటీర్లు మరియు గ్రామపెద్దలు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలద రైతు భరోసా కేంద్రం నుంచి ధాన్యం తరలింపు

**కొత్తూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



కొత్తూరు మండలం బలద రైతు భరోసా కేంద్రం ద్వారా శుక్రవారం ఇద్దరు రైతుల నుంచి 10 టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు బలద ఎంపిటిసి మండల వైకాపా అధ్యక్షులు సారపల్లి ప్రసాదరావు, బలద ఇన్‌చార్జ్ విఎఎ చీపురుపల్లి నవీన్‌లు సంయుక్తంగా తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి అమ్మకం చేసిన ఇద్దరు రైతులు బలద గ్రామానికి చెందిన వారేనన్నారు. అలాగే ఒకటి రెండు రోజుల్లో సుమారు మరో 500 బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేపట్టనున్నట్లు విఎఎ నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా బలద ఎంపిటిసి మరియు వైకాపా మండల అధ్యక్షులు సారపల్లి ప్రసాదరావు మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న భరోసా ఆయన ఇచ్చారు. రైతులు దళారీల బారిన పడి మోసాలకు గురి కావద్దన్నారు. ప్రభుత్వం రైతు పండించిన ధాన్యానికి మద్దతుధర కల్పిస్తూ సకాలంలో డబ్బులు చెల్లిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగ పర్చుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం 10 టన్నుల ధాన్యాన్ని నివగాం మిల్లుకు తరలించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, కురిగాం విఎఎ చీపురుపల్లి నవీన్, రైతులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులు నాణ్యతగా ఉండాలి

**ఆమదాలవలస, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులను కల్పించే ఉద్దేశంతో మంజూరు చేసిన నాడు నేడు పనులు త్వరితగతిన పూర్తి చేస్తూ నాణ్యవంతంగా ఉండేటట్లు చూడాలని ఆ బాధ్యతను ప్రధానోపాధ్యాయులతో పాటు పేరెంట్స్ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మండల విద్యా సంక్షేమ అధికారి పైడి కూర్మారావు తెలిపారు మండల పరిధిలో గల కొర్లకోట జిల్లా పరిషత్ హైస్కూల్ పనులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లల సౌకర్యార్థం నిత్యం నీటి వసతితో బాల బాలికలకు వేరువేరుగా మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడంతో పాటు అవసరమైన ఎడిషనల్ క్లాస్‌రూంల నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఆ నిధులను సక్రమంగా వినియోగించుకుంటూ మన బడి మన బాధ్యత అన్న భావంతో పేరెంట్స్ కమిటీ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.దేవరాణి, పేరెంట్స్ కమిటీ సభ్యులతో పాటు అక్కడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 19న మండలస్థాయి ముగ్గుల పోటీలు



**ఆమదాలవలస, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన మండల స్థాయిలో ముగ్గుల పోటీలు పోటీని నిర్వహిస్తున్నట్లు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి తెలిపారు. రేపు అనగా 17వ తేదీన గ్రామ సంఘం స్థాయిలో ఫస్ట్, సెకండ్ వచ్చిన వారిని మండల స్థాయి పోటీలకు పంపించాలని గ్రామ సంఘాలను కోరారు. ఈ నెల 21వ తేదీన ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి పోటీలో నాలుగు మండలాలు బూర్జ, సరుబుజ్జిలి, ఆమదాలవలస, పొందూరు మరియు మున్సిపాలిటీలో విజేతలు హాజరు కానున్నారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను శాసనసభాపతి చేతుల మీదుగా అందించనున్నట్లు తెలిపారు. మహిళలకు ముగ్గులు పోటీలతో పాటు పాటలు, మ్యూజికల్ చైర్స్, తదితర పోటీలు కూడా ఉంటాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం కూర్మారావుతో పాటు గ్రామసంఘాల విఓఎలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## మీనామృతం తయారీ

**ఆమదాలవలస, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



శ్రీకాకుళం మండలం సింగుపురం పంచాయతీ పల్లివలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులు మీనామృతం ద్రావణాన్ని పంటలకు వినియోగించడం కోసం తయారు చేసుకున్నారు. ఈ ద్రావణం ముఖ్యంగా పంటలపై పిచికారి చేయడం వలన పంటల యొక్క నాణ్యత పరిమాణం పెరుగుతుందని అలాగే పంటల్లో పోషక విలువలు వృద్ధి చెందుతాయి మరియు ఇది పంటకు అత్యంత ప్రభావవంతమైన వృద్ధికారంగా పని చేస్తుందని సిబ్బంది భాస్కర్, ఈశ్వర్, కల్పన రైతులకు వివరించారు.

## వైసిపి కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధి

**పాతపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



పాతపట్నం నియోజకవర్గం వైసిపి కాలంలోనే అభివృద్ధి చెందుతుందని పాతపట్నం వైసిపి శ్రేణులు తెలిపారు. వీరు ఈ మేరకు పాతపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి నాయకత్వంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. అందులో భాగంగా దశాబ్దాలుగా ఎదురుచూసిన కాగు వాడ రొంపివలస బ్రిడ్జ్ ఒక ఉదాహరణగా చెప్పవచ్చునని అన్నారు. ఏడు కోట్లు నిధులతో ఈ బ్రిడ్జి నిర్మాణం అవుతుందని, దీని ద్వారా సుమారు 15 గ్రామాల ప్రజలకు ఆధారంగా నిలుస్తుందని, అదే విధంగా వేల మంది రైతులకు ఈ బ్రిడ్జి జీవనాధారంగా నిలుస్తుందని వెల్లడించారు. రొంపివలస రహదారికి రెండు కోట్ల నిధులు విడుదల చేసి ఈ ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి కృషిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఎం.శ్యామసుందరరావు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు సవిరిగాన ప్రదీప్, ఎంపిపి ప్రతినిధి దొర పార్వతీశం, ఎఎంసి చైర్మన్ వైస్ చైర్మన్‌లు కొండల అర్జునరావు, మద్దు తాతయ్య, రొమదల సర్పంచ్ ఎం.అప్పలనాయుడు, కాగువాడ సర్పంచ్ నల్లి జగదీశ్వరరావు, వైస్ సర్పంచ్ ఎం.మధు, కాగువాడ ఎంపిటిసి త్రపినిధి అమర వెంకటరమణ, రోమదల ఎంపిటిసి అర్జునరావు, రొంపివలస సర్పంచ్ నరసింహులు, కోదూరు సర్పంచ్ పనుకు మోహనరావు, వైసిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, తూర్పు కాపు జిల్లా నాయకులు టి.సుధాకరరావు, ప్రదీప్ యువసేన సభ్యులు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేతనదారుల కష్టానిన గుర్తించాలి



**బూర్జ, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

వేతనదారులు కష్టజీవులని, వారి కష్టాన్ని గుర్తించాలని, గరిష్ట వేతనం పొందేందుకు అవసరమైన పనిని వారు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇందుకు గాను సిబ్బంది వారికి పూర్తిస్థాయి అవగాహన కలిగించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జీవీ చిట్టిరాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వైకుంఠపురం పంచాయతీలోని అల్లిపిల్లిగూడలో జరుగుతున్న రాళ్ల చెరువు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ సిబ్బంది నిర్దేశించిన కొలతల మేరకు రెండు పూటలా పనులు చేపట్టినట్లయితే గరిష్ట వేతనం పొందవచ్చున్నారు. కష్టజీవుల అభ్యున్నతికి ఉద్దేశించిన ఉపాధిహామీ పథకంలో మీరే యజమానులని ఆయన పేర్కొన్నారు. వంద రోజుల పని దినాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, కూలీలందరికీ క్రమం తప్పకుండా ఉపాధిని చూపించాలని ఈ సందర్భంగా పీడీ సిబ్బందిని ఆదేశించారు. పంచాయతీ స్థాయిలో రికార్డులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అన్ని గ్రామాల్లోనూ పనులు ప్రారంభించాల్సిందేనని, లక్ష్యాల మేరకు వేతనదారులకు ఉపాధిని చూపించాలని సూచించారు. అనంతరం గోపిదేవిపేటలో ఉన్న క్లస్టర్‌స్థాయి జీవనోపాదుల కేంద్రాన్ని పీడీ పరిశీలించారు. ఈ పర్యటనలో పీడీతో పాటు ఎపిడి జి.హరిత, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ జి.రామ చంద్రరావు, ఎపిఓ రాజ్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు రామకృష్ణ, తిరుపతిరావు, సత్యన్నారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## జెమ్స్ ఆసుపత్రి వైద్యులచే ఉచిత మెగా వైద్యశిబిరం

**పాతపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



పాతపట్నం మండలం రౌతులక్ష్మీపురం గ్రామంలోని రామాలయం వద్ద ఉమబ్రరి,తాడేల రవి, బడబందల సంతోష్, రదేవిసాయి ఆధ్వర్యంలో జెమ్స్ ఆసుపత్రి వైద్యులచేఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి మందులను సరఫరా చేశారు. వైద్యాధికారి మురళీ 128 మందికి పరీక్షలు ఏయగా 56 మందికి శస్త్రచికిత్సల కోసం ప్రత్యే బస్సులో జెమ్స్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంపోలు మధు, యారబాటి సన్యాసిరావు, అంపోలు తిరుపతిరావు, గ్రామ యూత్ అసోసియేషన్, ఆసుపత్రి సిబ్బంది,ఏరియా మేనేజర్ నారాయణరావు, పిఆర్ఓ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి జగన్మోహన్‌రెడ్డి

**కవిటి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

రైతు పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అంటూ జెడ్పీ చైర్మన్ పిరియా విజయ సాయిరాజ్‌లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం కవిటి మండలం శిలగాం పంచాయతీలో రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని రైతులకు గిట్టుబాటు ధరతో పాటు వివిధ సౌకర్యాలు కల్పిస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ నర్తు రామారావు, ఎంపిపి కడియాల పద్మ ప్రకాష్, మండల కోఆప్షన్ పాండవ చంద్రశేఖర్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, స్వచ్ఛభారత్ డైరెక్టర్ కృష్ణ రౌళో, పలువురు వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకు వెళ్లాలి

**కోటబొమ్మాళి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



ప్రస్తుత వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకు వెళ్లాలని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో పలు ప్రాంతాల నుంచి తనను కలవడానికి వచ్చిన కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. మండలం కురుడు పంచాయతీ పాకివలస గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త, దళిత నాయకుడు చింతల సింహాచలంతో మాట్లాడి పంచాయతీలోని పలు సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పంచాయతీలో ఎప్పుడు నిర్వహిస్తున్నది తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన కోరారు. ఆయనను కలిసిన వారిలో రామయ్యపేట గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త గంగు సుదర్శన్, చంటి, గురునాయకులు, తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## పారిశుధ్యం మెరుగుకే అధిక ప్రాధాన్యత



**కోటబొమ్మాళి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలో పారిశుధ్యం మెరుగుకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పంచాయతీ ఈఓ ఆర్.యోగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం పంచాయతీ పరిధిలోని బంజిరిపేట గ్రామంలో పారిశుధ్యం పనులు చేపట్టారు. కాలువల్లో చెత్తను తొలగించారు. అలాగే హడ్కో కాలనీలోని చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించారు.

## వంతెనలను నిర్మించండి

**మందస, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



మందస మండలంలో హరిపురం నుంచి మండల కేంద్రం వరకు ఉన్న రహదారిలో ఉమాగిరి మరియు డబారు వద్ద వంతెనలు నిర్మించాలని బిజెపి జిల్లా కార్యదర్శి గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ అధినేత కొర్ల కన్నారావు ప్రభుత్వాన్ని కోరారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే ఈ రెండు వంతెనలను పూర్తి చేయాలని కన్నారావు తెలిపారు. ఈ రెండు వంతెనలు పూర్తయితే ప్రమాదాలను అదుపు చేయవచ్చని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తెలిపారు.



## ఆకస్మిక తనిఖీ

**మందస, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మండలంలో బుడంబో గ్రామంలో ఉన్న గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాలను మండల విద్యాశాఖాధికారి మర్రిపాటి లక్ష్మణరావు ఆకస్మిక తనిఖీ చేశారు. అన్ని రికార్డులను పరిశీలించి రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులతో పాటు భోజనం చేసి వంటల్లో ఉండే లోటుపాటులను ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు వివరించారు. విద్యార్థులకు మానసిక వికాస నైపుణ్యాన్ని పెంపొందించే మార్గాలను మరియు మానసిక ఆరోగ్యాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన పింఛన్లను పరిశీలించిన ఎంపీడీఓ

**సంతబొమ్మాళి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మండల కేంద్రం సచివాలయం 1లో నూతన పింఛన్ల కోసం వచ్చిన ధరఖాస్తులను సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి ఆధ్వర్యంలో ఎంపిడిఓ ఉమాసుందరి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధరఖాస్తు చేసుకున్న వారిని పిలిపించి వారి రేషన్, ఆధార్‌కార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సచివాలయం పరిధిలో 22 మంది కొత్త పింఛన్ల కోసం ధరఖాస్తు తిరస్కరించి 21 మందిని ఎంపిక చేశామని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు, కార్యదర్శి మల్లేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ హేమలత, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**సారవకోట, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మండలం అలుదు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గీయ వరుదు బాబ్జీరావు జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం అలుదు గ్రామం ప్రధాన రహదారి పక్కన మూడు రోజులుగా జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నేటి నుంచి ప్రారంభిస్తున్నారు. పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి నగదు అందించనున్నట్లు వంశీయులు వంశీకృష్ణ, దేవీప్రసాద్, ఎంఎల్‌సి వి.కళ్యాణి (విశాఖపట్నం) తెలిపారు. మరిన్ని వివరాలకు 9704775548 నెంబరుకు సంప్రదించాలని కోరారు.




శ్రీకాకుళం వార్త 25 Glorious years


## రాష్ట్రస్థాయి చిత్రకళా పోటీల్లో సత్తా చాటిన బోరుభద్ర విద్యార్థులు

**సంతబొమ్మాళి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



కోనసీమ చిత్రకళా పరిషత్, ఆమలాపురం వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి చిత్రకళా పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్ర విద్యార్థులు ఎనిమిది బంగారు పతకాలు, రెండు వెండి పతకాలు సాధించి సత్తా చాటినట్లు ప్రధానోపాధ్యాయులు టి.వి.రమణమూర్తి తెలిపారు. ఈస ందర్భంగా బంగారు పతకాలు పొందిన విద్యార్థులు కె.విజయేంద్ర, ఎల్.భానుప్రసాద్, ఎల్.యుగంధర్, కె.గాయత్రి, యు.చందు, సిహెచ్.స్వరూప, బి.గణేష్, కె.సాయికుమార్‌లను, వెండి పతకాలు సాధించిన ఎం.రీతిక, టి.సాయిలను విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపడానికి అత్యుత్తమ శిక్షణ ఇచ్చిన డ్రాయింగ్ ఉపాధ్యాయులు ఎ.శంకరరావును ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పాఠశాలకి అరుదైన గౌరవం తెచ్చే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దిన ఎ.శంకరరావు వంటి డ్రాయింగ్ ఉపాధ్యాయులు ఉండడం ఈ పాఠశాల విద్యార్థుల అదృష్టమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.తిరుపతిరావు, టి.లోకేశ్వరరావు, డి.ఉమాశంకర్, బి.తాతారావు, ఎ.వెంకటరెడ్డి, లక్ష్మణరావు, శాంతారావు, కృష్ణారావు, కె.త్రినాధరావు, ఎర్రయ్య, పి.అప్పలరాజు, కె.తవిటరెడ్డి, కె.రమణమ్మ, డి.ఉమాదేవి, టి.విజయలక్ష్మి, బి.నాగమణి పాల్గొన్నారు.

## తాడేపల్లిలో ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**కొత్తూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని శుక్రవారం పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి కలుసుకున్నట్లు పాతపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు మీడియాకు తెలిపాయి. ఈ సందర్భంగా ఆమె పాతపట్నం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులతో పాటు నియోజకవర్గ పరిస్థితులపై సుదీర్ఘ సమీక్ష చేసి సిఎంకు వివరించినట్లు వైకాపా వర్గాలు తెలిపాయి. అంతకంటే ముందు పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రణాళికలు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు దశలవారీగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని కాశీబుగ్గ డిఎస్పీ ఎం.శివరాంరెడ్డి చెప్పారు. డైలీ మార్కెట్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఐలాండ్‌ను ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలో, పట్టణాల్లో ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రమాదాల నివారణకు ఇప్పటికే రోడ్డు బారికేడ్లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. వాహన నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా విశాఖపట్నంకు చెందిన ఆలీవ్ సతీష్ అనే వాలంటీర్ ఐలాండ్‌ను ఏర్పాటు చేశారని చెప్పారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగుతూ వాహనాలు నడపకూడదని, సీటు బెల్ట్ ధరించాలని, హెల్మెట్ ధరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐ డివివి సతీష్‌కుమార్, టౌన్ ఎస్సై కె.గోవిందరావు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అభివృద్ధిపనులకు భూమిపూజ

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి భూమిపూజ చేశారు. 17వ వార్డు బెల్లుపడ బాహుదా ఛానెల్ వద్ద 20లక్షల రూపాయల 14వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న స్మశాన వాటిక నిర్మాణంకు భూమిపూజ చేశారు. 4వ వార్డు జెపిసి కాలనీలో మరో 20లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న స్మశానవాటిక నిర్మాణానికి మౌళిక సదుపాయాల కల్పనకు భూమిపూజ చేశారు. ప్రహరీగోడ నిర్మాణం, అప్రోచ్‌రోడ్డు, వెయిటింగ్ షెడ్, తదితర నిర్మాణాలు చేపట్టనున్నట్లు చెప్పారు. 21వ వార్డు గొల్లవీధి మండపం నుంచి కోర్టు రోడ్డు వరకు 9.82లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నల్లి రమేష్, కౌన్సిలర్లు టెంక లక్ష్మి, పరపటి మంజులత, గేదెల శేఖర్, టెంక లోకేష్, పిలక విజయ్, పరపటి కోటి, కాళ్ల జయదేవ్, గుజ్జు నారాయణరెడ్డి, ఎఇ కామేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్లీన్ ఆంధ్రప్రదేశ్ వారోత్సవాల్లో భాగంగా వాలంటీర్లుతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మధుమూర్తి, టిపిఎస్ నారాయణరావు, శానిటేషన్‌సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ఆర్‌పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటిప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలో 58కోట్ల రూపాయల ఎఐఐబి నిధులతో చేపడుతున్న తాగునీటి ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని పబ్లిక్ హెల్త్ ఇఇ డి.సుగుణాకరరావు చెప్పారు. బాహుదానదిలో ఇన్‌ఫిల్టరేషన్ బావి నిర్మాణం కోసం చేపట్టనున్న స్థల పరిశీలన చేశారు. చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్, డిఇ సుధాకర్, ఎఇ పృద్వీలకు సూచనలు చేశారు. సంతపేట పంపుహౌస్ స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. చైర్‌పర్సన్ ప్రతినిధి పిలక సంతోష్, కాంట్రాక్టర్ గుజ్జు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ఒరియా సినిమాలో హిట్లర్‌గా కుమార్‌నాయక్

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



ఒరియాలో నిర్మితమవుతున్న హిట్లర్ అనే సినిమాలో ప్రధాన పాత్రో స్థానిక కళాకారులు, మాజీ ఎన్‌జిఓ నాయకులు డాక్టర్ కుమార్‌నాయక్ నటిస్తున్నారు. హిరోయిన్ తండ్రి పాత్రలో కుమార్‌నాయక్ నటిస్తున్నారు. ప్రస్తుతం ఒరిస్సా రాజధాని భువనేశ్వర్ తదితర పరిసర ప్రాంతాల్లో షూటింగ్ నిర్మాణం జరుపుకుంటుంది. కుమార్‌నాయక్ ఇప్పటికే పలాస మరియు కొన్ని చిత్రాల్లో నటించారు. ఇటీవల ఆయనకు డాక్టరేట్ కూడా లభించింది.

## అగ్నిప్రమాదంలో ఇళ్లు దగ్ధం

**ఎల్‌ఎన్‌పేట,డిసెంబర్16చప్రభాతవార్త :**



మండలంలో మల్లిఖార్జునపురం గ్రామానికి చెందిన బొడ్డేపల్లి వరహాలమ్మ ఇంటో అగ్ని ప్రమాదం సంబంధించి రెండు సీలింగ్ ఫ్యాన్లు,బట్టలు ,తధితర వస్తువులు కాలి బూడిదయ్యాయి. సంఘటన జరిగిన విషయం తెలుసుకుని ఆర్‌ఐ నిమ్మల బాబూరావు, వీఆర్‌వో.రాంబాబులు పరిశీలించి అగ్నిప్రమాదంకు సంబంధించిన వివరాలను అడిగితెలుసుకుని సుమారు రూ.40వేలు ఆస్థి నష్టం జరిగిందని తెలిపారు.

## ఎల్‌ఎన్‌పేట మండలంలో శ్రీకాంత్ సుడిగాలి పర్యటన

**ఎల్‌ఎన్‌పేట,డిసెంబర్16చప్రభాతవార్త :**

మండలంలోని కుసుమలపాడు,డొంకలబడవంజ గ్రామాల్లో రాష్ట్ర తూర్పుకాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పర్యటించారు. ప్రతీ ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇంత వరకు ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలు జగనన్న ప్రభుత్వంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క లబ్ధిదారులు దిగులు చెందాల్సిన పనిలేదన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం కుసుమలపాడు,డొంకలబడవంజ గ్రామానికి చెందిన పిల్లా సూర్యనారాయణ,బుక్క ముత్యాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంభ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సంతాపం తెలిపారు. ఈ కార యక్రమంలో కిలారి వెంకటరమణ,గేదెల శ్రీనువాసరావు,కె.అర్జునరావు,బి.ఆనంద్,మనోజ్,గేదెల లీలాద్రి,విశ్వేశ్వరరావు,పిర్ల సీతారాం, బుక్క చంద్రరావు,సతివాడ శ్రీను,సత్యలింగం,పైల తవిటినాయుడు,మెండ శ్రీనువాసరావు,లచ్చయ్య,కడును రామక్రిష్ణ,రామ్మోహన్‌రావు తధితరులు పాల్గొన్నారు.

17-12Pg10:Layout 1 12/17/22 12:49 AM Page 1



# మొరాకోను ఓడించి ఫైనల్స్‌కు చేరిన ఫ్రాన్స్



**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా వరల్డ్‌టోర్నీలో అంచనాలను తల్లకిందులుచేస్తూ మొరాకోను ఓడించిన ఫ్రాన్స్ ఫైనల్స్‌కు చేరింది. ప్రపంచకప్‌లో తొలిసారి సెమీస్‌చేరిన మొరాకో కీలకపోరులో ఫ్రాన్స్ ముందు చేతులెత్తేసింది. సెమీస్‌లోఫ్రాన్స్ 2:0తేడాతోగెలిచి నాలుగోసారి ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ఎంబాపే, గిరూడ్‌లు గోల్‌కొట్టకుండా ప్రత్యర్థి అడ్డుకున్నా, హెర్నాండెజ్ ఐదోనిమిషంలో, రాండాల్‌కోలో 790వ నిమిషంలో మొరాకోకు షాక్ ఇచ్చారు. గాయంతో ఇబ్బందిపడుతున్న మొరాకో కెప్టెన్ రొమయిన్ సైస్ 21వ నిమిషంలోనే బయటకు వెళ్లిపోవడం మరో డిఫెండర్ నాయెఫ్ ఆడకపోవడం జట్టుపై ప్రభావంచూపించింది గోల్స్ చేయకున్నా ఎంబాపే, గ్రీజ్‌మెన్ మ్యాచ్‌లో ఫ్రాన్స్ అధిపత్యంలో ఉండటంతో కీలకపాత్రపోషించారు. ముఖ్యంగా గ్రీజ్‌మన్ బంతిపై నియంత్రణ కొనసాగించి ప్రత్యర్థిక చాన్స్ ఇవ్వకుండాచూసాడు. బంతిని పాస్‌చేస్తూ ప్రత్యర్థి ఆటగాళ్లను అడ్డుకుంటూ డ్రిబ్లింగ్‌చేస్తూ మైదానంలో ఎక్కడచూసినా మిడ్‌ఫీల్డర్‌గా ఇతడే కనిపించాడు. బంతిని ఆరంభంలోనే పాస్‌చేస్తూప్రత్యర్థి పెనాల్టీప్రదేశంలోకి ప్రవేశించిన ఆతడు జట్టు తొలిగోల్‌లో కీలకంగా నిలిచాడు. అందుకే ఆతనికే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ దిక్కింది. జట్టుచేసిన రెండు గోల్స్‌లోనూ ఎంబాపే ప్రమేయం ఉంది.

ఫ్రాన్స్ అద్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఈ మ్యాచ్ వీక్షించేందుకు హాజరయ్యారు. మ్యాచ్‌లో బంతి నియంత్రణలో మొరాకోదే ఆధిపత్యం. కీలక ఆటగాళ్లు లేకపోవడంతో బలహీనం అయింది. మొరాకో డిఫెన్స్‌ను ఫ్రాన్స్ దాటేసింది. తొలిగోల్ డిఫెండర్ హెర్నాండెజ్ ఖాతాలోపడింది. గ్రీజ్‌మెన్ పెనాల్టీ ప్రదేశంలో బంతిని ఎంబాపెకు పాస్ చేసాడు. గోల్‌పోస్టుముందే ఉన్న ఆతడిని ప్రత్యర్థి ఆటగాళ్లు అడ్డుకున్నారు. దీనితో ఆతని కిక్ డిఫెండర్‌కు తగిలి పక్కకు బౌన్స్ అయింది. అక్కడే హెర్నాండెజ్ ఎడమకాలిని గాల్లోకి లేపి గోల్‌కీపర్‌కు చిక్కకుండా బంతిని లోపలికి తన్నాడు. ఈ టోర్నీలో మొరాకోపై ప్రత్యర్థి ఆటగాడు చేసిన తొలిగోల్ ఇదే. ఆ తర్వాత స్కోరు సమంచేసేందుకు మొరాకో తీవ్రంగాప్రయత్నించింది. పదోనిమిషంలో అజెడిన్‌కిక్‌ను ఫ్రాన్స్ గోల్‌కీపర్ లోరిస్ సమర్థంగా అడ్డుకున్నాడు.

17వ నిమిషంలో గిరూడ్ మంచి ఛాన్స్ సాధించినా గోల్‌చేయలేదు. ఆతడు తన్నిన బంతి గోల్‌పోస్ట్ పక్క బార్‌కు తగిలి వెళ్లింది. ఆ తర్వాత మరోసారి కూడా బంతిని గోల్‌పోస్టు పక్కకే తన్నాడు. 44వ నిమిషంలో ఆల్‌యామిక్ ఫ్రాన్స్‌కు షాక్‌ఇచ్చాడు. గిరూడ్ తలకు కార్నర్‌కిక్ తగలడంతో పైకిలేచిన బంతిని నెట్‌ముందు బైస్కిల్ కిక్‌తో లోపలికి పంపేందుకు యత్నించాడు. కానీ లోరిస్‌డైవ్‌చేసి గొప్పగా బంతిని ఆపేసాడు. వెనక్కివచ్చిన బంతిని మళ్లీ నెట్‌లోకి పంపించేందుకు మొరాకో ఆటగాళ్ల వేగంగా స్పందించి ఉంటే స్కోరు సమం అయ్యేది ఫస్టాఫ్‌లో ఎంబాపేను లక్ష్యంచేసిన మొరాకో ఆడినిఅడ్డుకునేందుకు ఫోకస్‌పెట్టింది. సెకండాఫ్‌లో మొరాకోజట్టు అలిసిపోయినట్లు కనిపించడంతో ఎంబాపే దూకుడు పెంచాడు.

బంతిని గోల్‌పోస్టువరకూ తీసుకెళ్లినా మొరాకో ఆటగాళ్లు గోల్‌చేయలేక పోయారు. 78వ నిమిషంలో ప్రత్యామ్నాయంగా వచ్చిన రాండాల్‌తర్వాతి నిమిషంలోనే గోల్‌చేసి జట్టు ఆధిక్యం పెంచాడు. రాండాల్ తనముందుకువచ్చిన బంతిని ఎలాంటి పొరపాటులేకుండా గోల్‌పోస్టులోకి పంపించాడు. దీనితో మురాకో మరింత డీలాపడింది. ఇంజూరీ సమయంలోగోల్స్ కోసం ఆజట్టు తీవ్రంగా పోరాడింది.

వరుసదాడులు చేసింది. ప్రత్యర్థిగోల్ పోస్టులోకి చొచ్చుకెళ్లేలా కనిపించింది. గోల్‌పోస్టుముందు ఫ్రాన్స్ ఆటగాడు కౌండేలేకపోతే ఆ జట్టుకు చివరిలో ఒక గోల్ దక్కేది. బలమైన ఫ్రాన్స్ డిఫెన్స్ ప్రత్యర్థికి ఛాన్స్ ఇవ్వలేదు. దీనితో కన్నీళ్లతో ప్రపంచకప్‌లో అద్భుత ప్రస్థానాన్ని మొరాకో ముగించింది. జట్టు ఆటగాళ్లను ఫ్రాన్స్ క్రీడాకారులు ఓదార్చి క్రీడాస్ఫూర్తికి నిదర్శనంగా నిలిచారు.





# రాహుల్ ఇన్నింగ్స్ డిక్లేర్!

## 500 పరుగుల ఆధిక్యంలో భారత్

**ఛత్తోగ్రామ్:** బంగ్లాదేశ్‌తోకొనసాగుతున్న తొలిటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఛతేశ్వర్‌పుజారా సెంచరీతో అలరించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 90 రన్స్‌తో ఔట్ అయిన పుజారా రెండోఇన్నింగ్స్‌లో సెంచరీతో సత్తా చాటాడు. సెకండ్ ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్‌గిల్‌తోకలిసి దూకుడుగా ఆడిన పుజారా రెండో వికెట్‌కు 113 పరుగులుజోడించాడు. సెంచరీచేసిన గిల్ ఔట్ అయిన కాసేపటికే పుజారా అర్థసెంచరీ పూర్తిచేసుకున్నాడు. 87 బంతుల్లో అర్థశతకం చేసిన పుజారా ఆ తర్వాత దూకుడుపెంచాడు. భారత్ ఆధిక్యం 500కి చేరువకావడంతో పుజారా సెంచరీచేస్తే ఇన్నింగ్స్ డిక్లేర్‌చేయాలనే ఉద్దేశ్యంతో విరాట్‌కోహ్లీ సింగిల్స్‌కే పరిమితం అయ్యాడు. వీలైనంత వరకూ పుజారాకు స్ట్రైకింగ్ ఇవ్వడానికే కోహ్లీ మొగ్గు చూపించాడు. 61.3వ ఓవర్‌లో తైజుల్ ఇస్లాం బౌలింగ్‌లో బౌండరీబాదిన పుజారా 102 పరుగులు చేసాడు. 130 బంతుల్లోనే సెంచరీ చేసాడు. వెంటనే కెఎల్‌రాహుల్ 258/2వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసాడు. తొలి ఇన్నింగ్స్ లీడ్‌కలుపుకుంటే భారత్ 512 పరుగుల ఆధిక్యంలోనిలిచింది. పుజారాకు ఇది అత్యంత వేగంగా అందిన సెంచరీ. సుమారు నాలుగేళ్ల తర్వాత పుజారా సెంచరీ బాదాడు. చివరిసారి 2019 జనవరిలో సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టులో పుజారా సెంచరీచేసాడు. టెస్టుల్లో నిలకడకు మారుపేరైన పుజారా సెంచరీకోసం 1443రోజులు 52 ఇన్నింగ్స్ వేచి ఉన్నాడు. సెంచరీతో సంబరాలు పుజారాతో పాటు కోహ్లీకూడా చేసుకున్నాడు. పుజారాకు టైట్ హగ్ ఇచ్చిన విరాట్ సహచరుడి శతకాన్ని ఎంజాయ్ చేసాడు. కోహ్లీసైతం వెయ్యిరోజుల విరామం తర్వాత ఈ ఏడాది సెప్టెంబరులో తొలి శతకం బాదినసంగతి తెలిసిందే. స్టీవ్‌స్మిత్, డేవిడ్ వార్నర్‌సైతం ఈ మధ్య సెంచరీల తృష్ణ తీర్చుకున్నారు. తాజాగా పుజారా వారిసరసనచేరాడు. ఇక బంగ్లాతో టెస్ట్‌పరంగాచూస్తే భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 404 పరుగులుచేయగా బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే ఔట్ అయింది. రెండో ఇన్నింగ్స్‌లో గిల్, ఉజారాలు సెంచరీలతో 258/2వద్ద భారత్ ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. మరో రెండురోజులు ఆట మిగిలి ఉంది. ఆధిక్యం 500 పరుగులకుపైగా ఉండటంతో భారత్ ఈటెస్టులో గెలిచే ఛాన్స్ ఎక్కువగా ఉంది.

# మెస్సీని ఊరిస్తున్న గోల్డెన్‌బూట్ అవార్డ్



**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా వరల్డ్‌టోర్నీలో అందరి కళ్లు సూపర్‌స్టార్ అర్జంటీనా ఫుట్‌బాలర్ లియోనల్ మెస్సీ పైనే ఉన్నాయి. వరల్డ్‌కప్ టైటిల్ కలను సాకారంచేసుకుంటారా అన్నదే అందరినోటా నలుగుతోంది. మరో రెండురోజుల్లో ఫైనల్‌కు వస్తున్న ఫిఫా టోర్నీలో అర్జంటీనా, ఫ్రాన్స్ మధ్యనే రసవత్తరపోరు సాగుతుంది. ఫైనల్ మ్యాచ్‌లో మెస్సీ ముంగిట మరో అరుదైన రికార్డు ఉంది. ఈ వరల్డ్‌కప్‌లో మెస్సీ ఇప్పటివరకూ ఐదు గోల్స్ చేసాడు. ఎక్కువ గోల్స్ ఎవరు కొడితే వారికి గోల్డెన్ బూట్ అవార్డు ఇస్తారు. ఈ రేసులో మెస్సీతోపాటు కైలియన్ ఎంబాపే కూడా పోటీపడుతున్నాడు. మెస్సీకిమాత్రమే సాధ్యమయ్యే మరోరికార్డుకూడా ఉంది. ఎక్కువ గోల్స్‌తోపాటు ఎక్కువ అసిస్టలు ఇచ్చిన ఆటగాడిగా నిలిచే ఛాన్స్ మెస్సీకే ఉంది. ఒకవేళ ఫ్రాన్స్‌తోజరిగే ఫైనల్‌లోగోల్స్‌తోపాటు అసిస్ట్‌చేస్తే మాత్రం అత్యధికగోల్స్‌తోపాటు అత్యధిక అసిస్టలుచేసిన తొలి ఆటగాడిగా మెస్సీ చరిత్రసృష్టిస్తాడు. ఇప్పటివరకూ మెస్సీ ఆరుమ్యాచ్‌లు కలిపి 570 నిమిషాలు ఆడి మూడు అసిస్ట్‌లు చేసాడు. ఈ జాబితాలోప్రస్తుతం నాలుగోస్థానంలో ఉన్నా ఆతనికంటే ముందున్న వారిలో ఫ్రాన్స్ స్టార్ ఆంటోని గ్రీజ్‌మెన్ 467 నిమిషాలు ఆరు మ్యాచ్‌లు, మూడు అసిస్ట్‌లతో ఉన్నాడు. ఒక్క గోల్‌కూడా చేయలేదు. ఒకవేళ్ల మెస్సీ ఒక్క అసిస్ట్ ఎక్కువగా చేస్తే అటు ఒక ఫిఫా వరల్డ్‌కప్‌లో అత్యధికగోల్స్, అత్యధిక అసిస్టలతో గోల్డెన్‌బూట్ గెలిచిన తొలి ఆటగాడిగా ఉంటాడు. అంతకుముందు 2010లో జర్మనీ ఫుట్‌బాలర్ థామస్ ముల్లర్‌కు ఈ ఛాన్స్ వచ్చింది. అత్యధిక గోల్స్‌తో ముల్లర్ గోల్డెన్‌బూట్ సాధించాడు. ఆసిస్ట్ పరంగా బ్రెజిల్‌స్టార్ కాకా వెనుకనే ఉన్నాడు. అర్జంటీనా దిగ్గజం డిగో మరడోనా 1986 ఫిఫా వరల్డ్‌కప్‌లో ఐదు గోల్స్‌తో పాటు ఐదు అసిస్ట్లు చేసి టాపర్‌గా ఉన్నప్పటికీ అప్పటి ఇంగ్లండ్‌స్ట్రైకర్ గారిలినేకర్ ఆరుగోల్స్‌తో గోల్డెన్‌బూట్ అవార్డుసాధించాడు.



# టైటాన్స్ క్రికెటర్లపైనే అందరిఫోకస్

**ముంబయి:** ఐపిఎల్2023కి ఇంకా కొన్ని నెలలసమయం ఉన్నప్పటికీఆఫీవర్ అప్పుడే ప్రారంభం అయింది. 23వ తేదీ కొచ్చి వేదికగా జరిగే ఐపిఎల్ మినీవేలం ఇపుడు ఉత్కంఠను కలిగిస్తోంది. గతసీజన్ విజేతగా నిలిచిన గుజరాత్ టైటాన్స్‌జట్టు పలువురిపై ఫోకస్‌పెట్టింది. అరంగేట్రంచేసిన తొలిసారే గుజరాత్‌జట్టు విజయం సాధించింది. జట్టుకు హార్థిక్‌పాండ్యా నాయకత్వం వహించాడు. రాజస్థాన్ రాయల్స్ తర్వాత ఐపిఎల్‌టోర్నీలో తొలిసారి అరంగేట్రంచేసి విజేతగా గుజరాత్ టైటాన్స్ నిలిచింది. ఇక ఈ డిసెంబరు 23న జరిగే వేలంలో గుజరాత్ టైటాన్స్‌పలువురు స్టార్ ఆటగాళ్లపై కన్నేసింది. ఐపిఎల్ సక్సెస్ తర్వాత కెప్టెన్‌గా పాండ్యా మార్కులు కొట్టేసాడు. అంతేకాకుండా టీమిండియా కెప్టెన్ రోహిత్ జట్టుకు దూరం అయిన సమయంలో భారత్‌ను విజయాన్ని తెచ్చిపెట్టాడు. పాండ్య ఇక ఐపిఎల్‌పరంగాచూస్తే గత సీజన్‌లో 14 మ్యాచ్‌లు టైటాన్స్ ఆడితే వాటిలో పది విజయాలునమోదుచేసింది. 2023 సీజన్‌కు గుజరాత్ జట్టు ఆరుగురు ఆటగాళ్లను రిలీజ్‌చేసింది. రహ్మానుల్లా గుర్బాజ్, లాకీ ఫెర్గుసన్, డొమినిక్ డ్రేక్స్, గురుకీరత్‌సింగ్, జేసన్‌రాయ్, వరుణ్ అరోరాలను విడుదలచేయగా వారు మరో ముగ్గురిని భర్తీచేసుకునే అవకాశం ఉంది. జట్టువద్ద 19.25 కోట్ల పర్సుమనీ ఉంది. ఈ డబ్బుతోనే ఆటగాళ్లను కొనాల్సి ఉంటుంది. మయాంక్ అగర్వాల్‌బేస్‌ప్రైస్ కోటిగా ఉంది. ఓపెనర్ అనుకుంటే మయాంక్‌ను కొనుగోలుచేస్తుంది.

# బిగ్‌బాష్ లీగ్‌లో 15 పరుగులకే ఆలౌట్

## క్రికెట్‌చరిత్రలో సిడ్నీథండర్స్ చెత్త రికార్డ్

**లండన్:** టి20 లీగ్ క్రికెట్‌లో బ్యాటింగ్‌మెరుపులపైనే అందరిఫోకస్ ఉంటుంది. బిగ్‌బాష్ లీగ్‌లో అద్భుతం నమోదయింది. అడిలైడ్‌స్ట్రైకర్స్‌తో జరిగినమ్యాచ్‌లో సిడ్నీ థండర్ 15 పరుగులకే ఆలౌట్ అయింది. పురుషుల టి20 క్రికెట్ చరిత్రలో అత్యల్ప స్కోరునమోదుచేసిన జట్టుగా థండర్ చెత్తరికార్డు మూటగట్టుకుంది. 140 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన థండర్ 5.5 ఓవర్లలోనే ఆలౌట్‌అయింది. సిడ్నీచేసిన 15 పరుగుల్లో మూడు ఎక్స్‌ట్రాలు కావడం విశేషం. ఛేజింగ్‌లో సిడ్నీ బ్యాటర్లు ఒకరివెనుక ఒకరు పెవిలియన్‌కు క్యూకట్టారు. టాప్ నలుగురు బ్యాటర్లలో ముగ్గురు డకౌట్ అయ్యారు. ఒక్కరు కూడా డబుల్‌డిజిట్‌స్కోరుకురాలేదు. అడిలైడ్ బైలర్ హెన్రీ థోర్న్‌టన్ 2.5 ఓవర్లలో ఐదు వికెట్లుతీయగా వెన్ ఆగర్ రెండు ఓవర్లలో నాలుగు వికెట్లుతీసాడు. మాట్‌షార్ట్ ఒక ఓవర్‌బౌలింగ్‌చేసి ఒక వికెట్ తీయడంతో సిడ్నీకథ ముగిసింది.


# మళ్లీ గోల్డ్ బాండ్ స్కీమ్ షురూ!

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** తక్కువ ధరకే స్వచ్ఛమైన మేలిమి బంగారం. అది కూడా భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అందిస్తోంది. ద్రవ్యోల్బణ సమయంలో రిజర్వ్ బ్యాంకు పెట్టుబడిదారులకు ఒక సదావకాశాన్ని అందుబాటులోకి తెస్తోంది. ప్రస్తుత సంవత్సరం 2022-23లో సిరీస్ 111ని ప్రజల ముందుకు తీసుకొస్తోంది. ఇది ఐదురోజుల పాటు అంటే డిసెంబరు 19 నుంచి 23 వరకు అందుబాటులో ఉండనుంది. దీనికి సంబంధించిన డిజిటల్‌బాండ్లను కంపెనీ డిసెంబరు 27న జారీచేయనున్నట్లు తెలుస్తోంది. గోల్డ్ బాండ్స్ ద్వారా వడ్డీరేటు, పన్ను రాయితీ, భద్రత, డిజిటల్ ఫార్మాట్ వంటి ప్రయోజనాలు ఉన్నాయి. పైగా అత్యవసర సమయంలో బంగారాన్ని తాకట్టు పెట్టినట్లుగా దీనిని సైతం తాకట్టు పెట్టి రుణాన్ని తీసుకునేందుకు వెసులుబాటు కూడా ఉంటుంది. ఆర్‌బిఐ జారీ చేసే సావరిన్ గోల్డ్ బాండ్స్ డిజిటల్ రూపంలో కొనుగోలు విక్రయం చేయవచ్చు. ఇష్యూకి ముందు మూడు రోజుల పాటు ఇండియన్ బులియన్ అండ్ జ్యుయెల్లర్ అసోసియేషన్ లిమిటెడ్ ద్వారా నిర్ణయించబడిన ధరకు సగటును బాండ్ ధరగా నిర్ణయించడం జరుగుతుంది. పైగా ఆన్‌లైన్ కొనుగోలుదారులకు గ్రాముపై రూ.50తగ్గింపు కూడా ఉంది. ఎవరైనా వ్యక్తి ఒక గ్రాము నుంచి గరిష్టంగా 4 కేజీల వరకు బంగారాన్ని బాండ్స్ రూపంలో కొనుగోలు చేయవచ్చు. అదే ట్రస్టులు గరిష్టంగా యేడాదికి 20 కేజీల వరకు కొనుగోలు చేయవచ్చని తెలుస్తోంది. వీటిని బ్యాంకులు, పోస్టాఫీసులు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేయవచ్చు. గోల్డ్ బాండ్లను కొనుగోలు చేయడం వల్ల వచ్చే అదరపు ప్రయోజనాల్లో వడ్డీకూడా ఒకటి. బాండ్లను కొన్న ఇన్వెస్టర్లు యేడాదికి తమ పెట్టుబడిపై 2.5శాతం వడ్డీరేటును పొందుతారు. అయితే వడ్డీ మీఆదాయానికి జోడించబడుతుంది. మీర దానిపై ఆదాయపు పన్ను చెల్లించాలి, కానీ వడ్డీ ఆదాయంపై ఎలాంటి టిడిఎస్ విధించబడదు. స్టాక్‌ఎక్స్చేంజీలో వీటిని ట్రేడ్ చేయడానికి ఇన్వెస్టర్ల డీమ్యాట్ ఖాతాను తప్పక కలిగి ఉండాల్సి ఉంటుంది. గోల్డ్ బాండ్ స్కీమ్ 8 యేళ్ల మెచ్యూరిటీని కలిగి ఉంటుంది. అయితే 5 సంవత్సరాల తర్వాత బాండ్లను విక్రయించుకునే వెసులుబాటు ఉంది. ఎవరైనా ఇన్వెస్టర్ 8 యేళ్ల పాటు పెట్టుబడిని కొనసాగిస్తే, వారికి విక్రయించినప్పుడు ఉండే లాంగ్ టర్మ్ కేపిటల్ గెయిన్స్ టాక్స్ విధించబడదు. ఇది కాకుండా మధ్యలోనే నిష్క్రమిస్తే మాత్రం ఆర్జించిన లాభాలపై పన్ను తప్పక చెల్లించాల్సి ఉంటుంది. ఫిజికల్ బంగారానికి డిమాండ్ తగ్గించేందుకు తీసుకొచ్చిన ఈ పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది.



## రెండోరోజూ మార్కెట్లకు నష్టాలే..

**ముంబై, డిసెంబరు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. దీంతో వరుసగా రెండో రోజూ నష్టాలు నమోదయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు సూచీల పతనానికి దోహదం చేశాయి. అమెరికాతో పాటు ఐరోపాలో వడ్డీరేట్ల పెంపుతో అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల వాతావరణం నెలకొంది. దీనికి రూపాయ బలహీనత కూడా జత కావడంతో మార్కెట్ల సెంటిమెంటు దెబ్బతిన్నది. ఉదయం సెన్సెక్స్ 61,534.24 పాయింట్ల వద్ద స్తబ్దుగా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 61,892.22-61,292.53 మధ్య కదలాడింది. చివరికి సెన్సెక్స్ 461.22 పాయింట్లు క్షీణించి 61,337.81 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 145.90 పాయింట్లు క్షీణించి 18,269.00 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.85 వద్ద స్థిరపడింది.



హెచ్‌డిఎఫ్‌సి, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టాటా స్టీల్ వంటి షేర్లు లాభపడ్డాయి. డాక్టర్ రెడ్డీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్,ఎస్‌బిఐ, టైటాన్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, విప్రో, ఎన్‌టిపిసి, కోటక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. విద్యుత్తు మోటార్ రూపకల్పన, తయారీ కంపెనీ ఇఎంఎఫ్ ఇన్నోవేషన్స్‌లో మెజారిటీ వాటాలు కొనుగోలు చేయనున్నట్లు వాహన పరికరాల తయారీ కంపెనీ శ్రీరామ్ పిస్టన్స్ అండ్ ఫోర్జింగ్ తెలిపింది. దీంతో కంపెనీ షేరు శుక్రవారం 5శాతం పెరిగి రూ.1,097.60 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది.

## విండ్‌ఫాల్ టాక్స్‌లో మూడు రెట్లు కోత

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** కేంద్రం ఆయిల్ రంగ సంస్థలకు భారీ ఊరట కల్పించింది. 15 రోజుల సమీక్షలో భాగంగా దేశీయ రిఫైనరీలు, చమురు ఉత్పత్తిదారులు ఉత్పత్తిపై విండ్‌ఫాల్ పన్నును భారీగే తగ్గించింది. జెట్ ఇంధనం, డీజిల్ ఎగుమతులపై కూడా విండ్‌ఫాల్ టాక్స్‌ను తగ్గించింది. ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం, దేశీయంగా ఉత్పత్తి అయ్యే ముడి చమురుపై విండ్‌ఫాల్ ప్రాఫిట్ సెస్ టన్నుకు రూ.4,900 నుంచి రూ.1,700కు తగ్గించింది. జెట్ ఇంధనం లేదా ఏవియేషన్ టర్బైన్ ఇంధనంపై విధించే విండ్‌ఫాల్ పనున్న మూడురెట్లు తగ్గించి లీటరుకు రూ.5 లీటరు నుంచి రూ.1.5కు కోత విధించింది,. డీజిల్ ఎగుమతిపై సెస్ రూ.8 లీటర్ నుంచి రూ.5కు తగ్గించింది. కేంద్రం పెట్రోల్‌పై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని జీరో శాతం వద్దే ఉంచింది. సవరించిన రేట్లు అన్నీ శుక్రవారం నుంచే అమల్లోకి వచ్చాయి. భారతదేశంలో విమానయాన సంస్థ నిర్వహణ ఖర్చులో ఇంధన ఖర్చే 30-40 శాతం వరకు ఉంటుంది. ఈ నేపథ్యంలో తాజా విండ్‌ఫాల్ టాక్స్ కోత వాటి లాభాల మార్జిన్‌లను పెంచుతోంది. దీంతో విమానయాన టిక్కెట్ ఛార్జీలు దిగిరావచ్చని నిపుణులు భావిస్తున్నారు. 2022 నవంబరు నుంచి దాదాపు 15 క్షీణించిన గ్లోబల్ క్రూడాయిల్ ధరలు క్షీణిస్తున్న సమయంలో ఈ తగ్గింపు వచ్చింది.




భారతదేశపు అతి పెద్ద డిస్కౌంట్ ఆఫరు

(కేవలం మూడు రోజులు మాత్రమే)

నేడు, రేపు ఎల్లుండి



ధన లేమి లేకపోవుట | వ్యాపారంలో వృద్ధి | కుటుంబంలో సుఖం | వివాహ యోగం | సంతాన యోగం | ధన సమృద్ధి | ఆరోగ్య రక్షణ | భూమి యోగ్యత

వ్యవసాయ లాభం | విదేశీ యానం | గృహంలో శాంతి | వాస్తు దోష నివారణ | నిరంతర ప్రగతి | సఫలవంతమైన ఉద్యోగం | ఉద్యోగంలో వృద్ధి | మానసిక ప్రశాంతత

ఈ కూర్మ మేరు యంత్రాన్ని గృహస్థాశ్రమంలో ధరించడం అత్యుత్తమమని భావించబడినది శ్రీ కూర్మ మేరు యంత్రాన్ని భూమండలంలోనే అత్యుత్తమమైనదిగా భావించబడి ప్రతిష్టించిన వెంటనే శాంతి సౌభాగ్యాలకు అన్ని ద్వారాలు తెరుచుకోవడంతో పాటు లక్ష్మీ మాత కృప వర్షించడం ప్రారంభమవుతుంది.

పూర్తి విశ్వాసంతో గృహము, దుకాణము, కార్యాలయం లేదా ఫ్యాక్టరీ యందు ప్రతిష్టించండి మరియు ప్రతీరోజు దర్శించండి. మొదటిరోజు నుండే చమత్కారము చూడగలరు. నాలుగు దిశల నుండి విజయం మరియు లాభ సమాచారం రావడం మొదలవుతుంది.

సంస్థానపు మహా పర్వదినోత్సవాన 6 వేల రూపాయల శ్రీ కూర్మ మేరు శ్రీ యంత్రం పై మహా బంపర్ డిస్కౌంట్ మీదట ఆశ్రమం వారి తరపున ప్రజాసేవ మరియు ధర్మ సేవలో 3 రోజుల కోసం కేవలం రూ.1490 ల విలువ ఉంచబడినది. ఆర్డరు చేయండి!



దీనితో పాటు ఎటువంటి రుసుము లేకుండా పంచ ధాతువుల్లో పొదిగిన అడ్జస్టబుల్ చమత్కార

శ్రీ కూర్మ మేరు ఉంగరం మరియు శివ రుద్రాక్ష మాల

ఈ రెండు ఎటువంటి రుసుము లేకుండా పంపబడతాయి



మీ యొక్క పేరు మరియు ప్రదేశం ఆధారంగా శ్రీ మేరు యంత్రంతో (శివ రుద్రాక్ష మాల మరియు పంచ ధాతువుల అడ్జస్టబుల్ మేరు ఉంగరం) పూజింపబడుతుంది మరియు తదుపరి మీకు పంపబడుతుంది. మీ వద్దకు చేరిన మీదటే రూ.1490 చెల్లించవలసి ఉంటుంది. హోం డెలివరీపై ఎటువంటి రుసుము లేదు.

అయినప్పటికీ ఎవరికైనా అంతగా ప్రయోజనం లేదనిపించినట్లయితే జీవితం కాలంలో ఎప్పుడైనా 70% మొత్తం వాపసు గ్యారంటీ గలదు.

సమయం ఉ॥ 8 గం॥ల నుండి సా॥ 8 గం॥ల వరకు

గృహ నక్షత్ర డైమండ్ జ్యూయెల్లర్స్

ఆర్డరు చేసేందుకు-మీ పేరు, పూర్తి చిరునామా, పిన్ కోడ్, రాసి SMS చేయండి. దీనితో పూర్తి విధి విధానాలతో పూజ చేసి మీ వరకు సురక్షితంగా పంపగలము. ఒకవేళ SMS చేయలేని పక్షంలో, ఫోన్ ద్వారా కూడా ఆర్డరు చేయవచ్చును.

9166021237, 9636092237, 9672708648, 9672645185


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.